# మేడం బొవరీ

[గస్టావ్ ఫ్లాబర్ట్]

అనువాదం:

ఆలపాటి సుబ్బారావు



టాగూర్ పబ్లిషింగ్ హౌస్, తెనాలి.

తొలి ముద్రణ
డిశంబరు '55

అడిగినదే తడవుగ, అంతరాన్ని పాటింపక, వ్రాతప్రతి చూచి, మెరుగులు దిద్ది, ఈ అనువాదానికి గౌరవం ప్రసాదించిన డాక్టరు జి. వి. కృష్ణరావు గారికి నా కృతజ్ఞతా పూర్వక వందనములు.

ఠాగూర్ ప్రింటర్
తెనాలి

# ఒక్క మాట

'మేడంబొవరీ' అనువాదం చేస్తున్నాను. సరిజూస్తారా' అని జి. వి. కృష్ణరావుగారి నడిగాను. 'అలాగే'నని, వారు ఇంకో మాటకూడా అన్నారు. మీకు అనువాదానికి అదితప్ప ఇంకేం దొరకలేదా,' అని. అశ్లీలాన్ని మరీబట్టబయలుగా విమర్శించే గ్రంథమనే ఉద్దేశ్యంతో అలా అంటున్నారేమో ననుకున్నాను. అదికాదు వారి ఉద్దేశం. 'అటువంటి పుస్తకాలు అనువాదం చేయుటమేమిటి? అర్థంలేదు. అనువదిస్తేచెడిపోతై' అన్నారు.

అవును. మేడంబోవరీ (ఫ్రెంచిమాతృక) వ్రాయటానికి గస్టావ్ ఫ్లాబెర్ట్‌కు ఆరుసంవత్సరాలు (1851-56) పట్టింది. ఒక్కోచోట రెండుపేజీలు వ్రాయటానికి వారంరోజులు పట్టేదట! పాత్రల్లో, పరిసరాలలోకూడ లీనమై వ్రాశాడు. చదువుతుంటే ఎక్కడో నిజంగా జరిగిన సంగతిని చెక్కుచెదరకుండ కలంతో ఎత్తి కాగితంమీద పెట్టినట్లనిపిస్తుంది.

అంతేకాదు. వ్రాసినది ఫ్రెంచిరచయితయినా పాత్రలు మాత్రం దేశకాలాలకు అతీతమైనవి. అందని ఆశలతో అర్థంలేని ఆరాటాలతో ఎగిరిబోయి ముందుకుపడి తన భంగపాటుకు పరిభంగాను కట్టుకొని, తానేస్వప్నమనిశాలుచుకొనే, నోట్లో నాలుకలేని భర్తను ద్వేషించి హింసించే 'ఎమ్మా'లాంటి భార్యలూ, స్త్రీకి దేహంతోపాటు మనస్సనేదికూడ వుంటుందని పరిపూర్ణదాంపత్యానికి మిగతా విషయాలతోపాటు ఒకరిభావాల నొకరు గ్రహించి గౌరవించటం అవసరమని కించిత్తయినా తెలియని, తెలుసుకోలేని చార్లెస్‌లాంటి భర్తలూ, మనకు క్రొత్తగాదు.

కృళ్ళి కంపుకొట్టేస్వార్థాన్ని, అరువు తెచ్చుకొన్న ఆదర్శాలతోనూ, వచోనైపుణ్యంతోనూ, కప్పిపుచ్చి, వారిమాటలతోనూ ఫొటోలతోనూ పత్రికలను పాడుచేసే 'హోమా'లాంటి "అభ్యుదయ కాముకులు" మనకీనాడు బజార్లనిండా కనుపిస్తూనే ఉన్నారు. మనిషిలో మెతకను ఆధారం చేసికొని, అధికవడ్డీలకు హాజరుగ డబ్బు అందిస్తూ, తలమునిగేవరకూ అప్పుపెట్టి, ఆతర్వాత కోర్టుకీడ్చి ఉన్నదంతా వలుచుకొని, 'ఖాళీ' మనిషిని బజారులోవదిలే "లెరూ" లాంటిమనుష్యులుకూడ మనకు సుపరిచితులే. ఇలాగే ప్రతి పాత్రనూ ఎంతో సహజంగా చిత్రించి ప్రాణంపోశాడు, గస్టావ్ ఫ్లాబర్ట్.

తనలో తప్పులు వెతికినందుకు, సంఘం సహించలేక ఫ్లాబర్ట్‌ను కోర్టుకెక్కించింది. సంఘం ఓడిపోయింది. సంస్కర్త గెలిచాడు.

ఇక, అనువాదంసంగతి. యథాతథంగా అనువదించటానికి పాశ్చాత్య ఆచారవ్యవహారాలూ, క్రైస్తవమతప్రసక్తీ గట్టిగ అడ్డుతగిలినై. కనుక అచ్చటచట సంగ్రహ పరచక తప్పిందికాదు. ఆంధ్రపాఠకులకు 'ఎమ్మా'ను పరిచయంచేయాలనే కుతూహలమే ఈ అనువాదానికి ప్రోద్బలం. ఇది వల్లమాలిన సంకల్పమే, అయినా పూనికతో యత్నించాను. బాగోగులు చర్చించవలసినది నేను కాదు.

నా ఉత్సాహానికి దోహదమిచ్చి, వ్యయప్రయాసలకోర్చి అనువాదానికి ఆకారమిచ్చిన 'ఠాగూర్ పబ్లిషింగ్ హౌస్' వారికి సర్వదా కృతజ్ఞుడను.

— అనువాదకుడు

# మొదటి భాగం

## 1

హెడ్‌మాస్టరు గారు క్లాసులోకి రాగానే మేమంతా లేచి నిలబడ్డాం. నిద్రపోతున్న వాళ్ళుకూడా [illegible]గా లేచి నిలబడ్డారు. ఆయన ఒక క్రొత్త పిల్లవాడిని వెంటబెట్టుకుని వచ్చాడు. ఒక పెద్ద వ్రాత బల్ల మోస్తూ స్కూలు సేవకుడు కూడా వారివెంట ఉన్నాడు. ఆయన మమ్మల్ని కూర్చోమని, మా మాస్టరుగారితో, "రోజర్ గారూ, ఒక క్రొత్త పిల్లవాణ్ణి పట్టుకొచ్చాను. ప్రస్తుతానికి రెండో ఫారములో వేసి వీడి చదువు సంధ్యలు చూచి తర్వాత వీడి ఈడు వారిలో పడేద్దాం" అన్నాడు.

ఆ అబ్బాయి హెడ్‌మాస్టరుగారి వెనుక ఎక్కడో ఉన్నాడు. పల్లెటూరిరకం. పదిహేనేళ్ళుంటాయి. అందరి కన్నా పొడవుగా ఉన్నాడు. కుర్రవాడు తెలివైన వాడే గాని తగని భయస్తుడు. చంకల్లోకి ఎగబీకుపోయిన కోటూ, మొద్దుగా మురికిగా ఉన్న బూట్లూ, వానినిండా మేకులూ, మొత్తం అంతా యిలాగే ఉన్నది.

మేము పాఠాలు అప్పచెబుతూ ఉంటే అతడు చెవులు రిక్కించి గైస ప్రార్థనకన్న శ్రద్ధగా వినసాగాడు. కాలు మీద కాలు వెయ్యటానికి గాని ముందుబల్లను మోకాళ్ళు ఆనించటానికి గాని అతనికి గుండె చాలటం లేదు. మధ్యాహ్నం రెండింటికి బడివిడుపు గంటకొట్టినప్పుడు మిగతా పిల్లలతో పాటు వరుసలో నిలబడమని మాస్టరు ప్రత్యేకంగా అతనిని కేక వేసి చెప్పవలసి

వచ్చింది. మళ్ళీ క్లాసులోకి రాగానే మేమంతా టోపీలు తీసి బల్లల క్రింద పెట్టాం. విశ్రాంతిగా కూర్చోటానికీ వ్రాసుకోటానికీ వీలుగా ఉంటుందని ఎప్పుడూ అలాగే చేస్తూ ఉంటాం. కాని ఆ క్రొత్త తనికి ఆ సంగతి తెలియకనో మమ్మల్ని అనుకరించటానికి బిడియపడో మొత్తానికి తన టోపీ మాత్రం మోకాళ్ళ మీద పెట్టుకు కూర్చున్నాడు.

'నిలబడు' అన్నాడు మాస్టరు అతన్ని.

అతడు నిలబడటంతోనే మోకాళ్ళ మీద టోపీ క్రింద పడిపోయింది. పిల్లలంతా ఒక్కసారి నవ్వారు. వంగి టోపీ తీసుకున్నాడు. ప్రక్కన కూర్చున్న కొంటెవెధవ మోచేత్తో పొడిచేప్పటికి అది కాస్తా మళ్ళీ పడింది. ఎన్నిసార్లు పడినా తీసుకోక తప్పేదేమున్నది ? తీసుకున్నాడు మళ్ళీ.

'ఆ శిరస్త్రాణం ఎక్కడ సంపాయించావోయ్! దాన్ని ఒక ప్రక్క తగలెయ్ కొంచెం సేపు' అన్నాడు మాస్టరు.

ఆ మాస్టరు మాటలన్నీ అలాగే ఉంటాయి హాస్యంగా. పిల్లలంతా మళ్ళీ గోలకు రేగారు. అతడు ఆ నవ్వులతో హేళనతో గాబరాతిని, టోపీని చేతిలోనే ఉంచి పెట్టుకోవాలో నేలమీద పడెయ్యాలో తలకు పెట్టుకోవాలో నుకేమి చెయ్యాలో తోచక ఆఖరుకు కూర్చుని మళ్ళీ ఆ మోకాళ్ళమీదనే పెట్టుకున్నాడు.

మాస్టరు మళ్ళీ అతన్ని నిలబడమని పేరు అడిగాడు. నోరు బిగబట్టి తడబడుతూ చాలా అస్పష్టంగా ఏదో చెప్పాడు.

'మళ్ళీ' అన్నాడు మాస్టరు.

మళ్ళీ అదేవిధమయిన గొణుగుడు శబ్దం వెలువడి పిల్లల పరిహాస ధ్వనిలో కలిసిపోయింది.

"నువ్వు! బిగ్గరగా!" అన్నాడు మాస్టరు కసుగ్గా.

ఆకుర్రాడు ఇక తెగించి, సాగినంత వరకు నోరు తెరచి పూర్తి దమ్ముపట్టి, 'చార్ బొవరీ' అని ఒక్క కేకవదిలాడు. క్లాసు అంతా గొల్లుమన్నది.

కూతలూ అరుపులూ బొబ్బలూ పెడుతూ కొందరు కాళ్ళతో నేలపైతాళం వేస్తూ 'చా ఆర్ బొవరీ' అని వెటకారంగా కేకలు వేయసాగారు. క్రమంగా గోలతగ్గింది. చెదురుగా నవ్వులు వినబడుతున్నాయి. పరిస్థితి చాలవరకు చక్కబడింది. అప్పుడు మాస్టరు అతనిపేరు సరిగా ఉచ్చరించి చెప్పి అతనిచే చెప్పించి ఎంతో ప్రయత్నంమీద "చార్ బొవరీ" అనేదాన్ని "చార్లెస్ బొవరీగా" అతనిబుర్రలో జొప్పించగలిగాడు. తర్వాత ఆయన ఆ అభాగ్యుణ్ణి వచ్చి తనస్థానానికి దిగువ భాగంలో దగ్గరగ కూర్చోమన్నాడు. అది పండిత పుత్ర స్థానంగా ప్రసిద్ధి పొందింది. ఆపండిత పుత్రుడు తనస్థానాన్ని అలంకరించటానికి వెంటనేలేచి మళ్ళీఆగి తటపటాయిస్తూ నిలబడ్డాడు.

'ఏమిటి చూస్తున్నావ్?' అన్నాడు మాష్టర్.

'నా టో...' అన్నాడు అతనుపిరికిగా, చుట్టూఆదుర్దాగాచూస్తూ.

మళ్ళీ ఒక్కసారిగా పిల్లలందరూ గోలమొదలు పెట్టేప్పటికి "క్లాసుఅంతా ఒక్కొక్కరు అయిదువందల పంక్తులు" అని కోపంగా అరిచి, పంతులు పరిస్థితిని అదుపులోకి తెచ్చాడు.

"మరినోళ్ళు మూయండి. చూస్తారా?" అన్నాడు మాస్టరు, టోపీలోనుంచి ఒక జేబుగుడ్డ బయటకులాగి తుడుచుకుంటూ.

తర్వాత 'ఇదిగో క్రొత్తకుర్రాడా! "కొద్దిమొత్తం" అనే దాన్ని ఇరవైసార్లు చూచిర్రాయి, అని గొంతు తగ్గించి "ఇక నీటోపీనీకు చక్కగా తిరిగివస్తుంది. ఎవ్వరూ కాజేయ లేరు" అన్నాడు మాస్టరు.

క్లాసులో శాంతినెలకొన్నది. పిల్లలంతా చదువు మీదను దృష్టిమరల్చారు.

ఆ క్రొత్త కుర్రవాని చెంపలను కాగితపుటుండలు అదే పనిగ వచ్చిలాలిస్తున్నవి. అతనుచెంపలు సవరించుకోవటంతప్ప ఇంకే విధమైన తొట్రుపాటును ప్రదర్శించ లేదు. వంచిన తల ఎత్తకుండ, రెండుగంటల సేపు ఆదర్శ ప్రాయంగ అలాగే కూర్చున్నాడు.

కాంతికిరణాల కయినా వంకర ఉంటుందేమో గాని ఆనాటిరాత్రి అతను తెల్లకాగితాల మీద కొట్టిన గీతలకు మాత్రం వంకరఅనేదిలేదు. ప్రతిమాటకూ నిఘంటువు చూస్తో ఎంతో శ్రద్ధాభక్తులతో అతడుచదవటం మేం చూస్తూనేఉన్నాం. ఆవిధంగా ప్రయాసపడి చదవటం వలన అతడు దిగువతరగతికి దిగవలసిన అవసరంతప్పిపోయింది. అతనికి 'వ్యాకరణం' బాగానే వచ్చుగాని 'వ్యాసరచన'లో తక్కువలోనే ఉన్నాడని చెప్పాలి. ఇంతవరకూ వాళ్ళ ఊళ్ళోనే ఒక మతగురువు అతనికిఎప్పుడైనా ఒక అక్షరంముక్క చెబుతూండేవాడు. లాటిన్‌లో అక్షరాభ్యాసం చేసినదికూడ అతడే. అతనికి గట్టిగాచదువు చెప్పించే శక్తిలేక తల్లిదండ్రులు ఇప్పటివరకూ ఉపేక్షిస్తూఅతని చదువు వాయిదా వేస్తూవచ్చారు.

[illegible] "[illegible]లో [illegible]" మూ[illegible] -- [illegible]. అతను 1812 ప్రాం తంలో [illegible] గారికి [illegible]నామా ఇవ్వ వలసి వచ్చింది. [illegible] అతను కేవలం తన దగ్గ[illegible] వల్ల [illegible] అక్కడ వేల ప్రాం[illegible] [illegible]ంగా [illegible] చూసి [illegible] [illegible] అనిపి[illegible] [illegible]దగాడు, అతిశయ [illegible]. [illegible] [illegible] కలిపివున్నాయి. [illegible], [illegible], మిలటరీ [illegible] [illegible], [illegible] అనిలో [illegible] [illegible]. అ[illegible] అయిపోయింది. [illegible] [illegible] [illegible]. [illegible] మవుతుంది. [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]లో వాడి[illegible]నే గడిపాడు మూడు [illegible]. ఇంతలో అతని [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] దాని [illegible] అమితంగా [illegible] తాని[illegible] చేసుకొని [illegible] [illegible] వేలు[illegible]. [illegible] [illegible]లో చూపించిన ప్రతి [illegible] [illegible] ఉపయోగించేవాడు. తోటలోని [illegible] [illegible] తనే తాగేవాడు. [illegible] [illegible]నే[illegible].

తనచుట్టూ పెరిగే పంకులక్రొవ్వు బూజును గ్రాసుకొనేవాడు. తాను సంపాదించటమనేది వృత్తిమాటని అతను త్యాగంలోనే గ్రహించాడు. ఈపరిస్థితిలో అతను 'కాంట్రాక్టు' సరిహద్దులో సంవత్సరానికి కొంతమందల రూపాయలు చెల్లించే ఏర్పాటుతో ఒక వ్యవసాయక్షేత్రం చేసికొన్నాడు. చేసికొన్నాడేగాని అతనిలో ఉత్సాహమనేది నశించింది. తనమనోదృష్టాన్ని నిందించుకుంటూ, లోకంమీంది కోపంతో పరువు పోవ్వసహించక, ఏకాంతాన్నభిలషిస్తూ తానొక్కడే ఒంటరిగా ఉంటున్నాడు.

అతనిభార్య అతడంటే పడిచచ్చేదొకప్పుడు. కాని అతనిపట్ల ఆమె చూపిన శ్రద్ధాభక్తులు అతని తృణీకారానికి, తిరస్కారానికి తప్పనిసరిగానూ పనికిరాలేదు. ఒకప్పుడు ఆమె ఎంతో ఉల్లాసంగా, మెత్తని మనస్సుతో సంపూర్ణానురాగం చూపుతూ ఉండేది. రోజులు గడచినకొద్దీ (పులియబెట్టిన పిండిలాగ) ఆమె వికారంగా, గయ్యాళిగా, చిరాకుబోతుగా తయారైంది. నిత్యమూ అతను చెడతిరిగి త్రాగుడు కంపుతో, ఎర్రని కళ్ళతో ఏ యపర రాత్రికో కొంపజేరుకోవటం చూసి కొంతకాలం ఆమె కిమ్మనకుండ సహించింది. కాని రాను రాను ఆమె అభిమానం అతని ప్రవర్తనను సహించలేకపోయింది. చిరాకుపెట్టడం ప్రారంభించింది. అసలు అతనితో మాట్లాడటమే మానుకొన్నది. మౌనాన్ని అలవరచుకొని అన్నికష్టాలను అవమానంతోనే ఎదుర్కొసాగింది. జీవితాంతం వరకూ ఆ మౌనాన్ని ఆమె వదలనేలేదు. ఆమె క్షణం కూర్చునేదికాదు. చెల్లించవలసిన "బిల్లు"లకు గడువుమార్చుకోవటం, మరికొంతగడువు పొందటానికి యత్నించటం, అవసరమైతే తానే యేప్లీడరు వద్దకో వెళ్ళిరావటం—చేస్తుండేది.

223.



ఇంటిపనులన్నీ చేసే ఆమే మూర్ఖురాలి. బట్టల ఇస్త్రీ, కుట్టుపనీ, వంటపటం, కసువూడ్చటం, [illegible] చకకంటితో కనిపెట్టుకూర్చూస్తూ వాళ్ళను కూరాలి [illegible] ఈ విధంగా ఆమె సతమతమవుతూ ఉంటే ఆ పతిదేవుడు మాత్రం ఏమీ పట్టక ఎడతెగని మధుపాన మత్తతలో మునిగి తేలుతూ ఉండేవాడు. ఆయనగారు చుట్ట ఒకటి నోట్లో పెట్టుకొని నెగడు ప్రక్క కూర్చొని వేసి ఆ నిప్పులో ధూమపానజనిత లాలాజలాన్ని ఆజ్యంగా వేస్తూ, మధ్య మధ్య ఆమెను నాలుక తిట్టటానికి మాత్రం ఆమత్తులో నుంచి మేల్కొంటూ ఉండేవాడు.

తర్వాత కొన్నాళ్ళకు వారికొక మగబిడ్డ కలిగాడు. ఆ బిడ్డను పాలు త్రాగే వయస్సు తప్పేవరకూ ఒక దాదికి అప్పగించి తర్వాత ఇంటికి తీసుకొచ్చారు. అంతవరకూ ఏమీ విశేషం లేదు. కాని ఆ కుర్రవాడిని యింటికి తీసుకువచ్చిన తర్వాత జమీందారు బిడ్డకన్న ఎక్కువగా గారాబాన పెట్టసాగారు. తల్లి ఎప్పుడూ ఏదో ఒకటి తినిపిస్తుండేది. తండ్రి, తన ఉన్నత భావాలతో పరివారందికీ పరిచయం కలిగించటంకొరకు ఆపసి గాయ కాళ్ళకు బూట్లుగానీ, మేజోళ్ళుగానీ లేకుండా పరుగెత్తిస్తుండేవాడు. తాను చేసేపనిని సమర్థించుకోవడం కొరకు, "పుట్టి భూమిమీదపడుతూనే చెంగుచెంగున గంతులువేసే లేగదూడలకు వాటి తల్లులు బూట్లూ మేజోళ్ళూ తొడుగుతున్నారా! మనముఅలాగే ప్రకృతి సిద్ధంగా బ్రతకటంఅలవరచుకోవాలి,' అని వాదించేవాడు.

పిల్లల పెంపకాన్ని గురించి అతనికి కొన్ని ఉదాత్తమైన అభిప్రాయాలుండేవి. అతని భార్య అభిప్రాయాలకూ వాటికీ

చాల స్వాతంత్ర్యమిచ్చేది. [illegible] ఉండాలని [illegible] [illegible], [illegible] కూడా [illegible] నైన సమస్త యాతనలను ఆనందంగా ఉ[illegible] [illegible] పెట్టాలనేది అతని ప్రముఖ సిద్ధాంతాల్లో ఒకటి. [illegible] [illegible]టలు లేకుండా [illegible]. పరిశుభ్రమైన 'రహస్య' [illegible] [illegible]ని ఊహించుకున్న [illegible] [illegible] [illegible] నాలుగు [illegible] [illegible]టానికి చాల ప్రయత్నించాను. కాని ఆ కృత్రిమ [illegible] మెత్తని [illegible] [illegible] [illegible] [illegible] చెప్పదగినంతగా రాణించలేదు.

[illegible] తల్లి ఎప్పుడూ ఏమీ [illegible]. అది [illegible] ము[illegible] ఏవేవో కథలు చెప్తుండేది. [illegible] [illegible] పిల్లలు [illegible] ఎన్నో కథలు అల్లి చెప్పేది. [illegible] తన ఆశ లన్నిటినీ ఆ కృత్రిమానివిూద పెట్టుకొని [illegible] తన ఒంటరితనాన్ని మరచేది. [illegible] పెరిగి పెద్దవాడై, విశేషమైన ప్రతిభను కనపరుస్తూ ఏదో [illegible] [illegible]గానో తన కొడుకు ఉద్యోగం చేసే దృశ్యాన్ని [illegible] ఊహించుకొనేది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. కాని [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]టానికిగాని, [illegible] [illegible] [illegible]టానికిగాని [illegible] [illegible]టానికిగాని, [illegible] [illegible]ది? [illegible] [illegible] మాత్రం [illegible] [illegible]. [illegible]

కష్టాన్ని నమ్ముకొన్నాడనుకొని కూలీమానీ చాకత్రీకు. ఇదీ అతని వాదన. బాపకీ భార్య కష్టసుఖములు తెలుసుకొని ఊరు కున్నది. పిల్లవాడు గాలితిరగటం మొదలుపెట్టాడు.

కూలి వాళ్ళ వెంటబడి పొలం పోయేవాడు. గడ్డపు ఒకొకొని కోకులచు తోలటం, కొడుకులకోసం కంచె ... పొలాన ఎవరేపని చెప్పినా చెయ్యటం, కొరడా తీసుకొని ఆవుల కొన్నిపు కాయటం, అడవుల్లో తిరగటం, చర్చిలో గంటలు వాయించటం— ఇలాంటివే అతని కార్యక్రమం. పండుగరోజుల్లో అతను చర్చి గంట మ్రోగించటానికి ఆలయ పాలకుడు ఒప్పుకొనేవాడు. ఎందుచేతనంటే, అతడు గంట మ్రోగిస్తూ త్రాడుపట్టుకొని ఉన్నప్పుడు అటూ ఇటూ ఊగే ఆత్రానికి తనే ఊగుతున్న గంటతో పాటు తనదేహం కూడా పైకిలేస్తూంటే ఆనందం ఎంతో బాగుండేది.

ఈ విధంగా తిరిగి ఆ కుర్రవాడు దీర్ఘ బాహువులు చేస్తూ, ఎర్రని బుగ్గలతోనూ, 'ఓ' మొక్కలాగ తయారయ్యాడు, గట్టిగా. అతనికి పన్నెండవ ఏడు రాగానే తల్లి అతన్ని చదివించటానికి ప్రవేశపెట్టే ఏర్పాట్లు చేసింది. ఒక అయ్యవారిని కుదిర్చింది. కాని పాఠాలు తలకెక్కి నాలుగు కూరాలకన్న మించేవికావు. ఇవ్వాళ పాఠం చదివితే మర్నాడు తం చెప్పేది ఎప్పుడో! ఇలా ఆచరింపులన ఏమంత ప్రయోజనం కలుగలేదు. ఆ పాఠాలైనా వేళకాని వేళలందు, చర్చిని సైప ఘంటాగారములో ఒకప్పుడు, ఒక్కొక్కసారి పొలాల నిలబడి గందరగోళముగ చెప్పబడుతుండేవి. ఎక్కడో పాల చేయి చివర్చి అయ్యవారు మరోచోట వ్యాకర్త

జపించటానికి వెళ్ళబోయే ముఖ్య సమయములోను, బోధింప బడుతూండేవి. ఎక్కువగా చెప్పవలసిన పని లేనప్పుడు ఆ గురువు తన శిష్యుని పిలిపించటం కూడ కద్దు. విద్యాభ్యాసం కాగానే క్లాస్ చెప్పి గురువుగారి గదిలో కూర్చునేవాడు. ప్రసంగాలు కొనసాగుతూ సాగుతూ ఉండేవి. ఆ చలి వచ్చు దినాలలో శిష్యునికి నిద్రమత్తు ఏర్పడేది. ఆ వెంటనే గురువు గారు కూడా పొట్టమీద చేతులు పారేసి గురకను లంకించుకొని, నోరు తెరచుకొని గుర్రుపెట్టేవారు. మరికొన్ని సమయాల్లో ఎవరో రోగికి అంత్యబోధ చేసొచ్చి ఇంటికి వస్తూ చెట్లచేపులు పళ్ళను తిరుగుతున్న చార్లెస్‌ను చూచి, పిలచి ఒక పావుగంట సేపు ఉపన్యాసం దంచి తాను రోగికి చెప్పిన క్రియను, ఒక చెట్టుక్రింద నిలబడి భూత, భవిష్యత్ కాలాలు చెప్పించు కొనేవాడు. ఆ సమయానికి వర్షం పడటమో ఎవరైనా తెలిసినవాళ్ళు రావటమో జరిగి ఆనాటికి పాఠం ఆగిపోయేది. ఏది ఏమైనా తన శిష్యునిపట్ల అయ్యవారికి సదభిప్రాయం ఉన్నది. ఆ పాటమే గాను ఆ "పసిగాయ"ను విశేషమైన జ్ఞాపకశక్తి ఉన్నదని చెప్పటానికి కూడ వెనుదీసేవాడు కాదు.

కాని దురదృష్టంగా ఎక్కువ రోజులుగడవటానికి నోచు పోయింది బోసకి భార్య కళ్ళు తెరిచింది. లజ్జవలనగా సత్యం వలనగాని జానకి కొడుకు చదువు విషయమై ఆ కాస్త ఉపసంహరించుకోవలసి వచ్చింది. ఇంతకూ, వత్సరం, అంతకు క్రితం వానిచేత తొలిపూజ జరిపించటానికి నిశ్చయించుకున్నారు.

అని శాస్త్రాలయిన తర్వాత కూడ అనుమానా ఆ మరుసటి సంవత్సరం "క్లాస్" పాఠశాలలో

[illegible]ంగా చేర్చబడ్డాడు. రోమన్ స్వాములవారి [illegible] క్రోటు లో, అక్టోబర్, ఆఖరున తండ్రి అతన్ని స్వయంగా [illegible] కొనిపోయి చేర్పించాడు.

[illegible] అతని పద్ధతి ఎలాఉండేదో [illegible] జ్ఞాపకం ఉండటం కష్టం. [illegible] సమయంలో ఆటలాడేవాడు. [illegible] వదిలేవాడు. క్లాసులో శ్రద్ధగా ఉండేవాడు. [illegible] పోయేవాడు. [illegible] "గాంబక్" [illegible] ఒక [illegible] అతని ముందు [illegible] చూస్తూ ఉండేవాడు. నెలకొకసారి ఆదివారం నాడు తనను [illegible] పని లేనప్పుడు ఆయన చార్లెస్ను [illegible] చూడటానికి ఓడరేవుకు పంపి భోజనం వేళకు మళ్ళి కాలేజికి తీసుకువచ్చి వదిలేవాడు, ఏడు గంటలకు. ప్రతిబుధవారం సాయంకాలం చార్లెస్ [illegible] తల్లికి ఒకదీర్ఘమైన ఉత్తరం వ్రాసేవాడు. తర్వాత హిస్టరీనో [illegible] తీసికొని బల్ల [illegible] లేక [illegible] దుంప తోటలో ఉన్న 'అనాకసి' తీసుకొని దాని అంతా కదుల్చటమో జరుగుతూండేది. అలాగే తిప్పుతూ పడుతూ క్లాసులో మధ్యాహ్నం [illegible] ఉండగనిచ్చేవాడు. ఒక పర్యాయం ప్రకృతి శాస్త్రంలో రెండవ బహుమతి రావటం కూడ జరిగింది. కాని మూడు సంవత్సరాలు జరగానే వైద్యం చదివించటం కొరకు తల్లి దండ్రులు అతనిని ఆ కాలేజినుంచి మార్పించారు. ఎక్కువ ఖర్చు లేకుండా చార్లెస్ తనంతట తాను చదివి అందులో నెగ్గగలడనే అభిప్రాయంతో వారా విధంగా చేశారు.

చార్లెస్ తల్లి ఆమెకు పరిచయమున్న ఒక అద్దెకు వ్యాపారస్తుని భవనంలో గది మాట్లాడింది. భోజన సదు

సామానులు కూడా చూపి, అదీ ఇదీ పోగుచేసి ఒక మేజాబల్ల, ఒకట్రెండు కుర్చీలు, ఒక పాతమంచం సంపాదించింది. కొత్తచోట చలి తగులుతుందని ఒక దుప్పటీ యిచ్చి, అందులోకి ఎక్కు-వగా కొన్ని గిన్నెలు అప్పగించి ఒక వారానికి అతని తల్లి వెళ్ళ పోతూ జాగ్రత్త కలిగి మెలగమని చెప్పిందనీ, అతనికి వెంటపుండి [illegible] తోసి [illegible] వేదాలుగా చెప్పి వెళ్ళింది.

గోడమీద బోర్డుమీద ఉన్న బోధక విషయాలను గమనించి చార్లెస్ నోరు తెరిచాడు. దేహనిర్మాణ శాస్త్రం, శరీరధర్మ శాస్త్రము, రోగనిదానశాస్త్రం, ఔషధవిధానం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం, ప్రత్యక్ష చికిత్సా బోధన, కాని [illegible] ఆరోగ్యశాస్త్రం, వస్తుగుణశాస్త్రం, కూడా ఉన్నాయి. ఈ మాటలు చూసి అతడు అంతకుముందు ఎన్నడూ వినిఉండలేదు. ఆ శాస్త్రాలన్నీ అతనికి ఒకచోట రాని సౌధంలో కొలువు తీర్చిన మహారూపములను చేరటానికి సోపానములుగా కనుపించేవి.

ఎంత శ్రద్ధగా విన్నా చార్లెస్ కేమీ బోధపడటంలేదు. కాని ఉత్సాహం వదలలేదు. అవసరమైన పుస్తకాలన్నీ సంపాదించాడు. నోట్సులకు మంచి మంచి [illegible] ఏర్పాటుచేశాడు. [illegible] అనేది అతనికి తెలియని విషయం. ప్రథమోపాధ్యాయులు [illegible] చెప్పి [illegible] కాదు. గానుగెద్దులాగ తాను [illegible] ఏమిటో ఎందుకో ఆలోచించుకోకుండా [illegible] ఉండేవాడు.

[illegible] పడేది. [illegible] ప్రొద్దున [illegible] వెళ్ళవచ్చినప్పుడు చార్లెస్

అదే తినేవాడు. తింటూనే ఆసుపత్రిలో శస్త్ర చికిత్సాలయా నికో పరుగెత్తేవాడు. ఊరికి ఈ చివర అతను ఉండటమైతే, ఆసుపత్రి ఆ చివర ఉండేది. సరే, చదువుకాగానే కాళ్ళీడ్చు కుంటూ అంతదూరమూ నడిచి గదికి చేరేవాడు. సాయం కాలం వేళ ఇంటి కామందులతో కలసి ఆభోజనం కాస్తా అయిం దనిపించుకొని, మూలవున్న పక్కన తిష్ట వేసి చదువుకు తల పడేవాడు. వెనుకవున్న బట్టలు పొగలు విడుస్తూఉండేవి.

వేసవిలో సాయంసమయాన చార్లెస్, గదికిటికీలు తెరచి బయటకు చూస్తూ కూర్చునేవాడు. వీధులు నిర్మానుష్యంగా ఉండేవి. చుట్టుప్రక్క ఇళ్ళల్లో పనిచేసేపిల్లలు ఇళ్ళముందు బంతి ఆటలు ఆడుతూ వుండేవారు. అటు ఇటు వున్న ఇళ్ళ మధ్యగా నది ప్రవహిస్తూ రోన్‌లోని ఆప్రాంతం 'వెనీస్' లాగ కనపడ టానికి యత్నిస్తున్నట్లుండేది. నదిలో చేతులు కడుక్కుంటూ వున్న కూలివాళ్ళ ఇళ్ళకప్పుల మీద చాలా ఎత్తున ఆరవేసిన బట్టలవంక చూస్తూ, కూర్చునేవాడు చార్లెస్. కంటికిఅందని దూరాలకు వ్యాపించి వున్న నీలాకాశం, క్రుంకుతూ వున్న ఎర్రని సూర్య బింబం, కనబడుతూండేవి.

ఆ నిర్మలాకాశం క్రింద మలయమారుతపు హాయి ననుభ విస్తూ శీతల తరుచ్ఛాయలలో విహరించటానికి అతని మనస్సు ఉవ్విళ్ళూరేది. పొలాల మీదనుంచి వచ్చే కమ్మని వాసనలను పీల్చటానికి ప్రయత్నించేవాడు. కాని అవి అతని వరకూ వచ్చేవి కావు.

అతను లావు తగ్గిపన్నగా పొడవుగా తేలాడు. వ్యాకులత వుట్టిపడుతూ అతని ముఖం చూడటానికి తమాషాగావుండేది.

అతనికిప్పుడు చదువు మీద శ్రద్ధ తగ్గింది. శ్రద్ధలేనప్పుడు పట్టుదలకుగాని, నియమానికిగాని అవకాశం వుండదు. ఒకనాడు రోగులను చూడటానికి బద్ధకించేవాడు. మర్నాడు కాలేజికి వెళ్ళేవాడుకాదు. ఇలా పోనుపోను తనానికి అలవడి అఖరుకు చదువు సాంతంగా వదిలేశాడు.

మధుపానం, నృత్యాలూ అతన్ని ఆకర్షించసాగినై. ప్రతిరాత్రి ఒక జూదశాలలో చేరి పాచిక లాడుతూ తన నడవడిని స్వేచ్ఛకు చిహ్నంగా భావించి, తనకుతానే గొప్పవాడై పోయినట్లు భావించుకొనేవాడు.

విధి నిషేధాలను చవిచూస్తూ తొలిసారిగా విశాల ప్రపంచములోనికి రెక్కలాడిస్తూ బయలుదేరి నట్లుండే దతనికి. ఆ జూదశాలలో ప్రవేశిస్తూనే అతని మనస్సు తృప్తితో నిండిపోయేది. అతనిలో అణగి వున్న ఎన్నో భావాలు ఒక్కసారిగా విజృంభించ సాగినై. కొన్ని గాలిపాటలు నేర్చాడు. వాటిని స్నేహితురాళ్ళకు వినిపిస్తూ వుండేవాడు. తర్వాత త్రాగుడులోని విశేషాన్ని కనుగొని ఇంకొక్క అడుగు పురోగమించి ప్రణయములోని లోతులు తరచసాగాడు.

పరీక్షల కొరకు అతను చదివింది ఈ చదువే గనుక సాంతం తప్పి ఊరుకున్నాడు. చార్లెస్ పరీక్షలు జయప్రదంగా ముగించుకొస్తాడని ఇంటివద్ద తల్లీ, తండ్రీ ఎదురుచూస్తున్నారు.

చార్లెస్ ఇంటికి బయలుదేరి ఊరిబయట ఆగి తల్లికోసం కబురు చేశాడు. ఆమెతో ఉన్నదున్నట్లుగా తన పరీక్షల సంగతి చెప్పాడు. అసలలో అతని తప్పేమీ లేదని తల్లి

అతన్ని ఓదార్చి ఆ తప్పంతా పరీక్షపేపర్లు దిద్దిన వాళ్ళ నెత్తిన రుద్ది తండ్రికి ఏదో విధంగా సర్ది చెపుతాను లెమ్మని కొడుకును ఇంటికి తీసుకెళ్ళింది. ఈసంగతి తండ్రికి తెలిసేప్పటికి అయిదు సంవత్సరాలు గడచిపోయినై. ఎప్పుడో అయిపోయినదానికి ఇప్పుడు ఏమిటి లెమ్మని అతడేం మాట్లాడలేదు. అదీగాక తన కడుపున పుట్టిన వాడు పరీక్షల్లో తప్పటమనేది అతనికి నమ్మ రాని విషయంగా తోచింది.

మళ్ళీ పరీక్షలకు కూర్చున్నాడు చార్లెస్. కాని ఈసారి ఇతర జోక్యాలన్నీ కట్టిపెట్టి, జవాబులన్నీ వల్లెవేసి మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. అందుకు అతని తల్లి ఎంతో పొంగిపోయి ఆ సందర్భంలో ఒకచిన్న విందు ఏర్పాటు చెయ్యటం కూడ జరిగింది.

సరే, ఇక నిప్పుడు వైద్యం ఎక్కడ చెయ్యటం? 'టోటే' లో అయితే బాగుంటుంది ఎందుచేతనంటే అక్కడ చావుకు సిద్ధమైన ఒక ముసలాయన తప్ప వేరే డాక్టరు అంటూ ఎవరూలేరు. తన కొడుకు ప్యాసై వచ్చేప్పటికి ఆ ముసలాడు చస్తే బాగుండునని చార్లెస్ తల్లి చాలారోజులనుంచి అనుకుం టున్నది. కాని అతడు చావలేదు. ఈ ఊళ్ళోని రోగుల సొమ్ముకు నీ తర్వాత వారసుణ్ణినేనే నన్నట్లు చార్లెస్ ఆడాక్టరు ఇంటికి ఎదురుగానే తనఆసుపత్రిని తెరచాడు.

కొడుకును పెంచి పెద్దవాణ్ణి చేయటంతోనూ, వైద్యం చదివించి వృత్తిలో ప్రవేశపెట్టటంతోనూ, ఆమె పని అయి పోలేదు. ఇప్పుడతనికి పెళ్ళి చేయాలి. ఒక పిత్రార్జితపు

మాట్లాడి పెళ్ళిచేసింది. వయస్సు నలభై సంవత్సరాలు. నెలకు ఒక వందరూపాయలు ఆదాయంకూడ ఉన్నది.

అంతటా సమమైన దేహం, బద్ధంలాంటి ఆకారం, ఒంటి నిండా బుడుపులూ, కాయలూ-క్రొత్త కోడలు ఈ ఆకారంలో అందవికారంగా ఉండే మాట నిజమే. కాని ఆమెను చేపట్టటానికి లోగడ ఎందరోమంది ఆమె చుట్టూ తిరిగిన సంగతి మాత్రం ఎవరూ కాదనలేరు. ఆమె దృష్టి వేరుకావటంచేత ఎవరినీ దగ్గరకు చేరనివ్వలేదు. వారిలో ముఖ్యంగా మాంస విక్రేత ఆమెనెలా అయినా చేసుకోవాలని చాల ఎత్తులు వేశాడు. చర్చి మద్దతుకూడ వున్నదతనికి. కాని ఆమె చాల నేర్పుగ నటించి అన్ని ఆటలు సాగనివ్వలేదు.

పెండ్లిఅయితే పెత్తనం వస్తుందనీ, తాను ఏమిచేసినా ఎలాఖర్చు పెట్టినా తనను అడిగేవారెవరూ ఉండరనీ చార్లెస్ అనుకున్నాడు. పెళ్ళి ఆయింది. కాని పెత్తనం మాత్రం అతనిభార్య చెలాయించసాగింది. అతనిమాట, అతని పద్ధతి, తిండి, బట్ట అన్నీ ఆమె యిష్టానికి అనుగుణంగా ఉండవలసిందే. రోగులదగ్గర నిర్మొగమాటంగా కట్నం వసూలు చేయకపోతే ఊరుకోదు. అతని ఉత్తరాలు ముందుగా ఆమె చూడాలి. అతన్ని ఎప్పుడూ ఒక కంట కనిపెడుతూ, ఆడవాళ్ళెవరైనా వైద్యం కొరకువస్తే ఆగది ప్రక్కనేచేరి ఏమిమాట్లాడుతున్నారో ఆలకించేది. రోజూ ఉదయాన ఆమెగారికి చాక్లేట్ రసం కావాలి. చేతిక్రింద ఒకమనిషి ఎప్పుడూ హాజరుగా ఉండాలి. నరాల బలహీనత అనీ, నీరసమనీ, గుండెలో నొప్పి అనీ ఎప్పుడూ గునుస్తూ వుంటే . ఎవరైనా

గట్టిగా నడిస్తే ఆమెకు తలనొప్పి వస్తుంది. ఒంటరితనాన్ని సహించలేదు. సందడి అసలే సరిపడదు. రాత్రిళ్ళు చార్లెస్ ఇంటికి రాగానే చీపురు పుల్లల లాంటి చేతులను అతని మెడచుట్టూ వేసి ప్రక్కంగా కూర్చోబెట్టుకునేది.

తనకథ అంతా చెప్పి అతనికి తనమీద ప్రేమ పుట్టిస్తే, అతని మనస్సు ఎవరిమీదనో లగ్నమై ఉన్నదని ఎత్తిపొడిచి అసూయకు తనఒంట్లో బాగుండటంలేదు గనుక మందులివ్వాలనీ, తన హృదయం దెబ్బతినకుండా మరికొంత అనురాగాన్ని కోరేది.

## 2.

ఒకనాటి రాత్రి పదకొండు గంటలకు గుర్రమొకటి వచ్చి ఇంటిముందు ఆగిన చప్పుడు వారికి వినిపించింది. పనిపిల్ల మేడమీద నుంచి కిటికీ తెరచిచూచి, ఆ గుర్రంమీద వచ్చినతడు, డాక్టరు కొరకు వచ్చాడనీ, ఒక ఉత్తరం కూడా పట్టుకొచ్చాడనీ అడిగి తెలుసుకున్నది. 'నటాసీ' వెళ్ళి తలుపులు తెరచింది. పనిపిల్ల వెంట అతడు పడక గదిలోనికి వచ్చాడు. చార్లెస్ మోచేయి మీదలేచి, నటాసీని లాంతరు చూపమని, ఉత్తరం చూచాడు. డాక్టరుగారి భార్య సిగ్గుతో ముఖం గోడ వైపుకు త్రిప్పుకు పడుకున్నది.

'బెర్టా' క్షేత్రం వద్ద ఎవరికో కాలువిరిగినదనీ, వెంటనే బయలుదేరి రావలసినదనీ 'మిక్కిలి ప్రార్థిస్తూ' వ్రాయబడి వున్నది ఆ ఉత్తరంలో. టోటెనుంచి బెర్టాకు నల్లదారిన

దాదాపు పద్దెనిమిది మైళ్ళు ఉంటుంది. తనభర్త అర్ధరాత్రిళ్లో ప్రయాణం చెయ్యటం ఎలాగని, డాక్టరుగారి భార్య భయపడింది. ఒక జాము అని నెల పొడిచిన తర్వాత అయిన వస్తారని చెప్పి, ఆ వచ్చిన మనిషిని వెళ్ళమంది. డాక్టరు గారికి దారిచూపటానికి ఒక కుర్రవాణ్ణి ఎదురు పంపమని కూడా అతనితో చెప్పింది.

నాలుగింటికి, చార్లెస్ గట్టిగా బట్టకప్పుకొని బెర్టాకు బయలుదేరాడు. మంచంమీదినుంచి గుర్రంమీదికి మారినాడే గాని నిద్ర కాగా వదలక ఆ గుర్రపు నడక కుదుపుకు కునికి పాట్లు పడుతున్నాడు. ఇంతలో ఆ గుర్రం ఏదో మొక్కను చూచి బెదిరి ఒక్కసారి ముందుకు దూకింది. చార్లెస్ ఉలిక్కిపడి లేచి ఆ విరిగిపోయిన కాలును జ్ఞప్తికి తెచ్చుకొని, ఎముకలు విరిగితే ఏమి చెయ్యాలో తనకు తెలిసినదంతా నెమరు వేసుకోసాగాడు. తెల్లవారబోతూ ఉంది. మంచు కురవటం ఆగింది. ఆకుల్లేని కొమ్మలమీద పక్షులు అంటిపెట్టుకొని కూర్చొని ఆ వేకువన చలికి ఒళ్ళు ముడుచుకొంటూ ఉన్నై. పచ్చిక, మిట్టపల్లాలులేక కంటికి ఆనినంత వరకు కనపడుతూ ఉంది. ప్రభాతపు వెలుగులతో ఆకాశం వంగి ఆ సుదీర్ఘ వ్యాప్త సీమను ఎక్కడో దూరంగా చుంబిస్తూ ఉంది. అక్కడక్కడ క్షేత్రగృహాలను ఆవరించిఉన్న చెట్లగుబుర్లు విభూది ఛాయలో విశాలంగా వ్యాపించిఉన్న ఆ ప్రదేశంమీద ఊదా రంగు మచ్చలుగా ప్రకాశిస్తూ నిలబడిఉన్నై. చార్లెస్ మధ్యమధ్య కళ్ళుతెరిచి చూస్తూ, అలసటతోనూ ముంచుకు వస్తున్న నిద్రతోనూ మళ్ళీ అంతలోనే కునుకుపాట్లు పడుతూ వస్తున్నాడు. ఆ సుషుప్తావస్థలో అతనికి తనకు ఒక్కసారి రెండు విధా

లుగా — విద్యార్థిగా, గృహస్థునిగా — కనుపించసాగింది. ఇంతకుముందు భార్యతో ఏకశయ్యపై పరున్న దృశ్యం ఒకవంక, ప్రస్తుతం అభ్యసిస్తూ ఆసుపత్రి గదులలో రోగుల మధ్య తిరుగా ఉన్న దృశ్యం మరొకవంక కనిపిస్తున్నై. ప్రస్తుతం పీలుస్తున్న ప్రభాత పరిమళాలతో కలిసి అనాటి మందుల వాసనలు కూడా తగులుతున్నై. భార్య ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఒక చెవిలో ఇంకా వినబడుతూనే ఉన్నై. రెండో చెవికి ఆసుపత్రి మంచాల తెర "రింగు"ల శబ్దం వినబడుతుంది. చార్లెస్ 'వాసన్ విలీ' గ్రామంలోనుంచి పోతూ ఉండగా ఒక కందకం ప్రక్కన పచ్చికమీద కూర్చుని ఒక కుర్రవాడు కనుపించాడు.

"మీరేనా డాక్టరు" అన్నాడు, చార్లెస్‌ను చూచి ఆ కుర్రాడు. చార్లెస్ అవుననగానే ఆ కుర్రాడు చెప్పులు విడిచి చేత్తో పట్టుకొని గుర్రంముందు చిన్నపరుగున బయలుదేరాడు. రౌల్ట్ మోతుబరిరైతు. క్రిందటిరాత్రి అతను పొరుగింటికి వెళ్ళి వస్తూ కాలువిరగ కొట్టుకొన్నాడు. ఆయన భార్య రెండేళ్ళ క్రితం చనిపోయింది. ప్రస్తుతం ఇంట్లో కూతురుతప్ప ఆడదిక్కు వరూలేరు. చార్లెస్ ఈసంగతులన్నీ ఆకుర్రాడివలన తెలుసుకున్నాడు.

డొంకలో గాళ్లు పోనుపోను మరీ లోతుగ ఉన్నై. ఫార్మా నాలుగు అడుగుల దూరంలో వున్నది. ఆ కుర్రాడు ఒక కంచెలోనుంచి దూరివెళ్ళి గుర్రం గేటు దగ్గరకు వచ్చేప్పటికి అక్కడకు వచ్చి గేటు తెరచాడు. తడితడిగా వున్న పచ్చికమీద గుర్రం కాళ్ళు జారుతూ వున్నై. మధ్యమధ్య తల

సంతోషా చార్లెస్ చెల్లెళ్లను తప్పించుకొంటున్నారు. గ్రామస్తులనిచూచి కాపలా కుక్కలు గొలుసులను తెంచు కుంటూ మొరుగుతూ అరవసాగిన్నై. సూర్యోదయం ఎరుపెక్కింది.

క్షేత్రం చాల ఉల్లాసంగా వుంది. కొన్నిళ్ళను పెద్దపెద్ద గుర్రాలు లాగుతున్నై. ఒకమూల ఎత్తైనపెంటపోగునుంచి ఆవిర్లు వదులుతున్నది. కోళ్ళు బాతులు మేతమేస్తూ తీరిగ్గా తిరుగుతున్నై. వాటిమధ్య అయిదారు నెమళ్ళు కూడా ఉన్నై. [illegible] కొరకు 'క' ప్రాంతంలోని పెద్దపెద్దక్షేత్రాలలో నెమళ్ళను తప్పనిసరిగా పెంచుతుంటటం కద్దు. దూరంగా పెద్ద గొర్రెలమంద కనబడుతున్నది. ఆ చేయి కన్నసన్నని గోడలలో పెద్దధాన్యపుకొట్టు ఉన్నది. చావిట్లో రెండుబళ్ళు, సామానంతా తగిలించి నాలుగు నాగళ్ళున్నై. దూరంగా నీటి మడుగు దగ్గరనుండీ బాతులఅరుపులు గోలగా వినబడుతున్నవి.

డాక్టరును లోపలికి రమ్మనటానికి ఒకయువతి వాకిట్లోకి వచ్చింది. నీలంరంగు ఉన్ని బట్టలు వేసికొనివున్నది. వంటగదిలో నుంచి దారి చూపుతూ ఆమె డాక్టరును మేడపైకి తీసుకువెళ్ళు తున్నది. పెద్దగా లేస్తున్న మంట చుట్టూ కుండలలో జీతగాళ్ళకు అన్నాలు ఉడుకుతున్నై. వంటపాత్రలు గోడలకు వరసగా తగిలించి ఉన్నై. పొయ్యిమంట వెలుగులకు వాటి మీద తళుకుతీరు చలిత కాంతులు పడుతున్నై. కిటికీలలో నుంచి సూర్యుని తొలికాంతులు తొంగిచూస్తున్నై.

రోగిని చూడటానికి చార్లెస్ మేడ మీదకు వెళ్ళాడు. రౌల్ట్ కాస్తంత కప్పుకొని పండుకొనివున్నాడు. చెమటలు దిగ కారుతున్నవి. పొడ దేహం మనిషి. నీలికళ్ళు. మంచివాడు. చెవులదాకా పోగులు బట్టతల సమస్తా. యాభైసంవత్సరాలుంటై.

మంచం ప్రక్కనే ఒక కుర్చీమీద ఆసవ కలశం పెట్టి ఉన్నది. కొంచెం కొంచెం సేపటికి అతను అందులోనుంచి ఒక చుక్క తీసుకొని 'కాస్త స్థైర్యపడి' త్రాగుతూ ఉన్నాడు. అప్పటికి పదిహేను గంటలనుంచి అతను తనను తీసుకుపోవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తున్నాడు. కాని డాక్టరును చూడగానే పక్కమునుంచి లేచి సన్నగా మూలుగు సాగించాడు.

ఎముక ప్రమాదకరంగా ఏమీ విరుగలేదు. విరిగే ఎముకలన్నీ ఇలాగే విరిగితే చార్లెస్‌కదే పదివేలు. రోగి బాధలో ఉన్నప్పుడు డాక్టర్లు పాడేస్తూ ఉండేవి జ్ఞప్తికి తెచ్చుకొని, చార్లెస్ తనరోగిని చమత్కార భాషణములతోనూ, బుజ్జగింపులతోనూ ఓదార్చసాగాడు. పుండుమీద కారం చల్లినట్లయింది ఓదార్పు. కట్టుకట్టటానికి బద్దలకోసం చావిట్లోకి మనిషిని పంపారు. అందులో చార్లెస్ ఒకటిఏరి, దానిని బద్దలుగా చీల్చి, ఒక గాజు పెంకుతో దానిని నున్నగా చిత్రిక పట్టాడు. పనిమనిషి కట్లకు గుడ్డపీలికలు చించింది. రోగికుమార్తె ఎమ్మా మెత్తలు కుట్టింది.

ఎమ్మా గోళ్ళు అంత తెల్లగా ఉండటంచూచి చార్లెస్ ఆశ్చర్యపోయాడు. దంతపుబిళ్ళలలాగ నిగనిగలాడుతూ తీర్చి దిద్దినట్లున్నై ఆగోళ్ళు. చేతులుమాత్రం మరీ ఎర్రగానూ, లావైన వ్రేళ్ళతోనూ అందంగా లేవు. ఆమె చాలపొడగరి. శరీరంలో మెత్తదనం, ఒంపులూ కనుపించవు. ఆమెలో బాగుండేవి ఆమె కళ్ళు. అవి ముదురురంగులో ఉండి కనువెంట్రుకలు పొడవు కావటంవల్లను నల్లగా కనుపిస్తూ ఉంటై. సహజం బెదురులేని వాడిచూపులు.

ఎముకపాటుకు కట్టి కట్టుగట్టిన తర్వాత డాక్టరుగారిని రౌల్ట్ ఏమైనా కాస్త నంజి వెళ్ళవలసిందని కోరాడు.

చార్లెస్ క్రిందిగదిలోనికి వెళ్ళాడు. ఒకచిన్న బల్లమీద ఇద్దరకు ఫలహారపు ఏర్పాట్లుచేయబడి ఉన్నై. చార్లెస్, ఎమ్మా, రోగినిగురించి సంభాషణ ప్రారంభించి, వాతావరణమూ, దుర్భరమైన చలీ, రాత్రిళ్ళు పల్లెలో తిరుగుతూఉన్న తోడేళ్ళు మొదలైన సంగతుల్లోకిదిగారు. గదిలో చలిగాఉండి ఆమె తింటున్నంతసేపూ వణుకుతూనే ఉన్నది. ఆవణుకువలన ఆమె పెదవుల సంపూర్ణ స్వరూపాన్ని అతడు చూడగలిగాడు. సంభాషణ అప్పుడప్పుడు ఆగిపోగానే ఆమె పెదవులను అదో విధంగా పంటిక్రింద నొక్కి ఉంచేది. మెడచుట్టూ తెల్లని పట్టీ, మెత్తని జుట్టూ, మధ్యపాపటి. కణతలపైన నొక్కులు నొక్కులు జుట్టు – ఈవిధమయిన నొక్కులు మాత్రం మన పల్లెటూరి డాక్టరు తన జీవితంలో ఎన్నడూ చూచిఎరుగడు.

చార్లెస్ మేడమీదకు వెళ్ళి, రౌల్ట్ దగ్గర సెలవు పుచ్చుకొని దిగివచ్చేప్పటికి ఆమె కిటికీదగ్గ నిలబడి గాలికి పడిపోయిన చిక్కుడు మొక్కలవంక చూస్తూ ఉన్నది ఆమె అతని వైపుకు తిరిగి, 'ఏమిటి చూస్తున్నారు?' అన్నది.

'గుర్రపు కొరడా ఎక్కడ ఉన్నదో చూస్తున్నాను,' అని అతను, మంచంమీద, తలుపులచాటున, కుర్చీలక్రింద తడుములాడసాగాడు. అది గోడకూ ధాన్యంబస్తాలకూ సందున పడిపోయిందని ఎమ్మాచూచి బస్తాలమీదుగా వంగి అందుకోబోయింది. చార్లెస్ జంకు ఏమీ లేకుండా, ఆమెకు సహాయపడటానికి చటుక్కున వెళ్ళి, కొరడాకోసం తనచెయ్యిసాచా

చూశాడు. ఆమె మీదుగా వంగినపుడు ఆమె వీపు తనగుండెలకు రాసుకోవటం అతనికి తెలుస్తున్నది. ఆమెలేచి సిగ్గుతో కందిపోయి, తన భుజాల మీదుగా అతన్ని చూస్తూ అతని కోరడా అతని కందించింది.

రోగిని చూడటానికి మూడోనాడు వస్తానని చెప్పిన మనిషి, మర్నాడే వచ్చాడు. ఆ తర్వాత వారానికి రెండు సార్లు తప్పనిసరిగా రావటం సాగించాడు. ఈవారానికి రెండు సార్లు అనేది మధ్యమధ్యలో ఏదో పనుండి అటు వెళ్తూ వారింటికి వచ్చినట్లుగా వచ్చినది లెక్కగట్టుకోకుండానన్నమాట.

ఇలా జరుగుతూండగా రోగికి కులాసా చిక్కింది. నలభై ఆరురోజులకు రాల్ట్ ఆసరాలేకుండా నడవటానికి ప్రయత్నాలు మొదలు పెట్టాడు. చార్లెస్ చాల దిట్టమయిన వైద్యుడిగా పరిగణింపబడ సాగాడు. ఎటూట్, రోన్ లాంటి బస్తీలలో కూడ తనకు ఇంతకన్న బాగా అక్కడి వైద్యులెవరూ నయంచేయ లేరని రాల్ట్ అన్నాడు.

బెర్తా వెళ్ళటమంటే తనకు అంత కుతూహలమెందుకని చార్లెస్ ఆలోచించుకోలేదు. ఒకవేళ ఆ ప్రశ్న అతనికి కలిగినా, అదిచాలా కష్టమైన కేసు అనో, లేక ఫీజ్ రావలసి ఉన్నదనో సమాధానం చెప్పుకొని ఆ ప్రశ్నను త్రుంచివేసి ఉండేవాడు. అందుకేమీ సందేహంలేదు. కాని అతని నిస్సారమైన జీవితంలో ఆఇంటికి అతనిరాకపోకలను అంతమధురంగా చేస్తున్న కారణాలు నిజంగా అవేనా? ఆరోజుల్లో చార్లెస్ తెల్లవారక ముందే లేచేవాడు. గుర్రాన్నెక్కి రాల్ట్ ఇంటికి స్వారిమీద బయలుదేరేవాడు. బెర్తా చేరి బూట్లు శుభ్రంగా తుడుచుకొని

చేతులకు నల్లని చలి తొడుగులు వేసుకోనిగాని లోపలికి వచ్చే వాడు కాదు. ఆ ఆవరణలోకి తాను స్వాగతించేసుకుంటూ ప్రవేశించటం, ఇంటిలోకి వెళ్ళేప్పుడు తన భుజాలకు తగిలే తలుపుపుప్పొళ్ళ, ఆ ఇంటి గోడమీదనుంచి కూసే కోడిపుంజు, తనను ఎదురు వచ్చి పలకరించే నౌకరు కుర్రాళ్ళూ, అక్కడున్న సాంబంసించిన దంతా అతనికి ఎంతో బాగుండేది. తన చేతిలో చేయివేసి 'నా ప్రాణాలు కాపాడావు బాబూ' అనే రాల్ట్ అభినందనాలు అతనికెంతో తృప్తిని కలిగించేవి. ఎమ్మా చెప్పులు వేసుకొని వంటగదిలో నున్నని గచ్చుమీద నడుస్తూ చేసేశబ్దం అతని చెవులకు వింపుగా ఉండేది.

అతను ఇంటికి వెళ్ళేప్పుడు మెట్లవరకు ఎమ్మా అతని వెంట రావటం మామూలయింది. చాలాల్లోనుంచి నౌకర్లు అతని గుర్రాన్ని తీసుకురావటం ఆలస్యమైతే, ఆమె అతని ప్రక్కన అక్కడే నిలబడి ఉండేది. అంతకుముందే వెళ్ళొస్తానటం వెళ్ళొస్తున్నానటం అయిపోయేవి గనుక మాట్లాడటానికి ఏమీ ఉండేదికాదు. ఇద్దరూ ఊరికే నిలబడేవారు.

చార్లెస్ రాల్ట్ ఇంటికి వెళ్ళివస్తున్న మొదటిరోజుల్లో, అతని భార్య రోగికి ఎలాఉందని అడుగుతూనే ఉండేది అడగటమే కాదు. తన జమాఖర్చు పుస్తకంలో జమవైపున రాల్ట్ పేరు ఎక్కించటంకూడ జరిగింది. కాని ఆ రాల్ట్ అనే ఆయనకు ఒక కూతురున్నదని తెలిసిన తర్వాత ఎంతో ఆచూకి జరిపి ఆపిల్ల చదువుకున్నదనీ, 'ఆరితేరినదనీ' అల్లిక పనులూ భూగోళశాస్త్రం, చిత్రలేఖనం, సంగీతం వచ్చునీ తెలుసుకున్నది. దుఃఖం!

'అయితే ఆ కొంపను చెప్పేప్పుడు ఉపయోగముండాలో ఆలోచిస్తున్నట్టు లేదు. ఇంకా కొన్నాళ్ళు. కనకనే వాడలో తెలిసి చెడిపోయినా లెక్కచెయ్యకుండా మంచినీళ్ళ కొట్లు వేసుకు వెళుతుంటాడు. ఓసి గుడ్డాయిఖుండా!' అనుకున్నది చార్లెస్ భార్య.

తర్వాత ఏమన్నా అంటే ఆమెలో ఈర్ష్య ఏర్పడింది. మొదట్లో చాలు మాటలతో భర్తను సాధించసాగింది. ఆ సాధింపుల సారం చార్లెస్ బుర్రకు ఎక్కలేదు. తర్వాత ఇంకొంచెం సూటిగానే అడగటం సాగించింది. అల్లరి అప్పుడే మౌనం వహించి అతనేం మాట్లాడలేదు. చివరకు ఒకనాడు చార్లెస్ ఏ ఉద్దేశ్యంతో అక్కడకు వెళ్తున్నదీ అతన్ని ముఖాముఖి పట్టుకు అడిగింది. ఏమి జవాబు చెప్పాలో చార్లెస్‌కు తోచలేదు.

ఆమె ఆలోచనలో పడేది. 'అక్కడకు వెళ్ళేపని ఏమున్నది. రాల్ఫ్ లేచి తిరుగుతూ ఉన్నాడుగా! సరె సరె. తెలిసింది. ఇంకో మనిషి, ఒక మాయలమారిది అక్కడ ఉండి తీరాలి. ఈ మన ఆరాటమంతా దానికోసమే. ఈయనను బస్తీ కుర్రది కావాలన్నమాట!' అనుకొని మళ్ళీ సాగించేది.

'రాల్ఫ్ కూతురు బస్తీ పిల్లా! పోపో! దాని తాతగారు రైలు కాసుకోనేవాడు. దాని బాబాయి కొడుకు ఎవర్నో పట్టుకు తన్ని కోర్టుకెక్కాడు. ఒక మహారాణిలాగ సిల్కుగుడ్డలు వేసుకుని ఆదివారంనాడు చర్చికి వచ్చి డాబుసరి చెయ్యటానికి మాత్రం గొప్పదే. అందాక ఎందుకు? నిజము దాని అయ్య వేసిన మెట్ల

పైస సరిగ్గాకాకపోతే కనపడేది ఆయన బ్రతుకూ దాని బ్రతుకూ'

భార్యపోరు పడలేక చార్లెస్ అక్కడకు పోవటం మాను కున్నాడు. తర్వాత 'హెలా' ఎంతగానో వచ్చి అనురాగం కుదిపించి, ఇంకెన్నడూ అక్కడకు పోవద్దని బైబిల్ సాక్షిగా ప్రమాణం చేయించుకున్నది. ఆ విధంగ అతను మొట్టికాయ లతో కూర్చొపెట్టబడ్డాడు. అయినా అక్కడకు వెళ్ళాలనే తాపత్రయంతో అతను తన అసమర్థతకు లజ్జ పడేవాడు. ఎమ్మాకు తాను దూరమై పోయినందుకు పరిహారంగా ఆమెను ప్రేమించటం తన విధి అని ఆ అమాయకుడు ఆత్మవంచన చేసుకొనేవాడు.

అప్పుడప్పుడు కొడుకునద్ద నాలుగు రోజులు ఉండ టానికి చార్లెస్ తల్లి వస్తుండేది. వచ్చీ రాకముందే కోడలు అత్తకు పురి ఎక్కించేది, ఏమీ ఎరుగనట్లుగానే. ఆపైన అత్తా కోడళ్ళిద్దరూ అతన్ని అడకత్తెరలో పెట్టినట్లు నిగ్గదీసేవారు. మించినతిండి తింటున్నావనీ, దారినపోయే వాళ్ళందరనూ పిలచి మధువు ఇవ్వటం ఎందుకనీ, బనియన్లూ డ్రాయర్లూ ముతక గుడ్డలతో కుట్టించుకోకుండా ఆమూర్ఖపు పట్టుదల ఏమిటనీ అతని ఎముకలు కొరికేవాళ్ళు.

ఇలా ఉండగా ఒకనాడు "హెలా" ఆస్థి సంగతులు చూస్తున్న "నోటరి" ఆమె డబ్బుతీసుకు పరారి కావటం జరిగింది. ఆరువేల ఫ్రాంకుల కిమ్మతుచేసే ఒక ఓడలో ఆమెకు భాగమున్నదని, ఫ్రాంకా వీధిలో తనకు ఒక ఇల్లుకూడా ఉన్న దనీ ఆమె అదేపనిగ ప్రొగుతుండేది. కాని ఇన్ని ఉన్నా

అత్తగారింటికి ఆమె నాలుగు విరిగిపోయిన కొయ్యసామాన్లు, పాతగుడ్డలు తప్ప ఏమీ తీసుకురాకపోవటానికి కారణం తెలుసుకోవాలనే కుతూహలం ఆపుకోలేక చార్లెస్ తల్లి కోడలి స్థితిగతులను గురించి దర్యాప్తు సాగించింది. కోడలికి ఇల్లు ఉన్నమాట నిజమేగాని అది పునాదులతో సహా తాకట్టులో ఉంది. నోటరీ వద్ద ఆమె డబ్బు నిజంగ ఎంత ఉన్నదో భగవంతునికి తెలియాలి. ఇక ఓడలో ఆమెకున్న భాగం రెండువందల పౌనులేనని తేలింది. దగా చేసిందన్నమాట! ఈసంగతి తెలిసి చార్లెస్ తండ్రి చిందులు త్రొక్కుతూ ఆ కోపంలో కుర్చీకూడ ఒకటి నేలకువేసి విరగ్గొట్టి 'నత్తినరాణీ పెట్టితే ఏగాణి చేయని సన్యాసి ముండను తీసుకొచ్చికట్టి పిల్లవాడిగొంతు కోశావ'ని భార్యను నానా మాటలన్నాడు. సంగతంతా వివరంగా కనుక్కోవాలని కొడుకు దగ్గరకు వచ్చారు భార్యాభర్తలు. కావలసినంత రభస అయింది. హెలా చార్లెస్ మీదపడి అత్తమామల బారినుండి కాపాడవలసిందని మొత్తుకున్నది. కొడుకు భార్యను వెనక వేసుకురావటం చూచి తల్లీ తండ్రీ 'ఛీ' అన్నుకొని వచ్చేశారు.

కాని అంతటితో పోలేదు. ఒకనాడు చార్లెస్ భార్య దొడ్లో ఉతికిన బట్టలు ఆరవేస్తూ హఠాత్తుగా రక్తం కక్కటం మొదలు పెట్టింది. ఆ మర్నాడు చార్లెస్ భార్యవైపుకు వీపు పెట్టి కిటికీ తెర జరుపుతుండగా 'అయ్యో! భగవంతుడా!' అని దీర్ఘంగా నిట్టూర్చి తెలివి దప్పింది హెలా.

ఆమె చచ్చిపోయింది! విపరీతం!

అంత్యక్రియలు పూర్తయినవి. చార్లెస్ ఇంటికివచ్చాడు. క్రింద ఎవరూలేరు. మేడమీది పడకగదిలోనికి వెళ్ళాడు. మంచంమీద భార్య బట్టలు పడిఉన్నై. చీకటి పడేదాకా దిగులుగా అక్కడే నిలబడిపోయాడు.

ఎంతచెడ్డా, హెలాకు పాపం అతనంటే ప్రేమే ఉండేది!

ఒకనాడు రాల్ఫ్‌ఫిజ్ ఇవ్వటానికి చార్లెస్ వద్దకు వచ్చాడు. డెబ్బైఅయిదు ఫ్రాంకులు, ఒక టర్కీకోడిని పట్టుకు వచ్చాడు. చార్లెస్‌కు వచ్చిపడిన ఆపద ఆయన విన్నాడు. చార్లెస్ భుజంమీద చేయివేసి "నాకు తెలుసు భార్యపోవట మంటే ఏమిటో. ఒకప్పుడు నేనూ ఆదుఃఖ్ఖం అనుభవించినవాణ్ణే. పాపం మాఇంటిది పోయినప్పుడు నేను మనుష్యులపొత్తు సహించక ఎప్పుడూ పొలాలమీద ఒంటరిగా ఉంటుండేవాణ్ణి. ఒక చెట్టుక్రింద నిలబడి భగవంతుణ్ణి విసమని అర్థంలేనివాగుడు వాగేవాణ్ణి. ఇంకెందుకు నేను బ్రతకటం అనుకొనే వాణ్ణి. నిజంగా నాకుపిచ్చెత్తినట్లయి కూడునీళ్ళు మానేశాను. కాని చెబితే నమ్మవు. క్రమక్రమంగా రోజులు గడచినకొద్దీ ఆ దుఃఖపు తీవ్రత తగ్గసాగింది. కొన్నాళ్ళకు ఆదిగులంతా పోయింది, వదిలిపోయింది—కాదు, అడుగున బడిపోయిందను. ఎందు కంటే ఆ దుఃఖం బాపతు కొంత ఎక్కడో మనలో మిగిలిఉండి హృదయం అప్పుడప్పుడు బరువెక్కుతూవుంటుంది. కానిఒక్క సంగతి. అందరమూ ఏనాడో ఒకనాడు చావవలసిన వాళ్ళమే గనుక చచ్చిన వాళ్ళతో చావాలనుకోవటం సబబుకాదు. మనసు గట్టిచేసుకుంటే ఏమీలేదు. శుభ్రంగా మీరు మా ఇం టికి వస్తూ ఉండొచ్చు. మా అమ్మాయి మిమ్మల్ని గురించి ప

ఎంతగానో అడుగుతూ ఉంటుంది. మీరు మాయింటికి వస్తూ పోతూ వుంటే పిల్లలు మరుస్తారని అమ్మాయికూడ ఉద్దేశపడుతున్నది. వసంతకాలం రాబోతున్నది. మా బీళ్ళల్లో కుందేళ్ళను వేటాడవచ్చు. దానివలన మనస్సుకు కాస్త మార్పుంటుంది' అన్నాడు రాల్ట్.

చార్లెస్ ఆయన సలహా పాటించి మళ్ళీ బెర్ట్సా వెళ్ళడం మొదలు పెట్టాడు. అంతా వెనుకటిలాగానే అంటే అయిదు నెలల క్రితం వలెనే వున్నది. అధికమేమిటంటే రాల్ట్ ఇప్పుడు ఇంట్లోకి బయటకు తిరుగుతున్నందువలన పనులన్నీ చురుకుగా సాగుతూ క్షేత్రంలో ఇంకా సందడిగా ఉంటున్నది.

పాపం భార్యపోయి ఉన్నాడనే సానుభూతితో చార్లెస్‌ను రాల్ట్ కనిపెట్టి చూస్తుండేవాడు. తాను ఎదురైనప్పుడు టోపీతీసి పలుకరించ నక్కరలేదనేవాడు. చార్లెస్‌తో మాట్లాడేప్పుడు ఎంతో బుజ్జగింపుగా, మంచాన పడిన వాళ్ళతో మాట్లాడినట్లు మాట్లాడేవాడు. అంతేకాదు, డాక్టరుగారికి క్రీంగాని, పళ్ళుగాని తేకూడదా అని నౌకర్లమీద విసుక్కుంటున్నట్లు నటించేవాడుకూడ. దుఃఖోపశమన ప్రక్రియల్లో ఒక భాగంగా అవీ ఇవీ పిట్టకథలుచెప్పి నవ్విస్తుండేవాడు. తనకు నవ్వువస్తున్నందుకు చకితుడై చార్లెస్ స్వర్గీయ సహధర్మచారిణిని స్మరణకు తెచ్చుకొని వెంటనే ముఖం నల్లగా బెట్టేవాడు. ఇంతలో కాఫీవచ్చి ఆ ఆహూత స్మృతిని అదృశ్యం చేసేది.

ఒంటరి జీవితానికి అలవాటుపడినకొద్దీ అతడుభార్యను గురించి ఆలోచించటం తగ్గిపోయింది. అదీగాక తాను ఇపుడు

ఏ వేళకు భోంచేసినా ఎక్కడెక్కడ తిరిగి వచ్చినా అదుపుచేసే వాళ్ళు లేరు. భార్య చావటం కాస్త లాభసాటిగ కూడ తోచింది, అతనికి కలిగిన నష్టానికి అంతా జాలిపడి సానుభూతి చూపటంలో ప్రాక్టీసు కొద్దిగా పెరిగింది. మీసాలు దిద్దుకుంటూ అద్దంలోకి చూచి ఇదివరకటికన్న బాగున్నాననుకొనేవాడు. మొత్తంమీద హృదయానికి కాస్త హాయి, విశ్రాంతి చిక్కినట్లనిపించేది.

ఒకనాటి మధ్యాహ్నం చార్లెస్ బెర్టా వెళ్ళాడు. మరాడ వస్తున్నది. అంతా పొలం వెళ్ళారు. చార్లెస్ వంటింట్లోకి వెళ్ళాడు. ఎమ్మా ముందుగా కనిపించలేదు. కిటికీలన్నీ వేసి వున్నై. వాటిసందులగుండా సూర్యకిరణాలు సన్నంగా వంటింట్లో నేలమీద పడుతూ మరలి కప్పును తాకుతున్నై. బల్లల మీద ఎంగిలి గ్లాసులు అలాగే ఉన్నై. వాటిమీద ఈగలు ముసురుతూ అడుగున మిగిలిన యాపిల్ రసంలోపడి బజ్ మని ధ్వని చేస్తూ కొట్టుకుంటున్నవి. ఉక్కగా ఉంది. ఎమ్మా మేజోడు కుడుతూ పొయ్యివద్ద కిటికీ ప్రక్కనే కూర్చుని ఉన్నది. మెడ పట్టీ లేనందువలన ఆమె భుజాలమీద చెమటబిందువులు కనపడుతున్నవి. పొగగొట్టంలోనుంచి సూర్యరశ్మి పడుతూ పోయి గట్టుమీద మసికి మెత్తని మెరుపును కలిగిస్తున్నది.

ఏమైనా త్రాగమని ఆమె అతన్ని కోరింది. పల్లెల్లో అలా అడగటం రివాజు. వద్దన్నాడు చార్లెస్. ఎమ్మా బలవంత పెట్టసాగింది. తరువాత నవ్వుతూ తనతో కలిసి మధుపానం చేయవలసిందని కోరింది. "కురకో" సీసా తెచ్చి చెక్కమీదని చిన్న గ్లాసులు రెండు అందుకొని ఒకదానిలో నిండానూ రెండవదానిలో రెండుచుక్కలుమాత్రం వంచి అతనిగ్లాసుతో తనగ్లాసుని

కలిపి ఆ ఖాళీగ్లాసును పెదవులమధ్య పెట్టుకున్నది. తలవెనక్కు వంచి, విరిచినపెదవులతో, ముందుకు ఉబికిన గళంతో త్రాగ ప్రయత్నించి ఒక్క చుక్కయినా నోట్లోకి దిగకపోవటంచూచి నవ్వసాగింది. చక్కని పలువరుసనుంచి నాలుకచాపి ఆ ఒకటి రెండుచుక్కలను నాకటంతో గ్లాసు అడుగున నాలుకమచ్చలు పడినై. తర్వాత ఆమె తలవంచుకొని కుట్టుకుంటూ కూర్చున్నది. ఇద్దరిలో ఎవరూ మాట్లాడటంలేదు. గాలికి తలుపుసందు నుంచివస్తున్న దుమ్ము వంక చూస్తూ నిలబడ్డాడు చార్లెస్. దూరంగ ఎక్కడో గ్రుడ్డుపెట్టివెళ్తున్న కోడిపెట్ట కేకరింత వినపడుతున్నది. మధ్యమధ్య అరిచేత్తో చెంపలుతుడుచుకుంటూ, కుట్టుకుంటూ ఉన్నదిఎమ్మా.

ఆమె తనబడి సంగతులు చెప్తుంటే చార్లెస్ తన కాలేజీ సంగతులు చెప్పేవాడు. మాటలు దొర్లిపోతుండేవి. అతన్ని మేడమీదికి తన గదిలోకి తీసుకువెళ్ళి తాను చదువుకొనేనాటి సంగీతపు పుస్తకాలు, తనకు బహూకరింపబడిన చిన్నచిన్న పుస్తకాలు చూపించేది. చనిపోయిన తనతల్లిని గురించీ, ఆమె సమాధిని గురించీ చెప్పుకుపోతూ, ప్రతినెల మొదటిశుక్రవారం తనతల్లి సమాధిమీద పెట్టటానికి తోటలో తాను పూలు ఏ మళ్ళల్లో ఏరేదో అతనికి వేలుపెట్టి చూపేది.

చలికాలం పట్టణాలలో వుండటం తన కిష్టమనీ, ఎండాకాలంలోనైనా పగలు ప్రొద్దు ఎక్కువకావటం వలన ఆపల్లె ప్రాంతంలో ఆమెకు మరీతోచకుండా వుంటుందనీ చెప్పేది. మాట్లాడుతున్న విషయాన్ననుసరించి ఆమె కంఠం కొంచెంసేపు తేటగా, తర్వాత వాడిగా, అంతలోనే తేలిపోతూ మారు

తూ వుండేది. కొంత సేపటికి మాట పెగలిరాక అస్పష్టమై ఆగిపోయేది.

చార్లెస్ తన ఇంటికి వెళ్తూ దారిలో ఆమె మాటలను పొల్లుపోకుండా అన్నీ జ్ఞాపకం చేసుకుంటూ, ఆ మాటల్లో భావాన్ని తరచి చూస్తూ ఆ మాటలను బట్టి ఆమె పూర్వ జీవిత సరళి ఎలా వుండేదో ఊహించటానికి ప్రయత్నించేవాడు. కాని అతని ఆలోచనలు ఆమె స్వభావానికి ఒక ఆకృతిని ఇవ్వలేక పోయేవి. తనకు పరిచయమైన తొలి రోజులకూ ఇప్పటికీ కూడా అతను ఆమెలో ఏమీ మార్పును చూడలేక పోయేవాడు. పెళ్లయిన తర్వాత ఆమె ఎలా వుంటుందో, ఎవరిని చేసుకుంటుందో అని ఆశ్చర్యపడసాగేవాడు. కాని ఏం లాభం! ఆమె సాంద్రి సిరిగతులూ, ఆమె చక్కదనమూ తనకు దుర్లభమైనవిగా తోచేవి. అయినా ఏమాత్రం రూపం సద్దున్న కొద్దీ అతని కర్తవ్యముంగా కనుపించసాగేది. అతన్ని తోచనివ్వకుండ చేస్తూ ఏదో అతని చెవుల్లో జోరీగలాగ 'నీవు వివాహమాడితే' 'నీవు వివాహమాడితే' అని ధ్వని పెట్టసాగేది. ఆ రాత్రి అతనికి నిద్రపట్టలేదు. ఏదో పీకేపట్టుకున్నట్లు, దప్పికగా వున్నట్లు అనిపించింది. లేచి కూజాలో నీళ్ళు త్రాగి కిటికీ తెరచాడు. ఆకాశం నిర్మలంగా నక్షత్రాలతో మెరుస్తున్నది. ఎక్కడో దూరంగా కుక్కలు అరుస్తూ వున్నై. బెర్టా వైపుకు దృష్టి సారించాడు.

'సమయం దొరకగానే బయటపడతాను. ఇందులో పోయే దేమున్నది?' అనుకున్నాడు చార్లెస్. కాని సమయం అనేది అనుగడకక్కా దొరికినా తన మనసులో మాట సమయ

స్వార్తిగా నెమ్మదించే లోపలే, అతని పెళ్ళాం అందుకు పోయింది.

కూతుర్ని ఎవరి చేతిలోనైనా పెట్టి సాగనంపటానికి రౌల్ట్ కేమీ కష్టం లేదు. ఎందుకంటే ఆమె ఇంట్లో వుండి పనిపాటల్లో ఆయనకు సాయపడుతున్న దేమీ లేదు. చదువు కొన్న పిల్లకు వ్యవసాయం సంగతేం తెలుస్తుందని రౌల్ట్ సమాధానపడి ఊరుకొనేవాడు. కాకపోయినా వ్యవసాయంలో బాగుపడిం దెవరు ? బాగుపడటం అలావుంచి ప్రతిసంవత్సరం రౌల్ట్‌కు నష్టమే వస్తుండేది. అతను బేరంలో మొనగాడే. పంటలన్నీ పెద్దధరలకే అమ్మేవాడు. కాని వ్యవసాయంలో మెలకువ తెలీదు. ఆజమాయిషీ సరిగుండేదికాదు. ఎప్పుడూ జేబులోనుంచి డబ్బుతీసిన చెయ్యి తీసినట్లేవుండేది. తానుభవించే దానిలో ఖర్చుకు వెనుకాడేవాడుకాడు. నెగడు, తృప్తి అయిన భోజనం, మెత్తని పాన్పు, అతనికి తప్పనిసరిగా వుండాలి. ఒక చిన్న టేబిల్ మీద భోజనం తెచ్చి వంటింట్లో పెడితే ఒంటరిగా కూర్చొని భోంచేసేవాడు.

తన కూతురి సమక్షంలో వుండేప్పుడు చార్లెస్ పడే తొట్రుపాటును రౌల్ట్ గమనించక పోలేదు. ఎమ్మాను తన కిచ్చి పెళ్ళిచెయ్యమని చార్లెస్ అడగనే అడుగుతాడనుకొని అడిగితే ఏంచెయ్యాలో రౌల్ట్ ముందుగానే ఆలోచించుకున్నాడు. చార్లెస్ కాస్త చవ్వారకమని బాగానే తెలుసు. అతను నూటికి నూరుపాళ్ళు తన మనస్సుకు నచ్చిన అల్లుడు కూడకాదు. కాని మనిషి దగ్గర నిలకడవున్నది. దబ్బుంగలవాడు. పెద్దచదువు చదివాడు. కట్నాన్ని గురించి పట్టుబట్టడేది నిస్సం

శము. ఇవంతా ఆలోచించుకొని "అతను అడిగితే సరేనందాం" అనుకున్నాడు రాల్ఫ్. మైకేల్ ఏరునాళ్ళ సందర్భంలో ఒక మూడు రోజులుండి పోవటానికి చార్లెస్ రాల్ఫ్ ఇంటికి వచ్చాడు మొదటి రెండురోజులు హారించి పోయినాకే మూడవరోజు కూడ అయిపోయింది. ఇంటికి వెళ్ళిపోయేముందు ఒకపావు గంటనుంచి అతను మౌనం వహించాడు. అతన్ని సాగనంప టానికి రాల్ఫ్ కొంతదూరం వచ్చాడు. ఇద్దరూ కొంతదూరం కలిసి వచ్చిన తర్వాత ఇక రాల్ఫ్ వెనక్కి-మళ్ళబోతున్నాడు. చెప్పదలచుకుంటే ఇది మంచిఅవకాశం. నాలుగు అడుగులు వేసి చార్లెస్ మాట వినబడుతుండగా, "రాల్ఫ్ గారూ మిమ్మల్ని ఒకవిషయం అడుగుదామనుకుంటున్నాను." అన్నాడు.

'ఏమిటిసంగతి? బయటకు రానీ. అయితే ఈగొడవనాకే మీరా తెలియదనే అనుకుంటున్నాన్!' అన్నాడు రాల్ఫ్ తొణక కుండా నవ్వుతూ.

'రాల్ఫ్ గారూ...' నీళ్ళు నములుతున్నాడు చార్లెస్.

'ఏమిటి బ్వాయ్! నాపాపకు నాకు అంతకన్న కావలసిన దేమీ లేదు. అమ్మాయి మనసుకూడ అంతేననుకో. అయినా ఆమెను అడగకపోతే ఎలా? నేను ఇంటికి వెళుతున్నాను. "పండు" అయితే నీవు తిరిగి రానక్కరలేదు. ఎందుకు నలుగురూ చూడటం. అమ్మాయికికూడా మరీ లజ్జగా ఉంటుంది. అదిగో ఆ కిటికీ తెరుస్తాను అదే గుర్తు. నీప్రశ్నా ఆకంచెమీదకు వాగి చూచావంటే కనబడుతుంది.' అని రాల్ఫ్ వెళ్ళి పోయాడు.

చార్లెస్ పత్రాన్ని చెట్టుకు కట్టివేసి, కంచె వద్దకు వెళ్ళి కిటికీ వంకచూస్తూ నిలబడ్డాడు అర్థగంట గడచిపోయింది. ఇంకో పంధొనిమిది నిముషాలు గడచినై. గడియారంమీదికీ, కిటికీమీదకు మారుతున్న చూపులు. ఇంతలో గోడకు ఏదో కొట్టుకున్నట్లు గట్టి చప్పుడయింది. కిటికీ తెరువబడి ఇంకా ఊగుతూనే ఉన్నది.

మర్నాడు తొమ్మిదిగంటలకల్లా చార్లెస్ రాల్ట్ ఇంటికి వెళ్ళాడు. అతనులోనికి పోగానే ఎమ్మా లజ్జపడుతూ చిరునవ్వుతో ఆ సిగ్గును త్రోసి వెయ్యటానికి యత్నించింది. అల్లుడు కాబోతున్న చార్లెస్‌ను రాల్ట్ కౌగలించుకున్నాడు. తర్వాత పెళ్ళి కబుర్లలోనికి దిగారు. ఒక్క సంవత్సరమైనా గడవకముందే చార్లెస్ తిరిగి వివాహం మాడటం బొత్తిగ బాగుండదు గనుక వచ్చే సంవత్సరం వసంత కాలంలో వివాహం జరిగేట్లు అనుకున్నారు. చాల వ్యవధి ఉన్నదిగనుక వసంతం కొరకు నిరీక్షిస్తూ చలికాలం గడిపారు. ఎమ్మా తన వధుపర్కముల తయారులో నిమగ్నమై ఉంది. ఆ ఇంటికి చార్లెస్ వెళ్ళినపుడల్లాసంభాషణలో పెళ్ళికబుర్లు ఒక అంశంగా ఉండేవి పెళ్ళినాడు విందు ఏ గదిలో జరగాలి, ఎన్నిపేట్లు అవసరమవుతై, ఏమేమి వంటకాలు చేయించాలి, మొదలైన విషయాలు మాట్లాడుకొనేవారు.

# 3

ఒంటి గుర్రపు బళ్ళూ, టాంగాలూ, చర్మపు తెరలతో వసంత శకటాలు మొదలైన అన్నిరకాల వాహనములమీద పెండ్లికడనే అతిథులంతా జేరారు. దగ్గరపల్లెలనుంచి కుర్రకారు వ్యవసాయపు బళ్ళమీద అటుఇటూ ఊగుతూ పడిపోకుండా పనికర్రలు పట్టుకు నిలబడి వస్తున్నారు. ముప్పైమైళ్ళ దూరాన ఉన్న గాడర్ పిలీ నార్మన్ పిలీ, మొదలయిన ఊళ్ళనుంచికూడ బంధువులు వచ్చారు. ఉండిఉండి కంచె బయలుదేరడా చప్పుడు వినిపించేది. గేటుతెరవగానే ఒకబండి గుచుకువేస్తూ సరిగ్గా వాకిటి ముందుకువచ్చి ఆగేది. బండిలో వారు దిగి పట్టుకుపోయిన మోకాళ్ళు కాస్త రుద్దుకొని బళ్ళ విసుముకుంటూ నిలబడుతున్నారు. ఆడవారు తలకు ఖద్దరయిన రుమాళ్ళు కట్టి, బంగారు గడియారాలతో పల్లెనుస్తులతో దిగారు. మగపిల్లలు వారి తండ్రులు ధరించిన బట్టలలాంటివే వేసికొని ఆ క్రొత్తదుస్తులతో కాస్త పట్టిపట్టి తిరుగుతున్నారు. అందులో కొందరు క్రొత్త బూట్లు వేసికొని (వాళ్ళు పుట్టిన తర్వాత అదే తొలిసారి) ఇబ్బందిగా నడుస్తున్నారు. నౌకర్లు తక్కువ కావటంచేత పెళ్ళికి వచ్చిన మగవారువారి గుర్రాలను వారే కట్టివేసుకోటానికి పూనుకున్నారు.

చర్చి అక్కడకు మైలు దూరంకన్న లేకపోవటంవలన అంతా కాలినడకనే బయలుదేరారు. అసుభాగ్యం కాస్త

పూర్తి కాగానే మళ్ళీ తిరుగు ముఖంపట్టారు. రంగురంగుల దుస్తులతో నాను ఆ సన్నని కాలిబాటను రావటం పచ్చని పొలాల మధ్య ఒక పెద్ద రంగురుమాలు కదులాడుతున్నట్లుగా ఉన్నది.

కొద్దిదూరం అలా గుంపుగా వస్తూ క్రమంగా జట్లుజట్లుగా చీలి కబుర్లతో వెళ్ళి నడకనుబట్టారు. అందరి కన్నముందు ఫిడేలు వాద్యగాడు, అతని వెనుక వధూవరులూ వస్తున్నారు. ఆ వెనుక బంధువులు పిచ్చాపాటీ మాట్లాడు కుంటూ తీరికగా నడుస్తున్నారు. అందరికన్న వెనుక ఎవరూ చూడకుండా పిల్లలు ధాన్యపు కంకులు కోస్తూ, ఆటలాడు కుంటూ వస్తున్నారు. కాస్త పొడవై నేలను తాకుతున్న బట్ట లను సర్ది పైకి పట్టుకుంటూ గడ్డిపోచలు త్రుంచి తోచనట్టు ముని పళ్ళతో కొరుకుతూ విధేయత, అమాయకత్వం ఉట్టి పడేట్లు చూస్తూ చార్లెస్ నిలబడుతున్నాడు. రాల్ఫ్ క్రొత్త సిల్కు టోపీ పెట్టాడు. కోటు చేతులు వ్రేళ్ళుదాటుతున్నై. అతడు చార్లెస్ తల్లికి చేయిఅందించి ఆమె ప్రక్కనే వస్తు న్నాడు. చార్లెస్ తండ్రికి ఈ పల్లెటూర్ జనం కంటికి ఆనినట్లు లేదు. మిలిటరీ కోటు ఒకటి నీటు అయినది వేసుకొని తనకు తగిన ఒక పడుచుతో సరస సల్లాపాలు నెరుపుతూ వస్తున్నాడు. ఆమె సిగ్గుతో సందేహంతో ఏమీ బదులు మాట్లాడటంలేదు. ఫిడేలు వాద్యగాడు వాయించుకుంటూ, పెళ్ళివారు మరీ వెనుకబడగానే ఆగుతూ ముందు వెళ్తున్నాడు. వాయిద్యం హెచ్చుస్థాయిలో జోరున సాగిపోతున్నది. ఆధ్వనికి దారిప్రక్క చెట్లమీదాది పక్షులు బెదిరిఎగురుతూ అతడు దాటి పోగానే మళ్ళీ వాలుతున్నై.

ఇంటికి వచ్చిన తర్వాత విందులూ, వినోదాలూ, ఆటలూ పాటలతో సాయంకాలంవరకూ ఎంతో సందడిగా సంబరంగా గడచింది. బంధువులు చాలవరకు ఆనాటి రాత్రే తిరుగు ముఖంపట్టారు. శోభనంకూడ ఆరాత్రే ఏర్పాటు చెయ్యబడింది.

పెండ్లయిన మూడవనాడు నూతన దంపతులు వాళ్ళ ఇంటికి బయలు దేరారు. చార్లెస్ వైద్యం సరిపించి ఎక్కువ రోజులు ఆగటానికి వీల్లేకపోయింది. కూతురినీ అల్లుణ్ణీ చాల దూరం సాగనంపి వచ్చాడు రాల్ట్. తిరిగి వచ్చేప్పుడు కుమార్తెను ముద్దుపెట్టుకొని దిగులుగా బండిదిగాడు. పది అడుగులు వేసి వెనక్కు తిరిగి క్రమంగా దూరమైపోతున్న బండినంక చూస్తూ గాఢంగా నిట్టూర్చాడు. తర్వాత ఇంటికి వస్తూ ఎమ్మా వివాహం జరిగిన చర్చి కనుపించి అక్కడకు వెళ్ళాలనిపించింది. వెళ్ళినందువలన అన్నీ తలపుకువచ్చి మరింత కష్టం కలగటం తప్ప ఏమున్నదని ఇంటికి వెళ్ళిపోయాడు.

చార్లెస్ దంపతులు 'టోస్టే' లోని వారింటికి చేరేప్పటికి సాయంకాలం అయింది. డాక్టరుగారి క్రొత్త భార్యను చూడటానికి అమ్మలక్కలు కిటికీల వద్దకు చేరారు.

చార్లెస్ వృద్ధపరిచారిక గౌరవంగా వాకిట్లోకి ఎదురు వచ్చి, భోజనానికి కొద్ది ఆలస్యమున్నదంటూ క్షమార్పణ కోరి, క్రొత్త కోడలు ఒక్కసారి తన ఇల్లు చూచుకుంటే బాగుంటుందని సరసగా సూచించింది.

◆ ◆ ◆

చార్లెస్ పని ఇప్పుడు హాయిగ ఉంటున్నది. ఏదిగులూ లేదు. ఎమ్మాను ఎదురుగా కూర్చో పెట్టుకొని భోంచేయటం,

సాయంకాలం వేళ షికార్లు, ముంగురులను సవరించేప్పటి ఆమె చేతి సొగసు, కిటికీ గుబ్బను వ్రేలాడుతూ కనుపించే ఆమె టోపీ, ఇంకా ఎన్నో విషయాలు, అతడు తనకు ఏనాటికీ అందరాని వనుకున్నవి. అతన్ని సంతోష పరంపరలలో తేల్చేవి. ఉదయాన ఆమె తనప్రక్కన దిండుమీద తలపెట్టుకు పండుకొని ఉన్నప్పుడు, గులాబీలవంటి ఆమె చెక్కిళ్ళమీద ప్రభాత భాను కిరణాలు తచ్చాట్లాడటం చూస్తూ ఉండిపోయే వాడు. ఆమెముఖంలో ముఖం పెట్టి చూస్తున్నప్పుడు, ముఖ్యం గా ఆమె నిద్రనుండి లేచి కళ్ళు రెపరెపలాడించినపుడు ఆమె నేత్రాలు ఎప్పటికన్న చాల విశాలంగా కనుపించేవి. ఆవిశాల నయనాల లోతులలో అతని ఆరాధనా దృక్కులు మునిగి పోయేవి.

లేచి ఆసుపత్రికి ముస్తాబయ్యేవాడు. ఆమె కిటికీ వద్ద కూర్చుని, కిటికీ గడపమీద మోచేతులుమోపి, అతడు ములు చెప్పులు వేసుకోవటం, గుర్రమెక్కి బయలుదేరటం చూస్తుం డేది. జీనుమీద కూర్చుని చార్లెస్ ఒక్క ముద్దు విసిరేవాడు. ఆమె దానికి ప్రతిచుంబనాన్ని ప్రసాదించి కిటికీ మూసేది. చార్లెస్ గుర్రాన్ని అదిలించి బయలు దేరేవాడు. గతరాత్రి మధురస్మృతులు హృదయాన్ని ఆవరించి, ప్రశాంతమైన మన స్సుతో కృతార్థమైన తనువుతో తన మహాభాగ్యాన్ని తల పోస్తూ చార్లెస్ గుర్రంమీద వెళ్తూ ఉండేవాడు.

అతడు తన జీవితంలో సౌఖ్యమనేది ఏనాడెరుగును? చిన్నతనంలో బడికి వెళ్ళేప్పుడు మిగతాపిల్లలు మంచి మంచి గుడ్డలు వేసుకుంటూ, తనకన్న తెలివిగలవాళ్ళనిపించు

కుంటూ, తన పల్లెటూరి పాటలూ రోతగా ఉండే సంగతులూ చూసి హేళనచేస్తూ ఉండేవాళ్ళు. ఆవిధంగా ఒంటరిగా పలుకరించేవాళ్ళు లేకుండా బడిరోజులు గడిపాడు. ఇక వైద్యం చదివేరోజుల్లో పనిపిల్లను పెట్టుకొనేతాహతు అయినా లేక కఠినమైన దారిద్ర్యాన్ని అనుభవిస్తూ గడిపాడు. తర్వాత ఒక పద్నాలుగు మాసాలు ఆ చెయ్యిమారిన మనిషితో గృహస్థుగా గడిపాడు. ఆమె కాళ్ళు ప్రక్కమీద తడిసిన కట్టెలలాగ పడి ఉండేవి. కాని ఇప్పుడు, తాను పూవులలో పెట్టుకు పూజించుకున్న చిన్నారియువతి, శాశ్వతంగ తనదయింది. అతనికి ఇప్పుడు ప్రపంచమంతా ఆమెతో పొందుకోనే యున్నది. ఆమెతో తన సరస సల్లాపాలు చాలినంతగా ఉండటములేదని నొచ్చుకొనేవాడు. ఆమెను చూడటానికి అనుక్షణం అతనిహృదయం ఉవ్విళ్ళూరుతుండేది. ఇంటికి పరుగునవెళ్ళి రొప్పుతుంటూ చకచక మెడమెట్లు ఎక్కేవాడు. ఎమ్మా, పడకగదిలో ఎక్కువగా అద్దంముందు కూర్చొని ఉండేది. చప్పుడుగాకుండా వెళ్ళి ఆమెవీపు ముద్దుపెట్టుకొనేవాడు. ఆమె ఉలిక్కిపడి కేకపెట్టేది. ఆమె దువ్వెన, ఉంగరాలు, లేసులు తీసికొని వాటితో ఆటలాడకుండా ఉండలేక పొయ్యేవాడు. ఒకొక్కసారి ఆమెబుగ్గలు పొట్టబడేట్లుగానో, లేకుంటే ముంజేతుల వద్దనుంచి బట్టకప్పని ఆమె భుజాలవరకూ అంచెలంచెలుగానో ముద్దిడేవాడు. ఆమె విసుగ్గానూ చనువుగానూ అతన్ని నెట్టివేసేది. కొంగువదలని బిడ్డను తల్లి నెట్టివేసేట్లు.

వివాహం కాకముందు ఎమ్మా తన హృదయంలో ప్రణయభావాలు ప్రవేశించుతున్నట్లు గ్రహించింది. కాని ఇప్పుడు ఆ ప్రణయానికి సంబంధించిన తీయని అనుభవాలను

ఆమె ఎందుచేతనో పొందలేక పోతున్నది. ప్రేమను గురించి తాను ఊహించినదంతా భ్రమ అయి ఉంటుందని, తన ఆలోచనలు తప్పక తప్పుదారిన నడిచి ఉంటవని ఆమెకు అనిపించేది. పుస్తకాలలో చదవటానికి ఎంతో కమ్మగా ఉండే, 'ఆనందం' 'వాంఛ' 'కన్నుగానని తనం' మొదలైన పదాలను నిత్యానుభవంలో సరిఅయిన తాత్పర్యమేమిటో తెలుసుకోవటానికి ఆమె సతమతమైంది.

ఆమె పదమూడవఏట తండ్రి ఆమెను వెంటబెట్టుకు వెళ్ళి కాన్వెంటులో జేర్పించాడు. ఆమె ఆటలకు ఎక్కువగా వెళ్ళేదికాదు. 'ప్రశ్నోత్తర క్రైస్తవసారం' ఆమెకు కంఠోపాఠం. కఠినమైన ప్రశ్నలకు సరిఅయిన సమాధానం క్లాసు అంతటిలో ఎప్పుడూ తానే చెప్పేది. వైనపీఠముమీది సుగంధ వస్తువులనుండి వచ్చే పరిమళాలకూ, శీతల తరుచ్ఛాయలలో ప్రవహించు సెలయేళ్ళ స్వచ్ఛంద సౌందర్యానికీ, క్రొవ్వువత్తుల లలితకాంతులకూ ఆమె వివశురాలయ్యేది. ప్రార్థన సమయాల్లో ఆమెమనస్సు, తోటి మనస్సులతో కలియక గోడల మీంది చిత్తరువులపై నిలచేది.

వాటిలో, అశక్తమైన అజము, బల్లెపుపోట్లను గురి అయిన ప్రభుహృదయము, దారిప్రక్కన సిలువపై సొమ్మసిల్లిన క్రీస్తు, హృదయంలో అశాంతిని రేకెత్తించే ఇలాంటి చిత్రాలను ఆమె మిక్కిలి ప్రేమించేది. మతగురువు ప్రార్థనలు చదివేప్పుడు అందులో తరచుగా తగిలే, 'ప్రధానము' 'దేవవధువు' 'నేస్తము' 'అమర దాంపత్యము' మొదలైన పదాలు ఆమె యంతరంగమునందు వినూత్న మధురానుభూతులను చెలరేగ జేసేవి.

ఆమె పుట్టినదీ, పెరిగినదీ పల్లెవాతావరణంలో, పశువులూ, పాడీ, వ్యవసాయమూ మొదలైన విషయాలు ఆమెకు సుపరిచితాలే. ఆమె కళ్ళఎదుట ఎప్పుడూ కనుపించేది అట్టి ప్రశాంత వాతావరణమైనప్పటికీ, ఆమెమనస్సు అందుకు పూర్తిభిన్న రూపమయిన ఉత్కృత, విపరీత విషయాలను దేవులాడేది. సముద్రాన్ని చూడదలచుకుంటే తుఫానుతో అల్లకల్లోలమై విజృంభించినప్పుడే చూడాలి. ప్రకృతి సౌందర్యాన్ని ప్రళయానికి ఆస్కారమైన స్థితిలోనే చూడాలి. ఇలా ఉండేది ఆమెతత్వం. ఆమెప్రవృత్తి కళాత్మకంకాదు. భావాత్మకం. దృశ్యంకాదు ఆమెకోరేది; ఉద్రేకం. అందుచేతనే ప్రతివిషయం ఆమె భావోద్వేగాన్ని తృప్తిపరచేట్లు ఉండాలి. అలాగాక, తనహృదయాన్ని అప్పటికప్పుడు కలచలేని దేనినయినా సరే ఆమె త్రోసిపుచ్చేది.

ఆమె చదువుకొనే కాన్వెంటుకు ఒక ముసలావిడ ప్రతి నెలావచ్చి ఒకవారం అక్కడఉండి లినెన్‌బట్టలుకుట్టి వెళ్తూ ఉండేది. చిత్రమైనమనిషి ఆమె. బాగా బ్రతికినదేననీ, ఫ్రెంచి విప్లవంలో ఆమెవంశం నాశనమొనర్చబడిందనీ అంటారు. కాన్వెంటులోని పిల్లలు రహస్యంగా ఆమెవద్దకువెళ్ళి వస్తూండేవారు. ప్రణయమిళితమైన పాటలు ఆమెకు చాలవచ్చు. కుట్టుపనిచేస్తూ ఆపాటలు కూనిరాగంతో పాడుతూఉండేది. ఆమె కథలు చెపుతుంది. కబుర్లు ప్రోగుచేస్తుంది. చిన్నచిన్న పనులు చేసి పెడుతుంది. ఆమెచేతిలో ఏదో ఒకనవల ఎప్పుడూ ఉండేది. ఆడపిల్లలలో పెద్దవాళ్ళకు, అదయినా కొంతమందికే ఆపుస్తకం చదవటానికిచ్చేది. కాస్త తీరికకాగానే, తాను కూడా ఎంతోతృష్ణతో చదువసాగేది.

ఇక ఆ పుస్తకాలనిండా కనుపించేది, ప్రేమ, ప్రియులు, చక్కనిచుక్కలు పూపొదరిండ్లలో స్వర్గసీకుణాలతో మూర్ఛల్లిన విరహిణులూ, హేతువైన కౌతులూ, దౌడుతో గుండె లాగిన గుర్రాలూ, కారడవులూ, శాపాలూ, భాష్పములూ ముద్దులూ, వగలూ, చంద్రభాసిత సరోవర విహారాలూ, సుగుణాల ప్రోపులును, కాంచనచేలురును, నవసిత హృదయులునైన ఉదాత్తనాయకులూ, కోయిలలూ ఇంకా ఇలాంటివే ఎన్నో, ఒక అనువాదాలు ఎమ్మా ఏవో పురాతనపుస్తకాలు అదేపనిగ చదివింది. ఇప్పుడామెకు పదిహేనో సంవత్సరం. తర్వాత 'వాల్టర్ స్కాట్' రచనలు చదవటంజరిగి చరిత్రాత్మక విషయాలను గురించి కుతూహలం ఏర్పడింది. అందులోని నాయకులశౌర్యం నాయికల సాహసం ఆమెను ఎంతో ఆకర్షించేవి. ఒక పురాతనసౌధం. ఆ సౌధాగ్రంలో శీనవత్నోజ నాయిక. తెల్లని తురాయిగుచ్చిన తలపాగతో ఒకనల్లని ఉత్తమాశ్వముమీద శరవేగంతో ఆమెను చేరవచ్చుచున్న అశ్వికుడు. అతనికోసం ఆమె గడ్డంక్రింద చేయిపెట్టుకొని కిటికీ గోడకు మోచేయి ఆనుకుతో కూర్చొని నిరీక్షిస్తున్నది. ఆనాయిక తానుఅయితే ఎంత బాగుండునని ఎమ్మా అనుకొనేది.

తనతల్లి చనిపోయిందని ఇంటివద్దనుంచి వార్త అందినపుడు ఎమ్మా ఎంతగానో ఏడ్చింది. ఆదుఃఖంలో ఇంటికి ఉత్తరం వ్రాస్తూ తాను చనిపోయినపుడు తన తల్లినిపూడ్చిన గోతిలోనే తననుకూడ పూడ్చిపెట్టవలసిందని వ్రాసింది. దిగులు పడి తోచక అటు ఇటు తిరుగుతుండేది. ధైర్యం చెప్పటానికి తండ్రి వచ్చాడొకనాడు. సామాన్యులు చేరాని భావా

శిఖరాలను చేరగలిగినందుకు ఎమ్మా తనను తాను అభినందించుకొన్నది.

ఇంటికి వచ్చిన తర్వాత ఇంటిపనులలో నిమగ్నమై ఆమె దుఃఖాన్ని కొంతవరకు మరచింది. కాని త్వరలోనే ఆ పల్లె వాతావరణంతో విసుగుజెంది మళ్ళీ కాన్వెంట్‌కు వెళ్తే బాగుండుననుకొన్నది. ఇంతిలో చార్లెస్ డాక్టరుగా వారింటికి రావటం జరిగింది.

ఆమె చదివిన నవలన్నీ కలసి ఆమె మనస్సులో ప్రతిష్ఠించిన ఊహాతీతపురుష విగ్రహం ఆమె చార్లెస్‌ను చూచిన తర్వాత పునాదులవరకూ కదలిపడిపోయింది. భవిష్యత్తులో తాను అనుభవించేదిగాని తెలిసికొనేదిగాని ఇంకేమీ ఉండబోదని ఆమె నిరాశ చేసుకున్నది.

ఏదో విచిత్రమైన వాంఛ ఇంతకాలమునుండి కావ్యగగనాన గులాబిరంగు రెక్కలు విప్పి తిరుగుతున్నట్లు అనిపించేది. తనలో ఏర్పడుతున్న చంచలతను పురుష సాంగత్యమువలన కలిగిన మనోవికారమునుబట్టి ఆ నిగూఢ వాంఛ తనను లోగొనినట్లు ఆమె భావించింది. తాను ఆవిధంగా కలలుగనిన మహానందమంటే తాను ప్రస్తుతం గడుపుతున్న నిర్వికార జీవితమేనని ఆమె నమ్మలేకపోతున్నది.

దాంపత్య సౌఖ్యాన్ని గురించిన ఊహాలతో ఆమె మనస్సు నిండిపోయేది. ఏవో కడు దూరపుతావులు, అచ్చట ప్రియుని కౌగిలిలో రేయిఅంతా గడపి అలసటతో కళ్ళు తెరచేప్పటికిపలుకరించే చక్కని ప్రభాతాలు, పట్టుతెరలుకప్పిన శకటాలలో పర్వత సానువులలో ప్రయాణాలు, జలపాత మంద్రధ్వను

లతోనూ గోత్రాలగుంపుల మువ్వల మోతలతోనూ కలసి వినిపించే అశ్వికుని గీతం, ఆమె మనస్సులో మెరసేవి. ఎర్ర బారిన సూర్యుడు పశ్చిమాద్రినుండి జారిపోతున్న తరుణంలో ఫలవృక్షాల ప్రాణగంధాన్ని మోసుకువచ్చే కమ్మని గాలి పీలుస్తూ సముద్రపుటొడ్డున ఆ అస్తమయ సౌందర్యాన్ని చూస్తూ నిలబడాలనిపించేది. ప్రియుని వేళ్ళకు తనవేళ్ళు పెనవైచి భవనపు ప్రాంగణంలో ఇద్దరూ ఒకటిగ నిలబడి అనంతాకాశం అంతటా వెలిగే నక్షత్రాలవంక చూస్తూ భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలోచనలలో నిమగ్నమైఉండే దృశ్యాన్ని, కలగనేది. కొన్నికొన్ని ప్రదేశాల్లో మాత్రమే చెట్లు చేమలు ఏపుగా పెరుగుతై. అలాగే, సౌఖ్యం, ఆనందం వెల్లివిరియటానికి కూడ ప్రకృతిలోని కొన్ని రమణీయ ప్రదేశాలు మాత్రమే తగినవని ఆమె భావించేది.

తన మనసులోని ఆవేదనను ఎవరితోనైనా చెప్పుకొని ఊరట పొందుదామని ఆమె అనుకొని ఉండవచ్చు. కాని అస్పష్టమైన, అంతుపొరకని తన అశాంతిని ఏమని చెప్పాలి? చెప్పటానికి మాటలుగాని, అవకాశంగాని, సాహసంగాని ఆమెకు చిక్కలేదు.

అయినా, చార్లెస్ ఆమె అశాంతినిగురించి తెలుసుకోవాలనుకొంటే, ఆ ఆలోచనే అతనికి తట్టిఉంటే, ఒక్కసారి అతనికళ్ళు ఆమెమనసును చూడగలిగినట్లయితే, తనహృదయం అతనికి కనకాభిషేకం చేసిఉండేదని ఎమ్మా అనుకొనేది. కాని వారిహొత్తు దీర్ఘం అవుతున్నకొద్దీ ఆమెకు అతనంటే విరక్తికూడ తీవ్రమవుతూ ఉన్నది.

చార్లెస్ మాటలలో స్వారస్యం లేదు. అసలు ఏమీ లేదు, ఆ చప్పని మాటల్లో. భావనాబలమూ, చమత్కారమూ, శ్రీమనిఃకూహలా లోపించి అతని నోటినుంచి చిలుకపలుకులు దొర్లుతుండేవి. తనజన్మలో థియేటరుకు వెళ్ళలేదని తానే చెప్పాడు. ఈదలేడు. కత్తిపట్టలేడు. తుపాకికాల్చటం తెలీదు. ఆమె ఒకనాడు స్వారికి సంబంధించిన ఏదో మాటకు అర్థం అడిగితే, తెలియదన్నాడు.

మగవాడైన మనిషి అన్ని విషయాల్లో అనుభవజ్ఞుడై సమస్త రంగములలోనూ రాణించాలి. ప్రేమికున కుండవలసిన మగటిమిని చూపి; జీవితంలోని సౌఖ్యాలను రుచిచూపుతూ, జీవితమర్మము లన్నింటిలోకి తననేస్తాన్ని నడిపించుకు వెళ్ళాలి. అవున్నా? కాని చార్లెస్ ఉన్నాడే అతనిదగ్గర ఎవరూ ఏమీ నేర్చుకొనేది లేదు. ఏమీ తెలీదు. తెలియదనే చింతకూడ లేదు. తనభార్య సుఖంగానే ఉంటున్నదని అతని అభిప్రాయం. కాని ఆమెమాత్రం అతని నిర్వికారమూ, నిశ్చింతా చూస్తుంటే, ఆ సంతృప్తి, సుఖమూ ఆ కృతఘ్నునికి తనవల్లనేగదా లభించిన వని తలచుకొని, ఉళ్ళుమండేది.

అయినా గృహిణిగా ఆమెచాల సమర్థత చూపేది. రోగులకు బిల్లులు పంపేటప్పుడు, వ్యాపహారికంగాగాక, ఫీజును గురించి చాల మర్యాదగా నేర్పుగా వ్రాసేది. ఎవరైనా అతిథివస్తే ఆతిథ్యంలోగాని, భోజనంలోగాని ఎక్కడా లోటు అనేది ఉండేదికాదు. ఒక్కొక్కసారి చార్లెస్ రోగులను చూచు కొని ఇంటికి వచ్చేప్పటికి పదిగంటలు, ఒక్కొక్కసారి అర్థరాత్రి కూడ అయ్యేది. పనిమనిషి ఉండేదికాదు. భోజనం ఆమే

నడిపించేది. తినేప్పుడు ఉసులుగా ఉండటానికి చార్లెస్ కోటు విప్పేసేవాడు. తాను ఎవరెవరిని చూడటానికి వెళ్ళినదీ, ఏవ ఊళ్ళు వెళ్ళి వచ్చినదీ, ఎవరికి ఏమందు వాడినదీ చెప్పకు పోయేవాడు. తనశ్రమకు తానే తృప్తిపడి, ప్లేట్లలో ఏమీ లేకుండా తుడుచుకుతిని మంచంఎక్కి వెల్లికిలబడి గురక పెట్టేవాడు.

చార్లెస్‌తల్లి ఎప్పుడయినా కొడుకు యింటికి వస్తూ ఉండేది. కాని ఆమెకు ఈ కోడలిపద్ధతి ఏమీ నచ్చలేదు. ఆమెవన్నీ స్థితికిమించిన ఆలోచనలని ముసలావిడ అభిప్రాయం. తనకోడలు వాడే పంచదార, వెలిగించే క్రొవ్వువత్తులూ ఒక పెద్ద బంగళాలోఉండే కుటుంబానికి సరిపోయేట్లున్నై. ఎమ్మా ఒక్కపూట పొయ్యిలో పెటుతున్న కట్టెలతో పాతికమందికి అన్నం, కూరలూ అన్నీ వండవచ్చు. ఇలాఉంది కొడుకు కాపురం. మాంసం తీసుకొనేప్పుడు తూనిక సరిగా ఉందో లేదో చూడటం మంచిదని చెప్పేది కోడలితో. వాడగా మిగిలిన వస్తువులూ, దినుసులూ భద్రంగాదాచేది. అత్తగారి సలహాలను ఎమ్మా ఎదిరించేదికాదు. రోజుఅంతా 'ఇదుగో చూడమ్మాయ్' అని ముసలామె 'అలాగేలెండి' అని కోడలూ ఒకరిమీద ఒకరికి కోపం మండిపోతూ, పైకి చాలమెత్తగా, మర్యాదగా మాట్లాడుకోవటం జరిగేది.

ఇద్దరిమధ్యా ఏమనాలో చార్లెస్‌కు తెలిసేదికాదు. తల్లిఅంటే గౌరవమున్నది. భార్యమీద అంతులేనితీపి. తల్లి చెప్పేవన్నీ మంచిమాటలే. భార్యలో లోపం అంతకన్న లేదు. తల్లి వెళ్ళిపోయిన తర్వాత చార్లెస్ ఆమెసలహాలు ఎమ్మాకు

సూచనప్రాయంగా అందించటానికి సాహసించేవాడు: ఎమ్మా వెంటనే అతనిసలహా అఘోరించినట్లు ఉన్నా[illegible], అతని రోగులవద్దకు అతన్ని సాగనంపేది.

ఇలా ఉంటుండగా సెప్టెంబరు మాసాంతాన ఆ [illegible]జీవితంలో ఒక ప్రముఖ సంఘటన జరగటం తటస్థించింది: ఆంపర్‌విలి జమీందారునుంచి వారికి ఆహ్వానం అందింది.

గడచిన వేసవిలో ఆ జమీందారుగారికి నోట్లో పుండు ఏర్పడింది. చార్లెస్ దానిని అదునుకు ఆపరేషన్ చేసి కుదిర్చాడు. తర్వాత చార్లెస్‌కు ఫీజు ఇవ్వటానికి వచ్చిన జమీందారుగారి మనిషి చార్లెస్ తోటలో మంచి అందమైన 'చెర్రీ' పూలు చూచి ఆసంగతి జమీందారుతో అన్నాడు. జమీందారు చార్లెస్‌వద్ద చెర్రీ అంట్లు తెప్పించుకొని అందుకు తన కృతజ్ఞత తెలియ పరచటానికి చార్లెస్ ఇంటికి స్వయంగ వచ్చాడు ఆ సందర్భంలో ఆయన ఎమ్మా వర్చస్సును, పద్ధతులను మెచ్చుకోకుండా ఉండలేకపోయ్యాడు. చార్లెస్ దంపతులను తన నివాసానికి ఆహ్వానించటం మర్యాదకు భిన్నంకాదేమోననీ, అందువలన కలిగే చెరుపు ఏమీ లేదనీ జమీందారుగారు అభిప్రాయపడి ఒక విందు సందర్భంలో వారికి ఆహ్వానం పంపాడు.

ఒక బుధవారంనాడు చార్లెస్ దంపతులు వారిబగ్గీలో మధ్యాహ్నం మూడింటికి బయలుదేరి దీపాలు పెట్టే వేళకు జమీందారుగారి భవనానికి చేరుకున్నారు.

# 4

జమీందారుగారి మహలు నవీనపద్ధతులలో నిర్మించబడి కుడి ఎడమలకు దీర్ఘంగా వ్యాపించి ఉన్నది. భవనంముందు అంత వెడల్పునా మూడు మెట్లు ఉన్నై. భవనం ముందల విశాలమైదానంలో ఎత్తయిన చెట్లున్నవి. చిన్నచిన్న పూబొదల మధ్య పశువులు మేస్తూ విశ్రాంతిగా తిరుగుతూ ఉన్నై. చార్లెస్ రెండు మెట్లు ఎక్కేప్పటికి నౌకర్లు ఎదురువచ్చారు. జమీందారు గారు కూడవచ్చి ఎమ్మాకు చేయి అందించి లోనికి తీసుకువెళ్ళారు

హాలు అంతా పాలరాయి పరచి ఎంతో వైభవంగా ఉన్నది. హాలులోకి రాగానే ఎదురుగా పైకి వెళ్ళేమెట్లూ, ఎడమచేతివైపున తోటలోనికి దారితీసే నడవగదీ ఉన్నై. ఆ గదిలో నుంచి ఆటలగదిలోకి వెళ్ళవచ్చు. ఎమ్మా ఆగదిలో నుంచి లోనికివెళ్తూ ఉంటే అక్కడ ఎవరో ఘరానా వ్యక్తులు మెడపట్టీలూ, ఉన్నతోద్యోగ చిహ్నాలూ ధరించి ఉల్లాసంగా 'బిలియర్డ్స్' ఆడుతూ కనుపించారు. వెనకటి జమీందార్ల చిత్రాలు, వాటి అడుగున వారి పేర్లనూ, ఘనతనూ తెలుపుతూ, గోడలకు తగిలించి ఉన్నై.

జమీందారు ఎమ్మాను లోనికి తీసుకు వెళ్ళి జమీందారిణికి పరిచయం చేశాడు. ఆమె ఎమ్మాను ఎంతో ఆప్యాయంగా పలుకరించి, అదివరకు ఆమెతో ఎంతో పరిచయమున్నట్లు, చాల స్వతంత్రంగా మాట్లాడసాగింది. కోటు

బొత్తాములో అందమైనపూలు ధరించి మగవారు నెగడు చుట్టూ నిలబడి స్త్రీలతో కబుర్లు చెప్తూ ఉన్నారు.

ఏడు గంటలకు డిన్నరు ప్రారంభమైంది. అతిథుల్లో ఎక్కువమంది మగవారు. వారంతా హాలులో కూర్చున్నారు. ఆడవాళ్ళు భోజనాల గదిలో జమీందారు కుటుంబంతో కలసి కూరుచున్నారు. ఆగదిలో అప్పుడు వెలుగుతూనే పూల గుత్తుల ఘుమఘుమలతో, మాంస భక్ష్యముల కమ్మని వాసనలతో ఎమ్మా ఉక్కిరిబిక్కిరయింది. ఉట్టిదీపములు రజిత పాత్రలమీద మిలమిలలతో ప్రతిబింబిస్తున్నై. మంచిమంచి ఎండ్రలు వడ్డించబడినై. బల్లమీద బారున పండ్ల బుట్టలూ, పుష్పగుచ్ఛాలూ కనబడుతున్నై. పట్టుమేజోళ్ళు, తెల్లని మెడపట్టీ, లేసుఅంచుల అంగాధరించి గంభీరమైన వర్చస్సుతో నౌకరు అతిథుల భుజాల మధ్యగా ఎంతో చాకచక్యంగా అప్రమత్తుడై వడ్డిస్తున్నాడు.

గ్లాసుల నిండా హిమంకలిపిన షాంపేను వడ్డించారు. ఆ పానీయపు చల్లదనం ఆమె పెదవులకు తగలగానే ఎమ్మాకు ఒళ్ళు జలదరించింది. ఆమె తన జీవితంలో దానిమ్మగింజ కొరకటంగాని, అరటిపండు రుచిచూడటంగాని అదేతొలిసారి. ఇక్కడ చక్కెరకూడ ఎంతో తెల్లగా, మెత్తగా ఉన్నది.

కొంచెంసేపటికి ఆడవారు నృత్యానికిముస్తాబు కావటానికి పైకి వెళ్ళారు తొలినృత్యానికి సిద్ధమవుతున్న నాట్యతారవలె ఎమ్మా చాల నిశితమయిన జాగరూకతతో ముస్తాబు అయింది. కేశాలంకారకుడు ఒకతను సూచించిన విధంగా

కేశాలంకరణ చేసికొన్నది. ప్రక్కమీద భద్రంగా పరచిన ఉల్లి పొరవంటి మస్లిన్ పావడా తీసికొని ధరించింది.

చార్లెస్ వేసుకువచ్చిన శాలీ చాలని బ్రౌజు వత్తు కుంటున్నది.

'నేను ఈ అవతారంతో డ్యాన్సు చెయ్యటం రోతగ ఉంటుందేమో.'

'డ్యాన్సా!' అన్నది ఎమ్మా.

“ఆఁ”

“మతిపోయిందా ఏమిటి! నవ్వుతారు చూచినవాళ్ళు. చూస్తూకూర్చో. అంతేగాని ఎక్కడయినా డాక్టర్లు డ్యాన్సు చేస్తారా?” అన్నది ఎమ్మా.

చార్లెస్ మళ్ళీ మాట్లాడకుండా, ఆమె అలంకరణ పూర్తిగావటానికి ఎదురుచూస్తూ, గదిలో పచార్లు చేస్తూ ఉన్నాడు.

వెనుక నిలబడి అద్దంలో అతడామె బింబాన్ని చూ చాడు. ఆమె కళ్ళు ఎంతో నల్లగా మెరుస్తున్నై. ఆమె కుంత లాలు వంపులు తిరిగి నీలికాంతులను జిమ్ముతున్నయ్. ఆమె కొప్పులో ఒక గులాబి సన్నితమైన కాడమీద నిలబడి అల్ల లాడుతూ ఉన్నది. ఆమె ధరించిన బూడిదరంగు షెఫాన్ దుస్తుకు గులాబీ గుత్తి ఒకటి బరువుగా గుచ్చి ఉన్నది.

చార్లెస్ దొంగచాటుగవచ్చి ఆమె భుజం ముద్దెట్టు కున్నాడు. “ఛా. ఊరుకో. విసిగిస్తావ్.” అన్నది ఎమ్మా. నృత్య వాద్యాలు ఆరంభించటం వారికి వినబడుతున్నది. పరు

గిత్తాలనే కుతూహలాన్ని కష్టంమీద అపుకుంటూ ఎమ్మా వేగంగ నడుస్తూ క్రిందిక బయలుదేరింది. ఆచ్ఛాదితనృత్యం ప్రారంభమైనది. అతిథులు క్రొత్తవారు వస్తున్నకొద్దీ హాలులో జనం నిండుతున్నారు. ఆనృత్యం అయిపోవటంతో కబుర్లు చెప్పుకుంటూ ప్రక్కల నిలబడి ఉన్నవారికీ, పెద్ద పెద్ద పళ్ళెములలో అవీ ఇవీ పెట్టుకొని ప్రక్క-ప్రక్కల తిరుగుతున్న నౌకర్లకూ ఖాళీ ఏర్పడింది. ఆడవాళ్ళు కూర్చున్న వరుసలలో టపటపలాడుతున్న రంగుల విసనకర్రలూ, చేతిలోని పూల గుత్తుల చాటునుంచి ఛాయగా కనబడుతున్న చిరునవ్వులూ లేచిగుళ్ళవంటి వ్రేళ్ళమధ్య నలుగుతున్న బంగారుమూతల అత్తరుబుడ్లూ, లేసు కుచ్చులూ, రవ్వలబ్రోచీలూ, ఒళ్ళల గాజులూ కనబడుతున్నై.

తన జోడావచ్చి మొనవ్రేళ్ళు పట్టుకు లేపి, తాను ఆతనిప్రక్కన నృత్యారంభ సంజ్ఞకొరకు వేచి నిలబడినపుడు ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది, కాని ఆభయం త్వరలోనే పోయి, సంగీతంలో అడుగు కలుపుతూ, వాజూకుగా మెడ కదుపుతూ ఆమె నాట్యక్రమంలో జరిగిపోసాగింది. మిగతా వాద్యాలు ఆగిపోయి, ఫిడేలు ఒక్కటే కొన్నికొన్ని శ్రుతులు పలుకుతున్నప్పుడు ఆమె పెదవులమీద చిరునవ్వు తొణికిసలాడేది. అంతలో మళ్ళీ వాద్యాలన్నీ చెలరేగేవి. సంగీతాన్ని నృత్యం అందుకొనేది. నృత్యవేగానికి పాదాలు వలయంగా లేస్తూ ఒకదాని నొకటి తాకుతున్నయ్. చేతులు కలుస్తూ, అంతలోనే మారుతున్నై. చూపులలో చూపులు నిలుస్తున్నయ్.

ఎమ్మాకు రెండుమూడు అడుగుల దూరంలో నీలిరంగు కోటు ధరించిన ఒకయువకుడు, ఎంతో వెలగల ముత్యాలు ధరించిన ఒకయువతి, ఇటలీలోని ప్రాచీన శిల్పవైభవాన్ని గురించి ముచ్చటిస్తున్నారు. మరియొకచెవితో ఎమ్మా తనకు ఏమీ అర్థంకాకుండా ఉన్న మరొక సంభాషణ వింటున్నది. ఒకయువకుడు ఇంగ్లండులో ఒక కందకాలపందెంలో 'అరబెల్లా' 'రోములస్'లను ఓడించి రెండువేలపౌనులు తానెలా గెల్చుకున్నదీ చెబుతున్నాడు. ఇంకొకాయన తనరైతులు మరీ స్థూలకాయులై పోతున్నారని గొణుగుతుంటే, మరొకాయన తన గుర్రంపేరు అచ్చులో తప్పుబడిందని నొచ్చుకుంటున్నాడు.

క్రమంగా నృత్యశాలలో రద్దీ తగ్గిపోసాగింది. దీపాలు మసకబారుతున్నై. అతిథులు ఆటమీదకు మళ్ళారు. ఒక నౌకరు వెళ్ళి కిటకీఅద్దాలు పగులగొట్టేసరికి ఎమ్మా ఆధ్వనికి అటుతిరిగి చూచింది. కిటకీలవద్దచేరి ఆ సంబరాన్ని చూస్తున్న పేదరైతులు కనుపించారు. అప్పుడామెకు 'బెర్టా' జ్ఞప్తికి వచ్చింది. వాళ్ళ వ్యవసాయమూ, ఇల్లూ, వాళ్ళనాన్న, పాలల్లో వెన్నచిలుకుతూ తానూ, అన్నీ కళ్ళముందు కనుపించసాగినై. ఈవిందూ, వినోదాలూ, కలగాదు నిజమేనని తన మనస్సును నమ్మించుకోవలసి వస్తున్న ఈ మహానంద సమయంలో, అద్దంలోవలె స్పష్టంగా తనమనస్సులో మెలగే తన వాస్తవ జీవితస్మృతులు అంతులేకుండ అడుగున పడిపోయినై. అందులో ఉన్నదామె!

అప్పుడు. అప్పటి అనుభవంతప్ప గతమంతా ఛాయామాత్రంగ ఆమెకు తోచింది. భవిష్యత్తుకుకూడ ఇపుడామె మన

స్సులో అంతకన్న స్థానంలేదు. రాత్రిభోజనం ఏర్పాట్లుయిన్నై. జర్మనీ, స్పెయినుదేశాల మేలిరకపు ద్రాక్షాసవం తలమునుగ వడ్డించబడింది. పుడ్డింగూ, పళ్ళరసాల్లో మాగిన మాంసమూ రుచ్యమైన చేపలూ ఆరగించి, అతిథులు ఒక్కొక్కరు ఇళ్ళకు బయలుదేరారు. కుర్చీలు క్రమంగా ఖాళీఅవుతున్నై. కొందరు మాత్రం చీట్లాడుతూ ఉన్నారు. ఫిడేలు వాద్యగాళ్ళు మంట పుడుతున్న వ్రేళ్ళను నాలుకకు అద్దుకుంటున్నారు. చార్లెస్ ఒకతలుపుకు ఆనుకొని కునికిపాట్లు పడుతున్నాడు.

అప్పటికి తెల్లవారుఝాము మూడయింది. 'వాజ్'అనే నృత్యం ప్రారంభమయింది— సంగీతం ఒకటోకాలంలో ఉంటే నృత్యం మూడవకాలంలో నడవాలి. ఎమ్మాకు ఈనృత్యం తెలీదు. జమీందారుగారి భార్య, కుమార్తె ఈనృత్యంలో పాల్గొంటున్నారు. రాత్రికి అక్కడే ఉండిపోదలుచుకొన్న పది పన్నెండుమందికన్న అతిథులు ఎక్కువగాలేరు.

ఒకాయన, అతన్నంతా 'వికామ్టి'అని పిలుస్తారు' వచ్చి ఎమ్మాను నాట్యంలో పాల్గొనమని, 'మీకేం సందేహం వద్దు. చాల బాగ చేయగలరు. రండి'అని కూర్చున్నచోటు నుంచి లేపాడు.

మెల్లగా ప్రారంభమై, నృత్యం స్థాయినందుకున్నది. ఎమ్మా అతనితో కలసి గిరునతిరుగుతున్నది. చుట్టూ ఉన్న జంతా, దీపాలు, కుర్చీలు, బల్లలూ, నేల గిరగిర తిరిగిపోతున్నది.

ఎమ్మా బట్టలు డ్రాయర్ వరకు వలయాకారంగా లేస్తు న్నై. వారికాళ్ళు పెనవైచుకుంటున్నై. పైకెత్తిన ఆమె

ముఖంలో అతను ముఖం దించి చూస్తున్నాడు. ఇంతలో ఆమెను ఒళ్ళు తిరగటం ప్రారంభించి నృత్యం సరిపించేది. మళ్ళీ వెంటనే ఎప్పటికన్న వేగంగా 'వికాష్టో' ఆమెను తీసికొని నృత్యభంగిమలో రయ్యిన నాట్యశాల ఈదరినుండి ఆదరికి వెళ్ళిపోయేవాడు. ఆమె ఆ ఉధృతానికి ఊపిరాడక, తూలిపడినంతపనై అతని గుండెలమీద తల వ్రేలాడవేసేది. అప్పుడతడు చాల మెల్లగా, గిరున తిరుగుతూనే, ఆమెను ప్రక్కకు తీసుకువెళ్ళి కూర్చోబెట్టాడు. ఆమె రెండుచేతులతో కళ్ళుమూసుకొని గోడకు చేరగిలబడింది.

తర్వాత కొంతసేపటికి, తెల్లవారబోతూ ఉండగా అతిథులు నాట్యం సరిపించి పండుకోబోయారు.

చార్లెస్ కాళ్ళీడ్చుకుంటూ మేడమీదకు చేరాడు. కాళ్ళు తేలిపోతున్నై. పాపం ఆ మానవుడు అయిదుగంటల సేపు చీట్లపేకచూస్తూ అలాగే నిలబడ్డాడు. కాని వాళ్ళు ఆడే ఆట ఏమిటో ఎలాగో అతనికి అంతుబట్టనేలేదు. ఎటుతిరిగీ మానం ఇక్కడ చెల్లేరకం కాములెమ్మనుకొని, అతడు కాళ్ళను నొక్కివేస్తున్న తనబూట్లు తీసివేసి, 'అమ్మయ్య!' అనుకున్నాడు.

ఇంకా చీకటిగా ఉంది. ఎమ్మా భుజాలమీదుగా శాలువా ఒకటి వేసికొని, కిటికీతెరచి గడ్డంక్రింద చెయిపెట్టి కూర్చున్నది. ఇంక కొద్దిసేపట్లో ఈ ఇంద్రభోగాన్ని ఆమె వదలిపెట్టి వెళ్ళాలి. తప్పదు. అందుచేత ఆమె నిద్రపోక అసలు తనఉనికి ఆ భోగాలమధ్యనే వసేభ్రమను కోరి అనుభవిస్తూ అలాగే కూర్చున్నది.

తెల్లవారిపోయింది. చార్లెస్ లేచి ఒక నౌకరును పట్టుకొని గుర్రాన్ని బండికి వేయించాడు. మరికొందరు నౌకర్లు వాళ్ళసామాను సర్ది అందించారు. జమీందారుగారి దగ్గర, వారి సతీమణివద్ద చాల నమ్రతగా సెలవుపుచ్చుకొని చార్లెస్ దంపతులు ఇంటికి బయలుదేరారు.

ఎమ్మా ఏమీ మాట్లాడకుండా, దొర్లిపోతున్న బండి చక్రాలవంక శూన్యంగాచూస్తూ కూర్చున్నది. ఇంతలో రాత్రి తనతో నృత్యంచేసిన వికౌంట్, మరికొందరూ వారిబండి దాటవేసుకొని వేగంగా వెళ్ళిపోతున్నారు. "ఆ వెళ్ళేది 'వికౌంట్' కాదూ?" అనుకున్నది ఎమ్మా. తలెత్తి చూచింది వాళ్ళప్పటికి చాలదూరం వెళ్ళిపోయారు.

అయిదారు ఫర్లాంగులు వెళ్ళినతర్వాత గుర్రపు సామాను ఏదో తెగి చార్లెస్ బండిదిగాడు. అప్పుడతనికి గుర్రపు కాళ్ళదగ్గర ఏదో కనుపించి, తీసుకొని చూచాడు. అది సిగరెట్ కేసు. ఆకుపచ్చ సిల్కులైనింగ్ వేసిఉన్నది. లోన రెండు సిగరెట్లుకూడ ఉన్నై.

"సాయంత్రం భోంచేసి కాల్చుకోవచ్చు" అన్నాడు చార్లెస్.

"అయితే నీవు సిగరెట్లు కాలుస్తావా" అన్నది ఎమ్మా.

"ఎప్పుడైనా కాలుస్తాను. కాల్చటానికి ఏమైనా దొరికితే" అన్నాడు చార్లెస్.

దొరికినది జేబులో వేసుకొని చార్లెస్ కొరడా ఆడించాడు. ఇంటికి వెళ్ళేప్పటికి భోజనమింకా తయారుకాలేదు.

ఎమ్మా సూచిపడింది. అస్సైన పనిమనిషి నటాసీ ఏదో మాట ఎదురుచెప్పింది.

'ఎంతపొగరు! అసలు నీవు అక్కరలేదు. వెళ్ళిపో' అన్నది ఎమ్మా.

తర్వాత కాసేపటికి ఉల్లిపాయల పులుసుతో భోజనం తయారయింది.

వాళ్ళు భోంచేస్తూ ఉండగా నటాసీ వెక్కి వెక్కి ఏడ్వటం వినపడింది. 'నిజంగానే కోప్పడ్డావా?' అన్నాడు చార్లెస్. 'అవును కోప్పడ్డాను. ఎవరు అడ్డంవచ్చేది?' అన్నది ఎమ్మా. నటాసీ ప్రక్కలు వేస్తూ ఉంటే, చలి గాచుకోవటానికి వారిద్దరూ వంటింట్లోకి వెళ్ళారు. చార్లెస్ సిగరెట్టు ముట్టించాడు. పెదవులు విరుస్తూ, మాటిమాటికి ఊస్తూ, తన వెనుక్కు పెట్టి దమ్ము పీలుస్తున్నాడు చార్లెస్. అతన్ని చూచి, 'ఇదుగో చూడు, అది నీవు భరాయించటానికేనా!' అన్నది ఎమ్మా, నీవేనా ఆ సిగరెట్టు కాల్చాల్సిన మనిషివన్నట్లు.

చార్లెస్ సిగరెట్ అక్కడపెట్టి, ఒక్క గుక్క నీళ్ళు త్రాగటానికి పంపువద్దకు వెళ్ళాడు. మెరుపులాగ ముందుకు వంగి, ఎమ్మా ఆ సిగరెట్ కేసు సామాన్లు చెక్కమీదకు విసిరి వేసింది.

ఆ మరుసటిరోజు ఎలా గడిచిందో ఎమ్మాకే తెలియాలి. కాలవాహిని అంతవరకూవచ్చి ఆరోజుదగ్గర ఆగిపోయినట్లున్నది. ఆరోజుఅంతా తోటలో అటుఇటు తిరుగుతూ గడపింది. తనకు సుపరిచితమైన ఆతోటలోని మొక్కలవంక పూలమళ్ళవంక, ఇంతకాలంనుంచి ఈ క్షుద్రవిషయాల మధ్య

నేనా అన్నట్లు వింతగా చూచేది. ఆవిందు, నృత్యాలూ అప్పుడే మనసును చాల దూరమైపోతున్నై. మహోల్లాసంలో మునిగి తేలిన మొన్నకూ, జీవంలేని ఈనేటికీ మధ్య కనపడుతూఉన్న అగాధాన్ని కల్పించిన అజ్ఞాతనకి, ఏదో! భూకంపం ఒక్క త్రుటిలో భూమిని బ్రద్దలుకొట్టి పాతాళాన్నంటే పగుళ్ళను సృష్టించినట్లు, మొన్నటివిందు ఆమె జీవితాన్ని భిన్నంచేసి అందులోపూడని అగాధాన్ని ఏర్పరచింది. ఏమయినా విధికి తలఒగ్గక తప్పేదేమున్నది? విందునాడు ధరించిన బట్టలు భద్రంగా మడచి సొరుగులో సర్ది పెట్టింది. "ముఖమల్" చెప్పులవంక ఒక్కసారి చూచుకున్నది. వాటిఅడుగున నాట్యశాల గచ్చుమీది మైనం అంటుకొని పసుపువర్ణంగా ఉన్నై. ఆమె హృదయానికికూడ అలాంటిదే సంభవించింది. ఐశ్వర్యము, భోగములకు సంబంధించినదేదో ఆమె హృదయానికి అలుముకొన్నది. ఇక అది ఎన్నటికీపోదు.

ఉన్నకొద్దీ ఆమెకదే ఆలోచనయింది. బుధవారంరాగానే ఆమె "సరిగ్గా వారం... రెండువారాలు... ఈబుధవారానికి నెల. అప్పుడు నేను అక్కడ ఆవిందులో ఉన్నాను." అనుకొని నిట్టూర్చేది. క్రమక్రమంగా ఆవిందులోని వ్యక్తులముఖాలు అస్పష్టమవుతున్నై. ఆసంగీతం అంతస్పష్టంగా ఇప్పుడు ఆమె చెవుల్లో మ్రోగటంలేదు. ఆనాకస్లూ, గతులూ బాగా జ్ఞాపకం రావటంలేదు. ఆవిందుకు సంబంధించిన హంగులు ఆమెమరచినా, ఆవిందూ, ఆనాటిఅనుభవాలూ ఆమెహృదయంలో కలిగించిన వెలితిమాత్రం అలాగే నిలిచిపోయింది.

# 5

నటాషని తీసి వేసి ఎమ్మా ఒక పధ్నాలుగు సంవత్స రాల పిల్లను, నౌకరుగా ఏర్పాటుచేసింది. నటాషా కన్నీరు మున్నీరుగ ఏడుస్తూ "టోటే" వదిలి వెళ్ళిపోయింది. నూలు టోపీ పెట్టుకోవద్దనీ, పెద్దవారిని "ఏమండీ" అనాలనీ, మంచి నీళ్ళు ఇచ్చేటప్పుడు పళ్ళెంలో పెట్టుకు తీసుకురావాలనీ, గదిలో ఎవరైనా ఉన్నప్పుడు తలుపు తట్టకుండా లోనికి రాకూడదనీ, బట్టలు పెట్టె సర్దటం, గంజిపెట్టటం నేర్పింది. వీటి అన్నిటికి తోడు తనకు అలంకారం చెయ్యటం కూడ నేర్పింది. ఆ పిల్ల తన "దాసీ" గా కూడ వ్యవహరించగలందులకు అలాచేసింది. తనను ఎక్కడ తీసివేస్తుందోనని ఆ క్రొత్త పిల్ల చెప్పినదల్లా నోరెత్తకుండ చేస్తూ ఉండేది. రాత్రిపూట ఎమ్మా తాళం చెవులు అరమరకు తగిలించే అట్టిపెట్టేది. ఆపనిపిల్ల ఫెలిసిటీ, ఒక గుప్పెడు పంచదార రోజూ రాత్రివేళ పండుకోబోయే ప్పుడు రహస్యంగా తీసుకువెళ్ళి, దేవుని స్మరించుకున్న తర్వాత పలుకువదలకుండా తినివేసేది. ఒకొక్క రోజు మధ్యాహ్నంవేళ, ఎమ్మాను పండుకోనిచ్చి, కాస్త నాలుగు దిక్కులకూ కాలు సాగించి, టపామోసే కుర్రనాళ్ళతో బాతాఖానీ కొట్టి వచ్చేది.

చార్లెస్ మాత్రం వానరానీ, వరదరానీ, పిలుపుఅందిన చోటుకల్లా దారి అనక, డొంక అనకపోతూనే ఉన్నాడు. అతని పర్యటనలో జ్వరంతో మండిపోతున్న శరీరాలు, అవ

సాన దశో సమీపించినవారి మరణయాతన, ఆపరేషన్ చేసినప్పుడు ముఖానికి చిమ్మించి కొట్టే రక్తం పరిచయమవుతూ ఉండేవి. ఒక్కొక్కచోట కోడిగ్రుడ్డు అట్లుతో ఆతిథ్యం తగలటం కూడకద్దు. తిరిగి ఇంటికి వచ్చేప్పటికి అతనికొరకు నెగడూ, మంచి భోజనం, వసతిగా కూర్చొని తినటానికి పెద్దకుర్చీ, సుకుమారమయిన భార్య సిద్ధంగా ఉండేవి సుకుమారమైనదే కాదు, ఆమె పరిమళ భరితమైన సౌందర్యవతి. ఆ పరిమళం, ఎంత ఆశ్చర్యకరమైనదంటే ఆమె ధరించే బట్టలమీది సువాసనలు ఆమె దేహంనుంచి వాటికి అబ్బినవా అనిపించేవి.

అటువంటి భార్యతో అతనికి చీకూచింతా లేకుండ గడిచిపోతున్నది. అతని వైద్యాన్ని గురించి బాగా పేరు బడింది. అంతా అతన్ని అభిమానించేవారు. కల్లకపటం లేని మనిషి. త్రాగుడు మొదలైన దుర్భ్యాసాలు లేవు. మనిషిలో మెతక ప్రకోపాలేదు. పడిశెం, శ్లేష్మం కుదర్చటంలో ప్రత్యేకమైన నేర్పు చూపేవాడు. వాస్తవంగా అతనికి రోగుల ప్రాణాలపై చాల శ్రద్ధ ఉండేది ఆ కారణంచేత అతడు ఉపశాంతి మందులు, వాంతి కలిగించేవి, లేకుంటే కాళ్ళు వేడి నీళ్ళతో కడిగించటం, జలగను పట్టించటం తప్ప ఇంకలోతుకు పోయేవాడు కాదు. అంటే అతనికి శస్త్రచికిత్స తెలియదని కాదు. పశువుల డాక్టరుతో సమంగా రక్తంకళ్ళ చూసేవాడు ఒక్కొక్క ఆపరేషనులో. పన్ను పీకటానికి అతనికి వరే పనిముట్లతో పని లేదు. తన చెయ్యిచాలు.

అతడు రాత్రిభోజనం కాగానే వైద్యానికి సంబంధించిన పుస్తకం ముందు పెట్టుకొని, భుక్తాయాసంతోనూ, గది

లోని చక్కాగానూ నిద్రంలో పడేవాడు. ఎమ్మా అతన్ని చూసి పెదవి విరిచేది శక్తి సామర్థ్యాలు కలిగి, రాత్రిళ్ళకు రాత్రిళ్ళు పుస్తకాలతో గడుపుతూ, పెద్దపెద్ద ఉద్యోగాలలో తలనెరిసే ప్రతిభావంతులైన పురుషులను తలచుకొని, తనకు అటు వంటి భర్త దొరకకూడదా అనుకొనేది. చార్లెస్ బొవరీ పేరు పత్రికలకెక్కి, అందరూ అతని పేరు చెప్పుకొంటూ, దేశ మంతా అతని పేరు తెలిస్తే ఆ బొవరీ వంశంలో పెండ్లాడినందుకు ఆమె ఎంతో గర్వించి ఉండేది. కాని చార్లెస్‌కు ఉన్నతమైన ఆశయాలే లేవు. ఈమధ్య అతడు ఇంకో డాక్టరును ఒక కేసులో సలహాకొరకు తీసుకువస్తే, ఆ డాక్టరు రోగి మంచం వద్దనే అందరిముందు అతన్ని చాల చులకనగ మాట్లాడి కించపర చాడు. ఆరాత్రి చార్లెస్ ఇంటివద్ద ఎమ్మాతో ఆవిషయం చెప్పగా ఆమె ఆ డాక్టరును తిట్టిపోసింది. అందుకు ఆమెను చార్లెస్ ఎంతో మెచ్చుకున్నాడు, అతని మనసు కరిగి, కళ్ళల్లో నీళ్ళు తిరిగినై. ఆమెచూపిన సానుభూతికి కృతజ్ఞతగా ఆమెను నుదిటి మీద ముద్దెట్టుకున్నాడు. ఎమ్మా అవమానంతో దహించుకు పోయి, అతణ్ణి కొట్టబుద్ధిపుట్టి మానుకొని వెళ్ళి కిటికీరెక్కలు తెరచి, “ఎంతవృద్ధుడు! ఎంతవృద్ధుడు!” అనుకుంటూ నిల బడింది.

అదీగాక అతనితో సరిపెట్టుకోవటం ఆమెకు నానాటికి కుదరకుండా పోతున్నది. వయస్సువచ్చిన కొద్దీ అతడు అడవి మనిషిలాగ అవుతున్నాడు. భోజనంతర్వాత పళ్ళు నాలుకతో చీకేవాడు. సూప్ త్రాగేప్పుడు అతని గుటకలు కుడితిత్రాగే జంతువు గుటకల్లాగ వినిపించేవి. ఒళ్ళువస్తున్నకొద్దీ గుండ్రంగా

గట్టిగ ఉబుకుతున్న. అతని బుగ్గలు అతని గుడ్డను కోసటి లోనికి ఒత్తి వేస్తున్న వేమో ననిపించేది.

'ఎప్పుడైనా ఎమ్మా తాను ఒకపుస్తకంలో చదివిన సంగతినో, ఒకనవలలోని కథాభాగాన్నో, నాటకమో, లేక వార్తాపత్రికలో ఫ్యాషన్‌ను గురించిన విషయాలనో అతనితో ముచ్చటించేది. ఎందుకంటే, చార్లెస్ అనబడే అన్యక్తి ఎప్పుడైనా సరే చెప్పినది వింటాడు. విన్నది ఒప్పుకుంటాడు. ఎమ్మాకు కుక్కపిల్లకూడ అంతే. పొయిలోని కట్టెలు, గోడ మీద గడియారంకూడ అంతే. విని ఊరుకుంటాయి.

తన జీవితాన్నంతా మార్చివేసే సంఘటన ఏదో అకస్మాత్తుగా జరుగుతుందని ఆమె తన అంతరంగంలో ఎదురు చూస్తూ ఉండేది. ఓడ పగిలిపోయి నడిసముద్రంలో ఉన్న నావికునివలె, ఎంతదూరంలోనైనా సరే తనను ఒడ్డుకు చేర్చగల నావ ఏదైనా కనపడుతుందేమోనని ఆమె ఎడారిలాంటి తన జీవితంలోకి దృష్టి సారించి చూచేది. ఆమె ఎదురుచూచే నావ ఏదో, అది ఏగాలికి కొట్టుకు వస్తుందో, ఏ ఒడ్డుకు చేరుస్తుందో ఆమెకు తెలీదు. కాని ప్రతి ఉదయం నిద్రలేస్తూ ఆ నావ వచ్చేది ఈ రోజే ననుకొనేది. ఆరోజు ఏనావా రాకుండానే గడిచిపోయేది. సాయంకాలం, దిగులు గుండెతో "రేపు" అనుకొనేది ఎమ్మా.

ఆమె జమీందారుగారి విందుకు వెళ్ళినది అక్టోబరులో. మళ్ళీ అక్టోబరు వచ్చింది. జమీందారుగారు విందు చేస్తారేమో మళ్ళీ పిలుస్తారేమో ననుకున్నది. అక్టోబరు వెళ్ళి

పోయింది జమీందారుగారు మాత్రం పిలవనూ లేరు, తలవనూ లేరు.

అందుకే కుంటా గడచిపోతున్న పగళ్ళూ, రాత్రులమధ్య తాను అచేతనంగా, వ్యర్థంగా పడిఉన్నది. తనకు నిన్న ఎంతో ఈ రోజూ అంతే, రేపూ అంతే. చూచేదానిలోగాని, చేసే దానిలోగాని మార్పులేదు. కొందరి జీవితాల్లో ఏదో ఒక సంఘటన, మార్పు ఉత్సాహాన్ని కలిగించేది ఒకటయినా జరుగుతుంది. కాని తనకు జీవితం ఏనాటికీ ఇంతే. తన ఖర్మ! ఆమె భవిష్యత్తు ఒకచీకటిగది. ఆగది చివర ఉన్నది గట్టిగా బిగించబడిన తలుపు.

ఇది వరకు ఆమె పియానో వాయించేది. బొమ్మలు గీసేది. అవీ ఇవీ పుస్తకాలు చదువుతూ ఉండేది. సంగీతం వినేదెవరు? బొమ్మలు చూచేదెవరు? ఇంక చదివేదేమిటి? అందుచేత అన్నీవదిలేసింది, పట్టకారు ఎర్రగా కాలేవరకూ నెగడులో నిప్పులు సర్దుతూనో, వర్షం కురుస్తుంటే అలాగే చూస్తూనో కూర్చునేది.

ముఖ్యంగా భోజనాల సమయంలో ఆమెకు బ్రతుకంతా చీదరగా కనుపించేది. కళ్ళుపోయేట్లు పొగలులేచే ఆ పొయ్యి, కదిలించితే కిర్రుమనే తలుపూ, తేమగా ఉండే ఆగదిగోడలూ, జిగటలు సాగుతూ ఉండే ఆనేల ఆమెకు దుర్భరంగా ఉండేవి. ఆ "చండాలం" అంతా భోజనరూపంలో తన ప్లేటులో వడ్డించబడినట్లు ఆమెకు తోచేది. మాంసంకూరల్లో నుంచి పొగలు లేస్తూ ఉంటే వికారంతో తన ఆత్మ వెళ్ళుకొస్తున్నట్లుండేది. చార్లెస్ అలక్ష్యంగా భోంచేయటం అల

వాటు. అతను నిదానంగా భోంచేస్తూ ఉంటే ఆమె తినీ తిన కుండా భోజనం ముగించి, ఏదో ఆలోచించుకుంటూ బల్లను మోచేయి ఆనించి, మైనపుపట్టామీద చాకుతో గీతలు గీస్తూ కూర్చునేది.

ఇప్పుడు ఆమె, ఇంటి సంగతులు పట్టించుకోవటం మాని వేసింది. ఒకసారి చార్లెస్ తల్లి చూచివెళదామని వచ్చింది. కోడలు ఇలా మారిపోవటం ఆమెకు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఒకప్పుడు అంత సున్నితంగా ప్రతివిషయంలోనూ శ్రద్ధకనపరుస్తూ ఉండేఎమ్మా, మాసిన బట్టలు విప్పటానికి కూడ రోజుల పర్యంతం బద్ధకిస్తూ ఉన్నది. నూలు మేజోళ్ళు వేసుకుంటున్నది. ఇంట్లో క్రొవ్వు వత్తులతో గడుపుతున్నది.

డబ్బు వెనుకవెయ్యాలనీ, కూర్చుని తినటానికి ఇంత వరకూ ఏమీలేదనీ, తనకు ఆపూరుఎంతో బాగున్నదనీ, తన మనస్సుకు ఎంతోకులాసాగా ఉంటున్నదనీ ఎమ్మా అంటుండేది.

నీతులు గరపటానికి అత్తగారికి ఏమీ సందుచిక్క-లేదు. అదీగాక ఏమైనా చెప్పితేకూడ ఎమ్మా వినేస్థితిలో లేదిప్పుడు. ఒకసారిఅత్త "మనదగ్గరఉండే నౌకర్లుకూడ భక్తి మార్గంలో ఉంటున్నారో లేదో మనం చూస్తుండాలి," అనేప్పటికి ఎమ్మా తీవ్రమైన కోపంతో కళ్ళు చిట్లించి, వెటకారంతో నవ్వి, "ఇంకెప్పుడూ నాదగ్గర ఆ సంగతులు ప్రస్తావించబోకు" అన్నది.

ఎమ్మా చాల సుకుమారి మనిషిగా, పెంకెగా తయారయింది. తనకు ఇష్టమని ప్రత్యేకంగా ఏమయినా వండించుకొనేది. అదికాక, ముట్టనైనా ముట్టకుండా వదిలేసేది. ఒకనాడు సోలెడు పాలు కావాల్సిందే. ఆ తర్వాత డజను సార్లయినా టీ త్రాగేది. ఎప్పుడూ ఇంట్లోనుంచి బయటకు కదిలేదికాదు. ఒక్కొక్కప్పుడు ఊపిరాడటం లేదంటూ కిటికీలన్నీ తెరచి ఉల్లి పొరబట్టలు వేసుకొనేది.

ఫిబ్రవరి ఆఖరులో తనకాలు బాగుచేసిన గౌరవార్థం అల్లునికి ఒక పెద్ద టర్కీ కోడిని కానుకగా పట్టుకొచ్చాడు రౌల్ట్. చార్లెస్‌కు రోగులతో తీరిక లేక ఆయన బాధ్యతంతా ఎమ్మా మీద పడింది. రౌల్ట్ పడక గదిలో చుట్ట త్రాగేవాడు. గోడల మీద ఊసేవాడు. ఎంతసేపున్నా వ్యవసాయం, కోడెలూ, ఆవులూ, కోళ్ళూ, పంచాయితీ వ్యవహారాలూ, ఇవి తప్ప ఇంకేం మాట్లాడేవాడు కాదు. తండ్రి వెళ్ళగానే ఎమ్మా తలుపులు మూసి, "అమ్మయ్య!" అనుకున్నది. ఆమె బుద్ధి అలా ఎందుకు మారిపోయిందో ఆమెకే అర్థం కాలేదు.

ఒక్కొక్కసారి ఆమె అప్పటి కప్పుడు తూలి పడిపోబోతున్నట్లుండేది. అప్పుడప్పుడు గుండెదడ వస్తుండేది. చార్లెస్ తన జ్ఞానం కొద్దీ ఏదో వైద్యం చేశాడు. కాని ఆమెకు నయం కలిగించే ప్రయత్నాలన్నీ ఆమెను విసిగించి ఇంకా తల్లక్రిందులు చేసేవి.

కొన్నిరోజులు అదేపనిగ వాగుతుండేది. తర్వాత ఆ ఉద్రేకం తగ్గి జిజ్ఞాసగా మాట, పలుకు లేకుండా మత్తుగా కూర్చునేది.

తనకు ఆఊళ్ళో ఏమీ బాగుండటం లేదని ఎమ్మా అన టం సాగించేసరికి, ఇక్కడ ఆమెకు ఏదో సరిపడక అలా అయి పోతున్నదని చార్లెస్ అనుకొని, చోటు మార్చే విషయమై గట్టిగ ఆలోచింప సాగాడు. ఆ ఊరు వదలిపెట్టటం అతనికి ఏ మాత్రం ఇష్టంలేదు. కాని తప్పని సరిఅయిన పనులు జరిగి తీరాలి. ఎమ్మాను రోన్ తీసుకువెళ్ళి అక్కడ వైద్యులకు చూపించాడు. 'నరాల దౌర్బల్యం'— చోటు మార్చటం అవ సర మన్నారు.

చోటు మార్చాలని చార్లెస్ నిశ్చయించుకొని ఎక్కడ యితే తన వృత్తి కూడ బాగా సాగుతుందని ఆలోచించి 'యాన్విలీ' అనే ఊరు బాగుంటుందని విన్నాడు. ఆ ఊళ్ళో ప్రాక్టీసు పెడితే ఎంత ఆదాయం రావచ్చును, ఇంకెవరైనా అక్కడ పోటీఉన్నారా, జనాభాఎంత, తెలియ పరచవల సిందని, అక్కడ ఔషధ విక్రేతకు ఉత్తరం వ్రాశాడు. అన్నివి ధాలా తృప్తికరమైన సమాధానం రావటంచూచి, వసంతం నాటికూడా ఎమ్మా పరిస్థితి ఇలాగే ఉంటే, "యాన్విలీ"కి అప్పుడు మారుదామనుకున్నాడు.

తర్వాత ఒకనాడు ఎమ్మా ప్రయాణానికి సన్నాహ మవ్వుతూ, సామాన్లు సర్దుతుండగా, బల్ల సొరుగులో ఆమె వ్రేలికి ఏదో గుచ్చుకున్నది. అది తనపెళ్ళినాటి పూబంతి. దాని కాడ గుచ్చుకొన్నది. ఆ పూలగుత్తి నారింజ రంగు రేకులు వెలసిపోయి దుమ్ముకొట్టుకొన్నాయి. జరీఅంచు సాటిన్‌రిబ్బన్ అంచులుతినివేయబడినాయి. ఆమె దానిని నెగడులోకివిసిరి పారే సింది. నిప్పులో పడగానే అది గనగన మండి ముక్కలు

ముక్కలుగా పగిలిపోతూ ఎర్రగా కాలసాగింది. దానితోగె వేడికి మెలితిరిగి పోయింది. బంగారపు కట్టుకరిగి పోయింది కాగితపురెక్కలు మసిరేకులై ఎగిరి పోయినాయి. అది ఆ విధంగానశించి పోవటం ఆమె కళ్ళారా చూస్తూ. నిలబడింది.

చార్లెస్ దంపతులు టోశువదలి మార్చిలో బయలుదేరారు. ఎమ్మా అప్పుడు గర్భిణితో ఉన్నది.

# రెండవ భాగం

## 1

చార్లెస్ దంపతులు "యాన్విలీ" చేరేప్పటికి కొద్దిగా ప్రొద్దుపోయింది. వారిలో ఎమ్మా కుక్కపిల్ల తప్పించుకొని పోకపోయినట్లయితే వారు చాల పెందలకడనే రావాల్సింది. కుక్కపిల్ల పోయినందుకు ఎమ్మా కంటతడిపెట్టి 'నీ మూలంగానే పోయిందన్నది చార్లెస్‌ను. వారితోపాటు ఆబండిలో ప్రయాణం చేస్తున్న "లెరూ" అనే బట్టలవర్తకుడు కుక్కలు తప్పించుకుపోయిన తర్వాత కొన్ని సంవత్సరాలు గడిచినా మళ్ళీ వాటియజమానుల వద్దకు తిరిగివచ్చిన సంఘటనలు చాల ఉదహరించి ఆమెను ఓదార్చాడు. ఒకకుక్క తన యజమానిని వెతుక్కుంటూ కాన్‌స్టాంటినోపుల్ నుంచి పారిస్ వచ్చిందట. ఇంకొకటి నాలుగు నదులు ఈది నూటయాభై మైళ్ళు నడచి వచ్చిందట అందాకా ఎందుకు, మా నాన్న పెంచిన కుక్క ఒకటి పన్నెండు సంవత్సరాలు కనపడకుండాపోయి, ఒకనాటి రాత్రి హోటలుకు భోజనానికి వెళుతుంటే ఆయనను గుర్తించి ఎగిరి వీపుమీద దూకిందన్నాడాయన.

వారు బసచేయబోయే హోటలు యజమానురాలు "లెఫ్రాంకా" సాయంకాలంనుంచి ఈ క్రొత్త అతిథులకొరకు ఎదురుచూస్తున్నది. ఆమె హోటలుకు గిరాకీ ఉందనేచెప్పాలి. పూటకూళ్ళవాళ్ళు వస్తూపోతుంటారు. నెల భోజనాలవాళ్ళు కూడా ఉన్నారు.

బండిలోనుంచి వరుసగా ఎమ్మా, ఫెలిసిటి, లెరో, ఒకదాది దిగారు. చార్లెస్‌ను నిద్రలేపారు. ప్రొద్దుకుంకు తుండగానే అతను నిద్రకు పడ్డాడు.

బండిదిగగానే ఔషధవిక్రేత "హోమా" చార్లెస్ దంపతులకు స్వాగతంచెప్పి, వారినిసేవించే భాగ్యంకల్గినందుకు తానుధన్యుడనని, తనభార్య ఇంటివద్దలేనందువల్ల ఎమ్మాను కూడ తానేఆహ్వానించటానికిసాహసిస్తున్నానని, సవినయంగ విన్నవించుకున్నాడు.

ఎమ్మా హోటల్లోనికి ప్రవేశించి, నేరుగా వంటగది లోనికివెళ్ళి సెగదువద్ద కూర్చున్నది. సెగకు మరోవైపున ఒక యువకుడుకూర్చుని నిశ్శబ్దంగా ఆమెవంక చూస్తున్నాడు.

అతనిపేరు లోన్. "నోటరీ" ఆఫీసులో గుమస్తా.

ఆ కుగ్రామంలో అతడు విసుగెత్తిపోయి, ఉద్యోగం సంపాదించుకు వెళ్దామనుకుంటూ ఉన్నాడు. ఎవరైనా ప్రయాణీకులు భోజనానికి వచ్చేవరకూ ఆగి కొంచెం ఆలస్యమయినా సందడికోరకు వారితో కలసిభోంచేస్తూ ఉండేవాడు. తోడుగా భోంచేయటానికి 'బినెట్' అనే అతనుతప్ప రోజూ ఎవరూ ఉండేవారుకారు. హోటలుకు క్రొత్త మనుష్యులు వస్తున్నారనీ, భోజనానికి వాళ్ళతోకలసికూర్చోవలసిందనీ" లెఫ్రాంకా" అనేసరికి లోన్‌కు చాల సంతోషం కల్గింది.

హోమాతోసహా నలుగురికి భోజనాలు వడ్డించబడినాయి. జలుబు భయంతో హోమా టోపీపెట్టుకొనే భోంచేయటానికి సదస్యుల అనుమతిని అభ్యర్థించాడు.

"తమరు తప్పక అలసిపోయి ఉంటారు. ఈ హోటలు బండి కుదుపు జాస్తి" అన్నాడు హోమా.

"నిజమేగాని ప్రయాణమంటే నాకు ఎంతో సరదా. ఎప్పుడూ, ఒక్కచోట నాకు గిట్టదు" అన్నది ఎమ్మా.

"ఎప్పుడూ ఒక్కచోటే పడిఉండాలంటే చాలా కష్టం," అన్నాడు లోన్.

'నాలాగే మీరుకూడ ఎప్పుడూ గుర్రంమీద కూర్చునే పని అయితే తెలుస్తుంది,' అని చార్లెస్ అనగా "దానికేం! స్వారి చేతనయితే అంతకన్న సంతోషం ఏముంటుంది?' అన్నాడు లోన్, చార్లెస్ భార్యతో.

ఔషధ విక్రేత, హోమా మొదలు పెట్టాడు, 'అది సరే. ఈ ప్రాంతంలో వైద్యం చేయటం పెద్ద కష్టమేమీ కాదు. ఎక్కడకు పోవాలన్నా రోడ్లు బాగానే ఉంటాయి. రైతుల పని దిట్టంగానే ఉంది. ఫీజుకూడ బాగ ఇస్తారు. అంత అసాధ్యమైన వ్యాధులేవీ ఈ ప్రాంతాన తగలవు. ఏదో జలుబులూ, జ్వరాలు అంతే. కాని, చార్లెస్‌గారూ, ఇక్కడి మనుష్యుల చాదస్తంతో మీకు తలనొప్పి పుడుతుంది. రోగం వస్తే డాక్టరు దగ్గరకు వెళ్ళటానికి బదులు ఏ "విభూతి" కోసమో, "తాయెత్తు" కోసమో పరుగెత్తుతారు." అని వ్యాఖ్యానించాడు. తరువాత అక్కడి శీతోష్ణ స్థితిని గురించి కూలంకషంగా చర్చించి, అక్కడ వీచే పవనాల పుట్టుక ఏ ఏ దేశాల్లోనో వివరిస్తూ ఉండగా, "ఇక్కడ షికారుకు వెళ్ళటానికి వీలైన ప్రదేశాలు ఏమైనా ఉన్నవా?" అంటున్నది ఎమ్మా, లోన్‌తో ముచ్చటలాడుతూ.

'లేచనే చెప్పాలి. ఇక వెళ్ళదలచుకుంటే కొండమీదకు వెళ్ళాలి. ఆదివారం నేను ఏదైనా పుస్తకం పట్టుకొని అక్కడకే వెళుతుంటాను. సూర్యాస్తమయంచూచి ఇంటి ముఖం పడతాను," అన్నాడు లోన్.

'సూర్యాస్తమయం కన్న సుందరమైన దృశ్యం ఉండబోదనుకుంటాను.' అన్నది ఏమ్మా.

"ఉండను. ఒక మనోజ్ఞ దృశ్యాన్ని తిలకిస్తూ, భావనా బలంతో గేయాన్ని అల్లి ఆలాపించే కళాకారుని హృదయం నాకు బాగ అనుభవం" అన్నాడు లోన్.

"సంగీతంతో మీకు పరిచయమున్నదా?" అన్నదామె. 'పరిచయ మేమీలేదు. అదంటే చెవికోసుకుంటాను. అంతే' అన్నాడతను.

"వట్టిదే. అతనిమాటలు నమ్మబోకండి" అని హోమా జోక్యం కల్పించుకొని, ముందుకొరకు వంగుతూ, "చెప్పుకోవటం బాగుండదని అలాఅంటాడు. ఇదుగో, చూడు బాబు. నిన్న నేగా నీవు "ఫ్రూదోటలో" అంటూ ఏదో పాటదంచిపాడేస్తున్నావ్. నేను మంచులు నూరుతూ విన్నానులే." అన్నాడు.

హోమా పొగడ్తకు లోన్ సిగ్గుపడి ఊరకున్నాడు. హోమా చార్లెస్‌కు ఆగ్రామంలోని ముఖ్యుల పేర్లు వరుసగా చెబుతున్నాడు.

"మీకు ఏ సంగీతం ఎక్కువ యిష్టం?" అన్నదిఏమ్మా. జర్మను సంగీతం. మనిషిని మైమరపించేది అదే." అన్నాడు

లోన్. 'మీరు ఇటాలియన్ థియేటరుకు వెళుతుంటారా?" అన్నదామె.

"లేదు. వచ్చే సంవత్సరం "లా" పూర్తి చేయటానికి ప్యారిస్ వెళతాను. అప్పుడు వెళ్ళాలి తప్పకుండా" అన్నాడు లోన్.

"మీకు దొరికిన ఇల్లు చాల వసతియుందని చెప్పాలి. ఇంట్లోకి వెళ్ళటానికి ఇంటిప్రక్క నడవలోనుంచి వాకిళ్ళు న్నాయి. రోగుల రాకపోకలకు అది ఎంతో మనుగుగా ఉం టుంది. అదిగాక పూలతోటకూడ ఉన్నది." అనిహామామా అంటుండగా అతని మాటకు అడ్డువచ్చి, చార్లెస్ 'మా ఆవిడ పూలమొక్కలు బాగా పెంచుతుంది. ఆమెకు పరిశ్రమ అవసరమని కూడ డాక్టర్లు చెప్పారు. ఏలాభం! పుస్తకం ఒకటి తీసికొని పడకగదిలోనుంచి కదలదు." అన్నాడు.

అదయితేనేం? వెచ్చగా నెగడు ప్రక్కన కూర్చుని, సంజకెవ్వె కాంతిలో పుస్తకం చదువుతూ కాలక్షేపటంకన్న మించిన దేమున్నది?' అన్నాడు లోన్.

లోన్ వాక రెప్పార్పకుండా, కళ్ళు పెద్దవి చేసిచూస్తూ 'బాగా చెప్పారు. నా ఉద్దేశంకూడ అంతే." అన్నదిఎమ్మా.

సర్వం మరచిపోతాం. గంటలకు గంటలు గడిచి పోతుంటాయి. కుర్చీలో కూర్చునే, ఎన్నోదృశ్యాలను కళ్ళ ఎదుట ఉన్నట్లు చూడవచ్చు. మనస్సుకథలో లీనమై, కథ వెంట పరుగెత్తుతూ ఉంటుంది. ఒకొక్కచోట మనలను గురించే వ్రాస్తున్నట్లుంటుంది. ఆ కథకు ప్రాణంపోస్తున్నవాడి మనదే నేమో ననిపిస్తుంది." అన్నాడు లోన్.

"చక్కగా చెప్పారు" అన్నదామె.

"మనమనసులో అజ్ఞాతంగా, అస్పష్టంగా మెదులుతూ ఉన్న భావాలు, తలంపులు ఏదైనా ఒకపుస్తకంలో తగిలి, "ఇదంతా నాదే, నన్నుగురించే" అనిపిస్తుంది. మీకు అనుభవమేనా?" అన్నాడతడు.

"అవునవును. నాకు అనుభవమే." అన్నదామె.

"అందుచేతనే నాకు గద్యం కన్న పద్యం ఎంతో యిష్టం. పద్యంలో హృదయాన్ని ద్రవింపచేసే గుణమున్నది,' అన్నాడు లోన్.

"నిజమే. కాని చదవగ చదవగ విసుగుపుడుతుంది. ఊపిరి సలపనీయకుండ తమవెంట లాక్కుపోతూ, భయసంభ్రమాలతో నింపే కథలంటే నాకిష్టం. నిత్యం కళ్ళఎదుట కనపడుతూ ఉండే చవిసారంలేని సంఘటనలూ పాత్రలూ అంటే అసహ్యం,' అన్నదామె.

"బాగాచెప్పారు. హృదయాన్ని తాకలేని కవిత్వంలో కళయొక్క ప్రయోజనమే నశించిందని చెప్పాలి. ఉదాత్తమైన పాత్రలు, ఆహ్లాదకరదృశ్యాలూ, స్వచ్ఛంద మనుకారాలు, జీవితంలోని క్లేశాన్ని దూరంచేస్తాయి. అథ్వాన్నపు అడవిలాంటి ఈ ఊళ్ళో కాలంగడవటానికి నాకు పుస్తకాలే ఆధారం. బొత్తిగా తోచదు. మరీ అన్యాయం ఈ ఊరు" అన్నాడు లోన్.

"టౌటలో లాగానన్నమాట. అక్కడ ఉండగా నేను ఎప్పుడూ లైబ్రరీకి చందాకడుతుండేదాన్ని" అన్నది ఎమ్మా.

ఆ ముసల్న ఆఖరి పళ్ళు ఎరికించుకొని హోరామా ఆమె వైపుకు తిరిగి, “మీరు ఒకసారి చూడదలచుకుంటే నా లైబ్రరీ ఉన్నది. వోల్టేర్, రూసో, షెల్లీ, వాల్టర్‌స్కాట్‌లాంటి ప్రఖ్యాత కవుల రచనలూ, కథానికాసర్వస్వం ఉన్నాయి. వార్తాపత్రికలుకూడ వస్తుంటాయి. “రోస్ పెకన” కు ఆ ప్రాంతానికి విలేకరిని నేనే అన్నాడు.

పని మనిషి గచ్చుమీద చెప్పుకాళ్ళు ఈడ్చుకుంటూ జాగుగ వడ్డించటంతో భోజనాలు పూర్తికావటానికి రెండున్నర గంటలు పట్టింది.

భోజన సమయంలో ఎమ్మా కూర్చున్న కుర్చీకమ్ముల మీద లోన్ బల్లక్రిందుగా కాళ్ళుపెట్టాడు. పెట్టాలనిమాత్రం పెట్టలేదు. చార్లెస్ హోరామాతో మాట్లాడుతూ ఉండగా, వారిద్దరూ దగ్గరగ కూర్చుని, మాట్లాడుతున్నారు. వారి మాటలు తడబడుతూ తచ్చట్లాడుతూ ఇద్దరి మనస్సులలో దాగిఉన్న ఏదో ఐక్యభావానికి దారి తీస్తున్నాయి. భోజనం అయ్యేవరకూ వారు ఏదిపడితే అది మాట్లాడుతూనే ఉన్నారు. అన్ని విషయాలూ చర్చించారు. గొప్పనాటక శాలలూ, నవలలపేర్లు, ఇటీవలి నృత్యాలూ, ఫ్యాషన్లూ-వాటినిగురించి ఇద్దరికీ ఏమీ తెలియకపోయినా, చర్చించి వదిలారు.

ఊరు మాటు మణిగింది. చార్లెస్ ఉండబోయే ఇల్లు అక్కడకు యాభై గజాలకన్నా లేదు. లెఫ్రాంకా జీతగాడు మిం హాత్రెన్ చార్లెస్ దంపతులను దారిచూపుతూ లాంతరు తీసుకు బయలుదేరాడు.

ఆ మర్నాటి ఉదయం నిద్రలేవగానే ఎమ్మాను బజారున వెనుకగా కనుపించాడు. ఎమ్మా మేడమీద పడకగదిలో ఉన్నది. లోన్ ఆమెను చూచి అభివందన సూచకంగా టోపీ తీశాడు. ఆమె తల మెల్లగా ఆడించి, చప్పున కిటికీ మూసి వేసింది.

లోన్‌కు గతరాత్రి భోజనం పెద్ద విశేషంగా కనుపించసాగింది. తన జీవితంలో ఆడవాళ్ళతో గంట, గంటన్నరసేపు మాట్లాడటం ఇదే తొలిసారి. ఇదివరకు ఎన్నడూ రాత్రి ఆమెతో కలసి మాట్లాడిన విషయాలను గురించి ఎక్కడా నోరు అయినా ఎత్తనితాను, ఆమెతో అంత చక్కగా ఎలా మాట్లాడ గలిగాడు! సహజంగా అతను బిడియంగలమనిషి. ఊళ్ళో అందరూ అతన్ని చాల మెత్తని కుర్రాడు అనుకొనేవారు. పెద్దవారిమీద గౌరవముంచేవాడు. తెలివితేటలు గలవాడు. రంగులతో బొమ్మలు వేయడంవచ్చు. సంగీతం మీద శ్రద్ధకనపరచేవాడు. పుస్తకాలు చదవటమంటే చాల ఇష్టం. రాత్రిళ్ళుభోజనానంతరం, చీట్లపేక సాగని సమయంలో, సారస్వత గోష్ఠిజరిపేవాడు. చదువుకున్న వాడనే ఉద్దేశంతో హోమా, పిల్లలను బయటకు తీసుకువెళ్ళి అలాత్రిప్పుతు వస్తూఉంటాడని హోమా భార్య, లోన్‌అంటే అభిమానంగ ఉండేవారు. అతను ఉండటంకూడ వారి ఇంట్లోనే.

హోమా పొరుగు డాక్టరుగారికి చాలవీలుగా ఉన్నది. చార్లెస్ భార్యకు అతడు ఊళ్ళోఉన్న దుకాణాల సమాచారమంతా చెప్పేవాడు. తాను మద్యం కొనుక్కొ
వారికికూడ ఏర్పాటుచేశాడు. సరుకు నాణ్య

స్వయంగా రుచిచూచి, అడుగుండా తాను దగ్గరుండి మంచి తావుచూచి పెట్టించేవాడు. అతను వెన్నఎంతో చౌకగా తెచ్చి పెడుతూ ఉంటే ఎమ్మా ఆశ్చర్యపోయేది. మంచి తోటమాలినికూడ కుదిర్చిపెట్టాడు.

అతడావిధంగా అనుగులను మనుసులొత్తటం స్వచ్ఛంద సేవాపరాయణతవల్ల మాత్రంకాదు. దానికి ఒకకిటుకు ఉన్నది.

చట్టప్రకారం అతనికి వైద్యంచేసే అర్హతలేదు. కాని హోమా వైద్యంచేయటంతో చట్టాన్ని ధిక్కరించినట్లయింది. ఈనేరాన్ని ఎవరో అధికారులదృష్టికి తేగా, అతనుకోర్టు కెక్కవలసివచ్చింది. వైద్యుని దుస్తులలో ఉన్నప్పుడు హోమాను పట్టుకొని మేజిస్ట్రేటుముందు హాజరుపెట్టారు. తనను సంకెళ్ళువేసి జైల్లో పెట్టడం, తన మందులకొట్టు ప్రభుత్వం స్వాధీనపరచుకోవటం, పిల్లలుదిక్కులేనివాళ్ళు అయిపోవటం, అతనికళ్ళముందు కనుపించసాగింది. కాని ఆసారికి మేజిస్ట్రేటు వదిలిపెట్టాడు. ఆనుండలింపు క్రమంగా మరచిపోయి హోమా మళ్ళ మందులిస్తూనేఉన్నాడు. ఊళ్ళో ఎందరోగిట్టనివాళ్ళుఎలా అయినా శిక్షించాలని చూస్తున్నారు. కనుక అతనుచార్లెస్ను మంచిజేసుకుంటే, మళ్ళీకోర్టును ఎక్కవలసి వచ్చినా, చార్లెస్ మెడికల్ ఆఫీసరుహోదాలో అడ్డుపడక తప్పదు. అతని మంచి తనంలోని పరమార్థంఇదే.

చార్లెస్ ఉసూరుమంటున్నాడు. రోగులురావటంలేదు ఇంట్లో గంటలతరబడికూర్చునేవాడు కూర్చునికూర్చుని విసుగుపడేవాడు. లేకుంటేవెళ్ళి ఎమ్మా ఏదో

పట్టుకుంటూ ఉంటే చూస్తూ ఎదురుగ కూర్చునేవాడు. సరి ఎలా ఉన్నా డబ్బు విషయం అతనికి పెద్ద బాధ అయింది, "టౌన్"లో ఉండేప్పుడు ఇంటి మరమ్మతుకు, భార్య బట్టలకూ, కట్నంపైకం తొమ్మిదివేల రూ॥ కూడా రెండేళ్ళలో అయిపోయి నాయి. ఇక టౌనునుంచి ఇక్కడకు మారేప్పుడు పోయినవి గాని పగిలిపోయినవి గాని కొనాలి.

కాని ఇంతలో అతని ధ్యాసను ఒక విషయం మీదకు మళ్ళింది. ఎమ్మా గర్భవతి. నెలలు వచ్చిన కొద్దీ ఆమెను గురించి అతని హడావుడి ఎక్కువ అవుతూవుంది. ఇది వారి దాంపత్యానికీ, సహచర్యానికి శాశ్వత చిహ్నంగా నిలిచి పోయే విషయం. ఆమె కుక్షిలో "శిశు" అనుకుంటూ ఇబ్బంది గా అటు ఇటు జరుగుతూ ఉంటే అతనికి కనుల పండువుగా ఉండేది. మనస్సు ఆగక లేచివెళ్ళి, ముద్దుపెట్టుకొని, చెక్కిళ్ళు పుణికేవాడు. తాను తండ్రి కాబోతున్నాననే ఆలోచనను ఆనం దంలో మునిసిపోయేవాడు. తనకు అదొక్కటే కొరత.

మొదట్లో ఎమ్మాకు ఎంతో ఆశ్చర్యంగా ఉండేది. తర్వాత, త్వరగా బిడ్డను కనాలని, ఆ బిడ్డకు తల్లిగా ఉండటం ఎలా ఉంటుందో చూడాలనీ ఆమెకు కుతూహలం ఎక్కువ కాసాగింది. కొడుకు పుట్టాలని ఆమె ఎంతగానో కోరుకున్నది. పేరుకూడ నిశ్చయం చేసుకున్నది, 'జార్జి' అని. తీరని కోర్కె లతో చెదిరిపోయిన తన హృదయం ఆ కుర్రవాడిని చూచు కొని కుదుటపడగలదనుకున్నది. 'దేనికయినా మగవాడు స్వతంత్రుడు. కోరినవెల్ల అనుభవించగలడు. స్త్రీకి అన్నీ ప్రతి

బంధకాలే. శారీరకంగానూ, ఆర్థికంగానూ స్త్రీ ఎప్పుడూ బలహీనురాలే'

ఒక ఆదివారంనాడు సూర్యోదయమవుతూ ఉండగా ఆమె ప్రసవించింది.

"ఆడపిల్ల" అన్నాడు చార్లెస్.

ఆమె తలప్రక్కకు తిప్పేసుకొని తెలియకుండా పడిపోయింది. హోమా భార్య, హోటలుఆమె లెస్ఫ్రాంకా, పరుగున వచ్చి ఎంతో ఆప్యాయంగా ఎమ్మాను కౌగిలించుకున్నారు. హోమాకూడవచ్చి తలుపుచాటున నిలబడి తనఅభివందనాలు తెలిపాడు. బిడ్డనుచూచి 'చక్కనిబిడ్డ' అని సంతృప్తి వెలిబుచ్చాడు.

బాలింతగా ఉంటూ ఎమ్మాఆబిడ్డకు ఏపేరుపెట్టటమా అని ఆలోచించింది. క్లారా, లౌజా, అమండా, అటాలా ఏదీ నచ్చలేదు. మీ అమ్మపేరు పెట్టుకోరాదూఅన్నాడు చార్లెస్. పనికిరాదన్నది ఎమ్మా. లోన్ 'మెడెలైన్' బాగుంటదన్నాడనీహోమా చెప్పాడు. 'ఛీ. అదిఒకతప్పుడుదానిపేరు. వీల్లేదు' అన్నది చార్లెస్ తల్లి. ఆనాడు జమీందారుగారి విందులో జమీందారిణి ఒకయువతిని "బెర్తా" అనే పేరుతో పిలవటం ఎమ్మాకు అఖరుకు జ్ఞాపకంవచ్చి ఆపేరే ఖాయంచేసింది.

బారసాలకు రాల్ట్ రావటానికి వీలుపడకపోవటం వలన, హోమా పెద్దరికం వహించాడు. పిల్లకు అతడుతెచ్చిన కానుకలు-ఆరుపెట్టెలు ఎండుపళ్ళు, మూడు ట్యూబులుపేస్టు, ఆరు పంచదార కడ్డీలు—అన్నీ తన దుకాణం నుంచే దమ్మిడీ

ఖర్చులేకుండా పట్టుకువచ్చాడు. బారసాలనాటి రాత్రిఘనంగా డిన్నరు ఏర్పాటు చెయ్యబడింది. మతగురువు బోర్నిసీన్ హాజరయ్యాక. మస్తుగా తిని, త్రాగారంతా.

చార్లెస్ తండ్రి యాన్విలీలో ఒక నెలరోజులున్నాడు. ప్రొద్దుటిపూట ఆయన మార్కెట్టు దగ్గర జరీ అంచుటోపీ పెట్టుకొని పైపు కాలుస్తూ నిలబడితే ఆ ఊళ్ళో జనం అతనివంక అబ్బురంగా చూస్తుండేవాళ్ళు, కొడుకు ఖాతాలో వ్రాసుకోమని చెప్పి ఫెలిసిటీని పంపి 'లఫ్రాంకా' హోటలులో కావలసినంత బ్రాందీ తెప్పించుకొనేవాడు. కోడలు వాడుకొనే సెంటు అంతా జేబు రుమాళ్ళకు వ్రాసుకొనేవాడు.

అయినా ఎమ్మాకేం కష్టంలేదు. అతడు దేశదేశాలు తిరిగిన మనిషి, ఆమెకు బెర్లిన్, వియన్నా, స్ట్రాస్‌బర్ మొదలైన పట్టణాలను గురించీ, తన మిలిటరీ జీవితాన్నిగురించీ, తన ఆషక్‌లను గురించీ, తాను ఎలాంటి గొప్ప గొప్ప విందులకు హాజరైనదీ ఇంకా ఎన్నో కులాసా కబుర్లు చెబుతుండేవాడు. ఆమెతో ఎంతో చనువుగా ఉంటూ, ఆమె నడుంచుట్టూ చేయి వేసి తోటలో అటు ఇటు తిరుగుతూ ఉన్నప్పుడు అతని ముఖంలో "ఈవిడ సంగతి కాస్త పట్టించుకు ఉండాల్సిందిరా అబ్బాయ్" అన్న భావం స్ఫురించేది.

ఈ వ్యవహారమంతా చూచి ఆయనగారు కొడుకు కాపురంకాస్త తీసేట్టున్నాడని చార్లెస్ తల్లి భయపడి, అతని మాటలు విని కోడలు పనికి రాకుండపోతుందేమోనని తిరుగు ప్రయాణానికి తొందర పెట్టసాగింది. ముఖ్యంగా ఆమె భయమేమిటంటే, తనభర్తకు పుణ్యం, పాపంఅనే తేడా ఏమీలేదు.

పిల్లను పాలివ్వటానికి ఒక వడ్రంగి భార్యను మాట్లాడి బారసాల అయిన తర్వాత పిల్లను ఆమెకు అప్పగించారు. ఒకనాడు ఎమ్మాను ఉన్నట్లుండి కూతురుమీద గాలిమళ్ళి, వెంటనే బయలుదేరింది. దాది ఇల్లు ఊరి చివరఉన్నది. మిట్ట మధ్యాహ్నం. వడగాలి కొడుతూ ఉన్నది. అందరూ కిటికీలు బిగించుకు ఇళ్ళలో కూర్చున్నారు. ఎండ నిప్పులు చెరుగుతున్నది. కొంతదూరం వెళ్ళేప్పటికే ఎమ్మా తూలిపో సాగింది. ప్రసవించి నెల అయిందో లేదో. వెనక్కి తిరిగి ఇంటికి వెళ్ళటమా, అక్కడెక్కడయినా కొంచెంసేపు కూర్చోవటమా అని ఆమె అనుకుంటుండగా, అక్కడ ఒక ఇంట్లోనుంచి లోన్ ఏవో కాగితాలు చంకను పెట్టుకొని, బయటకు వచ్చాడు. ఎమ్మానుచూచి అతను లెరూ దుకాణం ముందు ఉన్న చెట్టు నీడను ఆగాడు.

పిల్లను చూడటానికి బయలుదేరాననీ, వెళ్ళలేక ఆగానని ఎమ్మా చెప్పింది.

లోన్, "మీకు గనుక..." అని ప్రారంభించి, తర్వాత మాటలు అనటానికి సాహసం చాలక ఊరుకున్నాడు.

"మీకిప్పుడేమైనా పనున్నదా? అన్నది ఎమ్మా. లేదని లోన్ అనేసరికి కాస్త తోడుగరండి అన్నదామె.

ఆరాత్రే ఈ సమాచారంతో ఊరంతా గప్పుమన్నది.

మేయరుగారి భార్య "డాక్టరు పెళ్ళాం దారినపడుతున్నద"ని అన్నట్లు వారి నౌకరు అక్కడక్కడ అనసాగాడు.

ఇద్దరూ జంటగా నడుస్తూ బయలుదేరారు. ఎమ్మా అతని భుజానికి ఆనుకొని నడుస్తూ ఉన్నది. లోన్ ఆమె అడుగులో అడుగు కలుపుతూ మెల్లగ నడుస్తున్నాడు. దాది ఇంటికి చేరుకున్నారు, ఆ ఇల్లు ఎత్తు తక్కువగా ఉండి గోధుమ రంగు పెంకులతో కప్పబడి ఉన్నది. కిటికీవద్ద ఒక త్రాడుకు ఉల్లిపాయలు కట్టి వ్రేలాడుతున్నాయి. ఇంటిముందు తడిసి రొచ్చుగా ఉన్నది. చిందర వందరగా ఆ ప్రక్కనే ఏవేవో చాల గుడ్డలు ఆరవేసి ఉన్నాయి. గేటు తెరచిన చప్పుడు విని దాది పాలిస్తూ ఒక పసిబిడ్డను ఎత్తుకొని, ముఖంనిండా పొక్కులతో ఉసూరు మంటున్న ఒక చిన్న పిల్లవాడిని చేయి పట్టుకు నడిపించుకుంటూ బయటకు వచ్చింది. ఆ పిల్లవాడి తల్లిదండ్రులకు రోన్‌లో బట్టలు అమ్ముకునే పని. బేరంతో పిల్లవాడిని సముదాయించటానికి తీరిక లేక ఈ దాదికి అప్పగించారు.

ఎమ్మానుచూచి దాది, "రండి. మీ పాప లోన నిద్ర పోతున్నది." అన్నది. పడకగదిలో నేలమీద పెట్టి ఉన్న ఒక ఉయ్యాలలో ఎమ్మా కూతురు నిద్రపోతూ ఉన్నది. ఎమ్మా బిడ్డను చేతుల్లోకి తీసికొని, ఉయ్యాలలాగ ఊపుతూ మెల్లగా జోల పాడసాగింది. లోన్ గదిలో మెల్లగ పచార్లు చేస్తున్నాడు. ఎమ్మాలాంటి ఘరానా స్త్రీ ఇటువంటి కొంపలోనికి వచ్చి నిలబటటం ఏమిటా అన్నట్లు చూచాడతను. అతని దృష్టులకు ఎమ్మా ముఖం ఎర్రబారేసరికి అతడు చటుక్కున మరోవైపుకు

చూడ సాగాము. ఇంతలో ఆ పిల్ల కక్కింది. ఎమ్మా పిల్లను ఉయ్యాలలో పండుకోబెట్టగానే దాది బిడ్డను తుడిచింది.

'కక్కటమేనా! నామీద ఇంకేమేమో చేస్తుంది. ఎప్పుడూ కడుగుతూ ఉంటాను. ఎప్పుడైనా ఒకసబ్బు అడిగితే మీ ఖాతాలో వ్రాసికొని ఇవ్వమని చిల్లర దుకాణంలో చెప్పండి. ఈ భాగ్యానికి ఎప్పుడూ వచ్చి మిమ్మల్ని అడగడం బాగుండదు.' అన్నది దాది.

"అవును. అలాగే. నేవస్తాను.' అని ఎమ్మా బయలు దేరింది. ఆ ఇల్లాలు ఎమ్మావెంట గేటువరకూ వచ్చి రాత్రి పూట నిద్ర మేల్కొని ఉండాలంటే ఎంత కష్టమో చెప్పుకొని, "ఒక్కొకసారి వర్క్ సాణం మీదకు వస్తుంది. కుర్చీలో కూర్చుని అలాగే నిద్రపోతాను. ఒక్కపౌను కాఫీ పొడుం ఇప్పించా రంటే ఒక నెలరోజులు వస్తుంది. ప్రొద్దున్నే ఒకచుక్కపాలు కలుపుకు త్రాగుతాను." అన్నది దాది.

అలాగేనని ఆదాది చేత ఎన్నో దీవనలుపొంది ఎమ్మా ముందుకు సాగింది. నాలుగడుగులయినా వేయకముందే వెనుక ఎవరో వస్తున్న చప్పుడయి తిరిగి చూచింది. దాది వస్తున్నది.

"ఏమిటి?" అన్నది ఎమ్మా.

దాది ఆమెను ఒక చిన్నచెట్టు చాటుకు పిలిచి తన భర్త చరిత్ర ఏకరుపు పెట్టసాగి, "ఏం ఉద్యోగంలెండి. ఆ కప్పెనుగారు సంవత్సరానికి ఆరు ఫ్రాంకులు..." అంటుండగా, 'తెల్సు తొందరగా. నీవు కావాల్సిందేమిటో చెప్పు." అన్నది ఎమ్మా. "ఏమున్నది? కాసే నేను ఒక్కదానినే త్రాగుతుంటే

ఆయనకు కష్టంగ ఉంటుంది. ఈ మగవాళ్ళు...." అని దాది అంటుండగా, "సరే నంటినిగా. కావలసుంటే ఇంకొంచెం తీసుకో. పీకించుకు తింటావ్.' అన్నది ఎమ్మా.

"అలాగలాగే. ఏమీలేదు. చూచారూ, ఏంటంటే ఈ మధ్య ఆగాయాలు తగిలినప్పటి నుంచి ఆయనకు గుండెలు చిక్కబట్టుతున్నాయి. చూడలేం ఆ బాధ. యాపిల్ సారాయం త్రాగినా ఎక్కువేగాని తక్కువేం లేదు."

"అబ్బబ్బ! సంగతేమిటో చెప్పు." అన్నది ఎమ్మా.

"చెబుతా, అదేపనిగ అడుగుతున్నాననుకుంటా రేమో... వీలయితే... ఒక చిన్న జాడీ బ్రాందీ, చాలు. మీ అమ్మాయి అరికాళ్ళకు కూడ రుద్దుతాను. నిజంగా అరటి ఆకుల్లాగ అంత మెత్తగా ఉన్నాయి అమ్మాయి కాళ్ళు." అన్నది దాది.

దాది పీడ వదిలించుకొని ఎమ్మా లోన్ చెయ్యి పట్టుకు ముందుకు సాగింది. నది ఒడ్డునే బయలు దేరారు. ఒడ్డునగల పెద్దపెద్ద చెట్ల నీడలు నదిలో పడుతున్నాయి. ప్రవాహం వేగంగా, నిశ్శబ్దంగ కదలిపోతూ చూపుకు చల్లదనం కలిగిస్తున్నది. చుట్టూ మైదానాల్లో కనుచూపుమేర ఎక్కడా మనిషి కనుపించటం లేదు. ప్రొద్దు వాలిపోయింది. వారి అడుగుల చప్పుడు, వారి మాటలు, ఎమ్మా బట్టల సవ్వడి తప్ప వారికి ఇంకేమీ వినిపించటము లేదు.

స్పానిష్ జట్టు ఒకటి "రోన్"లో నాట్య ప్రదర్శనా

లివ్వ బోతున్న విషయాన్ని గురించి బాగా మాట్లాడుకుంటూ వస్తున్నారు.

“మీరు వెళతారా?” అన్నదామె.

“పిలిస్తే” అన్నాడతను.

ఈ మాటలేనా నిజంగా వారు మాట్లాడుకోవాలని అనుకుంటున్నది? అసలు విషయాలు బయటకు రావటానికి గింజుకుంటున్నవని వారి మోపులు చెబుతున్నాయి. మామూలు విషయాలను మామూలు గొంతుతో మాట్లాడటానికి వారు ప్రయత్నిస్తున్నారు. కాని మాట్లాడుకున్నంతసేపు, స్రుక్కిపో లుతున్న పరస్పరానురాగం వారిహృదయపు అగాధాల్లోనికి ప్రాకటం వారికి తెలుస్తూనే ఉన్నది. ఆ అనురాగం పొంగిపొర్లి వారిహృదయాంతరాల్లోదా ఉన్నది. వారిమాటలు ఆఅనురాగ ఉద్రేకంతో కంపిస్తున్నాయి. ఒకరి గొంతు ఒకరు వింటూ జంటగా నడుస్తూ ఎంతో ఆనందాన్ని పొందుతు న్నారు. కాని ఆ ఆనందాన్ని గురించిగానీ, దానికి కారణం ఏమయి ఉంటుందని కానీ వారు ఆలోచించటములేదు. కొబ్బరి తోటలూ, మొగలిపొదలూ, పుష్పవనాలతో నిండిన సముద్రతీరం విశాలసముద్రంలోనికి తన పరిమళమును నివే దిస్తున్నప్పుడు, ఆ పరిమళమును పొందు నావికులు, మను పావ మత్తులవలె కన్నులరమోడ్చి హాయిననుభవిస్తారే కాని ఎక్కడిదీసుగంధమని వెతకరు. కన్నెత్తి అయినా చూడరు. వారు వస్తున్నదారిలో గొర్లు త్రొక్కుడినవల్ల ఒకచోట అంతా బుర దగా ఉన్నది. నడవటానికి అందులో అక్కడక్కడ రాళ్ళు

వేసి ఉన్నాయి. ఎమ్మా ఒక అడుగు వేసి, రెండో అడుగు చాపి ఎక్కడ వెయ్యటానికీ తోచనట్లు వెతుకుతూ నిలబడేది. ఇంతలో కాలిక్రింది రాయి కదిలితే, కాలు గాలిలో ఆడిస్తూ, కంగారుగా గుడ్లుత్రిప్పుతూ, సమతూకం కొరకు ముందుకు వంగుతూ, పకపక నవ్వి బురదలో కొంటెగా అడుగు వేసేది.

ఇల్లు చేరుకోగానే ఎమ్మా గేటునెట్టి మెట్లు పరుగున ఎక్కుతూ వెళ్ళిపోయింది. లోన్ అక్కడనుంచి ఆఫీసుకు వెళ్ళాడు. 'నోటరీ' లేడు. ఏవో నాలుగు కాగితాలు చూచి, కలం ఒకటి తీసికొని దానిపాళీ సరిగ్గాపెట్టి, తర్వాత టోపీ చేతపట్టుకుని లోన్ బయటకు వెళ్ళిపోయాడు.

అతడు మెల్లగా ఊరిబయట అడవి వద్దకు వెళ్ళాడు. అక్కడ పచ్చిగడ్డిమీంద వెల్లికిలబడి, ముఖానికి వ్రేళ్ళు అడ్డం పెట్టుకు ఆకాశంవంక చూస్తూ, 'గంటకొక్క అడుగు!' అనుకున్నాడు, దీర్ఘంగా నిట్టూర్చి.

ఎమ్మా మేడమీంది గదిలో కుర్చీ కిటికీవద్ద వేసుకొని బజారున అటుఇటు తిరుగుతుండే మనుష్యులను చూస్తూ కూర్చుండేది. ఆఫీసునుంచి హోటలుకు వెళుతూ లోన్ రోజూ రెండుసార్లు కనుపించేవాడు. అతడు ఎక్కడో ఉండగానే అతని అడుగులు ఎమ్మా గుర్తుపట్టగలిగేది. లోన్

ఎప్పుడూ ఒకేవిధమైన దుస్తులు వేసుకొని, ముక్కుకు సూటిగ చూస్తూ నడచి వెళుతుండేవాడు.

హూమా చార్లెస్ వద్దను సాయంకాలం భోజనంవేళ తప్పనిసరిగ వస్తుండేవాడు. టోపీతీసి చేత్తో పట్టుకొని, అడుగుల చప్పుడు ఎవరికీ వినిపించకుండ జాగ్రత్తగ నడుస్తూ వచ్చి "గుడీవినింగ్, అందరికూ గుడీవినింగ్" అనేవాడు. తర్వాత చార్లెస్ దంపతుల మధ్య తన మామూలు స్థలాన్ని అలంకరించి రోగుల క్షేమ సమాచారాలను గురించి డాక్టరుతో మాట్లాడేవాడు. ఫీజు ఎవరివద్ద ఎంత తీసుకోవాలో చార్లెస్ హూమా సలహా తీసికొనేవాడు. తర్వాత ఆనాటి పత్రికలో వార్తలను గురించి మాట్లాడేవారు. ఫ్రాన్సులోనూ, మిగతా ప్రపంచంలోనూ ఎక్కడ ఏమి జరుగుచున్నదీ,సంపాదకీయమూ, పత్రికలో వార్తలన్నీ హూమా ఈదరినుంచి ఆదరికి కంఠతో పాఠంగ చెప్పేవాడు. వార్తలసంగతి నిశ్శేషంగ మాట్లాడేసి, హూమా తనదృష్టిని వారి భోజనంమీదను మరల్చేవాడు. కుర్చీలో నుంచి కొద్దిగా లేచి, ఏదైనా కూర వ్రేలుపెట్టి చూపుతూ ఎమ్మాతో, 'అదిబాగుంటుందేమో,' అనేవాడు. నౌకరును ఉద్దేశించి కూరలు రుచికరంగా ఎలా ఉండాలో ఏకాలంలో ఏ కూరలు తింటే ఆరోగ్యమో చెప్పేవాడు మద్యంతో కూడిన సాత్త్విక బాధకాలను గురించి

మీగడ కాడకుండా ఎలా భద్రపరచవలసినదీ చక్కగ చెప్పే వాడు.

ఎమ్మా ఇంటికి హోమా కొరకు దుకాణం మూయటానికి అమ్మని పిలుస్తూ జస్టిన్ వచ్చేవాడు. హోమా జస్టిన్ ముఖం వంక, ముఖ్యంగా ఆ సమయాన అక్కడ ఫెలిసిటీ ఉంటే, చాల నిశితంగా చూచేవాడు, ఎందుకంటే, ఈమధ్య వాడు ఫెలిసిటీమీాద కన్ను వేసి మాటకు ముందు చార్లెస్ ఇంటికి పరుగెత్తటం హోమా కనిపెట్టాడు.

హోమా ఇంటికి ఎవరూ ఎక్కువగా వచ్చేవారు కాదు. అతని నాస్తికమూ, విపరీత భావాలూ కాస్త మంచివాళ్ళకు ఎవరికీ నచ్చేవికావు. కాని లోన్ మాత్రం తప్పనిసరిగవస్తుండే వాడు. తలుపు తెరచిన గంటవిని త్వరత్వరగ ఎదురువెళ్ళి ఆమె శాలువా అందుకొని, లోనికి తీసుకువచ్చేవాడు.

ఎమ్మా హోమాతో పేక ఆడుతుంటే లోన్ ఆమె వెనుక నిలబడి సలహా చెబుతుండేవాడు. ఎమ్మా గౌను నేల మీాదకు చుట్టూ ప్రోగుపడేది. ఎప్పుడైనా లోన్ పొరపాటున ఆమె గౌను త్రొక్కి, పసిబిడ్డను త్రొక్కినట్లుగా కలవరపడి, చటుక్కున కాలు తీసేవాడు. ఎమ్మా అతనిని ఏమైనా పాడమని అడిగేది. లోన్ ఏదైనా పాట మొదలుపెట్టి వణుకుతున్న స్వరంతో పాడేవాడు. అందులో ఎక్కడయినా ప్రణయభావం తగిలేసరికి, అతని గొంతు ముడుచుకొని, పాట ఆగిపోయేది. ఒకప్రక్క హోమా చార్లెస్‌తో పాచికలాడుతూ ఉండే వాడు. ఆ ఆటలో హోమా మోసగాడు. ఎప్పుడూ గెలుపు

అతనిదే. ఆడినంతసేపు ఆడి నెగడు ప్రక్క కూర్చుని ఇద్దరూ కునుకు లంకించుకొనేవారు. లోన్ పాటలపి వారిపాక చేయి చాపి ఎమ్మాను చూడమనేవాడు. ఆ తర్వాత వారిద్దరూ స్వేచ్ఛగా, సంతోషంగా ఏవేవో మాట్లాడుకొనేవారు.

ఈ విధంగా, వారిద్దరి మధ్య అన్యోన్యత ఏర్పడసాగింది. పుస్తకాలు ఇచ్చి పుచ్చుకోవడం నిత్యకృత్యమైంది. చార్లెస్ అనుమానంలేని మనిషి గనుక ఇదంతా అతనికి మామూలు విషయంగానే తోచింది.

ఒకనాడు రాత్రి లోన్ తనగదికి వచ్చేసరికి గదిలో చిన్న తివాచీ కనుపించింది. కపోతవర్ణంలో ఉన్నితోనూ వెల్వెట్‌తోనూ కట్టబడి అను "డిజైన్" వేసిఉన్నది. లోన్ హోమావా భార్యను పిలిచి అది చూపించాడు. ఆమెతోపాటు ఆమె పిల్లలు, హోమా, జస్టిన్, వంటమనిషీ ఆ తివాచీ చూసేటానికి వచ్చారు. ఎక్కడిది అయి ఉంటుందని అంతా ఆలోచనలో పడ్డారు. డాక్టరుగారి భార్య ఇతనికి కానుకలిచ్చాట మేమిటి? చోద్యంగా ఉన్నది! ఆమె ఇతనికి ఆప్తే కాబోలు!

నిజంగా, లోన్ పద్ధతినిబట్టికూడా అలాగే అనుకోవలసి వస్తున్నది. ఎప్పుడూ అతనికి ఆమె చక్కదనం, చమత్కారం తప్ప వేరేధ్యాసలేకుండా పోయింది. ఒకనాడు ఆమెనుగురించి లోన్ బినెట్‌తో ఏదో చెప్పబోయాడు. వినీవిని విసుగుపుట్టి, బినెట్ "ఆగోడవంతా నాకెందుకు అని గట్టిగా కసురు" కున్నాడు.

ఎమ్మాను తన ఉద్దేశం ఎలా తెలియపరిస్తే బాగుం టుందా అని లోన్ తల బద్దలు కొట్టుకొనేవాడు. ఆమె

ఏసును కంటుందనే భయమూ, తన చేతగానివాణ్ణి అయ్యాననే సిగ్గూ, అతన్ని వేధించేవి. వాంఛ, నిస్పృహల సంఘర్షణను తట్టుకోలేక పిచ్చివాడయ్యేవాడు. ఉన్నట్లుండి 'తేలిపోవాలి, ఇప్పుడే. ఈక్షణంలోనని ఉత్తరం వ్రాసేవాడు. చింపివేసేవాడు. "రేపు" అనుకొనేవాడు. ఆ "రేపు" వచ్చేసరికి "ఇవ్వాళ కాదు లెమ్మనుకొనేవాడు. ఒక్కసారి అన్నిటికీ తెగించి బయలుదేరేవాడు. కాని ఎమ్మా ఎదుట పడేసరికి అతనిధైర్యం నీరుకారి పోయేది.

ఇక ఎమ్మా సంగతి. తనకు లోన్ మీద ప్రేమకలిగిందా లేదా అన్నవిషయం ఆమె ఎన్నడూ ఆలోచించలేదు. ప్రేమ అనేది పిడుగుపాటువలె ఆకస్మికంగా పైబడి, హృదయాన్ని తల్లడిల్లజేసి, నియమాలను నిర్ణయాలను చెల్లాచెదరుజేసి, జీవితాన్ని గుప్పిటబట్టి అందని అగాధాల్లోనికి ఈడ్చుకుపోయే మహాశక్తి అని ఆమె ఊహించేది. ఇంటికప్పుమీద పడే వర్షపు చినుకులు బయటకు పోయేదారులు లేనప్పుడు అక్కడే నాచుగా కడతాయి. కాని ఆమె తనను సంభవించిన ముప్పు, 'డలునాని ఆ తక్క ఇచ్చేందుకు కనుక్కోలేకపోయింది.

※ ※ ※

ఒకనాడు సాయంకాలం చీకటిపడుతుండగా "లెరూ" ఎమ్మా దర్శనార్థం వచ్చాడు. లెరూ అసాధ్యుడు. చాల నేర్పుగా మాట్లాడగలడు. జిత్తులమారి. ముఖం విశాలంగా, బుంగా, కండలుజారి ఉంటుంది. కరుకుగా మెరసే నల్లని చిన్నకళ్ళు. నోటి లెక్కలలో ఆరితేరినవాడు. అతి వినయ సంపన్నుడు.

లెరూ లోనికి వచ్చి చేతిలోని అట్టపెట్టె బల్లమీద ఉంచి, "తమరెన్నడూ మా దుకాణానికి రాకపోవటం మా దురదృష్టం." అని ఎంతో సౌజన్య భావంతో సంభాషణ ప్రారంభించి, "అయినా మీలాంటి నవనాగరికులకు పనికొచ్చేవి ఇటువంటి చిల్లరదుకాణాల్లో దొరకటం కష్టం లెండి" అన్నాడు. కాని ఆమెకు కావలసినవేమో మాటమాత్రం తనతో చెపితే, బట్టలు, గోక్షీలు, చిల్లరసామానులు, ఏదైనాసరే హాజరుగ తెప్పించి ఇవ్వగలనని మనవి చేసుకున్నాడు. నాలుగు నెలకు సార్లు తాను బస్తీకి వెళ్ళివస్తూ ఉంటాననీ, అక్కడ ఉన్న పెద్ద పెద్ద దుకాణాల్లో తన పేరు తెలియని వాళ్ళు ఎవరూ లేరని చెప్పాడు.

అప్పుడతను పెట్టెలోనుంచి, అల్లికపని చేసినది ఒక అరడజను 'కాలర్లు' బయటకు తీసి, "ఇటువంటి సరుకు అన్నప్పుడలా రాదు. అందుచేత, తమరికి చూపి వెళదామని పోతూపోతూ ఇటొచ్చాను" అన్నాడు.

ఎమ్మా ఒక్కసారి వాటివంక చూచి, "ఇప్పుడేమీ అవసరం లేదు." అన్నది.

తర్వాత లెరూ ఎంతో వినయంగ మూడు మఫ్లర్లు, చాల రకాల సూదులు, ఒక జత పట్ట పాదరక్షలూ, కొబ్బరి పెంకలతో తయారైన నాలుగు కప్పులు ఆమె ముందు ఉంచాడు. ఎమ్మా సందిగ్ధంలో పడింది. లెరూ బల్లను ఆనుకొని, మెడ ముందుకు చాపి, నోరు తెరచుకొని, ఆమెలో మెసేకని పెట్టి గాయ వెయ్యాలన్నట్లు చూస్తున్నాడు. తర్వాత అతను మఫ్లర్లు మడతవిప్పి దుమ్ముదులుపుతున్నట్లు వేలితో

చిటిక వేస్తుంటే దానిమీద జలతారు బిళ్ళలు నక్షత్రాలలాగు తళతళ మెరసినాయి.

"అవి ఎంత?" అన్నది ఎమ్మా.

"ఎంతోనా! కాకుచాక! పైకం మీకు వీలున్నప్పుడే ఇవ్వండి. మాది డబ్బుకోసం కూడేసిన బేరంకాదు" అన్నాడు లెరూ.

ఆమె మళ్ళీ కొంచెంసేపు తటపటాయించి వద్దన్నది.

ఈ తిరస్కారానికి అతడు అణుమాత్రమైనా చలించక, "అలాగలాగే. మళ్ళీ వస్తాను. నేను తెచ్చే సరుకు ఆడవారు ఎంతో మెచ్చుకుంటారు—మా ఆడదతప్ప," అనేసరికి ఎమ్మా నవ్వింది.

ఆ చెణుకు వదలి అతడు చాలా మెత్తగ, "నేను డబ్బును గురించి ఆలోచించే మనిషిని కాను. మీకు అవసర మైతే కాస్తో కూస్తో సర్దగలను కూడ, అన్నాడు.

ఈ మాటకు ఆమె విస్మయపడటం గమనించి వెంటనే అతడు గొంతుక తగ్గించి, "ఈ భాగ్యానికి నేను ఒకరివద్ద తెచ్చి ఇచ్చే అవసరం ఉండదు. నేనే సర్దగలను," అన్నాడు.

తర్వాత చార్లెస్ వద్ద మందుపుచ్చుకుంటున్న ఫ్రాంకా హోటలు యజమాని "టెలీక్"ను ఎలాఉందని అడిగి, "అయిపోయి నట్లే ఆ ముసలాడిపని. ఇల్లెగిరిపోయేట్లు దగ్గుతుంటాడు. అతనికి ఇక ఫ్లానలు కోట్లు పనికిరావు. ఒక కొయ్యచట్రం చేయించి తగిలించాల్సి వచ్చేట్లుంది. అప్పుడే ఏమయింది. కుర్రతనంలో చేసినదంతా అనుభవించొద్దూ? కన్నుగానకుండ

తిరుగుతారండి వీళ్ళు దుంపతెగ! త్రాగుడుతో వాడి గుండె బండబారి పోయింది. అయినా బాగపరిచయమైన తర్వాత ఎవరినైనా పలుకరించకుండ ఉండలేం," అన్నాడు లెరూ, పెట్టెలో మళ్ళీ వస్తువులన్నీ సర్దిపెట్టుకుంటూ.

ఇక, డాక్టరుగారి మిగతి రోగులను గురించి హెచ్చరించి, "గాలి మార్పువలనలెండి. అంతకన్న ఏమిలేదు. నాకూ ఒంట్లో ఏమిబాగుండటంలేదు. వీపులో నొప్పిగా ఉంటున్నది. ఒకనాడు వచ్చి డాక్టరుగారికి చూపించాలి. సరే. వస్తాను. దయ ఉంచండి," అని చప్పుడుగాకుండ తలుపువేసి వెళ్ళి పోయాడు లెరూ.

ఎమ్మా భోజనం అక్కడికే తెప్పించుకొని తీరకగా, తృప్తిగా భోంచేసింది. ఆమెకిపుడు అంతా బాగున్నట్లు తోచింది.

పాఫస్లు తీసుకొని, "నిజంగ చాల బాగున్నాయి. తీసుకోవల్సింది," అనుకున్నది.

ఎవరో మెడకొట్లు ఎక్కుతున్న చప్పుడు వినిపించింది. లోన్ పైకి వచ్చాడు. ఎమ్మా తీరనిపనిలో ఉన్నట్లు అవిఇవి సర్దటం మొదలు పెట్టింది. లోన్ ఏదో అన్నాడు. ఆమె ఏదో చెప్పింది. సంభాషణ రక్తిగాలేదు. మాట్లాడాలన్న ఉద్దేశం ఆమెలో కనపించలేదు. లోన్ ముఖం మాడ్చుకున్నాడు. ఎమ్మా అల్లిక పని మొదలు పెట్టింది. అతను నెగడువద్ద కూర్చున్నాడు. ఆమె మాటలకువలెనే ఆమె మౌనానికి కూడా సమ్మోహితుడైనట్లు అతడు నిశ్శబ్దంగా చూస్తూ కూర్చున్నాడు. ఆమెకు అతనిమీద జాలి కలిగింది.

"ఏం చేశాను నేను." అనుకున్నాడతను.

చాలసేపు అలాగే కూర్చుని, "రోన్ వెళ్ళిపోతున్నాను. కాస్త పని తగిలింది." అన్నాడు.

"సంగీతపు పేపరుకు మీ చందా అయిపోయింది. కట్టుకుంటారా?" అన్నాడు మళ్ళీ.

"వద్దు." అన్నదామె.

"ఏం ?"

"ఏం అంటారా..." అని ఎమ్మా పెదవులు బిగించి గుడ్డలో నుంచి సూదితో దారం మెల్లగా బయటకులాగింది. అతడామె గారి అల్లికపని చూడలేక చచ్చిపోతున్నాడు. సరసంగా ఏదో అందామని అతని నోటిదాకా వచ్చింది. కాని సాహసించలేకపోయాడు.

"అయితే మానుకున్నారా?" అన్నాడు.

'ఏమిటి, సంగీతమా?' అని త్వరత్వరగా చూట్లాడుతూ, 'దాన్ని బంగారం గానివే, మానేశాను. ఇంట్లో పనులు చూచుకోవాలామెను. ఆయనగారి పనొకటీ. ఇదంతా వదిలేసి సంగీతాలతో సాహిత్యాలతో కూర్చుంటే ఎలా కుదురుతుంది?' అన్నదామె.

భర్త ఇంకా రాలేదన్నట్లు గడియారంవంక చూచింది. చార్లెస్ నుద్దేశించి, 'ఎంతమంచివాడు!' అన్నది ఒకటి రెండు సార్లు.

చార్లెస్ అంటె లోనెరు కూడ ఇష్టమే. కాని ఆయన మీద ప్రేమకారిపోతున్నట్లు ఆమె మాట్లాడటంచూచి అత

నికి ఒళ్ళు మండింది. కాని, కొంచెం ఆగి, ఊళ్ళోళ్ళందరూ, ముఖ్యంగా హోమా, ఎమ్మా పద్ధతులనుగురించి ఎంత గొప్పగా చెప్పుకుంటున్నదీ ఏకరువు పెట్టసాగాడు.

'ఆయన చాలమంచివాడు.' అన్నది ఎమ్మా హోమా నుద్దేశించి.

"అవునవును." అన్నాడు లోస్.

తర్వాత అతడు హోమా భార్యనుగురించి చెప్తూ, ఆ 'గబ్బుముఖం' మనిషిని చూస్తుంటే నవ్వొస్తుందన్నాడు.

"ఏ మున్నదందులో నవ్వటానికి? పిల్లాజెల్లా ఉండి, సంసారం నెత్తినవేసుకు ఈజేమనిషికి శుభ్రంగా ఉండాలంటే ఎలా కుదురుతుంది?' అని ఎమ్మా మళ్ళీ మూతి బిగించుకున్నది. తర్వాత చాలరోజులు ఈపరుసలోనే గడచినాయి. ఆమె మాటా పద్ధతీచాల మారినాయి. ఇంటిసంగతులలో శ్రద్ధచూపుతున్నది. చర్చికి సాదాలేకుండ వెళుతున్నది. పనిపిల్లను అదుపుచేయసాగింది.

బెర్తాను దాది వద్దనుంచి తీసుకువచ్చింది. ఎవరైనా పిల్లను చూడాలన్నప్పుడు ఫెలిసిటీ బెర్తానుక్రిందికి తీసుకువచ్చేది. బాగా చూడగలందుకు ఎమ్మా పిల్లనుగౌను తీసివేసి చూపించేది. పిల్లలంటే తనకు ఇష్టమని చెప్పుకొనేది. బెర్తాను ఆమె ముద్దులు పెట్టుకొనటం, లాలించటం, ఎవరికీ అర్ధంకాని భాషలో ఆపిల్లచక్కదనాన్ని వర్ణించటం చూస్తుంటే ఆ పల్లెటూరి వారికి నాటకంలో లాగ ఉండేది.

ఇప్పుడు చార్లెస్ ఇంటికి వచ్చేసరికి అతని బూట్లూ, టోపీలు, దుస్తులూ అన్నీ పరామరికగా సర్దబడి ఉంటు

న్నాయి. కాస్త అటు తోటలోనికి వెళ్ళి కొంచెంసేపు తిరిగి రాకూడదూ” అని అతడంటే ఇదివరకులాగ ఆమె ఇప్పుడు అతన్ని విదిలించివేయటంలేదు. చార్లెస్ సలహాలన్నిటినీ ఇష్టమున్నా లేకపోయినా ఆమె పాటిస్తున్నది. చార్లెస్ తృప్తిగా భోంచేసి పొట్టమీద చేతులు పాకేసి పొయి గట్టుమీద దర్జాగా కాళ్ళాపించి, అరమోడ్పు కన్నులతో కుర్చీలో ఆనుకొని పండుకొనేవాడు. బెర్తా చాపమీద ఆడు కుంటూ ఉండేది. అలాంటి సమయాల్లో ఎమ్మా చప్పుడు కాకుండ వెళ్ళి అతడు ఉలిక్కిపడేట్లు మెడముద్దు పెట్టుకునేది. లోన్ అది చూచి, ‘నేను ఎంత పిచ్చివాణ్ణి కాకపోతే ఆమె నాది అనుమానపడుకుంటాను!’ అనుకొని క్రుంగిపోయేవాడు.

అటువంటి సమయాల్లో ఆమె నిప్పులాంటి మనిషిగ, దుర్లభమైనదిగ కనుపించి అతని ఆశలు అడుగంటేవి. ఆమెను చూస్తుంటే శరీర సుఖాలను పరిత్యజించినట్లు కనుపించేది. దివ్యజ్యోతి రూపమున పుణ్యలోకములను పయనించు జీవాత్మ వలె, ఆమె భవబంధములను వీడి జ్ఞానమార్గమున నానాటికి త్వరితగతిని పురోగమిస్తున్నట్లు అతనికి తోచేది.

ఏ మార్గమైనా కానీ ఎమ్మా చిక్కి పాలిపోయింది. జుట్టు అట్టలు గట్టింది. ముఖం తగ్గిపోయి కళ్ళుపెద్దవిగ కనుపిస్తున్నాయి. ముక్కు కోటేరువలె ఉన్నది. చడీచప్పుడులేని హంసనడక. ఈ లోకంతో నిమిత్తం లేనట్లు, తామరాకుమీది నీటి బొట్టులాగ, ఆమె సంచరించటం చూస్తుంటే, ఈ వైరాగ్యపు బిగువులో జన్మరాహిత్యమయ్యే లక్షణాలు ఆమె

ముఖాన లీలగా కనుపించేది. ఒకటే ధ్యాస. ఉలకదు, పలకదు. ఎంతో శాంతం. కాని కదిలించటానికి వీల్లేదు. ఆమెతో కలసి ఉంటే మీకు బాగానే ఉంటుంది. కాని ఆ చూపులో హృదయం లేదు.

చూచిన వాళ్ళు ఆమె వైరాగ్య భావాన్ని మెచ్చుకుంటున్నారు. 'అసలామె పద్ధతే వేరు.' అన్నాడు హోమా.

ఇరుగు పొరుగు వారు ఆమె సంసారమూ, పోషణా చూచి మెచ్చుకొనేవారు. మందుకోసం వచ్చిన వారు ఆమె సౌమ్యానికి ఆశ్చర్యపడేవారు. వాకిట్లోకి వచ్చిన బిచ్చగాడు ఆమెను దీవిస్తూ వెళ్ళేవాడు.

కాని వాంఛ, పగ, తాపసరూ ఆమె గుండెల్లో ఉడుకుతుండేవి. ఆమె హృదయం ముక్కలు ముక్కలుగా చీల్చబడుతున్నది. అయినా ఆ దుర్భరమైన నరకాన్ని గురించి ఆమె ఎప్పుడూ పెదవి విప్పలేదు. లోన్ ఆమె మనసులో నాటుకుపోయాడు. ఆమెను ఎవరి పొత్తు గిట్టేది కాదు. ఏకాంతంగా అతని రూపాన్ని ఆరాధిస్తూ కూర్చోటానికి ఆమె తహతహలాడేది. కాని మనిషి కనుపించగానే ఆ తీయని కలలన్నీ భగ్నమైపోయేవి. అతడు నవ్వు చప్పుడు వినిపించగానే ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగేది. అతడు ఎదుటపడ్డ తర్వాత ఆ తొందర అణిగేది. ఏమిటీ వికారం అని ఎంతో ఆశ్చర్యం కలిగేది. ఆ ఆశ్చర్యం వాంఛాగ్నిలో మండి విషాద రూపంలో అంతమొందేది.

లోన్ ఎప్పుడైనా దగ్గరకు వచ్చి ఆమె తన పట్ల అలా ఉంటున్నందుకు ఏమీ తోచక కష్టంగ వెళ్ళిపోయేవాడు. కాని

తాను మాత్రం ప్రొద్దున్నే నిద్రపోతున్న ఆమె కళ్ళు తన్ను వెన్నాడుతున్నాయని అనుకొని వెళ్ళేవాడు.

లోరెన్సు గురించి ఏమో. "ఇప్పుడేం చేస్తుంటాడో!" అనుకొనేది. అతను ఒక్కసారి కళ్ళను కనబడితే బాగుండు ననిపించేది. ఏదో ఒకనాటి దీర్ఘంగా అల్లి, ఆ సాకుతో వెళ్ళి అతని పక్కన కూర్చుండేది. అతను పంపకొనే ఇంట్లోపండుకొనే భాగ్యం కలిగిన హోమా భార్య అదృష్టాన్ని కొనియాడేది. ఆమె ధ్యాస ఎప్పుడూ ఆ ఇంటిమీదనే ఉండేది.

కాని తన మొత్తక తనను తెలుసుకొన్నొద్దీ, ఆ మోహాన్ని బయటపడనీక అణచివేయటానికి ప్రయత్నించేది. లోరెన్స్ అంటే తనకు ప్రత్యేకమైన మోజు లేదని అతనికి ఏదో విధంగా తెలియజేయ్యాలనుకొనేది. అతనికి పెద్దజబ్బుచేసి, అతన్ని చూడటానికి తాను వెళ్ళకుండ ఉంటే బాగుండుననుకొనేది.

ఈ విధంగా ఆమె జంకటానికి అలసత్వం, కొంత వరకు లజ్జ కారణాలని చెప్పాలి. ఎలాగో ఆమె మనస్సును అదుపులో పెట్టి "అపాయకరమైన స్థలంనుంచి బయటపడ్డా" ననుకొనేది. ఆ నిగ్రహం పరామర్శించుకొని గుణవతినని తృప్తి పొందేది.

ఇక అప్పుడు—తెలియబడే ఇంద్రియాలు, ధనతృష్ణ, దుఃఖ పూరిత ప్రణయస్వప్నాలు అన్నీ ఏకమై అశాంతిమయ దుర్భరక్షోభగా రూపొందేవి. ఆ క్షోభ నుంచి మనస్సు మరల్చటానికి మారుగా ఆమె అందులోనే మునిగి, దుఃఖాన్ని సాకుగా ఆ క్రోధాన్ని వెళ్ళగక్కటానికి అదనుకోసం చూస్తుండేది. భోజనంవద్ద ఏకాస్త పొరపాటు జరిగినా, గది

నుంచి ఎవరైనా గబగబ బైటకువెళ్ళినా, తలుపు సరిగ్గా వెయ్యకపోయినా పిచ్చిగా అరచేది. తాను కోరినవెల్వెట్ నాట్యంలో దొరకలేదని ఖిన్నురాలయ్యేది. భూములేలే తన బుద్ధినీ, గాడిదలు కొంచె తన వ్రాతనూ తలచుకొని ఏడ్చేది.

అన్నిటికన్న ఎమ్మా భరించలేని విషయమేమంటే తాను పడుతున్న యాతన చార్లెస్ గమనించకపోవటం. ఆమెను తాను సుఖపెడుతున్నాననీ, అంతకన్న ఆమెకేమీ అక్కరలేదనీ చార్లెక్ తనకు తానే తేల్చుకొని నిశ్చింతగా తిరగడం చూస్తుంటే అతడు తనను హీనంగా అవమానిస్తున్నట్లు ఆమె భావించేది. అతని నిశ్చింత ఆమెకు పచ్చికృతఘ్నతగా కనపించేది. "తెలివితక్కువ గొడ్డు! నిష్ఠదరిద్రుడు! నా జీవితానికి ముళ్ళు త్రాడు! ఇతని కొరకేనా నేను పాడుపు చేసుటం?" అనుకొనేది ఎమ్మా.

ఆమె అనుభవించే యాతనలన్నిటికి అతడేకారణమని తలచేది. అతనిమీాద ద్వేషం తగ్గించుకోవటానికి చేసే ప్రయత్నాలన్నీ విఫలమై నిరాశతో ఇద్దరిమధ్య దూరం ఎక్కువయ్యేది. ఆమె విధేయత ఆమెలో తిరస్కారాన్ని రేకెత్తించేది. ఆ పాడుకొంపలో కాపురం చెయ్యటం వివిధ భోగాలను స్ఫురణకు తెచ్చేది. ఆ మగని ప్రక్క పరుండటం పరపురుషులమీాద అభిలాషను కలుగ జేసేది. చార్లెస్ తనను కొడితే బాగుండును, అతన్ని ఇంకా ద్వేషించి కసితీర్చుకోవచ్చుననుకొనేది. తనకు తటుతున్న విపరీత ఆలోచనలకు తానే విస్తుపోయేది.

ఇంత బాధలో కాగిపోతూ ఆమె సంతోషంగా ఉండాలి. ఉన్నట్లు నలుగురికీ కనుపించాలి. సంతోషంగానే

ఉంటున్నానని చెప్పుకోవాలి. లోకంతో పాటు అన్నిపనులూ చేస్తూనే ఉండాలి!

లోకంతో కలసి ఎటయినా దూరంగా వెళ్ళిపోయి జీవితాన్ని మళ్ళీ ప్రారంభిద్దామా అనుకొని, 'అతన్ని నిర్లక్ష్యం చేశాను. అది కుదరదు. మరి ఎలా? ఏది దారినాకు?' అనుకొని కూలబడి ఏడ్వసాగింది.

ఇంతలో ఫోల సిటీ పైకివచ్చి ఆమెనుచూచి, 'ముందు పుచ్చుకోండి అన్నదిగాదూ. మావూళ్ళో ఒక అమ్మాయికి ఇలాగే నరాల జబ్బు అయితే చాలమందులిప్పించారు. పెళ్ళి అయిన తర్వాత శుభ్రంగా తగ్గిపోయింది." అన్నది.

"కాని నారోగం పెళ్ళి అయిన తర్వాతే ప్రారంభం." అన్నది ఎమ్మా.

# 3

ఫలితం దక్కని ప్రేమతో లోన్ విసుగెత్తిపోయాడు. నేడెంతో శేపంతే. ఎందులోనూ ఉత్సాహంగానీ క్రొత్తదనం గానీ లేదు. ఏ వింతలూ విశేషాలూ లేని ఆఊళ్ళో ఉండటం అతనికి దుర్భరంగా ఉన్నది.

ఎటుతిరిగి "లా" పూర్తి చేయటానికి ప్యారిస్ వెళ్ళాలి. ఇప్పుడే ఎందుకు వెళ్ళకూడదనుకున్నాడు. ప్యారిస్ అనగానే

ఉన్నత ప్రాంతాలని కూడా కుదుర్చుకొన్న అభిరుచులున్న వారం పడేవి. కళ్ళకలవుగొలిపేలా తనను అదృష్టంలేకు ప్రయాణానికి సిద్ధం కాసాగాడు. అక్కడ జగానికి పరిచయ జీవితాన్ని గురించి కలలు కనేవాడు. సంగీతం నేర్చుకోవాలని, మంచి మంచి బట్టలు కట్టించుకోవాలనుకున్నాడు. ఈవిధంగా వెళ్ళుతున్నానని తల్లిని అనుమతికోరుతూ జాబు వ్రాశాడు. తల్లి ఒప్పుకున్నది.

కాని ఆ తర్వాత ఒక నెలరోజుల వరకు వెళ్ళనేలేదు. రోజూ సామానుసర్ది బండిలో వేయటం, లోన్ వస్తూ వెళ్ళి ఆసామాను తిరిగిరావటం జరిగేది. ఆఖరుకు పరీక్షలు దగ్గరకు వస్తున్నప్పటికీ వెళ్ళని కారణమేమిటని తల్లి ఉత్తరం వ్రాయగా అప్పుడు బయలుదేరాడు.

వెళ్ళబోయేప్పుడు హోమా భార్య భోరుమన్నది. జస్టిన్ వెక్కివెక్కి ఏడ్వసాగాడు. హోమా, గట్టివాడుగనుక దుఃఖం దిగమ్రింగుకొని ఊరుకున్నాడు.

చార్లెస్‌కు చెప్పటానికి లోన్ వారింటికి వెళ్ళాడు. మేడమెట్లు ఎక్కి గదిలో అడుగుపెట్టబోయేప్పటికి ఊపిరి ఆడనట్లు ఆగాడు. తర్వాత లోపకి వెళ్ళగానే ఎమ్మా లేచి నిలబడింది.

“నేను మళ్ళీవచ్చాను.” అన్నాడు లోన్.

‘నాకు తెలుసు వస్తావని’ అన్నది ఎమ్మా.

అంటూనే పెదవి కొరుకున్నది. లజ్జతో ముఖమంతా ఎర్రబారింది. గోడచట్రానికి ఆనుకొని అలాగే నిలబడింది.

“ఆయనలేరా?” అన్నాడు లోన్.

"లేదు. బయటకు వెళ్ళారు."

"బయటకు వెళ్ళారు." అని మళ్ళీ అన్నదామె.

తర్వాత ఇద్దరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు. ఒకరివంక ఒకరు చూస్తూ నిలబడ్డారు ఇద్దరిదీ ఒకే ఆలోచన. ఒకే బాధ.

'బెర్తాను చూడాలి.' అన్నాడులోన్.

ఎమ్మా నాలుగు మెట్లు దిగివెళ్ళి ఫెలిసిటీని కేక వేసింది. లోన్ గోడలవంక, సామాన్లవంక గదిఅంతా కలియ జూస్తున్నాడు. ఎమ్మాను ఎన్నటికీ మరువకుండ, ఆ కనుపించే వాటన్నిట్లో ఏకమై పోవాలనే కాంక్ష అతని చూపుల్లో వ్యక్త మవుతున్నది.

ఎమ్మా గదిలోనికి వచ్చింది. తర్వాత ఫెలిసిటీ పిల్లను తీసుకువచ్చింది. మరీమరీ ముద్దిడి వెళ్ళొస్తానని చెప్పి పిలను ఎమ్మాకు అందించాడు. ఎమ్మా ఫెలిసిటీతో బెర్తాన్ తీసుకు వెళ్ళమన్నది. గదిలో మళ్ళీ ఇద్దరూ మిగిలారు.

ఎమ్మా వీపు అతనివైపుకు పెట్టి కిటికీకి ముఖమానించి కూర్చున్నది. టోపీ తన కాలిమీద మెల్లగా ఆడిస్తూ లోన్ నిలబడ్డాడు.

"వానొచ్చేట్లుంది" అన్నది ఎమ్మా.

"టోపీ ఉన్నది" అన్నాడు లోన్.

ఎమ్మా రోషంతో ముఖం ప్రక్కకుతిప్పుకున్నది. ఆమె కిటికీలోనుంచి దృష్టి ఆనినంతవరకు చూస్తూ కూర్చున్నది. అప్పుడామె మనస్సులో మెదిగే ఆలోచన లేమిటో చెప్పటం ఎవరికైనా కష్టం.

"సరే. నే వెళుతున్నాను." అన్నాడు లోన్ నిట్టూర్చి.

ఆమె చివాలున తల పైకెత్తి చూచి, "ఆఁ ఆఁ వెళ్ళిరా ...వెళ్ళు." అన్నది.

వెంటనే ఒకరికొకరు దగ్గరగా జరిగారు. లోన్ కరచాలనం కొరకు చెయ్యిచాపాడు. ఆమె వెనుకాడి, తర్వాత ఆనందంగ నవ్వుతూ తనచేయి అతనిచేతిలోనికి విసురుగా పోనిచ్చింది.

అతడామె కరస్పర్శ నిమగ్నుడయ్యాడు. ఆస్థితిలో తనలోని పదార్థమంతా లయించి అమృతములాగ్ని పాణితలంలోకి ప్రసరిస్తున్నట్లనిపించసాగింది.

చెయ్యివదిలారు. మళ్ళీ చూపులు కలసినాయి. లోన్ వెళ్ళి పోయాడు.

ఎమ్మా అలాగే కిటకీవద్దకూర్చున్నది. సాయంత్రం మసక అయింది. "ఈపాటికి చాలదూరం వెళ్ళిపోయి ఉంటాడు." అనుకున్నది.

యథాప్రకారంగా హోమా చార్లెస్‌తో బాతాఖానీ కొరకు భోజనాలవేళకు తయారయ్యాడు.

'సరే, మనవాడిని అందరం కలసి అవతలకు సాగనంపాం.' అన్నాడు హోమా,

"అవును." అని చార్లెస్ "ఏమిటి కబుర్లు?" అన్నాడు.

"ఏమున్నాయి పెద్దగా! మా ఆవిడకు ఇవ్వాళ మధ్యాహ్నం కాస్త సుస్తీచేసింది. ఆడవాళ్ళు గదండీ. అందుకే మా ఆవిడ రాకనూ." అన్నాడు హోమా.

'పాపం జోన్ ప్యారిస్‌లో ఎలా నెగ్గుతాడో ఏమో' అన్నాడు చార్లెస్.

'అదేమిటే! అలా అంటారూ.' షాంపేనూ విందులూ నృత్యాలూ మళ్ళీ అతని జన్మలో చూస్తాడా అటువంటివి!' అన్నాడు హోమా

"అతడటువంటి వాటిజోలికి పోతాడంటే నేనునమ్మను." అన్నాడు చార్లెస్.

"నేనూ నమ్మనండీ. కాని సాంగత్యదోషం అనేది ఉందిగా. ప్యారిస్‌లో చదువుకొనే కుర్రాళ్ళను గురించి రకరకాలుగా చెప్పుకుంటూ ఉంటారు." అన్నాడు హోమా.

"తప్పనుకోకండి. నేనన్నది అతని ఆరోగ్యాన్ని గురించి. పల్లెప్రాంతాలనుంచి అక్కడకు వెళ్ళుండేవారికి సాధారణంగా టైఫాయిడూ అలాంటివీ వస్తూఉంటాయి." అన్నాడు చార్లెస్.

ఆమాటకు ఎమ్మా వణికిపోయింది. హోమా ఒక గంట ఏవో కబుర్లు చెప్పి ఇక వెళదామని లేస్తూ, 'మీరు విన్నారా?' అన్నాడు

"ఏమిటి?"

"ఈ సంవత్సరం వ్యవసాయ ప్రదర్శనం ఈ గ్రామంలో జరుపుతారట...సరే వస్తాను" అని హోమా ఇంటికి బయలుదేరాడు.

జోన్ వెళ్ళిన మరుసటిరోజు 'చిన్నదివగా రోజులాగ ఉన్నది ఎమ్మాకు. చూస్తున్న ప్రతివస్తువుమీద ఆమెకు విచా

రంపేసుకుపోయి కనిపిస్తున్నది. ఆమె హృదయాంతరాళంలో దుఃఖం చేరి సన్నగా రొదపెట్టుతూ ఉన్నది. పాడుబడిన ఒకభవనం లోనికి గాలిజొరబడుతూ చేసే హోరులాగ ఉన్నదా రోదనం. శాశ్వత వియోగం తెచ్చిపెట్టే అలసత్వం ఆమెను ఆవరించింది. ఒక అలవాటును అకస్మాత్తుగా ఆపినపుడు కలిగే అశాంతి, ఎన్నోకాలాలనుండి వినబడుతూన్న సుశ్రావ్య సంగీతం ఒక్క సారిగా ఆగిపోయినపుడు కలిగే వేదన ఆమె అనుభవిస్తున్నది.

ఆనాడు జమీందారుగారింట్లో విందునుంచి ఇంటికి వచ్చినతర్వాత అనుభవించిన క్లేశమూ, నిస్పృహా మళ్ళీతయారయినాయి. [illegible] ఛాయలుగోడమీద కనుపిస్తుండేవి. అతడు నడచిన తివాచీలను, కూర్చున్నకుర్చీలను అదేపనిగా చూస్తూ ఉండిపోయేది.

సమయం దొరకగానే తాను ఎందుకు ముందంజవేయలేదు? అతడు వెళ్ళిపోయేప్పుడు కాళ్ళవేళ్ళబడి వెళ్ళవద్దని ఎందుకు అడగలేదు? తన్నుతాను తిట్టుకున్నది. తనపెదవులు విరుచుకుపోతున్నాయి అతనిపెదవులకోసం. పరుగున వెళ్ళి అతన్ని పట్టుకొని, అతని చేతుల్లోపడి, 'నేను నీదాన్ని. వచ్చాను' అనాలనిపించేది. కాని అందుకు అనేకమైన చిక్కులున్నాయి అందుచేత అనుకోవటమే గాని చేయలేక పోయింది చేతకాని ఆతలంపు తీవ్రమై ఊరుకున్నది.

ఆమెహృదయాన్ని దహిస్తున్న సంతాపాగ్నికుండం వరలోన సాక్షాత్కరిస్తూ ఉండేవాడు. ఆమె దుఃఖం ప్రతిక్షణంరాజుకుంటూ, మండుతూ ఆరనిమంటగా తయారయింది. ఆ అభాగ్యురాలు ఆ మంటను కనిపెట్టుకొనిఉండి, ఆరకుండా

ఎగద్రోస్తూ. పూర్వస్మృతులన్నిటిని, తలపోతలనూ, వ్యర్థ స్వప్నాలనూ, ఆనందిస్తూ చేస్తూ దాన్ని ఆరనిచ్చేదికాదు.

క్రమేణా కష్టాలు అయిపోయినవో, సర్దుబాటువో జరిగి ఉంటుంది. ఆమంట తగ్గిపోయింది ప్రియుడు దగ్గర లేకపోవటంతో ప్రేమకు పోషణ తగ్గిఉంటుంది. అదీగాక విరహం ఎంతతీవ్రమైనదయినా పరిమితి దాటి వెళ్లలేదు.

ఈ ఊరికి రాకముందు ఆమెపడిన తపన చాలా ముమ్మరంగా సాగింది. అప్పుడు వయస్సు. కలలు గనటమేగాని ఇటువంటి విషయాల్లో అనుభవం అనేది లేదు. కాని ఇపుడు ఆ ప్రేమ అనేది కంటికి కనుపించింది. ఆడించింది. నేను నీకు అందని సౌఖ్యాన్ని. ఏడుస్తూ కూర్చోమని వెళ్ళిపోయింది. ఈ ఏడ్పుకు అంతం కూడ లేదు.

ఆమె తనమీద తానే జాలిపడి కోరినదల్లా కొనటం, అనుకున్నదల్లా చేయటం మొదలుపెట్టింది. గోళ్ళకు సింగారం చెయ్యటానికి ఒక్క నెలలో పద్నాలుగు ఫ్రాంకులు ఖర్చుపెట్టింది. బోలెడు డబ్బు పోసి ఏవేవో బట్టలు కొన్నది. ఇటలీభాష నేర్చుకోవాలనుకున్నది. వెంటనే నిఘంటువులూ, వ్యాకరణం ఒక్కసారే ఎన్నో తల్లకాగితాలూ తెప్పించింది. నిజంగానే మంచిమంచి పుస్తకాలు — చరిత్ర, దర్శన చదవటం మొదలుపెట్టింది. రేయింబవళ్ళు చదవటం, తప్పితే కుట్టుపని.

ఒకోనాడు ఆమెపనులు చూస్తుంటే, ఏమయినా చేయగలదామె అనిపించేది. 'చెంబెడు బ్రాందీ, కల్తీలేకుండా త్రాగుతా' ననేది చార్లెస్‌తో. మెదడులేని ఆమగడు

'సీనల్లకాకు' అనేవాడు. చూడమని ఎమ్మా అగ్గిలాంటి బ్రాందీ చెంబెమా త్రాగి చెంబు అక్కడ పెట్టేది.

ఇన్ని గాలిచేష్టలు చేసినా (ఆమెచేసే పనులనుచూసి అలాగే అంటున్నారు కాస్త మర్యాదగల ఆడవాళ్ళు) ఆమె మనస్సులో కష్టం తగ్గటంలేదు. మనిషి సాంతం మారిపోయి చచ్చేట్లు తయారయింది. తరచుగా తల తిరిగి పడిపోతున్నది. ఒకనాడు నోటివెంట రక్తంపడింది చార్లెస్ తల్లడిల్లిపోయాడు. 'ప్చ్. ఏమున్నదిలే' అన్నది ఎమ్మా.

చార్లెస్ ఆసుపత్రిలోనికివెళ్లి తలుపులు మూసుకొని కుర్చీలో కూలబడి ఏడ్చాడు. తల్లికి వెంటనే ఉత్తరం వ్రాసి పిలిపించి, ఆమెతో దీర్ఘంగా సంప్రదించాడు.

ఏంచేస్తే బాగుంటుంది? అసలు ఏమైనా వాళ్ళుఎలా చేయగలరు ఎమ్మా నాకు మందులూఏమీవద్దంటుంటే?

"మీఆవిడకు ఏమి అవసరమో తెలుసా? పని. తోచు బాటుకావటానికి ఏదోఒకపని. ఇంటిపనులన్నీ తానే చేయడం మంచిది. అందరిలాగా చాకిరిచేసుకు బతికే మనిషయితే ఈ పిచ్చిపిచ్చి ఆలోచనలు యేమీ ఉండేవికావు. దీనికంతకూ కారణం సోమరితనం, బుర్రనిండా పనికిమాలిన ఆలోచనలూ అన్నది" చార్లెస్ తల్లి.

'మరిఎప్పుడూ ఏదోఒకటి చేస్తూనే ఉంటుందిగా.' అన్నాడు చార్లెస్.

"ఏదోఒకటి చేస్తున్నదా! చెప్పుకాస్త, ఏంచేస్తున్నదీ. చెత్తనవలలు, పనికిమాలిన పుస్తకాలు, దేవుడు దైవంలేని

ఎప్పుడూ ఆయన (వోల్టేర్) గ్రంథాలే చదువుతూ కూర్చుంటుంది. పిచ్చిది స్త్రీ, ఆ పుస్తకాలు చదివినందుకు ఫలితం దాన్ని తెలీదు. చెప్పిన చేసినవాళ్ళు ఏనాటికయినా ఏడ్వక తప్పదు." అన్నది తల్లి.

ఎమ్మాచేత పుస్తకాలు చదవటం మాన్పించాలని చూశాడు. సాధ్యపడలేదు. అత్తకోడళ్ళు ఎడమొఖం పెడమొఖంగా ఉండేవారు. ఆమె అక్కడవున్న ఇన్నిరోజుల్లో లెక్కకు నాలుగుసార్లు మాట్లాడుకున్నారిద్దరూ.

యాన్విలీలో సంత బుధవారంనాడు జరుగుతుంది. ఒక బుధవారంనాడు చార్లెస్ తల్లి వెళ్ళిపోయింది.

ఎమ్మా సంతలో పోగైన పల్లెటూరి జనంవంక చూస్తూ కిటికీవద్ద కూర్చున్నది. ఫెలిసిటీ హూమా ఇంటిముందు జస్టిన్‌తో మాట్లాడుతూ నిలబడివుంది. జస్టిన్ హూమా ప్రేలువిడిచిన మేనత్త కొడుకు. బీదవాడనే ఉద్దేశ్యంతో హూమా అతన్ని దగ్గరకుతీసి చాకిరి చేయించుకొంటున్నాడు, అన్నంపెడుతూ. వైద్యంలోకూడ జస్టిన హూమా దగ్గర శిక్షణ పొందుతున్నాడు.

సంతవంక చూస్తున్న ఎమ్మా కళ్ళు ఆకుపచ్చ వెల్వెట్ కోటు వేసుకొనిఉన్న ఒకతనిమీద పడినాయి. అతడు చార్లెస్ ఇంటికిక్కే వస్తున్నాడు. అతని వెనుక ఇంకొక మోటుగా ఉన్న మనిషి తలవంచుకొని ఏదో ఆలోచించుకొంటూవస్తున్నాడు.

ఆ ఆకుపచ్చకోటు ఆయన హూమా ఇంటివరకూవచ్చి "డాక్టరుగారిని కలుసుకోవచ్చునా ?" అన్నాడు జస్టిన్‌తో. "వెళ్ళి వెంటనే, "రొడాల్ఫ బొలాన్గా వచ్చాడని చెప్పు" అన్నాడు.

రోడాల్ఫ్, ఏటా పన్రెండువందల ఫ్రాంకుల వచ్చేరైతు. అవివాహితుడు. కలాసామనిషి.

చార్లెస్‌ను కలుసుకున్నతర్వాత తనతో వచ్చినమనిషిని చూపించాడు. "నాకు రక్తం తీయాలండీ. ఒళ్ళంతా చీమలు ప్రాకినట్లుంటుంది" అన్నాడు ఆ మనిషి.

అంతేపని ఎందుకు. ఏమైనామందులు వాడిచూద్దామని చార్లెస్, రోడాల్ఫ్ అతనికిచెప్పబోగా, "కాదులెండి. దానితో [illegible] శుభ్రంగా తగ్గదు" అన్నాడతను. సరే కట్టుగుడ్డ, ఒక బొచ్చె తెమ్మని చార్లెస్ జస్టిన్‌ను బొచ్చపట్టుకోమన్నాడు. బొచ్చపట్టుకున్నతర్వాత జస్టిన్ ముఖం భయంతో పాలిపోవటం చూచి, "భయపడబోకు" అన్నాడు చార్లెస్.

'నాకేం భయం! కానివ్వండి.' అన్నాడు జస్టిన్. ఆమనిషి చిన్న గోకలిలాంటి తనచేతిని పైకిచాపి చార్లెస్ కప్పగించాడు. "నువ్వు చెయ్యదలుచుకొన్న దంతా చేసుకో"మన్నట్లు కత్తి తీసికొని చార్లెస్ గాటు పెట్టాడు. రక్తం చిమ్మించి దూరంగా ఉన్న అద్దం మీదకు కొట్టింది.

బొచ్చె దగ్గరకు పెట్టమని చార్లెస్ అరిచాడు.

'అబ్బ, చూడండి. ఎలా చిమ్మించి కొట్టిందో. రక్తం బాగ ఎర్రగానే ఉంది. అదేం! ఇట్లా ఉంటే మంచిదంటారు గదూ, మీరూ' అన్నాడు ఆ "మనిషి" డాక్టరుతో.

"ఒక్కోసారి మొదట్లో ఏమీ అనిపించదు. ఆ తర్వాత కళ్ళు తిరిగి పడిపోతారు. ముఖ్యంగా ఇటువంటి ఆజానుబాహులైన మనుష్యులు' అనేశాడు చార్లెస్.

మసూస్తు విన్నాడో లేదో ఆ సమిష్ఠి చేతిలో ఉన్న ఆపరేషన్ కత్తి కేసు జారవిడిచి, ఉలిక్కిపడి కన్నుగూళ్ళు ముడిచి, కుర్చీ ఆనుకు మీద ఒరిగిపోయాడు. అతని టోపీ క్రిందపడింది.

రక్తనాళం మీద వ్రేలు నొక్కిపట్టి, 'అనుకుంటూనే ఉన్నాను' అన్నాడు చార్లెస్.

జస్టిన్ చేతిలో బొచ్చె ఊగుతున్నది. అతని మోకాళ్ళు గజగజ వణుకుతున్నాయి. దయ్యంలాగ ఉన్నది అతని వాలకం.

'ఎమ్మా! తొందరగ రావాలి.' అని కేకేశాడు చార్లెస్. రెప్పపాటులో ఆమె క్రిందకు వచ్చింది.

“వినిగర్ తెచ్చిపెట్టు. భగవంతుడా! ఒక్కసారే ఇద్దరు” అన్నాడు చార్లెస్.

అతనికి తత్తరబుట్టిపోయింది. కట్టుకూడా సరిగా కట్టలేకపోయాడు.

'ఏమీ లేదు.' అని రోడాల్ఫ నిబ్బరంగా అంటూ, జస్టిన్‌ను పడిపోకుండా పట్టుకొని బల్లమీద పడుకోబెట్టాడు.

ఎమ్మా జస్టిన్ గుండీలూ, మెడపట్టీ విప్పసాగింది. మెడపట్టీ చిక్కుపడి ఆమె అతని మెడచుట్టూ వ్రేళ్ళు ఆడిస్తూ తచ్చాట్లాడింది. తర్వాత ఒక గుడ్డమీద వినిగర్ పోసి అతని నొసటిమీద వేసి అంతటా అతికేట్లు చేతితో అద్దింది.

ఇంతలో హోమా వచ్చాడు. జస్టిన్ కళ్ళు తెరవటం చూచి ఊపిరి విడిచి, 'చవట! నెత్తురుచుక్క చూసి అంత ఇది కావాలా! పెద్ద డాక్టరువే అవుతావ్! అసలు నువ్వు ఇక్కడకు

వచ్చింది దేనికి? ఇవ్వాళ బుధవారంగదా; కోట్లో ఎంత మంది జనం ఉన్నారు! నిన్ను గురించి కొట్టుబడిలిపెట్టిచ్చారు. పదపద!" అన్నాడు. తర్వాత ఏవో నాలుగు పూలూ మాట్లాడి అతను వెళ్ళిపోయాడు. తర్వాత రోడాల్ఫ కూడా వెళ్ళాడు. వెళ్ళేముందు ఎమ్మాతో "ఎలా ఉన్నా మీ పరిచయభాగ్యం కలిగింది నాకు" అన్నాడతడు.

కొద్దిసేపట్లోనే అతడు నదిదాటి ఇంటి ముఖంపట్టి వెళుతున్నాడు. అతడు కొంచెంసేపు త్వరగా నడిచి అంతలోనే ఏదో ఆలోచిస్తున్నట్లు అనుమానంగా అడుగులు వేస్తూ వెళుతుండటం ఎమ్మా చూస్తూనే ఉన్నది.

"సొగసైనదే, ఈ డాక్టరు పెళ్ళాం—చాల బాగుంది. మంచి పలువరుస, నల్లటికళ్ళు, చక్కని పాదాలు. బస్తీమనిషి లాగుంటుంది తప్పక. ఎక్కడినుంచి ఊడిపడిందో, ఈ బాక్స గాబాయి ఎక్కడపట్టాడో" అనుకుంటూ వెళుతున్నాడు రోడాల్ఫ. అతనికి ముప్పైనాలుగేళ్ళుంటాయి. కట్టెగుండె. పదునుగల మనస్సు. ఆడవాళ్ళను చాలమందిని చూచాడు. వాళ్ళతో ఎలా వ్యవహరించాలో బాగా తెలుసు. ఇవ్వాళ తగిలిన మనిషిని గురించీ ఆమె భర్తనుగురించీ ఆలోచించుకుంటూ వెళుతున్నాడు.

"చూస్తే నక్షత్రంలాగున్నాడతను. ఆ మొగానికి అతనితో మొహం మొత్తింది. కనపడుతూనే ఉన్నది. గోళ్ళనిండా మురికీ, మూడు రోజులనాటి గడ్డం. దానికి బస్తీలో ఉండి, జల్సాగా తిరగటం ఇష్టం. పాపం! చేపనీళ్ళకోసం తన్నుకొన్నట్లు తన్నుకుంటున్నది ప్రియుడికోసం. "ప్రేమ" అనీ "ఆనంద" అనే అటు

వంటికి నాలుగు మూరలు చెపితే వచ్చేవాళ్ళ దగ్గర వాలుతుంది. అంతవరకూ ఖాయమే. కాని తర్వాత వదిలించుకోనేప్పటికి దుంపనెత్తేస్తుంది." అనుకొని తర్వాత వ్యవహారం ఎలాకొద నెట్టాల్సింది, ఇటువంటి వ్యవహారాల్లో వచ్చే గొడవలూ ఆలోచించుకుంటూ కొంచెంలో ప్రస్తుతం నాకు ఉండదనుకుంటున్న మనిషి గుర్తుకొచ్చి ఇద్దరినీ పోల్చుకోవటం అనవసర తలంపుగా జరిగింది. ఆమనిషిమీద అతనికి ఇప్పుడు వెగటుదోచింది.

'ప్చ్. డాక్టరు పెళ్ళాం దానికంటె చక్కనిదికదూ. దానిముందు ఇదేం చూడలేను. ఛీ ఛీ పూటకొకటి తెచ్చిపెట్టమని కూర్చుంటుంది ఆముండ. ఎండ్రకాయలు ఉప్పులో ఊరవేసి నవి అంటే పడిచస్తది.

మళ్ళ ఒకసారి అతను ఎవర్నాను ఆమె వేసుకున్న దుస్తులతో సహా బాగా జ్ఞప్తికి తెచ్చుకుంటూవి, తర్వాత ఆ దుస్తులు తొలగించి చూడసాగాడు!

కర్రతో నేలమీది గడ్డిపోకదాన్ని పెటీమనికొట్టి, "వదలను ఆమెను" అనుకున్నాడు.

ఆ తర్వాత ఆమెను కలుసుకొనే వీలును గురించి ఆలోచించటం మొదలుపెట్టాడు.

'ఎక్కడ కలుసుకోవాలి ఆమెను, ఎట్లా? ఎప్పుడూ పిల్లను వేసుకు తిరుగుతూ ఉంటుంది. పనిపిల్ల ఉంటుంది. చుట్టుప్రక్కల మనుష్యులూ, మొగుడూ. అంతా గందరగోళం! ప్చ్. చాల ఆలస్యం పట్టేట్టుంది."

మళ్ళ ఆలోచించటం మొదలు పెట్టాడు.

"కాని దాని తస్సదియ్యా; మనిషిని పొడిచినట్లు చూస్తుంది. రంగులేని దాని మొహమో! అటువంటి ముఖాలు నాకు చెడ్డయిష్టం"

గుట్ట ఎక్కేటప్పటికి అతని మనసు ఒకదారికి వచ్చింది. "వీలు కల్పించాలి. అంతకన్న ఏమీలేదు. ఒకసారి ఒక వేటనో నాలుగు కోళ్ళనో పట్టించుకు వెళతాను. అవసరమయితే, నేనే రక్తం తీయించుకుంటాను. బాగాదోస్తీ ఏర్పడుతుంది. మాయింటికి వాళ్ళను పిలుస్తాను. ఇదంతా ఎందుకు! కొన్నాళ్ళల్లో వ్యవసాయ ప్రదర్శనం జరగబోతున్నదిగా. తప్పకుండా వస్తుంది అక్కడకు. కలుసుకుంటాను. అప్పుడు కదలేసి ఎదటబడి వ్యవహారం తేల్చేస్తా. అంతే. అంతకు మించిందిలేదు."

## 4

సరే, ఆఖరుకు ఒకనాడు ఆ వ్యవసాయ ప్రదర్శనం ప్రారంభమైంది. ప్రొద్దుటినుంచీ ఇళ్ళల్లోవారంతా వాకిళ్ళ వద్దచేరి ప్రదర్శనం ఏర్పాట్లను గురించి చెప్పుకుంటూఉన్నారు.

పురమందిర ప్రాంగణం తోరణాలతో అలంకరించబడింది. ఫలహారశాలకోసం ఒక డేరా వేశారు. చర్చికి ఎదురుగా సంత జరిగేచోట, ఫిరంగిలాంటిది ఒకటి ఏర్పాటు చేశారు. గవర్నరుగారి రాక తెలియపరచటానికీ, బహుమతులు పొందిన పోటీదార్లను అభినందించటానికీ అది ప్రయోగించబడుతుంది. ఆ క్రిందటి రాత్రే అందరూ ఇళ్ళుశుభ్రంగా

కడిగి, త్రివర్ణ పతాకాలు కిటికీలకు కట్టారు. పొరుగూళ్ళనుంచి వచ్చిన జనంతో హోటళ్ళు నిండిపోయినాయి. రైతు పడుచులు, వారి సుగివారితో కలసి, చుట్టుప్రక్కల గ్రామాల నుంచి గుర్రాలమీద వచ్చి దిగుతున్నారు.

ఊరి నాలుగు మూలలనుంచీ జనం పెద్దబజారుకు గుంపులుగుంపులుగ వస్తున్నారు. పెద్దలకోసం ఏర్పాటు చేయ బడిన వేదికప్రక్క రెండు ఎత్తయిన గడలు పాతి వాటినిండా చిన్నచిన్న లాంతర్లు తగిలించారు. ఈ దీపస్తంభాలు అన్నిటి కన్న మిక్కుటంగా అందర్నీ ఆకర్షిస్తున్నాయి. పురమందిరం చుట్టూ నాలుగు చోట్ల నాలుగు అట్టలు ఎత్తుగా కట్టారు. వాటిమీద "గిల్టు" అక్షరాలతో "వాణిజ్యశాఖ" "వ్యవ సాయం" "పారిశ్రామికశాఖ" "లలితకళలు" అని మార్గదర్శ కంగా వ్రాయబడి ఉన్నాయి.

కాని, ఇంతమందికి సంతోషాన్ని కలిగిస్తున్న ఈ ఉత్సవం హోటలు యజమానురాలు 'లెఫ్రాంకా'కు మాత్రం చాల క్షోభ కలిగించింది.



ఆమె ముఖం మాడ్చుకొని వాకిట్లో [illegible] నిలబడి [illegible]స్తూ 'వీళ్ళ తెలివి కాలిపోను! డేరా వేశారు, డేరా! గవర్నరుగారు వచ్చి దేశదిమ్మరిలాగ ఆ డేరాలో భోంచేయాలని వీళ్ళ ఉద్దేశం గానూను! పైగా స్థానిక ప్రయోజనాల అభివృద్ధి' అంటూ ప్రగల్భాలు। మరి అంత స్థానిక ప్రయోజనాలమీద శ్రద్ధగలవాళ్ళు వంటవాళ్ళను కూడ బస్తీనుంచి తీసుకురావటమెందుకో?" అని సాధిస్తూ ఉండగా హోమే అటు వెళ్తూ కనుపించాడు.

నల్లనికోటు, 'నాన్కిన్' పైజమ, ఉన్నిబూట్లూ వేసుకొని పిలకన్నిటికీ ఒకటమాటటోపీ తలకు తగిలించాడు.

'ఏమంటోయ్! కులాసా? క్షమించాలి. కాస్త త్వరగా వెళుతున్నాను.' అన్నాడు హోమా, లెఫ్రాంకాతో.

ఎక్కడకు వెళుతున్నావని లెఫ్రాంకా కుతూహలంగా అడిగింది. "ఏమిటి, హోమా ఇవ్వాళ బజారుకు వచ్చాడేమను కుంటున్నావా? ఎప్పుడూ కుడితిలో పడ్డ ఎలుకలాగ ఆ మందు లకొట్లోనే కొట్టుకోగలమటాడి!" అన్నాడు హోమా.

"పనేమిటి?" అన్నది లెఫ్రాంకా.

'అబ్బే ఏమీ లేదు. ఎప్పుడూ మామూలనుకూర్చోవటం అనే వనాటున అలా చెప్పాను. అంతే కాని ఇవ్వాళ ఎవరికయినా బయటపడక తప్పుతుంది....' అని హోమా అంటుండగా, "అక్కడకు వెళుతున్నారా?" అన్నది లెఫ్రాంకా ప్రదర్శనంమీద అయిష్టాన్ని వ్యక్తంచేస్తూ.

"తప్పకుండాగా మరి! నన్ను 'ప్రదర్శన కమిటీ'లో సభ్యుడుగా వేసుకున్నారు. మీకు తెలీదా?" అన్నాడు హోమా.

లెఫ్రాంకా మాట్లాడకుండా ఒక్క నిముషం అతని ముఖంకేసి చూచి, "అది వ్యవసాయ ప్రదర్శనంగదూ? మీకు వ్యవసాయం సంగతి తెలుసా?" అన్నది.

"తెలియక పోవటమేంటి? రసాయన వేత్తనుగదూ! రసాయన శాస్త్రం అంటే ఏమిటి? ప్రకృతిలోని ప్రతివస్తువుయొక్క గుణధర్మాలను గురించి చర్చించే శాస్త్రం. వ్యవసాయంకూడా అందులోకే వస్తుంది. ఎరువుల నిర్మాణం, ఆసవాలు పులియబెట్టడం, వాయుపదార్థాల విచ్ఛేదన, కల్మిన

పదార్థాలు కలిగించే పరిణామాలు— ఇవన్నీ రసాయన శాస్త్రమే, నూటికి నూరుపాళ్ళు." అన్నాడు హామా.

లెఫ్రాంకా ప్రశ్న వేస్తోంది. హామా చెప్పుకు పోతున్నాడు. 'వ్యవసాయం సంగతి తెలియాలంటే నాగలి చేతబట్టి దున్నాలనుకుంటున్నారా? లేక కోళ్ళు కొట్టూరా యిలా పెంచాలనుకుంటున్నారా? అది కాదు కావాల్సింది వివిధ పదార్థాల నిర్మాణం, భౌగోళిక జ్ఞానం, వాతావరణం, భూసారం, వాందిసిను, ప్రక్రియ, మొక్కల స్వరూపం ఇలాంటి విషయాలు తెలుసుకోవాలి. అంతేకాదు లెఫ్రాంకా, వృక్ష శాస్త్రం తెలిసుండాలి. ఏ ఎరువులు మంచివి, ఏవి చెడ్డవి, ఏవి బలమైనవో, ఏవి కావో, వాటిని ఎలా వాడాలో, ఏ మొక్కల్ని వృద్ధి చేయాలో, ఏవి తీసివేయాలో క్షుణ్ణంగా తెలుసుకోవాలి. వార్తాపత్రికలూ, విజ్ఞానగ్రంథాలూ చదువుతూ పురోగమిస్తూ ఉండాలి."

హామా మాట్లాడుతున్నాడేగాని లెఫ్రాంకా వినటం లేదు. "ఈ మధ్య నేను 'యాపిల్ ఆసవం— దాని నిర్మాణం, ఫలితాలు' అని డెబ్బైరెండు పేజీల్లో ఒకవ్యాసం వ్రాశాను. అందులో చాలా నూతన విషయాలు చర్చించాను. అది రోన్‌లోని వ్యవసాయ శాఖవారికి పంపాను. వారదిచూచి నన్ను వ్యవసాయ శాఖలో కాయలు పండ్ల ఉపశాఖకు సభ్యుడుగా ఎన్నుకున్నారు."

కాని లెఫ్రాంకా తనమాటలు బొత్తిగా వినిపించుకోక పోవటంచూంచి హామా అక్కడితో ఆగవలసి వచ్చింది.

ఆమె ప్రదర్శనంవంక వ్రేలుపెట్టిచూపుతూ, 'అటు

చూడు. డాక్టరుగారిభార్య అదిగో. ఆకుపచ్చటోపీ, లెరూ ఉన్నాడు ప్రక్కనే. కనుపించిందా? అదేం, రోడాల్ఫ్ భుజానికి ఆనుకొని వెళుతున్నది.' అన్నది.

"ఛార్లెస్‌గారి భార్యా? నే వెళ్ళాలి అయితే. వేదిక దగ్గర కూర్చోవాలంటారేమో. వారికి చోటు చూడాలి." అంటూ లెఫ్రాంకా చెప్పబోయేది వినిపించుకోకుండానే, హోమూ చకచక వెళ్ళిపోయాడు.

హోమూ వస్తుండటం దూరాన్నుంచే చూచి రోడాల్ఫ్ త్వరత్వరగా నడవసాగాడు. ఎమ్మా అతనితో నడవలేక ఆయాసపడటం చూచి నడక తగ్గించాడు.

'ఆయనగారు వస్తున్నారు, హోమూ. అందుకే త్వరత్వరగా వచ్చేశాను.' అన్నాడు రోడాల్ఫ్, ఎమ్మాతో.

ఎమ్మా అతన్ని మోచేత్తో పొడిచింది.

"ఏమిటా పొడవటం!" అని అతడాశ్చర్యంగా అనుకొని; నడుస్తూ ఆమెను క్రీగంట చూడసాగాడు.

లెరూ వారి ప్రక్కనే వస్తున్నాడు. సంభాషణలో తానుకూడ పాల్గొనటానికి ప్రయత్నిస్తూ, 'చాల బాగుంది ఈరోజు!' 'ఇళ్ళల్లో ఒక్కరూ లేరు.' "తూర్పుగాలి కొటుతున్నది." అంటూ ఉన్నాడు. రోడాల్ఫ్‌గాని ఎమ్మాగాని అతనిమాట వినిపించుకోవటమే లేదు. ప్రదర్శనశాల ముఖద్వారం వద్దకు రాగానే రోడాల్ఫ్ తిన్నగా లోనికి వెళ్ళకుండా, ఎమ్మానుతీసికొని త్వరత్వరగా ఒక చీలుదారిన వెళ్ళిపోతూ, 'లెరూ నుద్దేశించి, వస్తానండీ. మళ్ళీ కలుసుకుందాం." అన్నాడు.

ఎమ్మాననివ్వ, 'మంచిపనిచేశావ్' అన్నది.

"మరి లేకుంటే ఎందుకొచ్చేడ! నీతో కులాసగ ఉండటానికి వీల్లేకుండ" అన్నాడు రొడాల్ఫ్.

ఎమ్మా లజ్జపడింది. తర్వాత రొడాల్ఫ్ హాయిగవీస్తున్న గాలినిగురించి, కాలిక్రింద చల్లగ, మెత్తగ తగులుతున్న పచ్చికను గురించీ మాట్లాడసాగాడు.

నేల తివాసుకు పూలుచూపి అతడు ఎమ్మాతో, "ప్రేమికులకు కన్పిస్తున్నాయి ఈపూలు. ఒకటికోస్తాను. ఏమంటారు?" అన్నాడు.

"మీరు ఎవరినైనా ప్రేమిస్తున్నారా?" అన్నది ఎమ్మా.

'ఏమో, చెప్పలేను.' అన్నాడు రొడాల్ఫ్.

వాళ్ళు అలా చేయిచేయికలిపి ప్రదర్శనలో డేరావద్దకు వచ్చారు. ప్రదర్శనశాల ఆవరణ ఉన్నకొద్దీ జనంతో నిండి పోతున్నది. ప్రదర్శనానికి వచ్చిన పశువులను కమిటీవారు పరిశీలించటానికి బయలుదేరారు.

ఎద్దులూ, గిత్తలూ, గొర్రెలూ మొదలైన జంతువు లన్నింటికవి బారున రెండు వరుసల్లో కట్టివేసి ఉన్నాయి. కోడుగులు నేలవేసి ఆవులు విశ్రాంతిగా నెమరవేస్తూ పడు న్నాయి. కమిటీ పెద్దలు ఒక్కొక్క పశువునేచూస్తూ, వారి అభిప్రాయాలను చర్చించుకుంటూ వాటిమధ్యగా నిదానంగా వస్తున్నారు. వారి ముఖాలవంక చూస్తూ రైతులు బారున నిలబడి ఉన్నారు. కమిటీ ఛెయిర్మన్ 'డెరోజరే' చిన్నపుస్త కంలో గమనికలు వ్రాసుకుంటున్నాడు. ఆయన రొడాల్ఫ్ను చూచి ఆప్యాయంగా, 'ఏమండోయ్ రొడాల్ఫ్గారూ! వెళ్ళి

పోతున్నారల్లే ఉందే, మా అతిథి మన్నింపడమని!'
అన్నాడు.

'లేదండీ. ఇప్పుడే వస్తున్నాను.' అన్నాడు రోడాల్ఫ్. ప్రదర్శనాలంటే పెద్ద ఇష్టంలేకపోయినా రోడాల్ఫ్ కార్డు చూపించి ప్రదర్శిత వస్తువులను, విశేషాలనూ తీరికగా చూస్తూ బయలుదేరాడు. ఎమ్మా ముఖాముఖం చూసుకొని అతని వెంట వస్తున్నది.

రోడాల్ఫ్ అది గమనించి ఆమెతో ఆమాటా ఈమాటా మాట్లాడసాగాడు.. నిస్సారమైన 'పల్లెవాతావరణమూ' ఆ పల్లెల్లో ప్ర అవకాశాలు లేక అణగారిపోయే అమూల్యజీవితాలను గురించి మాట్లాడుకుంటూ వస్తున్నారు.

'అదే నాకు ఎప్పుడూ గుండె పిండుతుంది.' అన్నాడు రోడాల్ఫ్. "మీకు దిగులేమిటి? ఎంతో కులాసాగా ఉంటుంటారు." అన్నది ఎమ్మా.

"అవును, పైకి అలాగే కనపడుతుంటాను. లోకంగదమ్మా. అలా కనపడాలిగా మరి! కాని వెన్నెల రాత్రుల్లో ఆ వేళ గుండె మెరిసే సమాధులమధ్య నిలబడి, పాపం చూస్తూ ఆ అభాగ్యులమధ్య నేను కూడా శాశ్వతంగా కన్ను మూసి విశ్రమించాలని ఎన్నిసార్లు కోరుకున్నానో!" అన్నాడు రోడాల్ఫ్.

'మరి మీ స్నేహితులు జ్ఞాపకం రారా.' అన్నది ఎమ్మా.

"స్నేహితులా! ఎవరా స్నేహితులు! నా స్నేహితులెవరు కారు వారు." అన్నాడు రోడాల్ఫ్.

ఎవరో ఒకతను చాల దగ్గరలో తలవిరుస్తూ ... త

గాడో పెళ్ళాన్ని మోసుకొస్తూ వారికి అడ్డం వచ్చారు. ఇద్దరూ చేతులు విడిచి అతనికి దారి ఇచ్చారు. అతనికి కుర్చీలు వేదికవద్ద వేయగానే జనమంతా కూర్చోవటానికి ఎగబడ్డారు.

ఎమ్మా నవ్వి అతనికి చేయి అందించింది.

రొడాల్ఫ్ చెప్పుకుపోతున్నాడు. "ఈ ఒంటరితనంవలన జీవితంలో చాల పోగొట్టుకున్నాను. ఆదర్శం లేదు. అనురాగం లేదు. ఒక్క హృదయం—ప్రేమ, సానుభూతి చూపగల ఒక్క హృదయం—దొరికినట్లయితే, నాకెక్తి పెల్లుబికేది లోకాలు జయించి ఉండేవాణ్ణి. పర్వతాలు అడ్డునిలచినా పడద్రోసుకు వెళ్ళేవాణ్ణి."

"ఇప్పుడు మాత్రం మీకేం తక్కువలెండి." అన్నది ఎమ్మా. 'ఏం లేదంటారా!' అన్నాడు రొడాల్ఫ్.

'అపురూపమైన! స్వతంత్రులు......ధనవంతులు." అన్నదామె

"మీరంతా వేళాకోళం!" అన్నాడు రొడాల్ఫ్, వినపడేట్లు నవ్వుతూ. వేళాకోళం కాదని ఆమె అంటూ ఉండగా ఫిరంగి మోత వినిపించింది. "గవర్నరు! గవర్నరు!" అంటూ జనం అంతా ఒక్కసారి ఊళ్ళోకి పరుగెత్తసాగారు. వట్టిదే. గవర్నరు రాలేదు. ఏమీ లేదు. ఎవరో ఫిరంగి పొరపాటున మ్రోగించారు.

తర్వాత కొంత సేపటికి గవర్నరుగారి బదులు ఆయన క్రింది ఉద్యోగి ఒకాయన వచ్చి గవర్నరుగారు రావటానికి

పిల్లేక పోయిందని చెప్పి క్షమించవలసిందని కోరుతూ, వారి బదులు తాను వచ్చానన్నాడు.

సరే, గవర్నరుగారికి చేయదలచుకొన్న సకలమర్యాదలూ ఆ గవర్నరుగారి ప్రతినిధికే చేసి వేదిక ఎక్కించారు.

హూమా వచ్చి ఒక ఖాళీకుర్చీ చూచి కుర్చీలవాధ్యగా తప్పుకుంటూ వెళ్ళి కూర్చున్నాడు. లెరూ అప్పటికే వచ్చి కూర్చున్నాడు. అతడు హూమాతో వేదికవద్ద ఏర్పాట్లను గురించి మాట్లాడుతూ, "అది అలా కాకుండా ఇలా అయితే ఎంతో బాగుండేది" అని చెబుతున్నాడు, దేన్ని గురించో.

రొడాల్ఫ ఎమ్మాతో కలసి పురమందిరం రెండో అంతస్థుకు వెళ్ళాడు. ఎవ్వరూ లేరక్కడ. ఇక్కడనుంచి జరిగేదంతా బాగా చూడవచ్చునని ఆమెతో అని ఒక కిటికీవద్దకు రెండు కుర్చీలు తెచ్చి వేశాడు.

కౌన్సిలరు 'లివా' లేచి ఉపన్యాసం ప్రారంభించాడు.

'అయ్యలారా — ఈనాడు మనమంతా ఇక్కడ సమావేశమైన ఉద్దేశ్యాన్ని మీరంతా గుర్తిస్తారని నమ్ముతున్నాను. ఆ ఉద్దేశ్యాన్ని గురించి చర్చించేముందు, మన అధికారులనూ, ప్రభుత్వాన్ని, మనకందరకూ ప్రియతమువాను, ఏకైక ప్రభువుకు నగు మన చక్రవర్తినీ మనం అభినందించవలసి ఉన్నది'

"నా కుర్చీ కొంచెం వెనక్కు వేసుకోవాలి" అన్నాడు రొడాల్ఫ.

"ఏం?" అన్నది ఎమ్మా.

ఉపన్యాసకుడు ఉద్రేకంతో గర్జిస్తున్నాడు.

"ఆరోజులు గతించినాయి. దొమ్మీలతో సడిబజార్లలో నెత్తురు ప్రవహించిన రోజులు—రైతులు, వ్యాపారస్థులు, శ్రామికులు, నిరంకుశపాలన ఒత్తిడితో కంటినిండా నిద్రకైనా నోచుకోని రోజులు—'

"నేను క్రింద అందరికీ కనబడుతున్నాను. ఎవరైనా అడిగితే సమాధానం చెప్పలేక చావాలి. 'మన మీద జనానికి అసలే నమ్మకం తక్కువ." అన్నాడు రొడాల్ఫ్.

"అక్కడ ఏమీ లేదు. నీవు గాభరాపడటమే." అన్నది ఎమ్మా.

"కాదు. కాదు. చాల రోతగ ఉంటుంది." అన్నాడు రొడాల్ఫ్. ఉపన్యాసం సాగిపోతున్నది.

'సర్వతోముఖంగా వికసించి, కన్నులపండువుగా ఉన్న నేటి మనదేశాన్ని తిలకించండి. రహదార్లు, ఉత్పత్తి, వాణిజ్యం మతం, అన్నీ మారినాయి. అభ్యుదయ పథాన నడుస్తున్నాయి. మట్టిని నమ్ముకొని, ఆ మట్టిని చెమటతో తడిపి బంగారంచేసే ఓ రైతు సోదరులారా, మానవనాగరికతకు మూలస్థంభాలయిన మీరు, అభివృద్ధికీ, ఉన్నతాదర్శానికీ ఆనవాలైన మీరు, ప్రకృతి తుఫానుకన్న రాజకీయ విప్లవం ఎంత తీవ్రమైనదో గమనించారా?"

రొడాల్ఫ్ విసుగ్గా ఉన్నట్లు ముఖం సవరించుకొని తన చేయి ఎమ్మా చేతిమీద వాల్చాడు. ఎమ్మా తనచేయి ప్రక్కకు తీసుకున్నది.

"ఓ వాఁ" జేబుగుడ్డతీసి ముఖం తుడుచుకొని మళ్ళీ ప్రారంభించాడు.

'వ్యవసాయం యొక్క ప్రాముఖ్యాన్ని గురించి నేను మీకు చెప్పబోవటం హాస్యాస్పదం. ఎవరు మన అవసరాలను తీరుస్తున్నది? ఎవరు మనకు ఆహారాన్ని పండిస్తున్నది? రైతు. మరెవ్వరూకాదు. విత్తనంచల్లి, మొక్కను పెంచి, ధాన్యం నూర్చి రైతుపంపితే, దాన్ని యంత్రాల్లో ఆడించి, పిండిచేసి బస్తీలలో దానితో రొట్టెలుచేసి సర్వమానవులకూ అందిస్తున్నారు. ఎవ్వరు గొర్రెలను మేపి మన అందరకూ వస్త్రాల కొరకు ఉన్ని తయారు చేస్తున్నది? రైతుకాదా? ఈవిధంగ రైతే మనకు కూడుగుడ్డ కల్పిస్తున్నాడు...'

రొడాల్ఫ్ ఎమ్మాను దగ్గరగా జరిగి, మందస్వరంతో, 'నిజంగా సంఘం ఎంత హృదయంలేనిది! స్వేచ్ఛకూ దానికీ ఎంత బద్ధవైరం! ఉదాత్తమైన వాంఛలనూ, నిర్మలమైన అనురాగాలనూ కాలరాస్తుంది. హింసపెడుతుంది. రెండు అభాగ్య హృదయాలు ఏకం కాకుండా అడ్డుపడుతుంది. అయినా ఆ హృదయాలు రెక్కలాడిస్తూ ఒక దానివద్దకుఒకటి చేరటానికి ఎగరాలనే ప్రయత్నిస్తుంటాయి. ఆరు నెలలు పట్టనీ, పది సంవత్సరాలుపట్టనీ, అవి ఒకచోటకు చేరుతాయి. ప్రేమించుకుంటాయి. అది విధివిధానం, అవి జన్మించినదే అందుకు.' అన్నాడు.

అతడు మోకాళ్ళకు చేతులు బిగించి, ఎమ్మా ముఖానికి దగ్గరగా ముఖంపెట్టి, రెప్పార్పకుండా ఆమెవంక చూస్తున్నాడు. అతడు తలకు వ్రాసుకున్న 'క్రీం' వాసన ఆమెకు చాల దగ్గరగా తగులుతున్నది. ఆమె అప్పుడు తన్మయావస్థలో పడి "వికౌన్టా" ని జ్ఞప్తికి తెచ్చుకొన్నది. అతడు ఆ

Brown



వేళ తనతో "నృత్యం" చేసినప్పుడు వ్రాసికొన్నది కూడాను. నే నిమ్మనూనె వాసన కొట్టినట్లు జ్ఞాపకం. కన్నులు మూసి, ఎవరూ ఆ వాసనను మళ్ళీ తప్పుడు పీల్చటానికి ప్రయత్నించింది. లోనే కళ్ళ ఎదుట కనుపించసాగాడు. మనస్సంతా కల్లోలమైంది. తెరలు తెరలుగా దృశ్యాలు కళ్ళముందు కదిలి పోసాగినాయి. "విశాల్టో"తో కలసి నృత్యం చేస్తున్నట్లు, లోస్ తనను సమీపిస్తున్నట్లు కనుపించసాగింది. ఒకవంక రోడాల్ఫ్ తల నుంచి సువాసనలు తగులుతున్నాయి. ఈ మనురానుభూతులు ఆమె పూర్వవాంఛలలో మిళితమై, ఆ వాంఛలు, గాలిలో తేలే ధూళికణాలవలె ఆమె హృదయాన్ని ఆవరించిన సుగంధి వాతావరణంలో కదులాడ సాగినాయి.

'లివా' ఉపన్యాసం ముగించాడు. తర్వాత "డ్యోజరే" లేచి తన ఉపన్యాసం ప్రారంభించాడు.

చెప్పదలచుకొన్నది ముక్తసరిగా చెప్పాకుపోతున్నాడు. వ్యవసాయాన్ని గురించీ మతసమస్యలను గురించి చర్చించాడు. ప్రాచీన కాలానికీ ఇప్పటికీ వ్యవసాయంలో వచ్చిన మార్పులను గురించి అతడు ఉపన్యసిస్తుండగా, రోడాల్ఫ్ ఎమ్మాతో హార్దిక సైకత్యాలను గురించి మాట్లాడుతున్నాడు.

'మన సంగతే చూడండి. ఎలా పరిచితుల మయ్యాం? ఒకచోటికు ఎలా కొట్టుకువచ్చాం? సముద్రంలో అంత మయ్యే ముందు ఏకమయ్యే రెండు నదులలాగ ఉన్నదికదూ మనస్థితి!' అన్నాడు రోడాల్ఫ్.

ఆమె చెయ్యిపట్టుకున్నాడతడు. ఆమె విడిపించుకో

లేదు. బహుమతుల వితరణం ప్రారంభమైంది. రొడాల్ఫ ఎమ్మాతో మాట్లాడుతూనే ఉన్నాడు.

"ఉత్తమమైన పంటలకు బహుమానం" ఛైర్మన్ బిగ్గరగా ప్రకటిస్తున్నాడు.

"అప్పుడు నేను మీ ఇంటికి వచ్చినప్పుడు..."

"కకాంపానివాసి "బిచా"కు...'

"ఇప్పుడు ఇక్కడ మిమ్మల్ని కలుసుకుంటానని అనుకోగలిగానా!"

'షైఫ్రాంకులు..'

"ఎన్నోసార్లు నిన్ను విడిచి వెళదామనుకున్నాను. వెళ్ళలేక నిన్నే అంటిపెట్టుకొని ఉన్నాను."

"ఎరువులు..."

"ఇకముందు కూడ అలాగే ఉంటాను. ఇవ్వాళ, రేపు, ఎప్పటికీ, జీవితాంతంవరకూ అలాగే ఉంటాను."

"ఆర్గా నివాసి కరో''కు స్వర్ణపతకం."

ఇంతవరకు నన్ని విధంగా ఎవ్వరూ ఆకర్షించలేక పోయారు.

'మూర్గిన్ నివాసి 'బాం'కు...'

"నిన్ను ఏనాటికీ మరువను."

'గొర్రెల్లో ఉత్తమమైన దానికి....'

"కాని నన్ను నీవు మర్చిపోతావు. నీ మనస్సులో నాకు స్థానం ఉండదు.

'నాటర్‌డేమ్ నివాసి 'బెలాంక్'కు...'

‘కాదు. చెప్పు. నన్ను మర్చిపోనని. నీ జీవితంలో కనీసం ఒక్కసారయినా నేను జ్ఞాపకం వస్తానని చెప్పు.’

“పందుల బహుమానం! ఈ బహుమానం పంచబడింది. ‘లెసీ’ ‘కలెంబో’ గార్లకు చెరి అర__ ఫ్రాంకులు.”

రొడాల్ఫ్ ఆమె చెయ్యి నొక్కాడు. ఆ చెయ్యి అతని చేతిలో ఇముడక, తప్పించుకుపోజూస్తున్న గువ్వలాగ కదులాడ జొచ్చింది. చేతిని విడిపించుకొనే ఉద్దేశ్యంతో గానీ లేక తాను కూడ అతని చేతిని పట్టుకోవాలనిగాని ఎమ్మా వ్రేళ్ళు కదిలిస్తూ ఉన్నది.

“వద్దు. వద్దు, అలాగే ఉండనీ. ఎంత హాయిగ ఉన్నది నీ కరస్పర్శ! నా మనస్సంతా నీవే నిండి ఉన్నావ్! నీ సౌందర్యాన్ని నా కళ్ళతో త్రాగనివ్వు. చాలు!” అన్నాడు రొడాల్ఫ్.

“వేరుశనగపిండి...నార...పారిశుధ్యం...కవుళ్ళు...” చైర్మన్ చకచక చెప్పుకుపోతున్నాడు.

రొడాల్ఫ్ మాట్లాడటంలేదు. ఒకరినొకరు చూచుకుంటున్నారు. చుంబనంకొరకు వారి పెదవులు దహించుకుపోతున్నాయి. తర్వాత ఎట్టి అరమరికలు లేక వారి వ్రేళ్ళు కలిసిపోయినాయి.

ఏభైనాలుగు సంవత్సరాలు ఒకే క్షేత్రంలో పనిచేసిన ఒక వృద్ధస్త్రీకి పాతిక ఫ్రాంకుల రజిత పతకాన్ని బహూకరించారు.

రాత్రికి 'లిగా' గారింటిదగ్గర విందు ఏర్పాటు చెయ్యబడింది. హోమాతో సహా ప్రముఖులంతా హాజరయ్యారు. తర్వాత మందుసామాన్లు కాల్చబడినాయి.

## 5

ప్రదర్శనం తర్వాత ఆరు వారాలవరకు రొడాల్ఫ్ ఎమ్మాదగ్గరకు రానేలేదు. ఆ తర్వాత ఒకనాడు సాయంకాలం వచ్చాడు. ఆమెతో తొలిపరిచయమైన తర్వాత 'తొందర పడటం మంచిదికాదు. నిదానంగానే వెళదాం' అనుకొన్నాడు. పదిలేసి ఊరుకున్నట్లవుతుందేమోనని ఆలోచనలోపడి తనంతట తనకు నామీద భ్రమ ఉంటే నేను కనపడనందువలన ఆ భ్రమ ఎక్కువ కావటమేగాని చెరుపు ఏమీలేదని సమాధానపడి, ఇన్నాళ్ళూ రాకుండా ఊరుకున్నాడు

తనను చూడగానే ఆమె ముఖం ఎలా తెల్లబోవటం గమనించి, రొడాల్ఫ్ తన ఆలోచనలో పొరపాటు ఏమీలేదని అనుకున్నాడు.

ఒక్కతే ఉన్నది గదిలో. చీకటిపడుతూ ఉంది. క్రుంకబోతున్న సూర్యుని వెలుగుతో గది వింత రంగుల నిస్తున్నది.

రొడాల్ఫ్ నిలబడే ఉన్నాడు. అతనులోనికి వస్తూ పలుకరించిన దానికి ఆమె తిరిగి మాట్లాడినట్లే లేదు.

'పద్దాకుంటే తీరు లేదు. ఒంట్లో కూడ బాగుండ లేదు.' అన్నాడు రొడాల్ఫ్.

'ఏమయిందేమిటి?' అన్నదామె, ఆదుర్దాగా.

"అబ్బే ఏమీ లేదు." అంటూ ఆమె ప్రక్కనే ఎత్తుపీట మీద కూర్చొని "రాదనుకోలేదు." అన్నాడు.

'ఏం' అన్నదామె.

"తెలియదా?" అంటూ రొడాల్ఫ్ ఆమెవంక తీక్షణంగా సాభిప్రాయమైన దృక్కులతో చూచేప్పటికి ఆమె లజ్జపడి కళ్ళు వాల్చింది.

'ఏమ్మా!' మళ్ళీ మొదలు పెట్టాడు, అతను.

'ఏమిటండీ!' అని ఆమె వెరపుతో, కొంచెం ఎడంగ జరిగింది. "ఎప్పుడూ నిన్ను గురించిన ఆలోచనే. నీ ఆలోచనలోనే పిచ్చివాణ్ణయిపోతున్నాను. క్షమించు. లాభం లేదు. వెళ్ళిపోతాను. దూరంగా వెళ్ళిపోతాను. నే నేమయినా కూడ తెలియకుండ ఉండవచ్చు నీవు. కాని ఇవ్వాళ ఏమిటో మరి-ఏదో నాకు తెలియనిది నీ వద్దకు నడిపించింది. అదృష్టంగానీ దురదృష్టంగానీ అనుభవించక తప్పదు. ఒక సౌందర్య మనోహర, ఆరాధనీయ వస్తువు కొరకు బలియై పోకుండా ఉండటం ఎవరికి సాధ్యం కాగలదు?"

తన జీవితంలో ఇటువంటి మాటలు వినగలగటం ఎమ్మాకు ఇదే మొదలు. అణగారిపోయిన ఆమె అతిశయం అతని మాటలను ఉప్పొంగింది.

అతను మాట్లాడుతూనే ఉన్నాడు.

"కాని నేను నీవద్దకు రాపోకయినా నిన్నుచూడలేక పోయినా, కనీసం నీపరిసరాలనైనా వచ్చి చూస్తున్నాను. రాత్రిళ్ళు, ప్రతిరాత్రి, లేచి మీ ఇంటివద్దకు వచ్చేవాణ్ణి. వెన్నెలలో తెల్లగా మెరిసిపోయే మీ ఇంటికప్పు, నీ పడకగది కిటికీ వద్ద కొమ్మలు ఊపే చెట్లు, నీ పడకగదిలో మసకగా కనుపించే దీపం అన్నిటినీ ఎంక చూచేవాణ్ణి. అబ్బ! ఒకదీనుడు నీ ఇంటి బయట, నీకు అంత దగ్గరలో, అంత దూరమై నిలబడి ఉన్నాడని నీవు కలలోనైనా అనుకొని ఉండవు."

ఆమె వెక్కి ఏడుస్తూ అతని వైపుకు తిరిగి, "మీరు ఎటువంటివారు!" అన్నది.

"అబ్బే! అది నీమీది ప్రేమ. అంతే. అంతేనని నీకూ తెలుసు. తెలీదా? చెప్పు తెలుసునని. ఆ ఒక్క మాట చెప్పు. ఆ చిన్నమాట." అంటూ రొడాల్ఫ తన శరీరాన్ని పీటమీద నుంచి అచేతనావస్థలో జారనిచ్చాడు.

కాని ఎవరో వంటగదిలో చప్పుడు చేస్తూ నడుస్తున్న శబ్దం అయింది. తలుపుగడియ వేసి లేకపోవటం రొడాల్ఫ చూశాడు.

"ఒక్కసారి మీ ఇల్లంతా నాకు చూపుతారా? అంతా చూడాలి నేను" అన్నాడు రొడాల్ఫ.

ఇందులో ఏమున్నదనుకొని ఎమ్మా అలాగేననగా ఇద్దరూ క్రిందికి బయలుదేర బోతూండేసరికి చార్లెస్ అక్కడకు వచ్చాడు.

"గుడ్ మార్నింగ్, డాక్టర్!" అన్నాడు రొడాల్ఫ.

చార్లెస్ తలవనితలంపుగా తగిలిన ఈ అభివాదనానికి ఉప్పొంగి పులకితుడయ్యాడు. రోడాల్ఫ్, మామూలు మనిషి కావటానికి ప్రయత్నిస్తూ, "మీ ఆడవారు ఆరోగ్యం సంగతి చెబుతున్నారు." అన్నాడు.

"ప్చ్! నాకు ఆదిగులు పోయేరోజు కనుపించటంలేదు. ఆ తెరలు మళ్ళీ వస్తున్నాయి!" అన్నాడు చార్లెస్.

"గుర్రపు స్వారివలన ఉపయోగం ఉంటుందేమో." అన్నాడు రోడాల్ఫ్.

"భేష్! అవును, అంటే...అదీ! చక్కని ఆలోచన! ఆవిధంగా చెయ్యి ఎమ్మా!' అన్నాడు చార్లెస్.

గుర్రంలేదుగదా అని ఎమ్మా అనగా నా గుర్రమున్నది లెమ్మన్నాడు రోడాల్ఫ్. ఆమె వద్దన్నది. అతడు బలవంత పెట్టలేదు. తర్వాత తానువచ్చిన పనేమిటో చెబుతూ, తనబండి మనిషి, అంటే—ఆనాటి రక్తప్రవాహ ఘట్టంలో నాయకుడు, ఇంకా నయంలేదంటున్నాడని చెప్పాడు.

"నేను వచ్చి చూస్తానులెండి!" అన్నాడు చార్లెస్.

'అబ్బే. వద్దు. వద్దు. ఇక్కడకు పంపిస్తాను వాడిని. లేకుంటే ఇద్దరం కలిసేవస్తాం. మిమ్మల్ని శ్రమ పెట్టటం బాగుండదు." అన్నాడు రోడాల్ఫ్.

"చాల బాగుంది. అలాగే చేయండి." అని చార్లెస్ ఆ పెద్ద మనిషికి తన కృతజ్ఞత తెలియపరచాడు.

రోడాల్ఫ్ వెళ్ళిపోయిన తర్వాత, "ఆయన గుర్రా

న్నిస్తానంటే వద్దన్నావెందుకు? రోడాల్ఫ్ నిజంగా చాలమంచి మనిషి." అన్నాడు చార్లెస్.

బడలికగా ఉన్నట్లు నటిస్తూ, ఆవంక ఈవంక చెప్పి ఆఖరుకు ఎవరైనచూస్తే రోతగా ఉంటుందేమోనని వద్దన్నానని తేల్చింది, ఎమ్మా.

"ఏమిటి ఒకరు అనుకుంటారని లెక్కచేసేది! మనకు కావలసినది ఆరోగ్యం. నీవు వద్దనటం ఏమీ బాగుండలేదు." అన్నాడు చార్లెస్.

"కాని నాకు అలవాటులేనిదే నన్ను ఎలా స్వారిచేయమంటావ్?" అన్నది ఎమ్మా.

"అలవాటు చేసుకోవాలి" అన్నాడతను.

చేసుకోవాలనే నిర్ణయానికే వచ్చిందామె.

బట్టలు వేసుకోవటం ముగించి, చార్లెస్ తన భార్య గుర్రపుస్వారికి ఇష్టపడుతున్నదనీ ఆయన ఉదారస్వభావము అపారమనీ చీటీవ్రాసి రోడాల్ఫ్‌కు పంపాడు.

మర్నాడు రోడాల్ఫ్ రెండుగుర్రాలతో చార్లెస్ ఇంటివద్ద ప్రత్యక్షమయ్యాడు. స్వారికివాడేబూట్లు దుప్పిచర్మంతో చేసినవి వేసుకున్నాడు, ఇలాంటివి ఎమ్మా ఎన్నడూ చూచి ఉండదనే ఉద్దేశ్యంతో. నిజంగానే ఎమ్మా వెల్వెట్ కోటూ, ఆబూట్లూ, తెల్లని పట్లాం ఇంకా అతని వేషమంతాచూచి ముగ్ధురాలయింది. తయారై బయలుదేరటానికి సిద్ధంగా ఉన్నది ఎమ్మా.

మధ్యాహ్నానే ప్రయాణం బయలుదేరింది. ప్రక్కనే రోడాల్ఫ్ కూడా గుర్రంమీద బయలుదేరాడు.

ఇద్దరూ ఊరుదాటి అడవి అంచునే వెళ్తున్నారు. అతని దృష్టినుంచి తప్పించటానికి ఆమె ముఖం ప్రక్కకు త్రిప్పుకుంటున్నది మధ్యమధ్య. గుర్రాలు రొప్పుతో డెక్కలు ఎగర వేస్తున్నాయి.

"మనం ధన్యులం" అన్నాడు రోడాల్ఫ్.

"నిజంగానా!" అన్నది ఎమ్మా.

"కాస్త అదిలించు. గుర్రాన్ని రానీ" అన్నాడతను.

మేఘం ఒకటి ప్రొద్దుకు అడ్డుతొలిగింది. ఆకాశం నీలంగా నిర్మలంగా ఉన్నది. నేలంతా చెంగావిపూలతో అలుకబడినట్లున్నది. ఏవో చెట్ల ఆకులమధ్యగా ఊదారంగు పువ్వులు తొంగిచూస్తున్నాయి.

ఇద్దరూ గుర్రాలు దిగారు. రోడాల్ఫ్ గుర్రాలను ఒక చెట్టుకు కట్టివేశాడు. ఆమె బండిగాళ్ళమధ్య గరికమీద నడుస్తూ ముందుకుసాగింది. గౌను అంచులు కాళ్ళకు అడ్డం పడుతూంటే ఆమె సర్దుకుంటూ నడుస్తున్నది.

నల్లని ఆమె గౌనుకూ బూటుకూ మధ్య, శరీరంనుంచి వేరు రంగులో గుర్తించటానికి కష్టమౌతున్న ఆమె మేజోళ్ళ వంక చూస్తూ, రోడాల్ఫ్ ఆమె వెనుక వస్తున్నాడు.

ఆమె నిలబడి 'అలుపొస్తున్నది' అన్నది: 'రా! రా! ఇంక నాలుగు అడుగులు. జారిపోబోను.' అన్నాడు రోడాల్ఫ్.

ఇంకో వంద గజాలు నడిచి ఆమె మళ్ళీ నిలబడింది. ఆకాశపు నీలం ఆమెను ఆవరించి ఆ కాంతిలో ఆమె మెరుస్తున్నట్లు కనబడుతున్నది.

'ఎక్కడకు ఇటు?' అన్నదామె.

అతనేం మాట్లాడలేదు. ఆర్చుకుంటూ ఊపిరి పీలుస్తున్నదామె.

విశ్రాంతి కోరుకుంటూ చుట్టూ అంతటా చూచాడు రొడాల్ఫ్.

బయలులో ఉన్నారిద్దరూ. ఒక పడిపోయిన చెట్టు మొద్దుమీద దానిమీద కూర్చున్నారు. రొడాల్ఫ్ తన ప్రేమను గురించి చెప్పటం ప్రారంభించాడు. ఈసారి అతడు ఆమెను ఆకాశానికెత్తి తబ్బిబ్బు చేసే ప్రయత్నంలో లేడు. ఉసూరుమంటున్న ముఖంతో నిబ్బరంగా చెప్పబోతున్నాడు.

చెట్ల పేళ్ళు బూటు మొనతో కదిలిస్తూ, ఎమ్మా తలవంచుకొని వింటున్నది.

అతను 'ఇప్పుడు మన పరమావధి ఒక్కటేగదూ' అనగానే ఆమె 'కాదు. అలా కావటానికి వీల్లేదు. ఆ సంగతి నీకూ తెలుసు.' అన్నది.

ఆపైన లేచి బయలుదేరింది. అతడామెను చెయ్యి పట్టుకున్నాడు. ఆమె నిలబడింది. అతనివంక మసక మసకగా ప్రేమతో తేరిపారజూస్తూ, "ఇక సరిపించుదాం... గుర్రాలేవీ? రండి. వెళదాం." అన్నదామె.

రొడాల్ఫ్ ముఖాన రోషమూ, అభిమానమూ కను

పించినాయి. "గుర్రాం లేవే? ఎక్కడున్నాయి" అంటున్నదివమ్మా.

అప్పుడతను తమాషా అయిన చిగునవ్వుతో, ఆమెను రెప్పార్పకుండా చూస్తూ, చేతులుచాపి ఆమె మీదకు రా సాగాడు.

"ఏమిటలా జడిపిస్తావు! నాకు కష్టంగా ఉన్నది. వెళదాం పదండి." అన్నదామె.

'సరే. అయితే. వెళదాం.' అని అతడు ముఖం మార్చాడు. మరుక్షణంలోనే అతడు ఎంతో మర్యాదగా మెత్తగా వాత్సల్యంగా తయారయ్యాడు.

అతనికి చెయ్యి అందించిందామె. వెనక్కు మళ్ళి బయలు దేరారిద్దరూ.

'మరి ఎందుకు అలా ఉంటావు? నాకు అర్థంకావటం లేదు. నీవు నన్ను అపార్థంచేసుకొని ఉంటావు. నాకు తెలుసు. కాని నాకళ్ళకు నీవు స్వచ్ఛందమైన, చేరరాని మహోన్నదే మైన "రతీదేవి" విగ్రహంలాగ కనువిస్తూంటావు. నీవులేనిదే నేను బ్రతకలేను. నీకళ్ళు, నీవు పలికే ప్రతిశబ్దం, నీ ఊహాలు కూడ నాకొక్కడికే కావాలి. నీవు నా చెలివి, చెల్లివి, దేవతవు అయి పోవాలి.'

అంటూ అతను ఆమె నడుముచుట్టూ చెయ్యిపోని చ్చాడు. మనస్సు మరల్చుకోటానికి ఆమె వ్యర్థప్రయత్నం చేసింది. ఆమె నడుం చుట్టూ అతని చేతిలోనే వారు నడుస్తూ ఉన్నారు.

గుర్రాలు రెంటూ అకులు మేస్తూ ఉన్న చప్పుడు వారికి వినిపించింది.

"అబ్బా! ఆగు! వెళ్ళద్దు మనం. ఆగు." అన్నాడు రొడాల్ఫ్.

తర్వాత ఆమెను ప్రక్కనే ఉన్న నీటిగుంట గుప్రక్కకు లాక్కొంటూ వెళ్ళాడు. పచ్చిక దట్టంగా ఉన్నది వారి అడుగుల చప్పుడుకు బెదురుతున్న కప్పలు నీటిలోనికి దూకినాయి.

"ఇది నాకు తగదు. తప్పు. తప్పు. నీమాట వినటం వాదే పొరపాటు." ఆమె అంటున్నాఉంది.

"ఏమిటి ఎమ్మా!" అన్నాడతను.

"ఓ! రొడాల్ఫ్!" అంటూ ఆమె ఏడుస్తూ అతని భుజామీద తల వాల్చింది.

ఆమె గౌను అంచు అతని కోటుగుండీలో చిక్కుకొన్నది. గాఢ ఊపిరి విడుస్తూ, వణకుతున్న తన తెల్లని మెడను స్మృతి దప్పినట్లు వేలవాల్చి, కన్నీటితో, నిలువెల్లా వణికిపోతూ, ముఖాన్ని చేతులతో కప్పుకొని ఆమె లొంగిపోయింది.

సాంధ్యకాంతులు అలుముకొంటున్నాయి. చెట్ల కొమ్మలలో నుంచి ఎండమీద పడుతూ ఎమ్మా కళ్ళు చెదురుతున్నాయి. అంతా నిశ్శబ్దంగ ఉన్నది. చెట్లు గాలిని కమ్మని వాసనలతో నింపుతున్నాయి. ఆమెగుండె ఇప్పుడు ఇదివరకు లాగ కొట్టుకొంటంలేదు. రక్తం ఆమె నాళాల్లో పాలధారల లాగ ప్రవహిస్తున్నది శరీరమంతటా కమ్మని తేలికదనం అలము

కొన్నది. రొడాల్ఫ 'సిగార్' పళ్ళమధ్య పెట్టుకు నిలబడి, గుర్రం కళ్ళెం ఒకటి తెగితే సరిజేస్తున్నాడు.

వచ్చిన దారినే, ఊళ్ళోకి బయలుదేరారు. వచ్చేప్పుడు దుమ్ములోపడిన గుర్రాలగిట్టల గుర్తులు అలాగే ఉన్నాయి. దారి ప్రక్క పొదలూ, గడ్డిలో అక్కడక్కడ ఎత్తుగా కనబడు తున్న రాళ్ళూ అలాగే ఉన్నాయి. వారు వెళ్ళేప్పటికీ వచ్చే టప్పటికీ పరిసరాలలో ఎక్కడా ఏమీ మార్పులేదు. కాని ఆమెలోనే ఏదో మార్పు, ఒకపెద్దమార్పు, ఒక పెద్ద కొండను తీసి ఎవతల పెట్టినట్లు తోచింది.

మధ్య మధ్య రొడాల్ఫ ఆమె చెయ్యి అందుకొని ముద్దు పెట్టుకుంటున్నాడు. ఊళ్ళోకి వచ్చిన తర్వాత గులకరాతిమీద గుర్రాలకు కాలు ఆనటంలేదు. చాలమంది ఆమెను చూడ టానికి కిటికీల వద్దకు చేరారు.

తర్వాత భోజన సమయంలో చార్లెస్‌కు ఆమె తేటగా ఉన్నట్లు కనుపించింది కాని స్వారి ఎలా జరిగిందేమిటని అత డడిగిన మాటలు ఆమె వినిపించుకున్నట్లులేదు. పళ్ళెం ప్రక్కన మోచేయి ఆనించి వెలుగుతున్న రెండు క్రొవ్వొత్తుల మధ్య ముఖంపెట్టి కూర్చున్నది.

"ఎమ్మా"

"ఏమిటి?"

"ఇవ్వాళ మధ్యాహ్నం అలెగ్జాండరు గారింటికి వెళ్ళాను. అతని దగ్గర ఒక గుర్రమున్నది. కాస్త కాళ్లు గడబిడిగాని బాగానే పోతున్నది. మోకాళ్ళు కాస్త అవుడు

అంతే.' వ తిక ముప్పై పౌనులకిచ్చేస్తాడు,' అంటకన్న ఉండదు."
అని "నీకు నచ్చుతుంది లెమ్మని బేరమాడాను. కొన్నాను. కొనొచ్చునంటావా? చెప్పూమరి.'" అన్నాడు చార్లెస్.

కొనొచ్చులెమ్మనట్లు ఆమె తల ఊపింది.

తర్వాత ఒక పావుగంటకు ఎమ్మా చార్లెస్‌తో 'రాత్రికి బయటకు వెళుతున్నావా?' అన్నది.

'ఆ. ఎందుకు?'

'అబ్బే. ఏమీ లేదు.' అన్నది ఎమ్మా.

తర్వాత చార్లెస్ వదిలి పోగానే తనగదిలోనికి వెళ్ళి తలుపులు బిగించుకు కూర్చొని సాయంకాలం జరిగినదంతా వరుసగా జ్ఞప్తికి తెచ్చుకోసాగింది.

అద్దంముందు నిలబడి చూచుకొని క్రొత్త మనిషిని అయ్యాననుకొన్నది. ఆమె జీవితంలో యౌవనదశ మరోవైపు నుంచి క్రొత్తగా ఈనాడే ప్రారంభమయినట్లనిపించింది.

తనకు ప్రాప్తములేదనకొనిన ప్రణయ మాధుర్యం, ఆనందం ఈనాటికి ఆమె చవిచూడబోతున్నది.

తాను చదివిన పుస్తకాలలోని నాయికలను తలచుకొని, వారిలాగ జీవించాలనే తన చిన్ననాటి కలలు సార్థకం కాబోతున్నట్లు భావించింది.

ఆ మరునాటి షికారు నూతన, మధుర అనుభవాలలో గడిచింది. ఇద్దరూ బాసలు చేసుకున్నారు. రోడాల్ఫ్‌తో ఆమె తన మనస్సులో కష్టమంతా చెప్పుకున్నది. అతడామెను ముద్దులతో ఊరడించాడు. తనమీద అతనికి ప్రేమ అని మళ్ళీ

మళ్ళీ అతని చేత చెప్పించుకొని విన్నది. అడవిలో ఒక చెప్పులు కుట్టేవాని పాకలో ఇద్దరూ కలుసుకోసాగారు.

రోజూ ఇద్దరిమధ్య ఉత్తరాలు నడుస్తూ ఉండేవి. ఎమ్మా తన ఉత్తరం తోటవెనుక గోడలో రాళ్ళసందున పెట్టేది. రొడాల్ఫ వచ్చి ఆ ఉత్తరం తీసికొని తనవుత్తరం పెట్టి వెళ్ళేవాడు. అతనిఉత్తరాలు మరీ క్లుప్తంగా ఉంటున్నవని ఆమె గోలచేసేది.

ఒకనాడు చార్లెస్ తెల్లవారుజామునే ఎక్కడకో వెళ్ళవలసి వచ్చింది. చార్లెస్ అటు తిరగగానే రొడాల్ఫ ఎమ్మా మనస్సులో ప్రవేశించాడు. అప్పుడే, అక్కడే అతను తనకు కావాలనుకున్నది. మనుష్యులు నిద్రలేచేప్పటికి తాను రొడాల్ఫ దగ్గరకు వెళ్ళి, ఒకగంట ఉండి రావచ్చు. ఆ ఆలోచన మనస్సులో పొడచూపగానే ఆమెను ఆవేశం పొడమింది. ఆ మరుక్షణాన ఆమె రొడాల్ఫ ఇంటిదారిపట్టి, వెనుకముఖం లేకుండా, చకచక వెళ్ళిపోతూ ఉన్నది.

ఎమ్మానుచూచి రొడాల్ఫ, 'ఏమిటి! ఇక్కడకు వచ్చావా' అని ఆ మాటే నాలుగుసార్లు అంటూ, 'ఎలా వీలయింది? అరెరె. నీ బట్టలన్నీ తడిసిపోయినాయి.' అన్నాడు.

అతని మెడ పెనవేసుకుంటూ, "నీకోసమే" అన్నది ఎమ్మా.

ఆనాటికి ఎవరూ చూడకుండానే గడిచిపోయింది. ఇక చార్లెస్ ఎప్పుడు పెందలకడ ఇల్లువదలి వెళ్ళినా ఎమ్మాలేచి చేతికి దొరికిన గౌను వేసుకొని దారిపట్టేది.

పొలాలమీదినుంచి, పసరు పరిమళాలూ, పరిమళా లను కలుపుకొని ఆ మంచుకు చల్లబడి వీచే గాలి—వీటిఅన్ని టితో శరీరం నింపుకొని, వసంతోదయంలాగ, ఎమ్మా రొడాల్ఫ గదిలో ప్రవేశించేది.

రొడాల్ఫ నవ్వుతూ ఆమెను తన రొమ్ముమీదకు లాక్కునేవాడు. తర్వాత ఆమె అతని గదిఅంతా తిరిగేది. అవీ ఇవీ కదిలించేది. అతను పొగత్రాగే పైప్ తన పెదవులమధ్య పెట్టుకొని కాలుస్తున్నట్లు ఆటలాడేది. అతని దువ్వెనతో దువ్వుకొనేది. వెళుతున్నాను అనటానికి వెళ్ళిరమ్మనటానికి పావుగంట చాలేదికాదు.

నిన్ను వదిలి వెళ్ళటం ఇష్టంలేదనీ, నీతోనే ఉండాలని పిస్తున్నదని ఆమె ఏడ్చేది.

కాని ఒకనాడు ఆమెను చూడగానే అతను ముఖం ముడుచుకున్నట్లు ఎమ్మాకు అనిపించింది.

‘ఏమిటిలా ఉన్నావ్? ఒంట్లో బాగుండలేదా. చెప్పు.’ అన్నది ఎమ్మా.

ఆఖరుకు, ముఖం గంభీరంగా పెట్టి, ఈ విధంగా నీవు మాటిమాటికి ఇక్కడకు రావటం ఏం బాగుంటుంది? చివ్వయినా అల్లరిఅయిపోతావన్నాడు రొడాల్ఫ.

౮

ఒకసారి ఎమ్మా రొడాల్ఫ్ ఇంటివద్దనుండి వస్తూ ఉండగా బినెట్ అనే అతడు ఆమెను చూచాడు. అంత ప్రొద్దున్నే ఆ పొలాల్లో ఆమె ఉండటానికి ఏమి కారణం చెప్ప గలదు? బినెట్ [illegible] పొలాల్లో భోంచేస్తూ ఉంటాడు. డాక్టరుతోనూ బాగా పరిచయమున్నది. ఎమ్మా అతన్ని ఎలాగో వదిలించుకొని బయటపడింది.

ఆ మర్నాడు ఆమె రొడాల్ఫ్‌తో మాట్లాడి అతనిని తన ఇంటివెనుక తోటలోనికి రోజూ రాత్రివేళ వస్తూండమని చెప్పింది. అతడు అలాగే వస్తున్నాడు. రోజులు పరమానందంగ గడచి పోతున్నాయి.

ఒకనాడు ఎమ్మా తండ్రి రౌల్ట్‌వద్దనుంచి ఉత్తరం వచ్చింది. తనకు చార్లెస్ కాలుబాగుచేసిన తర్వాత ఆయన ప్రతిసంవత్సరం ఒకటర్కీ కోడిని అల్లుడికి బహుమానంగా పంపిస్తూనే ఉన్నాడు. కోడితోపాటు ఒక ఉత్తరం తప్పని సరిగా వస్తుంది.

'ప్రియమైన ఎమ్మా, మీరిద్దరూ క్షేమమని తలుస్తాను. లోగడ పంపిన వాటిలాగ ఇప్పుడు పంపుతున్న పెట్ట మీకు నచ్చుతుందను కుంటాను. కాస్త కండపట్టినదాన్ని చూచి పంపాను. పెట్టలలో మీకు విసుగు పుడుతుందేమో. ఈసారి పుంజును పంపుతాను. కాని నాకు ఇదివరకటివి రెండున్నూ, ఇప్పుడు పంపినదీ మూడు తట్టలూ శ్రమ అనుకోక త్రిప్పి పంపించండి. దురదృష్టవశాన ఇక్కడ ఒకనాడు రాత్రి పెద్ద

గాలి వచ్చి చావిడికప్పు ఎగిరిపోయి ఎక్కడో చెట్లమీద ఇరుక్కున్నది. పోతే, పంటలు పెద్ద నాణ్యంగా పండలేదు. మిమ్మల్ని చూడటానికి ఎప్పుడు రానడమో తెలియటంలేదు. ఒంటరిగాణ్ణి కావటంచేత ఇల్లు వదిలిరావటానికి పడటంలేదు.

ఉత్తరం ఇంతవరకూ వచ్చిన తర్వాత పంక్తుల మధ్య కాస్త ఎడం కనబడుతూ ఉన్నది. ఆయనగారు, తర్వాత వ్రాయటానికి కాస్త ఆలోచనలోపడి కలంక్రింద పెట్టినట్లున్నది.

'ఇక నాసంగతి.. నేను కులాసాగానే ఉంటున్నాను. మొన్న సంతకు వెళ్ళేప్పటికి పడిశెం మాత్రం పట్టింది. అంతే. మన గొర్రెలు కాసేవాడు కూటిదగ్గర తగనిగోల చేస్తుంటే వెళ్ళగొట్టాను. ఇకోమనిషిని పెట్టాకుదామని సంతకు వెళ్ళాను.

మొన్న చలికాలం మీరు ఉంటున్నచోటుకు వస్తున్న ఒక బేరగాడు తటస్థపడ్డాడు. చార్లెస్‌చేత ఒకసారి పన్ను పీకించుకున్నాడట. చార్లెస్ శ్రమపడి పని చేస్తున్నాడని చెప్పాడు. నాకు నమ్మకం కుదిరింది. పీకించుకున్న పన్నుకూడ చూపించాడతను. మేమిద్దరం కలసి కాఫీత్రాగాం. మా అమ్మాయి కనుపించిందా అని అడిగాను. కనపడలేదు, చావిట్లో మాత్రం రెండు గుర్రాలున్నాయి అని చెప్పాడు. గుర్రాల బేరంనుంచీదే. బాగానే లాభిస్తుంది. భగవంతుడు మిమ్మల్ని చల్లగ చూచుగాక!

ఇంతవరకూ బుల్లి అమ్మాయిని చూడలేనందుకు నాకు చాలకష్టంగా ఉన్నది మీ పడకగది కిటికీకి తిన్నగా తోటలో

ప్లమ్ చెట్టు ఒకటి పెట్టాను. బెర్తా ఇక్కడకు వచ్చినప్పుడు ఆకాయల పాకం దానికివ్వాలి. ఉంటాను. నీకూ అల్లునికీ నా ప్రేమాతిశయాలు. పాపకు నా ఆశీర్వచనాలు.

నిన్ను ప్రేమించు నీతండ్రి, థియడోర్ రాల్ట్.

వ్రేళ్ళమధ్య ఆ ఉత్తరం పట్టుకొని ఎమ్మా కొద్దిసేపు హాల పాటు మెల్లగా అటుఇటూ నడుస్తూ ఉన్నది. మాటల్లో అన్నీ తప్పులే. ఉత్తరం అర్థంకావటానికి ఎమ్మా తన్నకు లాడింది.

తండ్రి కళ్ళ ఎదుట కనుపించసాగాడు ఎమ్మాకు. 'ఎన్నాళ్ళయింది నాన్నను చూచి!' అనుకున్నదామె.

తండ్రితో కలిసి నెగడు ప్రక్కకూర్చొని చలికాచు కోవటం, గుర్రపుపిల్లలు సాయంకాలంవేళ చెంగు చెంగున దూకుతూ పరుగెత్తటం, తన గదికిటికీ ప్రక్కనే ప్లమ్ చెట్టు తుట్టెనుంచి తేనెటీగలు గుత్తులుగుత్తులుగా ఎగురుతూ కిటికీ అద్దాలను తాకటం ఆమెకు జ్ఞాపకం వొచ్చినాయి. ఏ చింతలు లేనిరోజులవి అనుకున్నది ఎమ్మా. ఎంత స్వేచ్ఛ! ఎన్ని ఆశలు! ఎన్ని మధుర స్వప్నాలు! ఇప్పుడు అవన్నీ పోయినాయి. బాల్యం, యౌవనం, వివాహజీవితం, వరుసగా వాటన్నిటిని మ్రింగివేసినాయి..

కాని తన అసౌఖ్యానికంతటికీ మూలం ఎవరు? లేక ఏది కారణం? తనమీద విరుచుకుపడిన విపరీత ఉప్పెన స్వరూపమేమిటి? అదేమిటో తెలుసుకోవాలని వెతికేనట్లు ఆమె చుట్టూ తలత్రిప్పి చూచింది.

బెర్తా కేరింతలు కొడుతూ ఆడుకోవటం ఆమెకు వినిపించింది. పచ్చిక మీద పండుకొని దొర్లుతూ ఆడుకుంటున్నది. తోటమాలి లెటిబోదో కసవు ఊడుస్తున్నాడు. అతను కాస్త దగ్గరకు వచ్చినపుడల్లా, బెర్తా చేతులూపుతూ అతన్ని పట్టుకోబోతున్నది.

“ఇటు తీసుకురా అమ్మాయిని” అంటూ ఎమ్మా గబగబ వెళ్ళి బెర్తాను తీసికొని గుండెల కద్దుకుంటూ, ‘నా బంగారపుతల్లి! నా ప్రాణం!’ అంటూ ముద్దు చేసింది.

బెర్తా చెవులు మురికిగా ఉండటం చూసి, మునిగిపోయినట్లు వేడినీళ్ళు తెమ్మని కేకలు పెడుతూ పిల్లంతా కడిగి శుభ్రమైన బట్టలు వేసి, బూట్లు మేజోళ్ళు మార్చింది. తర్వాత ఫెలిసిటీని తానేదో పరదేశం వెళ్ళి అప్పుడే వచ్చినట్లు “అమ్మాయి బాగ ఆడుకుంటున్నదా? ఎలా ఉంటున్నది?” అని అడిగింది.

ఉన్నట్లుండి ఆమెకు బిడ్డమీద పుట్టుకొచ్చిన ఈ శ్రద్ధకు కారణం అంతుబట్టలేదు ఫెలిసిటీకి.

ఆ నాడు రాత్రి ఎమ్మా రొడాల్ఫ వద్ద చాల బెట్టుగా ఉన్నది. ఇంకొక ఆడమనిషికి సంబంధించిన జేబురుమాలు ఆమెకు రొడాల్ఫ వద్ద దొరికింది. ఎమ్మా అతన్ని నమ్మినందుకు చాల పశ్చాత్తాప పడింది. మూడురాత్రులు వరుసగా అతన్ని కలుసుకోవటం మాని వేసింది.

ఆయనను నేనెందుకు తిరస్కరించాను? అనుకున్నది చార్లెస్‌ను గురించి. చార్లెస్‌ను ప్రేమించగలిగితే బాగుండేదనుకున్నది. కాని ఆ చార్లెస్‌కు ఇవేమీ పట్టినట్లు కనుపించదు.

అదలా ఉంచి ఇప్పుడు చార్లెస్ ఒక నూతన సాహసో పేత ప్రయోగంలో వేలుపెట్టి కూర్చున్నాడు.

కుంటికాలు సరిచేయటానికి డాక్టర్ "డుహాల్" అనే ఆయన ఒక చట్రంలాంటి పెట్టెలో కాలుపెట్టి బిగించే నూతన పద్ధతిని పత్రికల్లో సూచించాడు. సదా అభివృద్ధి పథాన నడిచే హూమా ఈ అధునాతన చికిత్సను తన గ్రామంలో ప్రవేశపెట్టడం చాల ఉచితమని భావించాడు. చార్లెస్ గనుక ఈ పద్ధతిని అమలులో పెట్టేట్లయితే రోగులకు ఎనలేని ఉప కారమూ, చార్లెస్‌కు ఘనమైన యశమూ చేకూరగలవని హూమా ఎమ్మాను ఒప్పించి చార్లెస్‌ను ఈ నూతన చికిత్సా ప్రయోగంలోనికి దింపాడు.

హూమాకు డాక్టరు దొరికాడు. ఇకరోగి కావాలి. హోటలు యజమానురాలు లెఫ్రాంకా నౌకరు పోలైట్‌ను అందుకు వినియోగించ నిశ్చయించుకున్నాడు.

'నీకు అసలు నొప్పి అనే అనిపించదు. కాస్త ఒత్తు కున్నట్లుంటుం దంతే! ఆనలు కోయించుకున్నంత నొప్పికూడా ఉండదు.' అన్నాడు పోలైట్‌తో.

పోలైట్ తోచక గుడ్లుగుండ్రంగ త్రిప్పుతూ నిల బడ్డాడు ఏమిటిది అనుకుంటూ.

హూమా అన్నాడు, "అయినా ఇందులో నాకు వచ్చే దేమీలేదు. నిన్ను గురించే చెప్పటం. ఏదో మానవుణ్ణి కాబట్టి తోటివాడి కష్టం చూస్తూ ఊరుకోలేంగా! కాలుబాగు

పనిచేసే కాస్త చురుకుగా పనిపాటలని చేసుకు పోతావురా అబ్బాయ్. అంతకంటె ఏమీలేదు.”

పొలైట్ మొండికివేశాడు. ఇతరుల ప్రోత్సాహం కంగారుపెట్టి కోవి బినెట్, లెర్ఫాంకా, హోమాయ్ కొడుకు ఆస్టిన్, ఆఖరుకు ఆ ఊరి మేయర్ టువాష్, అతనిని ఈ నూతనప్రయోగ సత్ఫలితాలను పొందమని ఒత్తిడిపెట్టి విసిగి ఛీ పొమ్మన్నారు. కాని చివరకు తనకు దమ్మిడీ ఖర్చులేకుండా బాగుచేస్తానని చార్లెస్ అనటంతో పొలైట్ తన కాలును ఆచట్రంలో ఇష్టం లేకపోయినా పెట్టుకు బిగించుకోవటానికి సమ్మతించాడు

చార్లెస్ డాక్టర్ డువాల్ సిద్ధాంతం తెప్పించుకుని చదివాడు. హోమా సహకారంతో ఊళ్లో ఒక కమ్మరిచేత చట్రంచేయించాడు.

మొత్తంమీద చిన్న ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్ జయప్రదంగా ముగిసింది. పొలైట్ ఇదివరకటి కుంటికాలు పోయి మామూలుగా నడిచివస్తాడు చూద్దామని లెర్ఫాంకా ఇంటి బయట ఆతురతగా నిలబడిఉన్నారు.

తర్వాత పొలైట్ కాలు ఆచట్రంలోపెట్టి బిగించి చార్లెస్ ఇంటికి వెళ్ళాడు.

ఎమ్మా చార్లెస్ రాకకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నది. చార్లెస్ రాగానే అతన్ని కౌగిలించుకొన్నది. ఆ నాటి చికిత్స సంతోషంతో వచ్చిన ఉత్సాహాన్ని ఏ ప్రాణ్యలకు ఎంతో పెట్టాంసే. చార్లెస్ అంగీకరించి ఇద్దరూ ఎన్నో ఆలోచనలు చేశారు. ఉన్నట్టుండి ఎమ్మాకు చార్లెస్

మీద సానుభూతి ప్రదర్శించాడు. ఒక్కసారి అతని ముఖం చూచి పరవశించిపోతున్నది.

వారు భోంచేసి విశ్రమించిన కొద్దిసేపటికే, పనిపిల్ల కేకలు వేస్తున్నా వినిపించుకోకుండా, ఒక కాగితం పట్టుకొని హోమా పైకి వచ్చాడు. అది అతను ఈ నూతన విధానాన్ని గురించి పత్రికకు పంపుతున్న సమాచారం.

'చదువు. వింటాను.' అన్నాడు చార్లెస్.

"యూరపునందంతటను అజ్ఞానచ్ఛాయలు ఆవరించియున్న ఈ తరుణమునందు ఇప్పటికి పల్లెసీమలు అయినంత కాంతిపుంజం వెలుగులోనికి అడుగిడుచున్నవి. ఇందుకు నిదర్శనముగ, గత మంగళవారాన మన ప్రసిద్ధమగు యోన్విల్ గ్రామమునందు మానవసేవా నిరతికిని, శస్త్రచికిత్సా పటిమకును మచ్చుతునక కాగా జరిగిన సంఘటన గమనించుడు. సుప్రసిద్ధ వైద్యులలో నొకరగు శ్రీ చార్లెస్ బొవరీ..."

'అబ్బే బాగుండదు. నిజం' అన్నాడు చార్లెస్ తబ్బిబ్బుతో మాట పెగలిరాక.

"ఏమని బాగుండదు! బాగుంటుందనుకున్నా చాల బాగుంటుంది... కుంటికాళ్ళకు ఆపరేషన్ చేశారు. శాస్త్రీయమైన మాట వాడితే నలుగురికీ అర్థం కాదని 'కుంటికాలు' అని వాడాను." అన్నాడు హోమా.

"అంతేగా మరి. కానివ్వు" అన్నాడు చార్లెస్.

"సుప్రసిద్ధ వైద్యులలో నొకరగు శ్రీ చార్లెస్ బొవరీ కుంటికాలుకు ఆపరేషన్ చేశారు. మేడమ్_వ్రా_లక్షాంకా

సాకరు 'హాప్లైట్ ఔటేన్' అనే పాతికేండ్ల యువకునికి ఈ చికిత్సచేయబడినది. ఆపరేషన్ జరిగిన భవనప్రాంగణ మందు అసంఖ్యాకముగు ప్రజ చికిత్సా ఫలితముకొరకు వేచి నిలబడి యుండగా ఈ అసాధారణ ప్రయోగముకొనసాగింది. లక్షించదగు స్వల్పము గు రక్తస్రావములు స్రవించుటతప్ప రోగికెట్టి బాధయును కలిగింపబడక ఆపరేషన్ జయప్రద మగుట గమనార్హము. రానున్న గ్రామ ఉత్సవములలో హాప్లైట్ అన్నియాటపాటలలోను, నృత్యములలోను పాల్గొన గలడనుట నిస్సంశయము. మహోన్నత హృదయులగు ఇట్టి శాస్త్రజ్ఞులకు జోహారు! అంధులు చూడగలరనియు, బధిరులు వినగలరనియు, వికలాంగులు నడువగలరనియు మనము ఎలు గెత్తి చాటు దినము సమీపించినది. ఈ చికిత్సా ఫలితము లను పాఠకులకు ఎప్పటికప్పుడు నివేదించుచుండగలము"

హోమాయం తయారుచేసిన ఈ సమాచార నివేదికకనీసం హోమాకు, చార్లెస్కు చాలగొప్పగా ఉండియుండవచ్చు.

కాని ఆ తర్వాత అయిదవనాడు లెఫ్రాంకా పరుగెత్తు కుంటూ చార్లెస్ వద్దకు వచ్చి, "రండి. రండి. వాడు చచ్చేట్లు న్నాడు. నాకు మతిపోతున్నది బాబూ, రండి." అన్నది.

చార్లెస్ ఒక్కుమ్మడిగా లెఫ్రాంకా హోటలుకు వెళ్ళి పడ్డాడు. తలను టోపీకూడ లేకుండ చార్లెస్ హడావుడిగ వెళ్ళటంచూచి హోమా షాపులోనుంచి బయటకు వచ్చాడు.

హాప్లైట్ ఉంగరాలు తిరిగిపోతూ, కాలికి బిగించిన

యంత్రాన్ని గోడకు వేసి కదిలించుకోవటం ఉన్నారు. గోడదద్ద దిల్లిపోతున్నది.

చార్లెస్, హోమా అతని కాలిని మెల్లగా ఆ యంత్రంలో నుంచి బయటకు తీశారు. తర్వాత కనుపించిన దృశ్యం మహా భయంకరమైనదీ, భీభత్సమైనదీనూ. కాలంతా వాచిపోయి చూడటానికి గుజ్జులాగ తయారయింది. హొరైట్ అదివరకే నాకు బాధగా ఉన్నదని అంటూనే ఉన్నాడు. ఎవరూ విని పించుకోలేదు. కాని ఇప్పుడు అతనికి బాధగా ఉంటున్నమాట నిజమేనని తోచి అతని కాలు అందులోనుంచి బయటకు తీశారు. కొద్దిగంటలసేపు అతనిని కాస్త హాయిగా ఉండ నిచ్చారు. తర్వాత హోమా, చార్లెస్ మాట్లాడుకొని కాలు మళ్ళీ అందులో పెట్టి బిగించటమే మంచిదనే నిర్ణయానికివచ్చి ఆ కాలు మళ్ళీ ఆయంత్రంలో పెట్టి బిగించారు. తర్వాత మూడోనాడు హొరైట్ "ఇక నే భరించలేను"ని అల్లరి చేయ సాగేసరికి చార్లెస్, హోమా అతని కాలు అందులోంచి తీసేశారు.

తీసి చూచేసరికి కాలుమొత్తం వాచిపోయిఉన్నది. బొబ్బలుపొక్కి అందులోనుంచి నల్లని సోనకారుతున్నది. మనిషి బాగ దెబ్బతిన్నాడు. రోజురోజుకు తగ్గిపోతున్నాడు.

పుళ్ళు మేహానికి తిరిగి. ఒల్లంతా ప్రాకుతున్నాయి. చార్లెస్ తడవ తడవకూ వచ్చి చూస్తూనే ఉన్నారు.

"ఎప్పుడు నయమవుతుంది? బాబూ నన్ను రక్షించు, నేను పడలేని బాధ. ఏం బాధ! ఏం బాధ!" అని భీతిల్లిపోతూ.

హేండ్బ్యాగులో పెట్టేశాడు హోమ్స్.

ఆకాశం దగ్గిరపడిందనుకున్నాను కాబోలు. ఆ రోజున మామూలుకన్నా ఇంకా తగ్గిపోయాడే చస్తాడు. తనలో తప్పు చేసినట్టు ప్రత్యేకంగా అనిపించలేదనిపిస్తుంది.

ఇంతకు ముందు తాడ్ పాటి పొట్టకుమారుడి తినడం మొదలుపెట్టేసరికి ప్రత్యేకంగా 'ఏదైనా పెద్దడాక్టరును తీసుకొచ్చి చూపించకూడదా బాబూ" అన్నది చార్లెస్ తో.

చార్లెస్ సరేననేసరికి 'కానివెట్' అనే డాక్టరును తీసుకువచ్చి చూపించారు. ఆ డాక్టరు వచ్చి మొహాపు ముద్దలాగ ఉన్న కాలినుమూలాటి చినసరగా నవ్వి, ఆ మొహం అంతా తొలగించాలంటూ "ఏ నిమిషం నిజంగా చంపేవాడే గాడిద! ఎంతో!" అన్నాడు.

కాలం పోకాలంపడేటట్టు తీసివేశాడు కానివెట్. చార్లెస్ ఇంట్లోనుంచి బయటకు రావటంలేదు! ఒగసుబద్ద తలవంచుకుని కూర్చొని, కన్నార్పకుండా చూస్తూ 'ఎంత అల్లరి అయిందిరా!' అనుకుంటున్నాడు.

ఖర్మగాకపోతే ఏమిటనుకున్నాడు. ఖర్మగాని ఏదయినా గాని, ఇప్పుడు వాడుచచ్చాడంటే తనే చంపాడంటారందరూ. బిగించుకుంటూ తప్పుజరిగి ఉంటుందనుకున్నాడు. చాలాసేపు బుర్రపాడు చేసుకున్నా తప్పేమీ చేయలేదే అనుకొనేవాడు. అయినా పెద్దపెద్ద డాక్టర్లే తప్పులు చేస్తూ ఉంటారు. కాని అవన్నీ ఎవరూ గుర్తించినట్లు కనుపించదు!

ఎమ్మా అతని వంకే చూస్తూ ఎదురుగా కూర్చుని

ఉన్నది. ఆమె చాలా బాధపడుతున్నది. పోనీ ఆమె బాధపడక పోతున్న కారణం వేరు. ఏపని అయినా అటువంటి సాహసం నిర్వహిస్తాడని తనకు ఆలోచన తట్టినందుకు ఆమె ఎంతో బాధ పడుతున్నది. అతని మొద్దుబుర్రతో తాను ఎన్నినాళ్లు మతి పోగొట్టుకోవాలి!

చార్లెస్ గదిలో అటూఇటూ తిరుగుతున్నాడు. అతని గడుకుల బూట్లు కిర్రుమంటున్నాయి.

'ఛీ కూర్చోక చోటు. చంపుకుతింటున్నావ్!' అన్నది ఎమ్మా.

అతను కూర్చున్నాడు.

తాను (సిద్ధంగా తాను తెలివితక్కువదికూడా కాదు) ఈ విధంగా ఎలా పొరపాటు బడినట్లు? ఒక్కనాటి వెనుకటి పొరపాటులు ఆలోచించుకుంటే, నిత్యమూ ఈవిధమైన నిరాశ భరించటానికి తనకు ఏం పిచ్చిపట్టినట్లు? ఎందులోనయినా కొంచెం తనను నేర్చి ఉంటే తాను ఎంత ప్రేమిస్తుందో, ఆమె ఒక్కసారి అనుకున్నది. వైవాహిక జీవితంలో అనుభవించిన [illegible] దెబ్బతిన్న పిట్టలుగాలి నేలపడినట్లుపతనమైపోయిన తన ఆదర్శాలలో, తాను అనుభవించలేక పోయిన అనేక ఆరాటాలలో తన అంతరాత్మ ఎలాకృశించి నశించిపోయిందో ఆమె ఒక్కసారి అన్నీ తలచుకొని, 'ఎందుకు? అబ్బా! ఎందుకు ఎందుకు?' అని కేకపెట్టింది. గ్రామాన్ని ఆవరించి యున్న నిశ్శబ్దంలో ఆమెకఠోరమైన కేక వేదనామయ ఘోషవలె మారుమ్రోగింది. ఒక్కసారిగా చార్లెస్ ముఖం పాలిపోయి చాపవలె నల్లయింది.

ఆమె కనుబొమలు చిట్లించి మళ్ళీ ఆలోచనలో పడింది. "మెదడు లేదు. హృదయం లేదు. తానూ, తనతో పాటు నేనూ లోకందృష్టిలో వట్టి వెర్రివాళ్ళలాగ తయారవుతూ ఉంటే చీమ కుట్టినట్లయినా ఉండదతనికి. ఇతన్ని గురించే, ఇటువంటి మనిషి కాబట్టే నాగతి ఇలా కావటం అనుకున్నదామె. తానుపరాయి మనిషికిలొంగిపోయినందుకు పశ్చాత్తాపంతో కన్నీరు కార్చింది.

చార్లెస్ ఆలోచించి, ఆలోచించి, "అవుననుకో, మరి అది వంకరకాలు!" అన్నాడు, విస్మయపడుతూ.

తలవని తలంపుగా వెలువడిన ఈ అసాధారణ ఆశ్చర్యార్థకం ఆమెకు రజతపాత్రపై సీసపుగోళం తగిలినట్లు తగిలింది. ఏమిటితని ఉద్దేశ్యం అన్నట్లు ఆమె అతనివంక చూడసాగింది. ఒకరినొకరు అనుమానంగా ఆశ్చర్యంగా చూస్తూ కూర్చున్నారు. వారిమనస్సులమధ్య లోకాలుపట్టే అగాధం కనపడుతున్నది. త్రాగినవానిలాగ పిచ్చిచూపులు చూస్తున్నాడుచార్లెస్. ఎక్కడో దూరంగా వేటాడబడుతున్న జంతువుచేసే ఆర్తనాదాలవలె, సన్నని కేకలతో, వెక్కిళ్ళతో, మూలుగుతూ ఎమ్మాచేస్తున్న దుఃఖపూరిత శబ్దాలు స్తబ్ధుడై వింటున్నాడు.

పెదవులుకొరుకుతూ, గ్రుడ్డుఊడిపడేట్లు ఎమ్మా చింత నిప్పుల్లాంటి కళ్ళతో అతన్ని చూస్తున్నది. అతనిముఖం, ఆకారం, బట్టలు, మాటలు ఒక ఉమ్మిటి అతనిబ్రతుకంతా ఆమెను దోస్తున్నది. అతనివిషయంలో తాను ఇంతవరకు ఏమైనా మంచితనం చూపించి ఉంటే అందుకు పశ్చాత్తాప పడింది. ఇంకేమయినా కొంచెం మిగిలిఉంటే ఆ విశ్వాసం కాస్త ఈ

సాహసోగ్ర క్రౌర్యం ఘాటుకి నలిగి నశించింది.

అతనికి ఆవిధంగా ద్రోహం చేయగలినందుకు తనను ఎంతో మెచ్చుకొన్నది. తన ప్రియునిగురించిన ఆలోచనలు రయ్యినరాసాగినవి. ఆ ఆలోచనల్లో మునిగిపోయి, వాటికి తనను అర్పించుకొని, 'ఏమిటి ఇతనితో నాకుసంబంధం? నాకు ఇతను ఎవరు? ఇతనితో నాకుసంబంధమా! అసలు ఈమనిషి ఉండీలేనట్లే' అనుకున్నది.

క్రింద కాలిబాటమీద ఎవరో వెళుతున్న చప్పుడయి చార్లెస్ అటుతిరిగిచూచాడు. కానిపట్ ఎండలో ముఖం తుడుచుకుంటూ వెళుతున్నాడు. అతనివెనుక పెద్ద ఎర్రని సంచి తీసికొని హమాలీవస్తున్నాడు.

చార్లెస్ మెత్తబడి ఏకాకితనాన్ని భరించలేక 'ఒక్క ముద్దుపెట్టు, డియర్' అన్నాడు. కోపంతో ముఖంకందిపోయి, "పో! అవతలకు నాదగ్గరనుంచి" అని అరచింది ఎమ్మా.

"ఏమిటి? సంగతేమిటి?" అంటూ చార్లెస్ నిర్ఘాంతపోయి, "ఊరుకో ఎందుకలా ఉండటం? నేనున్నానుగా చెప్పు ఏమిటి?" అన్నాడు.

'చాలు! ఆపు!' అని ఆమెపిచ్చెక్కినట్లు అరిచి చివాలున లేచి గదిలోనుంచి దూకుడుగా వెళుతూ తలుపు పగిలేట్లు వేసి వెళ్ళిపోయింది. తలుపు పైభాగంలో అమర్చిన కిటికీ అద్దం ఆ వేగానికి క్రిందబడి ముక్కలయింది.

చార్లెస్ ఏమీ అంతుబట్టక కుర్చీలో కూలబడ్డాడు. నరాల ప్రకోపం అయి ఉంటుందని అనుకున్నాడు కాని

మొత్తానికి ఏదో ముగింపును వస్తున్నదని కలవరపడి కన్నీళ్ళు కార్చసాగాడు.

ఆనాటిరాత్రి ఎమ్మా ఎంతో ఆతురతగా ఎదురుచూచి రోడాల్ఫును కలుసుకున్నది. వారి అలకలు కౌగిలింతల తాపంలో మంచులాగా కరిగిపోయినాయి.

# 7

సరే, ఆవిధంగా వాళ్ళ ప్రేమ కలాపం మళ్ళీ మొదలయింది. ఎమ్మా మధ్యాహ్నంవేళ కలం ఒకటితీసికొని రోడాల్ఫుకు జాబు వ్రాసేది. తర్వాత జస్టిన్‌ను రమ్మని సైగచేసి అతనికిచ్చేది. అటునుంచి అటే పరుగెత్తుకువెళ్ళి జస్టిన్ ఆ చీటీ రోడాల్ఫుకు అందించేవాడు. జీవితం చాల విసుగుగా తయారైందనీ, ఆ నగరంలో తాను వేగలేననీ, అంతా చాల దుర్భరంగా ఉంటున్నదనీ అతనితో చెప్పుకునేది.

వినివిని విసుగుపుట్టి, 'అదిసరే. నేనేం జేసేది అందుకు?' అన్నాడు రోడాల్ఫు, ఒకనాడు.

'బాగుంది! నీవుగనుక......,

అతని మోకాళ్ళమీద తలపెట్టి, విడబడిన వెంట్రుకలతో, శూన్యంలోనికిచూస్తూ కూర్చొని ఉన్నదామె.

'ఏమిటి నేనుగనుక...' అన్నాడతను.

'మనం ఎటయినా వెళ్ళిపోదాం. ఎక్కడకు అయినా సరే.' అన్నదామె

'పారిపోయిందనీను.' అని నవ్వుతూ 'ఎలా వెళతాం?' అన్నాడతను.

ఆమె అదేపనిగా ఆ మాటే అంటూవుంటే అతను అర్థం కానట్లు నటిస్తూ, ఇంకేమిటో మాట్లాడసాగాడు.

వెధవప్రేమ వ్యవహారానికింత గొడవదేనికో అతనికి అంతుబట్టటం లేదు. ఆమెకు ఒక ఆదర్శం, ఒక కారణం, ఒక విధంగా చెప్పాలంటే దోహదకారమగు ప్రేరణ ఒకటి ఉన్నది అతనితో సంబంధం నిలుపుతూ. ఆమెకతనిమీద వాంఛ భర్తమీది ద్వేషంతో 'నిత్యమూ ఎక్కువ అవుతూ ఉన్నది. భర్తను దూరంగా నెట్టివేసినకొలది, ఆమె రోడాల్ఫుకు దగ్గర అవుతూ ఉన్నది. రోన్‌లోని ఒక దుకాణంలో చాల అందమైన గుర్రపు కొరడా ఉన్నదని విని, రొడాల్ఫుకోసం బట్టల వ్యాపారస్తుడు 'లెరూ'ను అది తెచ్చిపెట్టమని కోరింది. వారం రోజుల్లో లెరూ దానిని తెచ్చి ఆమెముందు పెట్టాడు.

లెరూ దుకాణంలో ఆమె పద్దు పెరిగిపోయింది. ఒకనాడు అతను రెండువందల డెభ్భైఫ్రాంకుల బిల్లు తీసుకు వచ్చాడు. ఎమ్మాకు చెయ్యికాలు ఆడలేదు. సొరుగులన్నీ వెతికి చూసింది. ఎక్కడా ఒక ఫ్రాంకు అయినా లేదు. నౌకరు 'లెటిబోడ్'కు రెండువారాల జీతమివ్వాలి. పనిపిల్లకు కొంత ఇవ్వాల్సిఉన్నది. ఇలాగే ఇంకెన్నో ఉన్నాయి.

ఆనాటికి 'లెరూ'ను ఎలాగో వదిలించుకున్నది. కొన్నాళ్ళనుంచి అతనికి విసుగుపుట్టింది. అతనికీ ఎన్నో చిక్కులున్నాయని ఎక్కడిడబ్బు అక్కడ ఆగిపోయిందనీ ఇవ్వాల్సినవాళ్ళు ఏమీ ఇవ్వనట్లయితే తీసుకున్న వస్తువులయినా తిరిగి ఇస్తే

బాగుంటుందనీ అన్నాడు లెరూ.

"సరే. తీసుకు వెళ్ళు" అన్నది ఎమ్మా.

"అబ్బే ఊరికే అలా అన్నాను. నాకవేమీ అక్కర లేదు. ఆ గుర్రపుగొరడా మీదనే ఉన్నది నా మనస్సు. నాకంతా తెలుసు. నాదినాకు ఇచ్చివెయ్యమని మీ ఆయన్నయినా అడగాలి" అన్నాడు లెరూ. "వద్దు అడగబోకు" అన్నది ఎమ్మా, భయంగా. "దొరికావులే" అనుకున్నాడు లెరూ. ఇదే మంచి పద్ధతి అనుకొని 'సరే, చూద్దాం.' అనుకుంటూ వెళ్ళిపోయాడు, అతను.

ఈ గండంగడిచేది ఎలాగో ఎమ్మాకు తోచలేదు. అప్పుడే ఫెలిసిటీ ఒక చిన్న నీలిరంగు ప్యాకెట్టు తెచ్చి ఇచ్చింది ఎమ్మాకు. "అభినందనములతో, డెరోజరే" అని ఉన్నది దాని మీద ఎమ్మా దానిని తినబోతున్నట్లు చీల్చి చూచింది. పదిహేను నెపోలియనులు ఉన్నాయందులో. చార్లెస్ మేడమీదకు వస్తున్న చప్పుడయింది. చటుక్కున ఆమె డ్రాయరుసొరుగులో ఆడబ్బు విసిరివేసి తాళంత్రిప్పి చెవితీసుకున్నది.

మూడవనాడు లెరూ వచ్చాడు.

"నేనొకపద్ధతి ఆలోచించాను. ఇవ్వవలసిన డబ్బుక్రింద నీవుగనుక ......"

"ఇదిగో నీడబ్బు" అంటూ ఆమె పధ్నాలుగు నెపోలియనులు అతని చేతిలో పెట్టింది.

అతను కృంగిపోయాడు. ముఖం చెల్లలేదు. అనేకవిధాలుగ ఆమెను క్షమార్పణ కోరుతూ మీబోటివారు మాకొ

ట్రాకు వస్తూ ఉండవలసిందేనన్నాడు. చాల్లే దయచెయ్యమన్నది ఎమ్మా.

అవినీతి ప్రవేశించి ఎమ్మా తరహా చాల మారింది. ఆమె మాటలోను చూపులోను తెంపరితనం ఏర్పడింది. లోకం మీద తన నిరసన భావాన్ని వ్యక్తం చేయటానికి, నగరు బెదురు లేకుండా సిగరెట్టు కాలుస్తూ ఆమె రొడాల్ఫ్‌తో కలిసి వీధుల వెంట తిరిగేవరకు వచ్చింది వ్యవహారం. ఒకనాడు ఆమె ఒక హోటలులోనుంచి వెయిస్టు కోటు వేసుకొని మగవానిలాగ రావటంచూచినతర్వాత ఆమె చెడిపోయిందని అంతవరకు ఎవరైనా నమ్మలేకుండా వుంటే, ఆ సందేహం కాస్త తీరిపోయింది.

రోజు రోజుకు రొడాల్ఫ్‌కు ఆమెపోరు ఎక్కువయింది, తనను ఎటుళాయినా తీసుకు వెళ్ళిపొమ్మని. ఎలాగయితేనేం చివరకు అతనిని అందుకు ఒప్పించింది. వాళ్ళు అనుకున్న దాని ప్రకారం రేపే బయలుదేరేరోజు. ఆనాడు రాత్రి వారు కలుసుకొన్నప్పుడు "అయిపోయింది, ఇంకొక్కరోజు" అన్నది ఎమ్మా.

రొడాల్ఫ్ ఇంటికి వెళ్ళటానికి లేచాడు.

"ప్రయాణానికి అన్నీ సిద్ధంచేశావుగా" అన్నదిఎమ్మా.

"చేశాను" అన్నాడు రొడాల్ఫ్.

"ఏంమర్చిపోలేదుగద" అన్నది ఎమ్మా.

"మర్చిపోలేదు" అన్నాడతను.

"కాని ఇంతవరకూ ఏమిమిగిలిపోలేదు. తర్వాత పశ్చాత్తాపపడొచ్చు. మళ్ళీ ఆలోచించుకో" అన్నాడు రొడాల్ఫ్.

“అలాగే. ఎక్కువ చెప్పకు. అక్కడికి వచ్చాక బెర్తాసంగతేమిటంటే బెర్తానుకూడ తీసుకు వెళ్దాం” అన్నది.

“సరే” అని బయలుదేరాడు రోడాల్ఫ్.

ఆయన కొంత దూరం వెళ్ళిన తర్వాత ఎమ్మా పరుగెత్తుకుంటూ వచ్చి “రోడీ!” అని కేక వేసింది.

రోడాల్ఫ్‌కు గుండెల్లో దడపుట్టినట్లు అయి ఒక చెట్టుకు ఆనుకొని నిలబడ్డాడు.

“నేను ఎంత తెలివితక్కువ పశువును!” అనుకొని, “కాని చాల బాగుంటుంది.” అనుకున్నాడు మళ్ళీ.

ఎమ్మా సౌందర్యం తలపుకొచ్చింది. ఎటూ తోచక ఆలోచనకి సుఖం వచ్చినట్లయింది. దానితో ఎమ్మామీద కోపం పుట్టుకొచ్చి, ‘కాదు. నేను మూర్ఖుణ్ణి కాను ఆ గొడవలో. ఆ పిల్లతో, ఆ తల్లితో ఎందుకొచ్చిన ఇబ్బంది! డబ్బు కెంత ఇబ్బంది కావాలి. అప్పట్లో నాకొద్దు. స్త్రీ వద్దు. విడిపోతాను ఎట్లైనా సరే ఇంకేం’ అనుకొని వెళ్ళకూడదనే నిర్ణయానికి వచ్చాడు.

ఇంటికి వెళ్ళిన తర్వాత అతను ఈ నిర్ణయాన్ని తెలియ పరచే ఉద్దేశ్యంతో ఎమ్మాకు ఉత్తరం వ్రాయటం మొదలు పెట్టాడు.

ఎమ్మా, కాస్త ఓర్పు వహించి వినాలి నీవు. నీ జీవితాన్ని కష్టాలపాలు చేయటం నాకిష్టం లేక......

ఈ ప్రపంచం అంతేగా ఆమె ముందుకొచ్చాకే చెప్పవలసిన మాట చెబుతున్నాను”. అనుకున్నాడు రోడాల్ఫ్

నీవు చేయబోయే పని పర్యవసానం జాగ్రత్తగా ఆలోచించావా? నేను నిన్ను నడిసముద్రంలోనికి లాగబోతున్నానని గుర్తించావా? లేదు. నీవుగుర్తించలేదు. గుర్తించావా? అంతానక్రమంగా సాగిపోతుందని భవిష్యత్తులో నన్నొకముంచి నిర్లక్ష్యంగా వ్యవహరించావు. మన బుద్ధులు ఎంత స్వల్పం! మన అదృష్టాలు ఎంత క్షణికం!

ఇక్కడ రోడాల్ఫ కొంచెం ఆగాడు, ఏవంకతో ఎగ్గొడితే బాగుంటుందా అని. "డబ్బు పోయిందంటే! వద్దు. లాభం లేదు. తర్వాత చెప్పొచ్చు కారణం. అవిధంగా వ్రాస్తే వాళ్ళునమ్మరు."

కొంచె మాలోచించి వ్రాతలో బడ్డాడు.

నిన్ను ఎన్నటికీ మర్చిపోను. ముమ్మాటికీనిజం. నిన్న ఏనాటికీ అశ్రద్ధచేయను. కాని ఒకనాటికి మన తపన చల్లారక తప్పదు. (మానవ స్వభావమే అంత.) ~~ఈ~~సుఖాలమీద విసుగు కలుగుతుంది. ఒకనాటికి నీవు ఇప్పుడు మనం చేయబోతున్న పనికి విరక్తిచెంది బాధపడుతుంటే అందుకు బాధ్యుడనైన నేనుకూడ బాధపడుతూ, దుఃఖసముద్రంలో మునిగిపోవలసివస్తుందేమో ఎవరు చెప్పగలరు? ముఖ్యంగా నీవు బాధపడటమంటే నేను ఎలా ఓర్వగలను? ఎమ్మా, నన్ను గురించి పూర్తిగా మర్చిపో. విధి నన్ను నీకు ఎందుకు పరిచయం చెయ్యాలి! నీవు అంత సౌందర్యవతివి ఎందుకు కావాలి? తప్పునాదా? కాదు. భగవంతుని సాక్షిగా కాదు. విధి! విధి ఒక్కటే అంతటికీ కారణం.

'అన్నిటికీ అక్కరకొస్తుందీ ఆ మాట' అనుకున్నాడతను.

నీవు గనుక మామూలుగా అందరిలాంటి స్త్రీవయి నట్లయితే, నేను నీతో నా స్వార్థం కోసం, సంతోషం కోసం స్నేహం చేసేవాణ్ణి. అందువలన నీకేమీ నష్టం కలిగేది కాదు. కాని నీలోని శృంగారపు పోతులు — నీలో మనోహరమైనవి, ఉపద్రవకరమైనది కూడా అదే — నీకు భవిష్యత్తు లేదని నేను తెలుసుకోవటానికి అడ్డు తగిలినాయి. దూర మాలోచించక నేను కూడా నీ విషయంలో విచ్చలవిడిగ వర్తించాను.

"ఒకవేళ నేను ఖచ్చుకు దడిసి వెనుకాడానని అనుకుంటుండేమో. అనుకోను. ఎటుతిరిగీ నేను ఇవ్వాళో రేపో మరణించేసే వ్యవహారమేగా ఇది." అనుకున్నాడతను.

సంఘానికి హృదయం లేదు, ఎమ్మా. మనం ఎక్కడకు వెళ్ళినా, అది మనలను కాలరాస్తుంది. ఎన్నో అవమానాలను, ఎత్తి పొడుపులను భరించవలసి వస్తుంది. జనం హేళన చేసి హింసిస్తారు. నీవు హేళనకానటమా! భగవంతుడా! నిన్ను మహారాణిలాగ చూచుకుంటున్న నేను, నీ దివ్య రూపాన్ని రత్నరేఖవలె మనస్సులో భద్రపరచుకొని వెళ్తున్న నేను — ఇప్పుడు నేను వెళ్తున్నాను. నీకిన్ని కష్టాలు తెచ్చి పెట్టినందుకు నేనే శిక్ష విధించుకొని వెళ్ళిపోతున్నాను. ఎక్కడకు అంటావా? తెలీదు. నా మనస్సు చెదిరిపోయింది. సెలవు! దయ, ధర్మము ఈ రెండిని కనలేదు. నిన్ను పోగొట్టుకొనిన ఈ దీనుని మరచిపోవద్దు. నా పేరు నీ బిడ్డకు పెట్టుకో. రోజుకొక్కసారైనా ఆ పేరు అనిపించు.

గాలికి దీపం కొట్టుకుంటూ ఉంటే రోడ్ల వెళ్ళి కిటికీలు మూశాడు. వ్రాయటానికి కూర్చుంటూ "ఇంకేమున్నది వ్రాసేది" అనుకున్నాడు.

నీవు ఈ దుఃఖభరితలేఖను చూచేప్పటికి నేను చాలదూరం వెళ్ళిపోయి ఉంటాను. మళ్ళీ నిన్ను చూడాలనే అపేక్షకు భయపడి, నేను తక్షణమే వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాను. తర్వాత, మళ్ళీ ఒకనాటికి తిరిగివస్తాను. కలిసి మాట్లాడుకుందాం ఈనాటిసంగతులు. కాని అనురాగాలకూ, ఆవేశాలకూ దూరంగా ఉండి మాట్లాడుకుందాం. సెలవు.

అని ముగించి ఆ ఆఖరిమాటను మూడు ముక్కలుగా చీల్చి సె-ల వు అని మళ్ళీ వ్రాశాడు. అలా అయితే బాగుంటుందనుకున్నాడు. ఉత్తరం చదివి చూచుకొని చాల బాగుం దనుకున్నాడు.

"పాపం! నేను పాషాణహృదయుడననుకుంటుంది. ఈ ఉత్తరంమీద నాలుగు కన్నీటిచుక్కలు రాల్చాలసిన పరిస్థితే. కాని అవి నాకు రావు. ఏంజేసేది?" అనుకొని గ్లాసుతో నీళ్ళు తెచ్చి, వ్రేలుముంచి ఉత్తరం మీద ఒక పెద్ద బొట్టు రాల్చాడు.

తర్వాత రెండుమూడు సిగరెట్లు కాల్చిపారేసి నిద్ర పోయాడు. మర్నాడు ఉదయాన పెద్ద జీతగాణ్ణి పిలిచి బుట్ట అడుగున ఉత్తరం పెట్టి, నిండా పళ్ళు పెట్టి, 'ఎమ్మాను తప్ప ఎవ్వరికీ బుట్ట ఇవ్వవద్దని పంపాడు 'జాగ్రత్త' అంటూ.

'నన్ను అడిగేట్లయితే లేరు ఎటో వెళ్ళిపోయారని చెప్పమన్నాడు. ఎమ్మాకు అతడు ఉత్తరాలు ఈ విధంగానే పంపించటం మామూలు.

ఆ మనిషి బుట్టతీసికొని వచ్చేప్పటికి ఎమ్మా, ఫెలిసిటీ ఉతికిన బట్టలు సర్దుతూ వంట గదిలో ఉన్నారు.

"ఇదిగో. మా ఆసామి మీకిమ్మన్నాడని పంపారు." అన్నాడతను. ఏదో అనిష్టం జరుగబోతున్నదని ఎమ్మాకు ఎందుకో భయం వేసింది. ఆ బుట్టతెచ్చిన అతనికి ఏమైనా చిల్లర ఇద్దామని జేబులు తడుముకుంటూ అతనివంక తత్తరగా చూడసాగింది. ఆబుట్టెడుకాయలు తీసికొని తనను అవతలకు పంపటానికి ఇంత కంగారు ఏమిటో అతని కేం అర్థంకాలేదు. అతను వెళ్ళిపోయాడు. కాని ఉత్తరంచూద్దామంటే ఫెలిసిటీ ఉన్నది. ఆగలేక బుట్టతీసికొని చకచక భోజనాలగదిలోనికి వెళ్ళింది. కాయలు క్రుమ్మరించి, ఆకులు తీసివేసి ఉత్తరం తీసింది. ఆ ఉత్తరంచూస్తూనే ఆమె సర్వనాశనమైనట్లు భీతిల్లి, నిప్పులు త్రొక్కుతున్నట్లు తనగది లోనికి పరుగెత్తింది.

అక్కడ చార్లెస్ ఉన్నాడు. ఎమ్మా అతన్ని ఒక కంటితో చూచింది. అతడేదో అన్నాడు. కాని ఆమె విని పించుకోకుండా ఉత్తరం పట్టుకొని పైఅంతస్తుకు పరుగెత్తింది. మెట్లగది తలుపు దగ్గర అగ్గి తమాయించుకు నిలబడింది. ఉత్తరం చదువుదామంటే గుండెచాలటంలేదు.' ఎక్కడ చదివేట్లు? ఎలాగు?

"ఫర్వాలేదు. ఇక్కడ ఎవరూ చూడరు." అనుకొని తలుపు నెట్టుకొని గదిలో ప్రవేశించింది. పైన పలుచటి పెంకులు ఎండకు కాలి వచ్చిన ఆవిర్లు కక్కుతూంటే ఆమెకు భగభగ మండే కొలిమిలో ఉన్నట్లున్నది. చెంపలు కాలిపోతున్నాయి. వెలుతురుకోసం ఆ గది కిటికీ ఒకటి తెరచింది.

కిటికీకి ఆనుకొని సావధానంగా ఉత్తరం చదువసాగింది, మధ్య మధ్య ఏహ్యంగా నవ్వుతూ. కాని ఆ ఉత్తరం మీద మనసు నిలిపి ఇందులో సంగతులు తెలుసుకోవాలని ప్రయత్నించిన కొద్దీ ఆమెకు తత్తరపాటు ఎక్కువ కాసాగినాయి. కళ్ళ ఎదుట రోడాల్ఫ కనుపించాడు. అతని కంఠం వినబడుతున్నది. అతని మెడకు తన చేతులు పెనవేసినట్లు, తనగుండె ఎంతో బరువుగా కొట్టుకుంటున్నట్లనిపించిందామెకు. గుండె వేగం ఎక్కువవుతూ ఉన్నది. చుట్టూ ఒక్కసారి కలియజూచి ఈ కనుపించే ప్రపంచమంతా ఒక్కసారిగా కూలిదుమ్మై నేల కలిసిపోకూడదా. అనుకున్నది. ఛీ ఈ లోకంతో ఇంక నాకు సంబంధమా! అనుకున్నది. అందుకు తనను ఆపేవారుకూడ లేరు. ఆమె స్వేచ్ఛాజీవి. అవునుగదూ? ఒక్క అడుగు ముందుకు వేసింది. క్రింది కాలిబాట మీదకు చూచింది. క్రింద ఎక్కడా పురుగు కనుపించటంలేదు.



"కానివ్వు ఇక." అనుకున్నది.



క్రిందినుంచి సూటిగా వచ్చిపడుతున్న కాంతికిరణమొకటి ఆమె శరీరాన్ని ఆ అగాధంలోనికి లాగసాగింది. వాయువేగానికి ఒరిగిన పడవలాగా నేల ఏటవాలుగా కనపడుతున్నది. ఆ ఎండలో మార్కెట్టు కప్పులు అలలలాగ చెదిరిపోతూ

ప్రక్కనున్న గోడల మీదను ఎగబ్రాకుతున్నట్లు కనబడుతూ ఉంది. ఆకాశపు నీలం ఆమెమీద కురుస్తున్నది.

శూన్యమైపోయిన ఆమె మస్తిష్కంలోనికి గాలి సుడులు తిరుగుతూ వీస్తున్నది. అంతరాత్మ ఆజ్ఞ పాలించటానికి ఇక ఆమె దూకటమే తరువాయి. క్రింద బినెట్ వడ్రంగియంత్రాన్ని పెద్ద శబ్దంతో ఆడిస్తున్నాడు. బయ్యాన అరుస్తూ పనిచేస్తున్న ఆయంత్రం కోపంతో గర్జిస్తూ ఎమ్మాను దూకిపొమ్మని మోత పెడుతున్నట్లున్నది!

"ఎమ్మా! ఎమ్మా!" కేకలు వేస్తున్నాడు చార్లెస్. ఆ కేకలు విని ఆమె ఆగింది.

"ఎక్కడ? ఇటురా!" చార్లెస్ గొంతు వినపడుతున్నది. అప్పుడు ఆమె తాను అక్కడనుంచి క్రిందకు దూకి చావకుండ తనకు కలిగిన సంగతి ఆలోచించుకొని భయంతో తలతిరిగి పడిపోబోయింది. కళ్ళు గట్టిగా మూసుకున్నది. ఎవరో గాను చేయిగట్టిగా పట్టుకోనేప్పటికి గగుర్పాటుతో వణికిపోయింది. ఆ పట్టుకున్నది ఫెలిసిటీ.

"అమ్మగారూ! డాక్టరుగారు మీకోసం చూస్తున్నారు. భోజనాలు వడ్డించాను." అన్నది ఫెలిసిటీ.

ఆమె క్రిందికి వెళ్ళి భోజనాలవద్ద కూర్చోవాలన్న మాట! ఇప్పుడు!

తినాలని ప్రయత్నించింది. కక్కు వస్తున్నది. సమీనోట కొట్టుకుంటావడికి తిండువిప్పి దాని దారాలు లెక్కపెడుతూ

కూర్చుంది. అకస్మాత్తుగా ఉత్తరం జ్ఞాపకమొచ్చింది. పోయిందా ఏమిటి? ఎక్కడపెట్టింట్లు? కాని ఆమె ఆలోచన ఉడిగిపోయి, 'అక్కడనుంచి లేచి వెళ్ళటాని ఏమైనాసాకుకూడ వెతకలేకపోయింది. దమ్ములు లేవు.' చార్లెస్ను భయపడసాగింది. 'అతనికి అంతా తెలిసిపోయింది. ఏం సందేహం లేదు.' అనుకున్నది.

ఆ చార్లెస్కూడ సరిగ్గా అప్పుడే, "రొడాల్ఫ ఈ మధ్య ఎక్కడా కనపడుతున్నట్లు లేదే!" అన్నాడు.

'ఎవరూ అన్నది?' అని ఆమె సవాలు చేస్తున్నట్లన్నది. 'ఎవరా అన్నది!' అని చార్లెస్ ఆమె మాటల్లోని కరుకుదనానికి నిర్ఘాంతిపోయి, 'వాళ్ళ జీతగాడే అన్నాడు, ఇంతకుముందే హోటలు దగ్గర కనుపించాడు. ఎక్కడకో ప్రయాణమై వెళ్ళాడనో, వెళుతున్నాడనో చెప్పాడు.' అన్నాడు.

ఆమె వస్తున్న దుఃఖాన్ని దిగమ్రింగింది.

'ఏమున్నదిందులో! ఆయన అప్పుడప్పుడు కులాసాగా అలా ఇటూఅటూవెళ్ళి వస్తూనే ఉంటాడు. అవి, నేను తప్పనను. కావలసినంత ఉన్నది! వెనక ఏమీ జంజాటంలేదు. ఎలా అయినా మనవాడు జల్సా చేసేమనిషే! కాలునిలవని మనిషి అంటూ ఉంటారు. మొన్న లాంగ్లాగాడుకూడ నాతో అన్నారు... అంటూ ఫెలిసిటీ అక్కడకు రావటంచూచి చార్లెస్ ఆగాడు. క్రింద చెల్లాచెదురుగా పడిఉన్న పండ్లను ఫెలిసిటీ బుట్టలో కెత్తుతున్నది. అదిచూచి ఎమ్మా ముఖం జేవురించటం

గమనించక చార్లెస్ ఆపళ్ళు ఇటు తీసుకురమ్మని ఒకకాయ తీసుకు కొరికాడు.

'బలే బాగున్నాయి. ఇదిగో ఒకటి తినిచూడు.' అని బుట్ట ఎమ్మాకు అందించాడు. ఆమె నిదానంగా బుట్ట నెట్టి వేసింది.

'అసలు వాసన చూడు. ఎంతకమ్మని వాసనో' అంటూ అతను అదేపనిగా బుట్టను ఆమె ముక్కు క్రింద ఉంచసాగాడు. "అబ్బా! నేను పీల్చలేను ఏవాసనా" అంటూ ఎమ్మా ఏడ్చి కూలబడింది. ఎంతో కష్టంమీద మళ్ళీ సముదాయించుకొన్నది. ఆ తెర గడిచింది. 'ఏంలేదు. అబ్బే ఏమీలేదు. నరాలు పొంగినాయి. కూర్చో. నీ భోజనంకానీ." అన్నది. ఏమిటిదంతా అని చార్లెస్ నిగ్గదీస్తాడేమోనని భయపడింది. అతనికి ఒంటరిగ ఎక్కడ దొరుకుతానో అనికూడ అనుకున్నది.

ఆమెమాట ప్రకారంగా చార్లెస్ భోజనంముందు కూర్చున్నాడు. గింజలు చేతిలో ఉంచుకొని పళ్ళెంలో ఒకదరిన పెడుతున్నాడతను.

ఆవెనువెంటనే ఒకనీలిరంగు గుర్రపుబగ్గీ వేగంగా దుముకు తీస్తూ మార్కెటుమీదుగా వెళుతున్నది. ఎమ్మా కెవ్వుమని కట్టెలాగ విరుచుకుపడింది.

జరిగిన దేమంటే, తాను వ్రాసిన ఉత్తరం బాపతు గడబిడలన్నీ కాపాడికి సర్దుకొని ఉంటునని, రొడాల్ఫ "రోన్" వెళ్ళానని బయలుదేరాడు. అతను రోన్ వెళ్ళటానికి యూన్విలీ

లో గుండా నెత్తొన్నించే చెప్ప మనో మార్గం లేదు. అంబుబండిని ఎమ్మా గుర్తించి రొడాల్ఫ్ ఆ దూరాన్నే పన్లో వెళ్ళిపోతున్నాడని ఆమె వెనుగొట్టుగా పడిపోయింది.

చార్లెస్ ఇంట్లో గల్లంతు వినిపించి, హోమూ అక్కడకు నాలుగు అంగల్లో వచ్చిపడ్డాడు. భోజనాల బల్లపడిపోయి ఉన్నది. మాంసమూ, సూప్పూ, భోజనంచేసే కత్తులు, చిక్కల్లు నేలమీద అంతటాపడి ఉన్నాయి. చార్లెస్ సహాయం కోసం కేకలు వేస్తున్నాడు. బెర్తా జడుసుకొని ఏడుస్తున్నది. ఫెలిసిటే వణుకుతున్న చేతులతో ఆమె బట్టలు వదులుచేస్తున్నది. ఎమ్మా మూర్ఛల రోగివలె వణుకుతూ నేలమీద పొరున పడిఉన్నది.

నేను పరుగెత్తుకు వెళ్ళి వినిగర్ తెస్తానని హోమూ అన్నట్లుగానే ఒక్కత్తెప్పటిలో తీసుకువచ్చాడు. సీసా ముక్కు వద్ద ఉంచేసరికి ఆమెకళ్ళు తెరచింది.

'అట్లా తెరవాలి! చచ్చినవాళ్ళను లేపి కూర్చోబెట్టు తుండండి ఈ వినిగర్!' అన్నాడు హోమూ.

చార్లెస్ ఎమ్మాతో, "ఏదీ, మాట్లాడు! ఇటుచూడు, సరిగ్గా! నేను! నీ చార్లెస్‌ను! నేను తెలీదూ! అడుగో, బెర్తా అదిగో చూడు. ముద్దుపెట్టుకో." అన్నాడు చార్లెస్.

బెర్తా తల్లిని కౌగలించుకోవటానికి చేతులుచాపింది. ఎమ్మా తలప్రక్కకు త్రిప్పుకొని "వద్దు! ఎవరూ వద్దు"ని కళ్ళు పడిపోయింది.

ఆమెను ఎత్తుకెళ్ళి ప్రక్క మీద పండుకోబెట్టారు

నోరు తెరచుకొని, కనుప్పిట తెరచి, నిశ్చలంగా, ముఖం పోత వునా తెల్లగా మైనపుబొమ్మవలె కళ్ళు మూసుకుపడి ఉన్న దామె. కన్నీరు మెల్లగా దిండుమీదకు జారుతున్నది.

చార్లెస్ లాంతరు స్తంభంలాగ నిలబడిఉన్నాడు. హోమా, జీవితమునందలి క్లిష్టపరిస్థితులలో రాణించే నిశ్చల గంభీరతను వహించాడు.

కొంచెమాగి 'ఇంకేం భయంలేదు. తెరగడిచిపోయి నట్లున్నది.' అన్నాడు హోమా.

“అవును కాస్త అణగి పండుకొన్నదిప్పుడు. మళ్ళీ మొదలుపెట్టినాయి పాపం!” అన్నాడు చార్లెస్.

ఇంతలో ఎమ్మా, 'ఉత్తరం. ఉత్తరం' అని కేకలు పెడుతూ లేచింది. సంధిలక్షణం అనుకున్నారు ఇద్దరూ. అర్ధ రాత్రి అయ్యేసరికి మెదటిజ్వరం వచ్చి ఆమెకు నిజంగానే సంధించింది.

నలభై మూడురోజులు చార్లెస్ ఆమెను అంటిపెట్టుకొని ఉండి సపర్యలు చేశాడు. నిద్రాహారాలుమాని, అనుక్షణం ఆమెనాడిచూస్తూ, పట్టీలూ, శీతలకాపడాలూ వేస్తూ ఉండేవాడు. రోగులకు వాళ్ళదాన్నికి వాళ్ళను వదిలాడు. ఎంతో దూరాన ఉన్న బస్తీ, నూఫ్ షాటెల్ నుంచి జస్టిన్ చేత మంచుగడ్డ తెప్పించేవాడు. జస్టిన్ ఇంటికి వచ్చేప్పటికి అది కరిగి పోయేది. మరింత తెమ్మని మళ్ళీ పంపేవాడు. సలహా కొరకు డాక్టర్ కానివట్‌ను పిలిపించుకున్నాడు. అతనికి శోచ కుంప చేసినది ముఖ్యంగా ఎమ్మా ఎల్లప్పుడూ జడంగా పడి

యుండేది. మాట్లాడేదికాదు, దేనివంక చూచేదికాదు. ఆఖరుకు ఏవిధమైన బాధకూడ అనుభవిస్తున్నట్లు ఉండేదికాదు. ఆమె దేహమూ, ఆత్మా ఇన్నాళ్ళనుండి లోనైన ప్రచండత్వంనుండి సేదదీర్చుకుంటున్నట్లుండేది.

అప్పుడప్పుడు మధ్యలో ఆమె మెల్లగా దిళ్ళను ఆనుకొని కూర్చొ గలిగింది. ఆమెకు పథ్యంపెట్టినప్పుడు "జామ్"లో అద్దుకొని రొట్టెముక్క తొలిసారి నోట్లో పెట్టుకుంటుండగా చార్లెస్‌కు ఏడుపువచ్చింది. ఎమ్మా మెల్లగా కోలుకుంటూ, సాయంకాలంవేళ చార్లెస్ భుజంమీద ఆనుకొని మెల్లగా తోటలో ఒకగంట అటుఇటు తిరిగేది. ఆమె మామూలు మనిషయింది. నోసట చెయ్యిపెట్టుకొని దూరంగాచూచేది. కాని కొండలమీద తగలబడుతున్న గడ్డిపొగలు దప్పఏమీ కనుపించేవికావు.

ఇంతలో ఆమెజబ్బు మళ్ళీ తిరగబెట్టింది. ఈసారి ఆమె జబ్బు ఏమిటో ఆమెకే తెలియనట్లుగా ఉండేది. ఒకసారి గుండెలో బాధ, తరువాత తలనొప్పి అనేది. మళ్ళీ ఒళ్ళునొప్పులనేది. వాటికితోడు వాంతులు ప్రారంభమైనవి. 'క్యాన్సర్' అనుకున్నాడు చార్లెస్. ఆ క్యాన్సర్ ఎలాఉన్నా ఇప్పుడా నిర్భాగ్యుడు డబ్బు ఇబ్బందితో అన్నిటికన్న ఎక్కువ కష్టపడుతున్నాడు.

మొట్టమొదటిసంగతి, హాంప్‌స్టెడ్ [illegible] పు
తున్న బాకీ ఎలా తీర్చటమో అని కేవలం [illegible].
తనతో [illegible] పెద్ద [illegible] ఉన్న [illegible] ఆ బాకీ
తీర్చవలసిన పనిలేదు. కాని అని [illegible] మాటలాడానికి
ఆశపడటం చార్లెస్‌కేమీ ఇష్టంలేదు. ఎన్నాళ్ళ [illegible] న
తర్వాత ఇంటిలో [illegible] పెత్తనమైపోయి ఎంత డబ్బు
దుబారా అయిందో లెక్కలేదు. బిల్లులు [illegible] పడుతున్నాయి.
దుకాణాలవాళ్ళు [illegible] ఉన్నారు. ముఖ్యంగా [illegible]
[illegible] అస్తవ్యస్తం అయిపోయింది. ఎన్నాళ్ళ [illegible] ఉంటున్న
ప్పుడు ఇదే సమయమని [illegible] చార్లెస్‌కు అవసరమున్నవి
లేనివి సర్దుకున్న కొద్దీ బోలెడు సామాన్లు అంటగట్టాడు.
గట్టిగ మాట్లాడితే "[illegible] మీ ఆర్డరు [illegible] లంటేనే [illegible]
[illegible]. [illegible] తీసుకోకపోతే ఎలా?" అన్నాడు. "[illegible]
[illegible] కొండి. [illegible] యినా [illegible] నా [illegible]
[illegible] తీసుకు వెళ్ళలేదన్నాడు. అయితే అయిందని చార్లెస్
[illegible]ని సామాను [illegible] అన్నాడు [illegible].
[illegible] మన్నిపోయింది. చార్లెస్‌కు [illegible] తీరికలేదు. కాని
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] సాగిం
చాడు ఒక్కొక్కసారి చాలా [illegible] కోపంతోనూ, [illegible]
సారి ఎంతో వినయంగా వ్రాస్తూ [illegible]. [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] చార్లెస్ [illegible]
వ్రాసి ఇచ్చాడు. [illegible] వ్రాయకముందే చార్లెస్ కొన

చక్రాన్ని తయారాచా ఉల్గాని. అడేమాటు లెహూ నన్ననే ఇంకొక వెయ్యి ఫ్రాంకులు అప్పుగా పుచ్చుకొనటం. లెహూ వద్దకు వెళ్ళి చార్లెస్ తోట్లాగ ముఖం పెట్టి, విశాదంగచ్చిన వడ్డీ తీసుకొని ముళ్ళ ఒకసంవత్సరంలో ఇస్తాను. ఎలా అయినా నరే ఒక వెయ్యిఫ్రాంకులు ఇవ్వమని అడిగాడు. అడిగి నట్టుగ ముందే లెహూ పైకం ఇచ్చాడు. వచ్చే సెప్టెంబరులో బాకీ తీరుస్తా, లోగడ పేచిపడిన నూటయాభైఫ్రాంకులు, ఒక్క సారిగా కుదాటానికి లెహూ ఇప్పుడిచ్చిన పదివారలు ఎనభై ఫ్రాంకులు మొత్తం పంద్రెండువందల యాభై ఫ్రాంకులకు నోటువ్రాసి ఇచ్చాడు. ఆరు శాతం వడ్డీ,కమీషను క్రింద నాల్గ వందలు, నరుకులమీద మూడువందలు అంతా కలిపి సంవత్స రంతిరిగి వచ్చేప్పటికి తనకు నూటికి ఇరవైఫ్రాంకులుగిట్టుబాటు అవుతాయని లెహూ అంచనా వేసుకున్నాడు. అంతేగాకుండ సంవత్సరానికి చార్లెస్ ఎటుతిరిగీ బాకీతీర్చలేడుగనుక చార్లెస్ బాకీ నోట్లుతిరుగవ్రాతలతో,ఆసుపత్రిలో రోగికి కండపట్టేటట్టు ఈ బాకీకూడ బల్లుజేసి ఒకనాటికి సంబికి నిండుగా సరిపోతుం దనుకున్నాడు, లెహూ.

లెహూ, పట్టినది బంగారమవుతున్నది. న్యూఫ్ షాటల్ లోని ఆసుపత్రికి యాపిల్ లినెన్ కాంట్రాక్టు అతనిదే. ఈమధ్యనే ఒకవంటచెఱకు వ్యాపారంలో భాగంకూడ సంపాదించాడు. రోన్, 'ఆర్కా'కు మధ్య బస్సులు నడపాలని ఇప్పుడు సంకల్పం.

వచ్చే సంవత్సరం బాకీలు తీర్చటం ఎలాగో తోచటం లేదు చార్లెసుకు. అదేఆలోచన పడిపోయిందతనికి. ఎన్నోవిధా

లుగా ఆలోచించి చూశాడు ఏదయినా అమ్మి తీర్చాలని. తండ్రిని అడుగుదామా అనుకున్నాడు. తనసంగతిసరే——తాను అమ్మటానికి ఏమీలేదు. ఆఖరుకు ఈబాకీల వ్యవహారం అయోమయంగా కనుపించసాగి, దీనితో ఆలోచించి బుర్ర ఎక్కడ చెడగొట్టుకోనేదనుకొని, వదిలేశాడు. ఈ బాకీల గొడవలోబడి ఎమ్మాసంగతే మర్చిపోయినందుకు చాల పశ్చాత్తాపపడ్డాడు. ఆమెధ్యాసతప్ప తనకు ఇంకేమీ అవసరం లేదనీ, ఆమె తనమనస్సులో ఒక్కక్షణమయినా లేనట్లయితే ఆమెకు ఎంతో ద్రోహం చేసినట్లేననీ అతని విశ్వాసం.

ఎమ్మా నిదానంగా కోలుకొంటున్నది. ఇప్పుడామెకు తోటలో షికారంటే బొత్తిగాగిట్టటంలేదు. గుర్రాన్ని అమ్మివేయాలనుకున్నది. అదివరకు ఎంతో మోజుతో ఆమెకొన్న వస్తువులమీద ఆమెకు ఇప్పుడు విరక్తి కలిగింది. ఆరోగ్యాన్ని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ కనపరస్తూఉన్నది.

ఒకనాడు ఎమ్మా, చార్లెస్ నాటకం ఏదో చూడటానికి "రోన్" వెళ్ళారు. ఆమెను తప్పకతీసుకు వెళ్ళి చూపించవలసినదని చార్లెస్‌ను హోమా ప్రోత్సాహపరచాడు. నాటకం ఇంటర్వెల్‌లో చార్లెస్ వెళ్ళి ఎమ్మాకు ఒకగ్లాసు బ్రాండీ తెచ్చి 'అబ్బో! ఏంజనం! ఏంజనం! అదిసరే ఆ జనంలో నేనుపోయి ఎవరిమీదపడ్డానో తెలుసా! లోన్!' అన్నాడు.

'లోన్!' అన్నది ఎమ్మా.

'అతడే! ఇప్పుడే వస్తాడుగా నిన్నుపలుకరించటానికి,' అన్నాడు చార్లెస్.

అతడామాట అంటుండగానే లోన్ వారు కూర్చున్న

అరగంటనికి వచ్చాడు. లోన్ ఆమెను సమీపిస్తూ కరచాలనం కొరకు ఉషారుగా, దర్జాగా చేయి చాపేసరికి తన స్వాధీనంలో లేని ఏదో ఆకర్షణ బలంతో చాపినట్లు ఎమ్మా తన చేయి చాపింది. వసంతంలో ఆనాటి సాయంకాలము కిటికీవద్ద నిలబడి లోన్ ప్యారిస్ వెళ్ళేముందు కరచాలనం చేసికొన్నాడు. అతని స్పర్శమళ్ళీ ఈనాడు అనుభవించిందామె. కాని అంతులేని ఆ ఆలోచనలకు ఇది కాదు సమయమని ఆమె వాటిని దూరంగా నెట్టి అతనిమీద కుశల ప్రశ్నలు కురిపించసాగింది, మాటలు తడబడుతూ.

'ఓహో! బాగున్నారా? ఆశ్చర్యంగా ఉన్నది ఇక్కడ మిమ్మల్ని కలుసుకోవటం!'

ఇంతలో తెర లేచి నాటకం మళ్ళీ ప్రారంభమవటంవలన "నిశ్శబ్దం!" అని ఎవరో కేక వేశారు.

"అయితే మీరు రోన్‌లో ఉంటున్నారన్నమాట!"

"అవును." అన్నాడు లోన్.

"ఎన్నాళ్ళ నుంచి?"

"ఎవరా మాట్లాడేది? బయటకు పొండి." అని కేకలు వేస్తున్నారు ప్రేక్షకులు. జనం వాళ్ళవైపుకు తిరిగి చూడసాగారు. వారు మాట్లాడటం ఆపారు. నాటకం చూడటం కూడ ఆపివేసింది ఎమ్మా.

అంతవరకూ ఆమె నాటకాన్ని ఎంతో శ్రద్ధగా చూస్తూ ఉన్నది. ఒకచోట చార్లెస్‌ను కథాక్రమం అంతుబట్టక ఆమె సహాయాన్ని అర్థించేసరికి మండిపడింది చెవిప్రక్క ఏంగోల?

[illegible]యినా. కథలోని నాయకీ నాయకుల అపూర్వ ప్రేమను చూచి తన జీవితంలో పోల్చుకొని ఉప్పొంగుతున్నది. నాటకంలో నాయకుని పాత్రధరించిన అతనిని దాదాపుగ ప్రేమించింది. అతనిపక్క వేషాలు వేస్తూ దేశదేశాలు తిరుగుదామనిపించిం దామెకు.

ఎప్పుడు వెనకటి జాన్‌తో గడిపిన రోజులు నెమరు వేసుకొంటున్నాది. అనాటి మధ్యాహ్నం అతనితో కలిసివెళ్ళి నాటకం చూచిరావటం, ఆ [illegible]ట్లో జాన్ చేయి అందుకొని ఉంటే తాను వెళ్ళి అతని వెనుక నిలబడి ఆటచూడటం, అతనితో ఆడిన ఆటలు, పాడినపాటలు, వారిద్దరి మధ్య చాల రోజులు నడచిన ప్రశాంతమైన మైత్రిని బిడియంతో సాగిన ప్రణయం, ఆమె మనస్సులో ఎంతో వెనుకకు పోయిన నాటిసంగతులను తిరిగి ఇప్పుడు ఆలోచింపసాగింది. [illegible] మళ్ళీ [illegible] తిరిగి వచ్చినట్లు? అతన్ని మళ్ళీ తన జీవితంలో ప్రవేశ పెట్టటంలో విధి పన్నుతున్న పన్నుగడ ఏమైనా ఉంటుందా? జాన్ ఆమె వెనుకనే గోడను ఆనుకొని కూర్చొని ఉన్నాడు. అతని ఊపిరి ఆమె జుట్టును బలంగా తగిలినప్పుడెల్లా ఆమెకు దేహం గగుర్పొడుస్తూ ఉన్నది.

ఆమె చెవిప్రక్క చాలదగ్గరగా చేరి "నాటకం బాగున్నదా?" అన్నాడు జాన్.

"ఏమోలే, అంతబాగా వినిపించలేదు." అన్నదామె [illegible]. బయటికి వెళ్ళి ఎక్కడైనా ఫలహారం ఏమైనా [illegible].

"వద్దొద్దు. నాటకంచూద్దాం. అప్పుడే వెళ్ళొద్దు." అని చార్లెస్, "ఆ ఒక్కటీ చూడండి. జుట్టు విరబోసుకొని ఎలా ఉందో. చూడండి ఇప్పుడేంటో విషాదఘట్టం రాబోతున్నది." అన్నాడు.

కాని ఆ ఉన్మాదదృశ్యం ఎమ్మాకేమీ బాగుండలేదు. నటన చాల అతిగా ఉన్నట్లు తోచిందామెకు.

'వెర్రికేకలు వేస్తున్నట్లున్నది. అంతా అతి.' అన్నది ఎమ్మా, ఆ 'అతి'లోని మాధుర్యాన్ని గ్రోలుతున్న చార్లెస్‌తో. 'అవును...... నిజమేలే.... కాస్త' అన్నాడు చార్లెస్ నాటకంచూస్తూ అనుభవిస్తున్న సంబరానికి భార్య విమర్శను శిరసా వహించటానికి మధ్య నలుగుతూ.

'ఈ ఉక్కలో ప్రాణాలు పోతున్నాయి' అన్నాడు లోన్, ఇస్సుమంటూ.

'నిజమేనబ్బా! చాలకష్టంగా ఉన్నది' అంది ఎమ్మా.

'మరీ అంత కష్టంగావుందా!' అన్నాడు చార్లెస్..

'కష్టమేమిటి! ఊపిరి ఆడక చస్తుంటే! పోదాం పదండి.' అన్నది ఎమ్మా.

లోన్ ఎమ్మా భుజాలమీద ఎంతో సున్నితంగా శాలువా కప్పాడు. తర్వాత ముగ్గురూ బయటకువెళ్ళి హోటలుముందు ఆరుబయట కుర్చీల్లో కూర్చున్నారు.

ఎమ్మా ఆరోగ్యాన్నిగురించి ప్రారంభమయింది సంభాషణ. మధ్యమధ్యలో ఎమ్మా చార్లెస్ నోరుమూస్తున్నది, 'నీసోదితో ఆయన్నెందుకు విసిగిస్తావ్!' అంటూ. తర్వాత, తాను

రెండేళ్ళపాటు ఏదో ఆఫీసులో పనిచేయటానికి లోన్ వచ్చానని చెప్పాడు లోన్. బెర్తా ఎలా ఉందని అడిగాడు. హోమాకు టుంబం, లెఫ్రాంకో బాగున్నారా అని అడిగిన తర్వాత సంభాషణ ఒక్కసారిగా ఆగిపోయింది. చార్లెస్‌ను అక్కడ పెట్టుకొని అంతకన్న వాళ్ళు ఇంకేం మాట్లాడుకోగలరు?

నాటకం అయిపోయింది. జనం వారిముందుగా వెళుతున్నారు. నాటకరంగంలో తనకున్న పరిచయాన్ని ప్రదర్శించటానికిగాను, లోన్ సంగీతకారులగురించి మాట్లాడసాగాడు. తాను టాంబుర్నీ, రూబినీ, పెర్స్యానీ, గ్రిజీలాంటి గొప్ప గొప్ప వాళ్ళను చూశాననీ, లగార్డీ వాళ్ళముందు ఎందుకూ పనికిరాడని అన్నాడు.

"అయితే పట్టుకేం, ఆఖరుసీనులో బలే బాగా చేస్తాడని అంటారు. జనం మధ్యలో వచ్చేసినందుకు నాకు చాలా బాధగా ఉంది. అప్పుడే నేను నాటకంలో పడుతూ ఉన్నాను." అన్నాడు చార్లెస్ లోన్ మాటకు అడ్డు తగిలి.

"పోయిందేమీ లేదు. మళ్ళీ త్వరలోనే వేస్తారు ఈ నాటకం." అన్నాడు లోన్.

"కాని ప్రొద్దున్నే మేం ఇంటికి వెళ్ళిపోతున్నా"మని లోన్‌తో అని, "అంటే ఇక్కడ ఉండాలని నీకు లేకపోతేనని ఎమ్మాతో అన్నాడు చార్లెస్.

తన ఆశ ఫలించటానికి దోహదమివ్వగల ఈ నూతన అవకాశాన్ని గమనించి, లోన్ తన ఎత్తుగడమార్చి, "అప్పను,

లగార్డీ ఆఖరు సీనులో చాల గొప్పగా ఉంటాడు. చాల ఉత్తమంగా, ఉన్నతంగా ఉంటుందప్పుడతనినటన." అన్నాడు.

ఆ మాటకు చార్లెస్ ఎమ్మాతో 'నీవు ఆగవలసిందే' నన్నాడు. ఆదివారంనాడు తిరిగిరావచ్చు. కానీ, తేల్చుకో ఏదో ఒకటి. ఆగినందువలన నీ మనస్సుకు ఏ మాత్రం బాగున్నా, నీవు ఇంటికి రావటం మంచిదికాదని అన్నాడు మళ్ళీ.

ఇంతలో వెయిటర్ వారిముందు బిల్లు తెచ్చి ఎదంగ నిలబడ్డాడు. చార్లెస్ గమనించి పర్సుతీశాడు. లోన్ చార్లెస్ రెక్కపట్టుకొని ఆపి బిల్లు తానే ఇచ్చాడు. వెయిటర్‌కు రెండు వెండి నాణెములుకూడా పడేశాడు.

"చూడు. నీవు ఇవ్వటం నాకేం బాగుండలేదు." అన్నాడు చార్లెస్. ఆమాటకు లోన్ ముఖంలో ఒక్కసారి మహోన్నతమైన ఔదార్యభావం ఉట్టిపడింది. "సరే అయితే రేపు సాయంకాలం ఆరుగంటలకన్నమాట. అంతేగా." అన్నాడతను.

చార్లెస్, 'అబ్బే! నేను ఆగటానికి ఎంతమాత్రం వీలులేదు. నాకు అర్థంకావటంలేదు, ఎమ్మా ఎందుకు..." అంటుండగా ఎమ్మా ఉత్సుకతతో నవ్వుతూ, 'చూచావా. నాకేమో తెలియదాయెను మరి...'

"సరే, ఆలోచిద్దువుగానిలే. చూద్దాం. వెళదామా" అంటూ చార్లెస్ 'అయితే మళ్ళ మాప్రాంతానికి వచ్చారన్న

నూలు. ఎప్పుడైనా మా ఇంటికి వస్తూ ఉండండి." అన్నాడు లోన్‌కో.

"అయ్యో. అంతకంటేనా! అందులో నేను యాన్విలీ రావాల్సిన పని కూడా ఉంటుంది, ఉద్యోగరీత్యా." అన్నాడు లోన్.

వారు సెలవు పుచ్చుకొని విడిపోయేప్పటికి చర్చి గడియారం పదకొండున్నర కొట్టింది.

# మూడవ భాగం

## 1

లోన్ "లా" విద్యార్థిగా ఉంటున్నప్పుడు అతనిలో అందరికీ ఒకవిధమైన ప్రత్యేకత కనుపించేది. అతని పద్ధతి ముచ్చటగా ఉండేది. 'ప్రొఫెసర్లతో బాగుండేవాడు. ఇంటినుంచి వచ్చిన డబ్బు ఒక్కరోజునే ఖర్చు పెట్టుకూర్చునేవాడు కాడు. 'క్రాపు' మరీ పొడుగ్గాగానీ, కురుచగాగానీ కాకుండ పద్ధతి ప్రకారంగ ఉండేది. వీటన్నిటికంటే అతని మనస్సూ బిడియపడే అతని స్వభావమూ పెడత్రోవ త్రొక్కకుండా అతన్ని ఆపగలిగాయి.

గదిలో కూర్చుని చదువుకుంటున్నప్పుడు గానీ పార్కుకు వెళ్ళి చెట్లనీడను కూర్చున్నప్పుడుగానీ తెలియకుండానే ఎమ్మా అతని మనస్సులో ప్రవేశించేది. చేతిలో పుస్తకం జారిపోయేది. కాని, మెల్లమెల్లగా ఆమె ధ్యాస వెనుకబడి, ఆ స్థానాన్ని ఇతర ఆకర్షణలు ఆక్రమించుకొన్నాయి. కాని ఎమ్మా అతని మనస్సులో లేకుండాను మాత్రం పోలేదు. ఎందుచేతనంటే, ఆమెను గురించిన ఆశ అతనిలో సాంతం చావలేదు. ఏదో అస్పష్టమైన ఆశాభావం, ఛాయామాత్రమైన ఒక వృక్షపు గుబురులో ప్రేలాడుతూ కనుపిస్తున్న స్వర్ణఫలం మాదిరిగ, అతనిలో మెదులుతుండేది.

మూడు సంవత్సరాలు ఆవిధంగా అజ్ఞాతపుటాశలతో గడపిన తర్వాత, ఇప్పుడు ఆమె మళ్ళీ కనుపించేసరికి, అతని

లోని వాంఛ క్రొత్తగా రేకెత్తసాగింది. ఈసారి వ్యవహారాన్ని ఒక దారికి పట్టించాలనుకున్నాడు. అదీగాక ప్యారిస్‌లో చేసిన “గాలి సావాసాలతో,” వెనుకటి బిడియంపోయి, ప్యారిస్ నగరమనగా ఏమిటో ఎంతటిదో తెలియని ఈ పల్లెప్రాంతపు మనుష్యులంటే లెక్కగా లేదు. గడచినరాత్రి చార్లెస్ దంపతులు తన వద్దనుంచి బయలుదేరగానే, లోన్ రహస్యంగా వారిని వెంబడించి వారు ఎక్కడ ఆగేదీ చూచి వెళ్ళాడు.

ఇంకేం, మరునాడు సాయంకాలం అయిదింటికి ఎమ్మా ఉంటున్న బసకువచ్చి వంటగదిలోనికి వెళ్ళాడు. ముఖం ఎలా తెలాపోతున్నది. పట్టిపట్టి మాట్లాడుతున్నాడు. పిరికివాళ్ళ ముఖాన కనుపించే తెగువ అతని ముఖాన ఉట్టిపడుతున్నది.

“మగవారు బయటకు వెళ్ళారు” అన్నది ఒకనౌకరు. “శుభం!” అనుకొని లోన్ పైకి వెళ్ళాడు.

అతన్ని చూచి ఆమె ఏమాత్రం తొట్రిల్లపడలేదు. తాను ఎక్కడుంటున్నదీ చెప్పటం మరచానని పొరపాటనీ అన్నది.

“నా మనస్సుకు ఎందుకో ఇక్కడుంటున్నావని తట్టింది” అన్నాడు లోన్. ‘ఊఁ!’ అన్నదామె, చింతగా.

అక్కడకు తనను తనకాళ్ళే తీసుకువచ్చినవని లోన్ అన్నాడు. ఎమ్మా చిరునవ్వునుబట్టి తనమాట ఆమెకి అసందర్భంగా ఉన్నదని గ్రహించుకొని, ఆవేళ ఉదయం ఆమెను వెతుక్కుంటూ ఊళ్ళో హోటళ్ళన్నిటికీ తిరిగానని చెప్పాడు.

"అయితే, ఇక్కడ ఉండటానికే నిశ్చయించుకున్నా నన్నమాట" అన్నాడు లోన్.

"అవును. కాని, ఉండటం పొరపాటే. అవసరమైన పనులెన్నో వదిలేసి, ఈ కొరగాని వినోదాలకోసం ఇక్కడ కూర్చోవటం పొరపాటుగదూ" అన్నది ఎమ్మా.

"ఓహో! నాకు తెలుసులే..."

"హుం ఏం తెలుసునీకు? ఆడదానివయితే తెలిసేది"

కాని మగవాళ్ళకుకూడ వారికుండే యిబ్బందులున్నాయి. సంభాషణ వేదాంతంలోకి దిగింది. ఐహిక వ్యామోహాల క్షుద్రతను, భౌతికనశ్వరతను, పారలౌకికార్ధ విశిష్టతను ఎమ్మా విశదీకరించి చెప్పింది.

తనను గురించి చెప్పుకోవాలనే ఉద్దేశ్యంతోగానీ, లేక ఆమె మాటలలోని వేదన గ్రహించి తానుకూడ అలా మాట్లాడకపోతే బాగుండదని అనుకోనీ, లోన్ తాను చదువుకుంటూ అక్కడ ఉన్నంతకాలం ఎంతో విచారంగా గడిపానని చెప్పాడు. 'ఆ చదువుతో విసుగుపుట్టి పోయేది. చదువు మానివేసి ఇంకేపనైనా చూచుకుంటే బాగుండునని పించేది. మా అమ్మ ప్రతి ఉత్తరంలో ఆచారాన్ని గురించి నన్ను హెచ్చరించి దుఃఖపెట్టించేది.' అంటూ లోన్ చెప్పుకుపోతున్నాడు. ఈ విధంగా మనసువిప్పి మాట్లాడుకోవటంలో ఒకవింతైన తృప్తిని పొందుతూ ఇద్దరూ ఒకరికష్టసుఖాలను ఒకరికి విశదపరచి చెప్పుకున్నారు. కాని వారి మనస్సులలో బయటకురాక ఆగిపోయి ఉన్న విషయాన్ని బయటపెట్టటానికి, మాటలసందర్భంలో

సూచనప్రాయంగా ఏదో ఒకమాటవిసరటానికేగాని, ఆ విషయాన్ని బయటపడి చెప్పేవరకు వచ్చేసరికి ఇద్దరూ టక్కున ఆగిపోతున్నారు. తనకు ఇంకొక వ్యక్తితో సంబంధం ఏర్పడిన దని ఆమె చెప్పలేదు. ఆమె తనమనస్సులో అనేకఆకర్షణాల అడుగున పడిపోయిందని అతనూ చెప్పలేదు.

రాత్రుళ్ళు విందులుగుడిచి, సొగసుకత్తెలతో నృత్యం చేసినసంగతి అతనికి ఇప్పుడు జ్ఞప్తికిరావటంలేదు. భర్త కీపు త్రిప్పగానే తెల్లవారుజామున ప్రియునికొరకు పొలాలమీదుగా పరుగెత్తిన సంగతి ఆమెకు అంతకన్నా గుర్తులేదు.

బయటనొబ్బరం వారికి కొద్దిగా వినపడుతూఉన్నది, వారిద్దరి మధ్య ఎక్కువ ఎడం లేకుండా ఉంచటానికేమో నన్నట్లు ఆ గది కాస్తఇరుకుగా ఉన్నది.

"అది సరేలే. అంతులేని నా మొత్తుకోలుతో నీకు విసుగెత్తిపోతూ ఉండాలి." అన్నది ఎమ్మా.

"అబ్బే. లేదు. లేదు. నీ విషయంలో నాకువిసుగనేదే లేదు." అన్నాడు లోన్.

"నేను ఎన్నికలలు గన్నానో, నీవు తెలుసుకోలేక పోయావ్" అంటూండగా ఆమె అందమైన కళ్ళల్లో నీళ్ళు మెరిసాయి. తలపై కెత్తుకొని చూడసాగింది.

"నేనూ అంతే! ఒకసారి ప్రత్యక్షంగా అనుభవించాను కూడ! అక్కడ ఉండగా ఎక్కువగా ఓడరేవుకు వెళ్ళి అచ్చటి గోలతో పంచేంద్రియాలు మొద్దుబారి పోవాలని అటూ

ఇటూ తిరుగుతుండేవాడిని. అయినా నన్ను వెంటాడుతున్న ఆ అజ్ఞాతచ్ఛాయనుండి తప్పుకోవటానికి నావల్లకాలేదు. అక్కడ ఒక రోడ్డు ప్రక్క అచ్చుపుస్తకాలదుకాణముంది. ఇటాలియన్ బొమ్మ ఒకటి అక్కడ చెక్కబడి ఉండేది. చందమామవంక చూస్తూ, తలలోపువ్వులు పెట్టుకొని ఉన్నట్లుండేది ఆబొమ్మ. నా మనసు ఆపాపమీదకే లాగేది. గంటలతరబడి ఆ దుకాణం వద్ద తారట్లాడేవాడిని."

తర్వాత వణుకుతున్న గొంతుతో, 'నీలాగ ఉండేది' అన్నాడతను.

తన పెదవులమీది అనివార్యమైన చిరునవ్వును అతను చూడకుండా, ఎమ్మా తలప్రక్కకు త్రిప్పుకున్నది.

'ఇంక, ఎన్నోసార్లు నీకు ఉత్తరాలు వ్రాసేవాడిని. తర్వాత చింపేసేవాణ్ణి.'

ఆమె ఏమీ మాట్లాడలేదు.

"ఏదోశక్తి మనఇద్దరనూ ఒకచోటికి జేరుస్తుందనుకుంటూ ఉండేవాడిని. ఎవరినో చూచి నువ్వేననుకునేవాణ్ణి. నీ శాలువా, మేలిముసుగులాంటివి ఎవరైనా వేసుకోవటం భయం. నీవేనని వెళ్ళి మీదపడేవాడిని."

అడ్డుఅనేది లేకుండా అతన్ని మాట్లాడనివ్వాలని ఆమె సంకల్పించుకున్నట్లున్నది. చేతులు కట్టుకొని తలవాచి తన పాదుకలను చూస్తూ, బొటనవ్రేలు ఆడిస్తూ ఆమె నిలబడింది.

అందుకు ఆమె క్షీణంగా నిట్టూర్చి, 'కాని ఇది బాధా కరమైన విషయ మేమంటే, వాళ్లా లక్ష్యసాధనకోసం బ్రత కటం. మన శాస్త్రకారుల ఇతరులకు ఏదైనా సౌఖ్యం కలిగితే ఆ త్యాగంలో కొంతయినా మనశ్శాంతి ఉంటుంది " అన్నది.

తన హృదయాన్ని ఎవరికైనా అర్పించేయాలని తనకు తీవ్రసంకల్పం ఉన్నప్పటికీ, అది సఫలం కాదని తాను చెప్పు కొని, సన్మార్గమూ, కర్తవ్య పాలనమూ, నిష్కామ భావనముల ప్రాశస్త్యాన్ని లోన్ వేనోళ్ళ పొగిడాడు.

'నేను ఏదైనా ఆసుపత్రిలో నర్సుగా చేరుతాను' అన్నది ఎమ్మా.

'ఆహా! అటువంటి పుణ్యకార్యాలకు మగవారు నోచు కోలేముగా! వైద్యసేవ ఒకటే మాకు ఉన్నది.' అన్నాడు లోన్.

ఆ మాటకు అడ్డువచ్చి ఎమ్మా తాను జబ్బుపడిన సంగతి చెప్పింది. "చచ్చి బ్రతికాను. పోయినా బాగుండేది, ఈ కష్టాలన్నీ పోయేవి" అన్నది. ఒకనాటి రాత్రి లోన్ దుర్భర నిశ్శబ్దాన్ని భరించి ఆ గదిలో ఎవరికో అంత్యక్రియలు జరుగు తున్న వాతావరణాన్ని కల్పించాడు. తాను చనిపోయిన తర్వాత, తనను, ఆమె తనకిచ్చిన వెల్వెట్ తివాచీలో కలిపి భూస్థాపితం చేయవలసిందిగా లోన్ తన అంతరంగాన్ని ఆమెకు విశదపరచాడు.

ఏదో విధంగా వెనుకటి సంగతులను త్రోసి వారికి ఒక ఆకారం ఇవ్వటానికి, వాళ్ళు నటిస్తుంటే ప్రణయ భావా

లను స్పృశించింది, పలుకరించాడేవాడు. ఆశ్రేకాంక్ష. మానవుల పొరపడలను మాటలసేసే, ఒక హాంకారానికూడ యదార్థం.

లోన్ తివాచీసంగతి ఎత్తుటంచేని, ఎందుకలా? అన్నది ఎమ్మా.

"ఎందుకా!" అని ఒక్కక్షణం ఆగి, 'నన్ను ప్రేమించావు గనుక.' అన్నాడు లోన్.

అలా అన్నందుకు లోలోన సజంకుతూ, అతడు ఎమ్మా ముఖాన్ని కనుగొలకుల నుంచి పరీక్షించసాగాడు. ఆమె ముఖం వికళితమై సూచనగుంతోషమైన ఆకాశంవలె అయింది. దుఃఖపూరిత ఆలోచనలతో మసకబారి కళదప్పిన ఆమె కళ్ళు వింత కాంతితో ప్రకాశించసాగినాయి. లోన్ ఆమె మాటకోరకు చూస్తున్నాడు.

"నేగ్రహించకపోలేను." అన్నది ఎమ్మా.

ఎమ్మా చేయి చాపింది. లోన్ ఆచేతిని తీసికొని తన పెదవులకు బలంగా ఒత్తుకున్నాడు.

'అబ్బ! ఆరోజులు తలచుకొంటే భయమేస్తుంది. నీలోని ఏదో తెలియరాని మహిమకు కట్టుపడి నా ఆత్మ, ప్రాణం, సర్వస్వం ఎటూపోలేక కొట్టుకొనేది. నీకోసం వెర్రివానిలాగ పరుగులెత్తేవాణ్ణి. నీవు నడిచినచోటే నాకుదారి అయింది. ఒకనాడు నీవు బట్టలషాపులో...అంటూ ఇంకను చెప్పను పోతుండగా ఊళ్ళో అక్కడక్కడ ఎనిమిది కొట్టడం వినిపించింది. మాటలు ఆగిపోయినాయి. ఒకరినొకరు తనివితీర చూస్తూ కూర్చున్నారు. వారి అవలోకనాంతంపుల నంటి

ప్రాకుతూ, ఏదో సందేశం వారి మస్తిష్కాలలో ప్రతిధ్వనిస్తున్నది. చేతులు పట్టుకొని కూర్చున్నారు. ఆ నిశ్శబ్దంలో గతమూ, భవిష్యత్తూ, స్మృతులూ, స్వప్నాలూ అన్నీ మేళవించినాయి. నిశాకాంతులు గోడలమీద మెరుస్తున్నాయి. కిటికీలోనుండా నల్లని ఆకాశం కనపడుతున్నది.

ఆమె లేచివెళ్ళి రెండు క్రొవ్వొత్తులు వెలిగించివచ్చి కూర్చున్నది.

'ఊఁ' అన్నాడు లోన్.

'ఊఁ' అన్నదామె, సమాధానంగా.

లోన్, ఆగిపోయిన సంభాషణను కొనసాగించే యత్నం చేస్తుండగా, ఎమ్మా, 'నాతో ఇంతవరకు ఇలా మాట్లాడిన వాళ్ళెవరూ లేరు. ఏమిటో మనసు!' అన్నది ఎమ్మా.

'మంచితనాన్ని గుర్తించటం కష్టం', అన్నాడు లోన్. ఆమెను చూచిన తొలిక్షణానే అతడామెను ప్రేమించాడట. వారు అంతకుముందే కలుసుకొని ఉండి, విడరానివారుగా జీవించే భాగ్యం కలిగినట్లయితే, అప్పుడు అతడు పొందే సౌభాగ్యాన్ని తలచుకొని, అతనికి మతిపోతూ ఉంటుందన్నాడు.

'ఇప్పటికప్పుడు, నేనూ అలాగే అనుకుంటుంటాను' అన్నదామె, 'ఎంతదురదృష్టం ఆ స్మృతులు!' అంటూ అతడామె నడుముమీద వ్రేళ్ళు ఆడిస్తూ 'అయినా మన ప్రణయాన్ని మళ్ళ ప్రారంభించటానికి మనకు ఆటంకమేమున్నది?' అన్నాడు లోన్.

'వద్దు బాబూ. నేను పెద్దదాన్నయిపోయాను. నీవు

చాలా చిన్నవాడివి. నన్ను మరిచిపో. నిన్ను ప్రేమించేవాళ్ళు ఎంతో మంది ఉంటారు. నీవూ వాళ్ళను ప్రేమించటం భాగుంటుంది.' అన్నది ఎమ్మా.

"ఛీ వాళ్ళా నీవూ ఒకటా?" అన్నాడు లోన్. ఆవేశంగా 'ఎంత పసివాడివి! ఇక ఊరుకో. కాస్త జ్ఞానం కలిగి బ్రతుకుదాం." అన్నది ఎమ్మా.

ఇదివరకటిలాగ గాఢమైన స్నేహాన్ని పాటించవలసినదే గాని ఇప్పుడు మనమధ్య అన్యోన్యంగా ప్రేమించుకోవటం అసంభవమంటూ ఆమె విశదీకరించి చెప్పింది.

ఆ మాటలన్నీ ఆమె నిజంగానే అంటున్నదా? ముమ్మాటికీ ఆవిషయం ఎమ్మాకు కూడ తెలీదు.

కామకాంక్షతో నిండిన దృష్టులతో అతన్ని చూస్తూ, భయంభయంగా తనను దగ్గరకు లాక్కుంటున్న అతనిచేతులను, ఎమ్మా మెల్లగా నెట్టివేసింది.

'పొరపాటు' అని తడబడుతూ ఎడంగా జరిగాడు లోన్. ఆ పిరికితనంలో ఎమ్మాకు ఒక అస్పష్టమైన మెచ్చుకోలు గోచరించింది. ఆనాడు గుర్రపుస్వారీలో చేతులు చాపి తనమీదకు వచ్చిన రోడాల్ఫ కౌగిలింతకన్న, ఇప్పుడు లోన్ వేసిన వెనుకంజలో ఆమెకు ఎక్కువ ముచ్చట కనిపించింది. కల్మషంలేని తనను పట్టిలాగ దీస్తున్నదేదో అతని ప్రేమలో ఉన్నదనిపించేది. లోన్ తనపెద్ద పెద్ద కళ్ళను క్రిందికివాల్చాడు. అతని చక్కని ముఖం ఎర్రబడింది. అందుకు కారణం తనమీద కలిగినవాంఛ అని ఆమె

అభిప్రాయం. ఎంత నవ్వుకొన్నా అసుఖం ఎమ్మాకు ముద్దువస్తూ ఉన్నది.

మైమెంతయినా చూడాలన్నట్లు, గడియారం వైపుకు వంగుతూ, "బాగానే ఉంది. మైము కూడా ఎంతయిందో! మన కబుర్లకు అంతంలేకున్నది." అంది ఎమ్మా.

అతనికి అర్థమయింది. లేచి నిలబడ్డాడు టోపీకొరకు చూస్తూ. చూడు, నాటకం సంగతే మర్చిపోయాను. పాపం, ఆయన గారేమో ఇక్కడ నన్ను వదిలివెళ్ళారే అంటారు. నిజానికి వారి ఆడవారితో ఈపూట నన్నుకూడా "లోమియా" గారు నాటకానికి తీసుకువెళ్ళాల్సింది. ఇంతకూ నువ్వు చూడటానికి కూడదనుకు. రేపు ఇంటికి వెళుతున్నారు అన్నది ఎమ్మా.

"నిజంగానా?" అన్నాడు లోన్.

"అవును"న్నది ఎమ్మా.

'కాదు. నువ్వు కలుసుకోవాలి. నీతో ఒకమాట చెప్పాలి.' అన్నాడు లోన్.

"ఏమిటామాట?" అన్నది ఎమ్మా.

'ఓ మాట లే. చాల అవసరమైనమాట. చెబుతానుగా! నువ్వు మాత్రం వెళ్ళొద్దు. వెళతానా...! నీకు తెలీదు. నిజంగా నన్ను నీవు అర్థంచేసుకోవటంలేదు...కనీసం నన్నుగురించి ఆలోచించవు...'

'నీమాటలు మాత్రం తమాషాగా ఉన్నాయి' అన్నది

ఎమ్మా. 'హుం. నేను నవ్వుగానే ఉన్నాంది. నవ్వుమూర్తి వెళ్లిపోకు. నన్నిలా వదిలి వెళ్తావా! మళ్ళీ ఒక్క సారి. కలుసుకుందాం... ఒక్క సారి ... ఒక్కసారంటే ఒక్క సారి ..." అన్నాడు లోన్. "సరే" అని ఆమె మళ్ళీ ఏదో ఆలోచించుకొన్నట్లు "కాని! ఇక్కడొద్దు!" అన్నది.

"నీ ఇష్టం వచ్చినచోట." అన్నాడు లోన్.

"అయితే అక్కడకు..." అని ఆలోచించి 'వర్షంలో చెప్పు, పదకొండింటికి' అన్నది చకచక.

"వచ్చేస్తాను!' అని లోన్ ఆమె చేతులు పట్టుకున్నాడు. ఎమ్మా చేతులు వదిలించుకొన్నది. లోన్ ఆమె వెనుక నిలబడి ఉన్నాడు. ఎమ్మా తలవంచుకు నిలబడి ఉన్నది. అతను ముందుకు వంగి ఆమె మెడమీద గాఢంగా దీర్ఘమైన ముద్దు పెట్టాడు.

ఆమె మెల్లగా, మెత్తగా 'పిచ్చి ఏమిటి!' అంటుంటే అతడామె మెడమీద ముద్దులు కురిపించసాగాడు.

తర్వాత ఆమె భుజంమీదుగా తలవంచి, ఆమె కన్నుల్లో ప్రసన్న భావం కోసం చూశాడు. అకస్మి ప్రణయాన్ని కురిపిస్తూ అతని మీద నిలిచాయి.

వాకిలి దగ్గరకు నాలుగు అడుగులు వెనక్కు వేసి లోన్, "చెప్పు!" అన్నాడు.

అలానే నన్నట్లు తలవంచి ఎమ్మా తుర్రున ప్రక్క గది లోనికి పారిపోయింది. కాని "అనుకున్నట్లుగా తాను రానం

దకు క్షమించవలసిన" అంటూ ఆమె అర్థరహితమయిన ఉత్తరం వ్రాసింది. అంతా అయిపోయిన తర్వాత ఇప్పుడు మళ్ళీ ఇలా కలుసుకోక పోవటమే ఇష్టమని సూచించింది. కాని తీరా కవరు అంటించిన తర్వాత అడ్రసు తెలియక చికాకు పడింది.

"రేపక్కడకు తీసుకుని వస్తాను. నేనే అతని చేతికిస్తాను." అనుకున్నది.

మర్నాడు గొప్పగా ముస్తాబై, జేబు రుమాలు మీద ఇంత సెంటు పోసుకొని, తల చక్కగా దువ్వి, పైపైన చెరుపుకొని, లోన్ సిదానంగా చర్చివద్దకు బయలుదేరాడు.

వేసవి ఉదయం. చాల ఆహ్లాదకరంగా ఉన్నది. నులివెచ్చని ఎండ కాస్తున్నది. మార్కెట్టువద్ద రోడ్డు ప్రక్కల అమ్మకానికని గుట్టలు గుట్టలుగా ఉన్న గులాబి, మల్లె, ఇంకెన్నో రకాల పుష్పాలు సువాసనలను విరజిమ్ముతున్నాయి. శిథిలమైన ఇళ్ళ శిఖరాల్లో గూళ్ళు పెట్టిన పక్షులు ఆహాయిగా లినే ఆకాశంలో ఎగురుతున్నాయి.

మన యువకుడు ఒక పూలగుత్తి కొన్నాడు. ఒక స్త్రీకి కానుకగా పూలు కొనటం అతనికి ఇదే మొదటిసారి. ఆ పుష్పాలను వాసన పీల్చి ఆ ప్రణయ చిహ్నం స్వీకారానికి ముందు తనపై ప్రతిఫలించినట్లు సగర్వంగా రొమ్ము విరిచాడు. కాని ఎవరైనా చూస్తారేమోనని వెంటనే గబగబ చర్చిలోనికి వెళ్ళిపోయాడు.

ఆలయపాలకుడు గడపమీద కూర్చొని ఉన్నాడు. నెత్తిన తురాయిటోపీ, తొడమీదకు వాలినకత్తి, చేతిలో

చిత్రంలో [illegible] శ్రీకన్న దర్పంగా కూర్చొని మెరుగు పెట్టిన కంచుసుక్కలాగ మెరుస్తున్నాడు.

జోన్‌ను చూడగానే ఆత్రంగా ఎదురువెళ్ళి, తలనెరిసిన పెద్దలు పరివారము వడిగినట్లు, అతను వాత్సల్యమూ, చనువూ ఉట్టిపడే చిరునవ్వుతో, “తమరు ఇక్కడకు క్రొత్తగా వచ్చి ఉంటారు. నాపేరు తెలుసు. చర్చిచూడటానికి ఒక్కసారి అలా దయచేస్తారా?' అన్నాడు.

“రాను” అన్నాడు జోన్.

మొదట కొంచెం సేపు చర్చివరండాలో అటుఇటు పచార్లుచేసి జోన్ బయటకువెళ్ళి మార్కెట్‌వైపుకుచూశాడు. ఎమ్మా వస్తున్నజాడ ఎక్కడా తగల్లేదు. తిరిగి చర్చిలోనికి వచ్చి సంకీర్తన మందిరంలోనికి వెళ్ళాడు. తర్వాత చర్చి హాలులో ఒకప్రక్కన అంగుళులు లెక్కబెట్టుకుంటూ గంభీరంగా అటు నిటు తిరుగసాగాడు. జీవితం ఎన్నడూ అతనికి ఇంత నిండుగాకనపించలేదు. కొద్దిక్షణాల్లో ఆమె వస్తుంది. పువ్వులబట్టలతో, బంగారుజోడుతో, నాజూకయిన చెప్పులు వేసికొని, భయభయంగా ఎవరైనా చూస్తున్నారేమోనని వెనుక చూచుకుంటూ ఆ లేజవ్వని వస్తుంది. తానెన్నడూ ఎరుగని లాలిత్యాన్ని, సౌకుమార్యాన్ని కొద్దిక్షణాల్లో అతను చవిచూడబోతున్నాడు. అంతేకాదు. ఆక్షణాన పాతివ్రత్యం దుమ్ములో పడి, అనిర్వచనీయమైన దాని మెరుగునశించి పోబోతున్నది.

ఎమ్మా ఇంకా రాలేదు. ఒకకుర్చీకి ఆనుక్కుపోయి ఎదురుగా ఉన్న కిటికీ మీద బుట్టలుమోసుకుంటూ వెళుతున్న

పల్లెవాళ్ళ బొమ్మలవంక దీక్షగా చూస్తున్నాడు. ఆ చిత్రం లోని చేపలమీద ఉన్న పొలుసులన్నీ లెక్కపెట్టాడు. చొక్కాల గుండీ బెజ్జాలన్నీ లెక్కపెట్టాడు. ధ్యాస అంతా ఎమ్మామీద నిమగ్నమై ఉన్నది.

తన తోడుతో నిమిత్తం లేకుండానే, స్వంతంగా చర్చి నంతా చూచి ఆనందిస్తున్న లోన్ మొహమాటానికి ఆలయపాలకుడు ఉగ్రుడైపోతూ, కొంచెం దూరంలో నిలబడిఉన్నాడు. లోన్ చేస్తున్నపని విపరీతంగా, అఘాయిత్యంగా కనుపించ సాగింది. తనకు రావలసిన మామూలుకు ఎగ్గొట్టటానికిలోన్ ఈ విధంగా చర్చినంతా దౌర్జన్యంగా చూస్తున్నట్లనిపించింది.

ఇంతలో ఒక్కసారి మెట్లమీద సిల్కుబట్టల రెపరెప, టోపీ అంచు, నల్లని మేలిముసుగు...ఆమె! లోన్ లేచి గబ గబ ఎదురువెళ్ళాడు.

ఎమ్మా ఎలా తేలిపోతూ వేగంగవస్తున్నది. ఆమె లోన్‌కు ఒక కాగితం అందించి, 'ఇది చదువుకో...వద్దు... వదిలిపెట్టు." అంటూ చెయ్యివిడిపించుకొని ఆడవాళ్ళ ప్రార్థనాసనములోనికి వెళ్ళి ఒక కుర్చీప్రక్క మోకరిల్లి ప్రార్థన ప్రారంభించింది.

"ఏమిటీ గుబుళ్ళమారి భక్తి!' అనుకొని లోన్ చిరాకు పడ్డాడు. తర్వాత ఆమెవంక చూస్తూ తాను ఈనాడు ఇక్కడ చేరిన ఉద్దేశాన్ని తలచుకొని పులకితుడయ్యాడు. కాని ఆమె ప్రార్థనకు అంతం అనేది కనుపించక పోయేసరికి, అతనిలో అసహనం ముంచుకొచ్చింది.

ఏదో తనకు తెలియని స్థైర్యం తనలో ఎక్కడనుంచో ఊరిపడుతుందనే విశ్వాసంతో ఎమ్మా ప్రార్థన చెయ్యటానికి తంటాలు పడుతున్నది. శిలువవంక తదేకదృష్టితో చూస్తూ ఆమె ఆ ఉజ్జ్వల రూపాన్ని ఆస్వాదిస్తున్నది. పూలకుండులోని దైవ దత్త పుష్పగుచ్ఛాల పరిమళాలు ఆమెమీదకు వీస్తున్నాయి. చర్చిలోని నిర్మల, పవిత్ర, నిశ్శబ్ద వాతావరణంలో సర్వం మరవటానికి యత్నించింది. మనస్సును దిటవుచేసుకోవటానికి దైవానుగ్రహంకొరకు ఆమె ఇన్ని విధాలుగ యత్నిస్తున్నా, ఆపరిమళాలూ, ఆనిశ్శబ్దసుందరవాతావరణం, ఆమె హృదయంలోని వికారాన్ని ఎక్కువచేయటానికే ఉపకరించినాయి.

ఆమె ప్రార్థనసరిపించి లేచిన తర్వాత ఇద్దరూ వెళ్ళి పోబోతూండగ్గా, ఆలయపాలకుడు గబగబ వారివద్దకువచ్చి "అమ్మగారు ఇక్కడకు క్రొత్తగావచ్చి ఉంటారు. నాకు తెలుసు. చర్చిచూడటానికి ఒక్కసారి అలాదయ చేస్తారా!" అన్నాడు.

"రాదు. పో!" అనిలోన[illegible] అత్తగారిమీద విరుచుకు పడ్డారు.



'కాదు. చూద్దాం.' అన్నది ఎమ్మా.



ఆ చర్చిలోని "క్రీస్తుమాత", వివిధప్రతిమలు, మహానీయుల సమాధులు మొదలైనవన్నీ కలసి, తన పతనాని అడ్డుపడాలని ఆమె వాంఛిస్తున్నది.

సరే. ఆ ద్వారపాలకుడు చర్చిచూపటం ప్రారంభించి, ఆ ప్రారంభానికి అనురంభంగా చర్చి ప్రవేశద్వారం వద్దకు వారిని తీసుకువెళ్ళి, నల్లరాళ్ళతో తాపడం చేసిన ఒకపెద్ద వలయాకారాన్ని తన చేతిలోని బెత్తంతో చూపుతూ, మహా గంభీరస్వరంతో, "అది మనోహరమైన 'రమాంజో' గంట యొక్క వలయపు కొలత. ఆగంట తాకింపని హేరటున్నలు. మొత్తం యూరపులో దానికి సాటిఅయిన గంటలేదు. దాన్ని చేసిన పనివాడు తనపనితనం చూచుకొని సంతోషం పట్టలేక చనిపోయాడు..." అంటూ చెప్తుంటే, "సరేలే సాగిపద" అన్నాడు లోన్.

అతడు ముందుకు సాగాడు.

ఆడవాళ్ళు ప్రార్థన చోటుకు వచ్చారు. ద్వారపాలకుడు స్వయం ఆకళింపు చేసుకుని విప్పిచెబుతున్న విధానంలో చేతులు రెండూ చాపి చూపుతూ.

"ఈ రాయి — నిరాడంబరమైన ఈ సమాధులరాయి — "హారెన్నె" మరి "బ్రిజాక్" లకు ప్రభువగు "పియర్రీ" సమాధి. పియర్రీప్రభువంటే "పోటూ"కు సర్వసైన్యాధిపతి. వాళ్ళందికి గవర్నరు. 1463 వ సంవత్సరం జూలై పదహారవ తేదీన "మాన్ లెరీ" యుద్ధంలో హతులైనారు." అని చెప్పసాగాడు. విసుగుతో ముందిపోతూ లోన్ పెదవికొరుకుతున్నాడు. 'ఇక దానికి కుడిపైపున, ఆబోన్నే, మొండాకాళ్ళపై లేచిన అశ్వం మీద ఉన్న అడుగుప్రతిమ, ఆయన మనుమడు లూయీది. లూయీ "బెనాల్" మరియు "మాన్టెకెట్" లకు ప్రభువు. "మాని"కి మహారాజాగారు. చక్రవర్తికి కార్యదర్శి. "ఫ్రిం"

చిత్రించాడు. నాస్తికి గర్వకారణమైన యుగంలో 1521 వ సంవత్సరం జూలై 23 వ తేదీన చాలులయ్యారు. విగ్రహంమీద చెక్కబడిన దానినిబట్టి అయన చనిపోయిన నాడు ఆ నాడు చావుకి దగునున సమాధిలోకి జారబోతూ ఉన్న చిత్తరువు కూడ అయనదే. జీవితమునందలి తుది ఘడియల స్వరూపం ఇంతకన్న పరిపూర్ణంగా ప్రతిబింబించే చిత్తరువు మీకు ఇంకెక్కడయినా కనిపించగలగటం ముమ్మాటికి అసంభవమని మీరు ఒప్పుకుతీరాలి.'

బాగా కనుపించగలందులకు ఎమ్మార్చుకొంత అద్దాలు పెట్టుకు చూసింది. లోన్ నోరెత్తకుండా నిలబడి ఆమెవంక అలాగేచూస్తున్నాడు. ఆలయపాలకుని అనర్గళవాక్చాతుర్యం, ఆమెగారి పరిశీలన, ఈరెంటితో లోన్ దిగజారిపోయాడు.

ఆలయపాలకుని అక్షయవాక్కు పలుకుతూఉన్నది. 'ఆయనప్రక్కనే, ఇక్కడ, ఈబొమ్మ, మోకరిల్లి విలపించుతున్న ఈమనిషి— ఆయన భార్యడయానీ. 'ప్రెంచ్" మహారాణి. "వాలెంటినో" ప్రభ్వి. జననం 1499 మరణం 1566. ఆప్రక్కనే ఎడమవైపున బిడ్డనెత్తుకొని యున్నది, 'వరకన్య', మేరీ. ఇక ఇటుతిరిగిరండి. ఇవి యాంబోసమాధులు. ఇవి రెండూ "రోన్" మతాధికారులవే. పంద్రెండవ లూయీ ప్రభుత్వంక్రింద పనిచేసిన ఆ మతాధికారి చర్చికొరకు చాల కృషి చేశాడు. తన వీలునామాలో ముప్పైవేల సువర్ణ నాణెములు బీదలకు వ్రాసిపోయాడు.

ఇంకెక్కడికో దారితీస్తున్నాడు ఆ ఆలయపాలకుడు ఇంకేమిటో చూపించటానికి. చేసిన ఆలస్యం చాలనట్లున్నది.

కానిలోన్ వాడి ముఖాన కాస్త చిల్లరపారేసి ఎమ్మాని రెక్కపట్టుకున్నాడు, ఇకపోదాం పదమన్నట్లు. ఇచ్చేడబ్బులు ఇస్తూ సొంతం చూడకుండా వెళ్తున్న ఈ వెర్రితనానికి ఆలయ పాలకుడు హతబుద్ధుడైనాడు. ఆ ఉద్ధుర్దాతోనే అతడు,

"ఏమండోయ్! బాబుగారూ. శిఖరం చూడరూ? శిఖరం?" అంటూవారి వెంటపడ్డాడు.

'చూడంలే అబ్బాయ్!' అన్నాడులోన్.

"అయ్యొయ్యొ. శిఖరం చూడకుండానే పోతారా? నాలుగువందల నలభై అడుగుల ఎత్తున ఉంటుందే! అంటే పెద్ద పిరమిడ్‌కూ దీనికీ తొమ్మిది అడుగులే తేడా! సామాన్యం కాదు." అన్నాడు ద్వారపాలకుడు. లోన్ వాడి బారినుంచి బయటపడేయత్నంలో పరుగులు దీస్తున్నాడు. అతనిప్రేమ, ఆచర్చిగోడలలో బిగించబడిన రాళ్ళవలె ఎటు వికసించటానికీ వీలుచిక్కక, అప్పటికి రెండుగంటలనుండీ అతనిహృదయంలో జీవసమాధి పొందుతున్నది. ఇప్పుడు ఆశిఖరం చూడటంతో పెట్టుకుంటే ఇప్పటికే చావుబ్రతుకుల్లోఉన్న తనప్రేమకాస్త హారతి కర్పూరంలాగ హరించిపోయే ప్రమాదం కనపడిం దతనికి.

'ఎక్కడకు ఇటు?' అన్నదామె.

అతనేం మాట్లాడకుండా ఆమెను తీసికొని ఒక్క బిగువున బయటకు వెళ్ళిపోతున్నాడు. ఎవరో వెనుక రొప్పుకుంటూ వారివెంట పడుతున్న చప్పుడయింది. లోన్ వెనక్కు తిరిగి చూచాడు.

'బాబుగారూ?'

'ఏమిటి?'

ఆరొప్పుకుంటూవచ్చినది ఆలయపాలకుడే. పొట్టమీద లావుపాటి పుస్తకాల దొంతరనొకటి ఆనించి పట్టుకొని పడుతూ పడుతూ వచ్చాడు. అవన్నీ ఆ చర్చి చరిత్రను గురించినవి. ఇప్పుడు ఆపుస్తకాల్లో తనకు ఏమేమి కావాలో చూసుకొని లోన్ కొనాలన్నమాట.

'ఛీ. గాడిద!' అని అరిచి లోన్ ఆ చర్చిలోనుంచి దూసుకు బయట పడ్డాడు.

ఒక అరబ్బు కుర్రాడు, బజార్ల వెంట తిరిగేరకం, రోడ్డు ప్రక్క ఆడుకుంటున్నాడు.

'వెళ్ళి బగ్గీ ఒకటి తీసుకురా ఇక్కడకు,' అన్నాడు. లోన్. ఆ కుర్రాడు రయ్యిన పరుగెత్తుకుంటూపోయాడు. షుమారు ఒక నిముషంసేపు ముఖముఖాలు చూచుకుంటూ నిలబడ్డారు ఇద్దరూ. ముఖాల్లో పెద్దగా ఉషారు కనుపించటం లేదు.

"మాడు, నిజంగా...ఏమిటది...నేను ఇలా...'అనికాస్త బెట్టుజేస్తూ 'తప్పుగదూ. చెప్పు!' అన్నది ఎమ్మా.

"ఏంతప్పు? ఓహో! ప్యారిస్‌లో ఇటువంటిదొకలెక్కా!' అన్నాడులోన్. తప్పుకాదని వాదించి ఒప్పించాడు.

ఇంతకూ గుర్రపుబగ్గీ, చూచినంతలో ఎక్కడా కదులాడినట్లులేదు. మళ్ళీ ఆచర్చిలోనికి ఎక్కడపోతుందో ఎమ్మా

అనుకుంటూ అతడు భయపడుతున్నాడు. ఆఖరకు ఒకబగ్గీ కనుపించింది.

ఆలయపాలకుని గొంతు వెనుకనుంచి వినబడుతున్నది. "ఉత్తరపువైపుద్వారం గుండా వెళ్ళకపోయారా. అయ్యో! బైబిల్‌లోని కథలన్నీ చెక్కి ఉన్నాయి. మళ్ళీచూస్తారా అటు వంటివి! అంటూ ఆకథలేమిటో వరుసగా చెప్పుకుపోతున్నాడు.

'ఎక్కడకండీ' అన్నాడు బగ్గీమనిషి.

'నీ ఇష్టంవచ్చినచోటుకు పోనీ' అన్నాడు లోన్ ఎహ్మాను బగ్గీలోనికి త్రోస్తూ. బగ్గీకదిలింది.

'పాంట్' బజారునబయలుదేరి మ్యూజియందాటి. నెపోలియన్ ప్లాట్‌ఫారమ్‌దాటి "పాంట్-న్యూ"మీదుగావెళ్ళి "హెరి" విగ్రహంవద్ద ఆగిపోయింది.

"పోనివ్వు" అన్నది బగ్గీలోనుంచిఒకగొంతు బగ్గీ మళ్ళీ బయలుదేరింది. సిట్టనిగే రోడ్డునే వెళ్ళి స్టేషను ఆవరణలోనికి నిండుస్వారిలో వెళ్ళింది.

'అటొద్దు. అటొద్దు. తిన్నగా పోనిచ్చేయ్' అనికేక పెట్టింది ఆగొంతు మళ్ళీ.

పెద్దగేటుగుండా అక్కడనుంచి బయటకువచ్చి, బ్రాడ్వేకు వెళ్ళి. 'చెట్లనీడనే పడిపోతూ ఉన్నది, ఈడ్చుకుంటూ. బగ్గీమనిషి నోసలు తుడుచుకొని, టోపీతీసిమోకాళ్ళ మధ్య ఇరికించి, గొందులు, సందులు తప్పుకుంటూవచ్చి నది ఒడ్డునే పచ్చని దారినే పోనిస్తున్నాడు.

పోతూపోతూ చటుక్కున 'క్వాటామేక్' "సఱెపిల్లీ" 'ఛాసీ' ఎల్బాపీస్ దాటి జాక్టిక్ పార్కువద్ద ఆగింది మూడవ సారిగా.

"పోనివ్వరా బాబూ. పోనిస్తావా లేదా." అంటూ ఉరిమింది ఆ గొంతు బగ్గీలోనుంచి.

ఇక, మళ్ళీదారినబడి 'సెవర్' చర్చి, "కురెండక్స్" ప్లాట్‌ఫారమ్, "మెంటే" ప్లాట్‌ఫారమ్‌మీదుగా మళ్ళీ బ్రిడ్జి దాటి కవాతు మైదానంమీదుగా, కర్మాగారం వెనుకగా పోతూనే ఉన్నది.

పోయిపోయి మళ్ళీ వెనక్కుతిరిగి బగ్గీవెళ్ళటానికి వీలైన ప్రతిబజారున, గొందులూ సందులూ దాని ఇష్టంవచ్చినట్లు ఊరుఅంతా ఎటుబడితే అటు పోతున్నది. ఆగటానికి వీల్లేదు. మధ్యమధ్య హోటలు కనుపించగానేఉసూరుమనిఅటుచూస్తూ బగ్గీమనిషి తోలుతున్నాడు. బగ్గీ ఆపటమునేసరికి ప్రాణంపోయి నట్లు కేకలు పెడుతూ, లోన అలాగే కూర్చున్న ఆమనుష్యులకు స్వారికోసం ఇంత పిచ్చిపట్టుకున్నది. ఏమిటా అని ఆ బగ్గీ మనిషి ఏమనుకోవటానికి తోచక తోలుతూనేఉన్నాడు. మళ్ళీ ఒకటి రెండుసార్లు ఆపి చూచాడు. ఆపీ ఆపకముందే పోనివ్వమని మండిపడుతూ కేకలు వినిపించేవి. అంతటఅతను బాగా చురుకు తగిలిస్తూ పోనివ్వటమేగాని, పాపమా నోరులేని జీవంప్రక్కలు ఎగరవేసి రొప్పుతూ, తూలిపోతూ దానికి దీనికి కొట్టుకొని, కళ్ళుమూసుకు లాగుతూ, సిగ్గుచెడి,

అలసటతోనూ దప్పికతోనూ అలమటిస్తున్న సంగతి అతను పట్టించుకునేట్లు లేదు.

చౌకుల వద్ద ఉన్నవాళ్ళు, బజార్లలోనివాళ్ళు, ఆబగ్గీ తడవ తడవకూ ఎదురువస్తూ, సమాధిరాళ్ళలాగ కిటికీలు బిగించుకొని, సముద్రంలో స్టీమరులాగ రయ్యిన వెళ్ళిపోతూ ఉండటంచూచి ఇంతచిన్నబస్తీలో ఈవిధంగా ఎడతెంపు లేకుండా తిరిగేపని ఏముంటుందా అని చోద్యపడసాగారు.

ఆఖరుకు సాయంకాలం ఆరు అయిన తర్వాత, ఒక ప్రక్క బజారులో ఆబగ్గీఆగిపోయింది. ఎమ్మా బయటకువచ్చి మేలిముసుగుతో ఎటూచూడకుండా, తలవంచుకొని, బస లోనికి వెళ్ళిపోయింది.

## 2

ఆపూట ఆమె ఇంటికివెళ్ళవలసి ఉంది. వెళ్ళకతప్పదనే దేమీలేదు. అయినా చార్లెస్‌తో వస్తానని మాటఅన్నాను గదాఅని త్వరత్వరగా సామాన్లు సర్దుకొని బగ్గీమనిషితో గుర్రాన్ని వాయువేగంతో తోలమని చెప్పి, బయలుదేరింది.

ఈ తొందరకు కారణం, చార్లెస్, ఆమెకొరకు ఎదురు జూడటం అలాఉంచి, అప్పుడే గడ్డికరచిన ఆమె బుద్ధి, క్షణిక వైరాగ్యంలో పడింది.

ఎమ్మా బగ్గీలో ఎక్కి ఒకమూల చేరగిలబడి అప్పుడు మూసినకళ్ళు యాన్విలీ ఊరిబయట తెరిచింది. దూరంగా కమ్మరి ఇంటి వద్ద ఫెలిసిటీ కనుపించింది. బగ్గీ ఆయింటిముందుకు వచ్చినతర్వాత బగ్గీనునిపి ప్రక్కకుతీసి ఆపాడు. ఫెలిసిటీవచ్చి బాంకిలోకి ఎగబడి చూస్తూ "అమ్మగారూ! మీరుతక్షణం హోమా ఇంటికి వెళ్ళండి. చాల జరూరు" అన్నది.

ఎమ్మా హోమా ఇంటివద్ద ఆగి లోనికి వెళ్ళింది. "జామ్" పట్టుకొనేరోజులవి. హోమా కుటుంబంలోని చిన్న, పెద్ద, మొత్తం మొత్తం గడ్డంపటకు గౌనులుచుట్టుకొనిచేతుల్లో ముళ్ళగరిటెలు పట్టుకొనిఉన్నారు. వంటగదిమధ్య జాడీలనిండా ఎండుద్రాక్ష, పంచదార, పటికబెల్లం, తరాజు, పొయ్యిమీద బాన్డీలు కనబడుతున్నాయి. జస్టిన్ తలవంచుకొని నిలబడి ఉన్నాడు. హోమా అతన్నికోప్పడుతున్నాడు, 'దానికోసమని నిన్ను మందులగదిలోనికి ఎవరువెళ్ళమన్నారు?'

"ఏమిటి? సంగతేమిటి?" అన్నది ఎమ్మా.

"ఏమిటా? మేము ఊరగాయ పానకం పట్టుతున్నాం. అదేమో పొయ్యిమీదఉంది. పానకం ఎక్కువైపొంగిపోబోతుంటే, ఇంకో బొచ్చె తేరా' అన్నాను. వీడు, ఈ తెలివితక్కువ వెధవ, సోమరిగాడిద—మంచివాడు అయితే అలాచేస్తాడా — మందులు నూరేగదిలోకి వెళ్ళి అక్కడ మేకుకుతగిలించి ఉంటే మందులగది తాళంచెవి తీశాడు." అన్నాడు హోమా.

మందులగది తాళంచెవిని ముట్టటం మహాపరాధంగా హోమా ఎందుకుభావించాడంటే ఆగదిలోనికి అతనికితప్ప

ఎవరికీ ప్రవేశం లేదు. ఆ పల్లె ప్రాంతపు ప్రజలకోరకు, అతడు తయారుచేసే సమస్త ఔషధములకు గంగోత్రి ఆ గదే. ఆగది లోనికి ఇతరుల ప్రవేశాన్ని నిషేధించటం కొరకు ఆగదిని అతడే చీపురుపట్టుకొని స్వయంగా ఊడ్చుకొనేవాడు.

కందగడ్డలాగ జేవురించిన ముఖంతో, 'ఆఁ! మందుల గది! ఏమిటి! ద్రావకాలు, క్షారాలు అన్నీఉండే గది తాళం చెవి! ఖాళీబొచ్చుకోసం పోవటం అక్కరలేదు! ఒకబొచ్చు! మూతఉన్న ఒకబొచ్చుకోసం! తీరాఇంతాజేస్తే దానితో పని ఉండునూ, ఉండకపోనూ! ప్రతి పనినిగురించీ మనంచేసే విధా నంఉందిచూచావూ,విధానం, అదిచాల ముఖ్యంరానాయనా. కాని, తగలేసి, హద్దులనేది ఉండాలిగా దేనికయినా. అంతే గాని, మందులగదిలో సామాను వంటకెలావాడ్తాం! ఎలాఉం టుందండే ఆపరేషన్ కత్తితో కూరగాయలుకోసినట్లుంది. ఇం కెలాఉంటుందంటే ఒకమేజస్ట్రేట్ గనుక..." అని హోమా అంటుండగా,'ఇకఊరుకుందురబ్బా'అని హోమా భార్య ఒకవై పునఅంటూఉన్నది. రెండోవైపున హోమాకూతురు "ఎథలీ" అతనికోటు పట్టుకు గుంజుతూ 'నాన్నా,నాన్నా' అంటూ ఏడు స్తున్నది.

'సరేగాని, మీరేదో వార్త...'అని ఎమ్మాఏదో అడు గబోతుండగా, 'వస్తున్నా వస్తున్నా'...అని జస్టిన్ నుద్దేశించి 'నీవుచేసింది ఎంతపనోనీకుతెలుసా? మూడోఅరలో ఎడంచేతి

నైపున మూలను ఏముందో చూచావా? వాట్లాడు ! చెప్పు చెప్పరా అతికేట్లు ఏదో ఒకటి!' అన్నాడు హూమా.

"నాకు తె... తె... తెలీదు" అన్నాడు జస్టిన్ నత్తిగా.

'ఆఁ హాఁ! నీకు తెలీదూ? అయితే చెబుతా విను. నీకు ఒక సీసా కనపడింది—నీలిరంగు గాజుసీసా. బిరడా మైనంతో అతికించి ఉన్నది. అందులో తెల్లని చూర్ణం ఉంటుంది. ఆ సీసా మీదే నేను స్వయంగా 'ప్రమాదం' అని వ్రాశాను. మరి అందులో ఏమున్నదో తెలుసా? పాషాణం! వెళ్ళి ఆవరుసలో సీసా ఒకటి పట్టుకురా' అన్నాడు హూమా.

'ఆవరుసలో సీసా! పాషాణమా ఎందుకు? అది పెట్టి మమ్మల్నందరినీ చంపేస్తావా?' అని హూమా భార్య ఏడ్పు లంకించుకున్నది.

అప్పటికే వాళ్ళకడుపుల్లో ఎవరో పాషాణం వేసినట్లు, పిల్లలంతా ఐక్యకంఠంతో ఒక్కసారి ఏడ్వటం మొదలుపెట్టారు.

'చంపేస్తాను. మరి ఎవరిని చంపుదామనుకున్నారు? నేను కోర్టులో బోనుఎక్కి నిలబడితే చూద్దామనుకున్నారా! నా గొంతుకు త్రాడుబోసి ఉరిదీస్తుంటే సంతోషిద్దామనుకున్నారా? కావాలంటే జేబులో వస్తువులు తీసినట్లు తీస్తాను కళ్ళుమూసుకొని, ఆగదిలో ఏసీసా కావాలన్నా. కాని నేను వాటితో ఎంత జాగ్రత్తగా మసులుకుంటూ ఉంటానో నీకు తెలీదూ? నేను చేసే పనిఎంత బాధ్యతగలదో తలచుకొని ఒకోసారి వణికిపోతూ ఉంటాను. ఎందుకంటావా, మనల్ని ప్రభుత్వం ఒకకంట కనిపెట్టూ ఉంటుంది. ఆ ముండమోపి

‘చట్టం’ ఎప్పుడూ మాకు మెడమీంద కత్తే!’’ అన్నాడు హామూ.

హామూ ఏదో చెబుతాడు విందామనే ఉద్దేశం ఎమ్మా ఇక వదులుకున్నది.

కోపంతో మాటరాని స్థితిలో హామూ, “నీకు ఇంతా జేస్తున్నందుకు నీ విశ్వాసం ఇలా చూపిస్తున్నావన్నమాట. నిన్ను కన్నబిడ్డలాగ చూచుకుంటున్నందుకు ఇదా ప్రతిఫలం! నేను దగ్గరకు తీయకపోతే ఎక్కడ ఉండేవాడివో. ఏం జేస్తుండే వాడివో. ఎవరురా నీకు కూడు పెట్టుతున్నది, గుడ్డ ఇస్తున్నది అక్షరంముక్క నేర్పుతున్నది? ఒకనాటికి నలుగురిలో మనిషి లాగ నిలబడతావని అందుకు నీకు అన్నివిధాలా తోడ్పడు తున్నది ఎవర్రా? పో, చేతులు పుళ్ళుపడేట్లు పడవ తెడ్డు వేసి బ్రతుకు. అదే మంచిది నీకు.

నిన్ను ఎందుకు సాకవలసివచ్చిందా అని ఇప్పుడేడు స్తున్నాను. నిన్ను పుట్టినచోటనే, ఆ మురుగుకూపంలోనే ఉంచవలసింది. గోడ్లకాయటానికి తప్ప ఎందుకూపనికిరావు! నీవు. వైద్యమా, నీకేనా అబ్బేది? సీసామీంద చీటీ అంటిం చటం తెలియదుగదరా నీకు! తింటావ్. ఎద్దులాగ తింటావ్ నా కొంపలో బడి.” అన్నాడు.

“ఫెలిసిటీ చెప్తేవచ్చాను. మీరు ఏదో...” అని ఎమ్మా హామూ భార్యతో చెప్పబోతూండగా ఆయిల్లాలు ఎమ్మామాటకు అడ్డం వస్తూ, ‘ఓఁబుభగవంతుడా! ఏమని చెప్పేది! నిజంగా ఆమందులతో కూడినది, ప్రాణాలతో పనండీ’ అన్నది, షన్నుముఖం పెట్టి.

'అంగిలో పొయ్యి. అదిత్తోము. తీసుకుపో. త్వరగా' అంటూ హామా కేకలు పెడుతున్నాడు. చటుక్కున అతడు జస్టిన్ మెడపట్టిగుంజిపట్టుకొని, అతని జేబులోనుంచి ఒక పుస్తకం చటుక్కున బయటకు లాగాడు.

జస్టిన్ క్రిందికి వంగాడు. హామా అతనిముందు నిలబడి ఆపుస్తకాన్ని అటూ ఇటూ చూచాడు తెల్లపోయిన చూపుతోనూ తెరుచుకు పోయిన నోటితోనూ.

'దాంపత్య......... ప్రేమ' అని రెండుమాటలను వీలైనంత ఎడంగా లాగుతూ ఉచ్చరించి 'ఆహా! ఇంకేం. బాగుందీ! భేష్! బొమ్మలతోసహా? ఓహో! ఇదిగో చూడూ! మంచితనానికికూడా మితమనేది ఉన్నది' అనగానే హామా భార్య దగ్గరకు వచ్చింది.

'ఛీ. ఛీ. అది తాకబోకు.' అన్నాడు హామా. బొమ్మలనేమాట తండ్రి అనటంవిని, 'బొమ్మలు చూస్తాం నాన్నా' అన్నారు పిల్లలు, గారాబంగా.

'పోండి ఇక్కడనుంచి' అని హామా నిరంకుశంగా అరిచాడు. పిల్లలు వెళ్ళిపోయారు.

పుస్తకం ప్రేళ్ళమధ్య తెరచి పట్టుకొని, హామా పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెనక్కు ముందుకూ నడుస్తున్నాడు. గ్రుడ్లు త్రిప్పుతున్నాడు. ఊపిరి అందటంలేదు. ముఖం కందిపోయి, పగలబోయే దొండ పండులాగ ఉన్నది. చివరకు జస్టిన్ వద్దకు సరాసరి వచ్చి, చేతులు మడిచి నిలబడి,

'చంఢాలప్పుగాడివ! అయితే ఈ నేషాల్లోనికి దిగావన్న మాట! జాగ్రత్త! అంతులేకుండా పోతావు. ఈ పుస్తకం మాపిల్లలు ఎప్పుడూ చూడలేదుగా! నీకు తెలుసుగా. చూచారా? చూచారంటే ఇంకేమున్నది, ఎథలీగుణం మారిపోతుంది. నెపోలియన్ బుర్ర చెడిపోతుంది. వాడు అప్పుడే కొన్ని కొన్ని విషయాల్లో ఎంతో ఇంగితంగా ఉంటున్నాడు. ఏం? వాళ్ళు చూడలేదుగా ఇది? నీవు ఖాయంగా చెప్పగలవా?' అని హోమా అంటూవుండగా, "సరేగాని, మీరునాతో చెప్ప వలసినమాట ఏదో ఉన్నదని వినివచ్చాను. ఏమీలేదా?" అన్నది ఎమ్మా.

"ఉన్నదండీ...మీ మామయ్య చచ్చిపోయాడు."

ఆ క్రిందటిరోజు అకస్మాత్తుగా చార్లెస్ తండ్రి చనిపోయినమాట వాస్తవమే. ఒకచోట ఆయన డిన్నరుకు వెళ్ళి, డిన్నరునుండి లేవగానే గుండెఆగి చనిపోయాడు. ఈ వార్త ఎమ్మా విని దెబ్బతింటుందేమోనని, ఆ చావుకబురు ఆమెకు చల్లగా చెప్పవలసిందని, చార్లెస్ చాల ఆందోళనతో హుమాకు చెప్పాడు.

మరి అతను హోమా! అతడా వార్తను ఆమెకు చెప్పటానికి మంచి పదజాలాన్ని ఎన్నుకున్నాడు. అసలు విషయం స్వరూపాన్నే మార్చివేశాడు. ఆవార్తకు చక్కని రూపాన్నిచ్చి, వినటానికి సంగీతసమంగా ఉండేట్లు తయారు జేసికొని అట్టిపెట్టుకొన్నాడు. కాని ఆ కవిత్వాన్ని అతని కోసం మ్రింగివేసి టుంకెలాంటి ఆ వార్తను ఎమ్మా ముఖాన ఊసింది.

అంతకన్న వివరంగా హోమేకూ ఆమెకు ఏమీ చెప్పేట్లు లేదు. ఎమ్మా ఇంటికి బయలుదేరింది. హోమే కోపం కాస్త సర్దుకుంది. రొప్పుతో విసుక్కుంటూ జస్టిన్‌ను వాత్సల్యపూరితంగా మందలిస్తున్నాడు.

'ఆ పుస్తకం బొత్తిగా పనికిరానిదని నేను అనను. వ్రాసిన ఆయన డాక్టరే. శాస్త్రీయంగా వ్రాశాడు. తెలుసుకో వలసిన సంగతులే ఉన్నాయి. తెలుసుకు తీరాలనికూడా అంటాను నేను. కాని ఆరోజులు ముందున్నాయి. ఇప్పుడు కాదు. కాస్త పెద్దవాడవై మనసు పరిపక్వమయ్యే వరకైనా ఆగు మరి!'

ఎమ్మా తలుపుతట్టటం విని ఆమె వస్తుందని ఎదురు చూస్తున్న చార్లెస్ చేతులు చాపుకుని ఆమెకు ఎదురువెళ్ళి 'అయ్యో, నా ఎమ్మా!' అంటూ దుఃఖితస్వరంతో వంగి ఆమెను ముద్దు పెట్టుకున్నాడు. అతని పెదవులు తగిలేసరికి ఆమెకు లోన జ్ఞప్తికొచ్చి ఉద్రేకపడి చేతితో ముఖం సవరించుకున్నది. స్థిమితపడి, 'తెలిసింది. విన్నాను.' అన్నది.

చార్లెస్ వాళ్ళఅమ్మ వ్రాసినఉత్తరం చూపించాడు. భర్త అక్కడకు వెళ్ళి దిన, వారాలకు హాజరు కావటంలేదని ఆమె దిగులు. 'డోడివిలి' అనే గ్రామానికి విందుకొరకు వెళ్ళాడు. అనంతరం ఆ హోటలు మెట్లమీద చనిపోయాడని ఉంది ఆ ఉత్తరంలో.

ఎమ్మా ఉత్తరం చార్లెస్‌కిచ్చివేసింది. కడుపునిండా తినటం బాగుండదని, ఎమ్మా తనకాకలిగా లేదనసాగింది. చార్లెస్ ఆమెకు ఎదురుగా దిగులుగా కూలబడి, ఆమెచేతి

బలవంతంగా కాస్త తినిపించాడు. మధ్య మధ్య ఆమెవంక తలెత్తి హృదయ విదారకంగా చూస్తూ ఉన్నాడు. 'మళ్లీ కన పడతాడు మానాన్న అనుకున్నాను.' అన్నాడు నిట్టూరుస్తూ. తాను ఏదో ఒకటి మాట్లాడకపోతే ఎలాగని, 'ఎన్నేళ్ళు మీనాన్నకు ?' అన్నది ఎమ్మా.

'ఏభై ఎనిమిది' అన్నాడుచార్లెస్ దుఃఖంతో పట్టి పట్టి మాట్లాడుతూ. ఎమ్మా "తొచ్. తొచ్." అని ఊరుకున్నది.

ఒక పావుగంట ఆగి "అయ్యో! మాఅమ్మ సంగతి ఎలాగో.' అన్నాడు చార్లెస్.

"నాకేం తెలుసు చెప్పు" అన్నట్లున్నది ఎమ్మా వాలకం.

ఆమె మానాన్ని దిగులుగాభావించి, తాను అధికంగా మాట్లాడి ఆమెకు ఇంకా కష్టం కలిగించటమెందుకని, చార్లెస్ మెదలకుండ కూర్చున్నాడు. తర్వాత తనహృదయంలో భారం తగ్గించుకోవటానికి, 'నిన్న కాలం బాగా గడిచిందా రోన్‌లో' అన్నాడు.

"బాగానే గడిచింది" అన్నది ఎమ్మా.

భోజనాలు అయిన తర్వాత చార్లెస్ కదలకుండా అక్కడే కూర్చున్నాడు. ఎమ్మాకూడా అలాగే కూర్చున్నది. తర్వాత అతనివంక చూస్తున్నకొద్దీ, విసుగుతో చిరాకుఎత్తి అంతవరకు అతనిమీద కలిగిన ఆకాస్త సానుభూతికూడ పోయింది. దుర్బలుడు, చేతగానివాడుగా కనుపించసాగాడు అతను. ఆమెకు అతడు వదిలే ఉపాయం కనపించటం లేదు.

ఆ సాయంకాలం తనను ఎలాగడుస్తుందో ఏమో. ఆవలింతలూ, మగతా ఆమెను ఆవరిస్తున్నాయి.

బయట హాలులో ఎవరో టక్కు టక్కుమంటూ నడుస్తూ వస్తున్న చప్పుడు వినిపించింది. ఆ మనిషి హిపొలైట్. ఎమ్మా సామాన్లు లోనికి తెస్తున్నాడు. కొయ్యకాలు వృత్తాకారంగా చాపి సామాన్లు దింపాడు.

"అప్పటి సంగతంతా పాతబడి పోయినట్లున్నది. మరచి పోయాడు." అనుకున్నది ఎమ్మా అతన్ని చూస్తూ. అతని ఎర్రని జుట్టులోనుంచి చెమటలు కారుతూ ఉన్నాయి.

చార్లెస్ పర్సులోనుంచి చిల్లరతీసి ఇచ్చాడు. చికిత్సా తీవ్రమైన వైకల్యం రూపొందించి సాక్షాత్కరించినట్లు హిపొలైట్ అక్కడ నిలబడి ఉన్నాడు. ఆ నిర్భాగ్యుని అవతారం కళ్ళపడగానే ఎవరికైనా హృదయం తరుక్కుపోతుంది. కాని చార్లెస్ కు చీమకుట్టినట్లయినాలేక, వంటింట్లోని పొగ గొట్టానికి తగిలించిఉన్న పువ్వులను చూపుతూ "నిజంగా నీవు తెచ్చిన పూలు చాల అందంగ ఉన్నాయి." అన్నాడు ఎమ్మాతో.

అలక్ష్యంగా జవాబిస్తూ, "అవును. బజార్లో ఎవరో ఆడ మనిషి దగ్గర కొన్నాను." అన్నది ఎమ్మా.

ఆపూలు ఎమ్మాకు లోన్ ఇచ్చాడు.

చార్లెస్ ఆపూలు తీసికొని, అప్పటివరకూ ఏడ్చి ఏడ్చి ఎర్రబడిన కళ్ళతో వాటిని ఆప్యాయంగా చూస్తూ, చాల సున్నితంగా వాసన పీల్చాడు. అతని చేతులలోనుంచి గబుక్కున

లాక్కొని ఎమ్మా ఆ పూలను వాడిపోకుండా నీళ్ళలో వేయ టానికి వెళ్ళింది.

మర్నాడు చార్లెస్ తల్లి వచ్చింది. అమ్మా కొడుకులు చాలసేపు ఏడుస్తూ కూర్చున్నారు. సామాన్లు ఏవో కావాలని చెప్పి ఎమ్మా బయటకు వెళ్ళిపోయింది.

ఆ మర్నాడు సంతాప దినం. చార్లెస్ తండ్రిని తలచు కొని చాల చింతించాడు. తండ్రి అంటే తనకు అంత మక్కువ ఉండటం గ్రహించి ఆశ్చర్య పడ్డాడు. ఆ సంగతి అతనికి అంత వరకూ తెలియదు. చార్లెస్ తల్లి భర్తను తలచుకొని ఏడ్చింది. లెయోన్‌తో కలసి బగ్గీలో తిరిగి నిండా రెండురోజులయినా కాలే దనుకుంటున్నది ఎమ్మా. బెర్తా, కాళ్ళు ఇసుకలో దూర్చి ఆడు కుంటున్నది.

అంతలో తలవని తలంపుగ, లెరూ తోట తలుపు తెరు చుకొని లోనికిరావటం చూచారు.

చార్లెస్ తండ్రి పోయాడనివిని పలుకరించి పోదామని వచ్చాడు అతను. 'ఏదో లెండి. అయిపోయింది. భరించక తప్పేదేమున్నది?' అన్నది ఎమ్మా.

కాని ఆ వర్తకుడు చాల మొండిఘటం.

'మీరు నన్ను క్షమించాలి. ఒకసారి అలా వస్తారా? ఒక్కమాట మాట్లాడి వెళ్ళిపోతాను.' అని గొంతుతగ్గించి, మెల్లగా 'అదే ఆ సంగతి' అన్నాడు అతను, చార్లెస్‌నుద్దే శించి. చార్లెస్ ముఖాన నెత్తురుచుక్క లేకుండా పోయింది.

'ఆ అవును...... అలాగే, తప్పకుండా! ఎమ్మా,

నీ అభిప్రాయం......?' అంటూ నవ్వుకుంటూ, భార్య వైపుకు తిరిగాడు, గంభీర ముఖంతో, చార్లెస్.

ఆమెకు అర్థం అయినట్లున్నది, అక్కడనుంచి లేచింది.

'అబ్బే ఏమీలేదు. ఏదో ఇంటిగొడవ' అన్నాడు చార్లెస్ తల్లితో. 'లెరూ'తో తనకుగల ప్రమాదకరమైన లావాదేవీలు తల్లి తెలిసికోవటం అతనికి బొత్తిగా ఇష్టంలేదు.

చుట్టూ ఎవరూ లేకుండా చూచి, లెరూ ఇప్పుడు చార్లెస్‌తండ్రి చావటంతో వారికివచ్చి పడబోతున్న ఆస్తిని గురించి ఏవిధమైన వరపు లేకుండా అభినందించాడు. తర్వాత పళ్ళతోటలూ, పైరులూ, తన ఆరోగ్యమూ ఇంకేవేవో అన్నీ మాట్లాడ సాగాడు. తాను పగలనక రాత్రనక, చెమటోడ్చి సంపాదించే మనిషికనీ, లోకులు అనుకోవటాని కేమొచ్చె గాని, కూటికి గుడ్డకు అందటం లేదని చెప్పుకు పోతున్నాడు.

ఎమ్మా అతన్ని వాగనివ్వమని ఊరుకున్నది. అందులో ఈ రెండురోజులనుంచి ఆమెకు ఒంటరితనంతో తలనొప్పిపుట్టి పోతూఉన్నది.

'అయితే మీకు ఇప్పుడు కాస్త బాగుంటున్నదన్న మాట? నిజంగా చెబుతున్నాను, మీ ఆయన చాల సంతోషంగా ఉంటున్నారు మీకు తగ్గటం చూచుకొని. చాల యోగ్యుడులెండి ఆయన. మాకు మాకు మనస్పర్థలు వచ్చినా ఉన్నది ఉన్నట్లు చెప్పాలి' అన్నాడు లెరూ.

ఏమిటా మనస్పర్థలని అడిగిందామె. లోగడ సామాన్లను గురించి పడినపేచీ చార్లెస్ ఆమెతో చెప్పలేదు.

'తెలుసుగామీకు! మీరు కోరి తెప్పించుకొంటిరే — ప్రయాణపు ట్రంకులు!' అన్నాడు లెరూ.

ఆమాటలని, అతడుట్కోప్పి కళ్ళమీదకు దిగలాగి, చేతులు మడిచి వీపువెనుక పెట్టుకొని, చిరునగవుతో మెల్లగా ఈల వేస్తూ ఆమె ముఖంమీదకు సూటిగా ఘోరమైన చూపు చూస్తూ నిలబడ్డాడు. అప్పుడు ఎమ్మా రోడాల్ఫుతో ఎటయినా వెళ్ళిపోయే ప్రయత్నంలో ఆ ట్రంకులు కావాలన్నది. 'ఏమైనా పసిగట్టాడా?' అనుకున్నది ఎమ్మా. మనస్సు పరి పరి విధాల పోతూ అలాగే నిలబడి పోయిందామె.

ఆఖరుకు 'లెరూ' సాగించాడు. 'అయినా, అంతా సర్దుబాటు జేసుకున్నాంలెండి. ఇప్పుడు వేరే పనిమీద వచ్చాను.' అన్నాడు. ఆపని ఏమిటంటే చార్లెస్‌చేత నోటు తిరుగ వ్రాయించుకోవటం.

'వారయినా చేతులు ముడుచుకు కూర్చోవటానికి వీలు లేదు గదండీ. ఈస్థితిలో, ఇన్ని ఇబ్బందులమధ్య, వారు అవస్థ పడటం ఏం బాగుంటుంది? నా ఉద్దేశ్యం, ఆయన బాధ్యతలూ, ఈచిక్కులూ, అన్నీ, ఇంకొకరు నెత్తిన వేసుకుంటే బాగుంటుందేమోనని. ఇంకొకరు ఏమున్నది! మీరే ననుకోండి. ఒక్కముక్క — కాగితంమీద వ్రాయించుకోండి — సర్వహక్కులూ మీకు ఇస్తున్నట్లు. అందుకో ఏమీ లేదు. తర్వాత మన లెక్కదేమున్నది? మానం మనం ఎలాగో ఒలాగు సరి జేసుకోవచ్చు." అన్నాడు లెరూ.

తర్వాత అతను తన దుకాణం సంగతి చెబుతూ ఆమె

కొనకతప్పని సరుకు వచ్చిందని చెప్పి, ఒక పండ్రెండు గజాలు ఆమెకు గౌనుకూ, పోల్కాకు మొత్తానికి సరిపోను పంపుతా నన్నాడు.

"మీ వంటిమీద ఉన్న జత ఇంట్లో వేసుకోవటానికి బాగానే ఉంటుంది. కాని ఎక్కడకయినా వెళ్ళాలంటే మీకు ఇంకో జత అవసరంగదూ. నేను లోనికి వస్తూనే కనిపెట్టాను ఆసంగతి." అన్నాడు లెరూ.

తర్వాత ఆ పండ్రెండు గజాలబట్ట స్వయంగా చేతను బెట్టుకొని ఒకసారి, కొలతలకని ఇంకోసారి, ఇంకేదో పనిపెట్టుకుని మళ్ళీఒకసారీ లెరూ ఆమెను వదలకుండా తిరుగుతున్నాడు. కానివచ్చినప్పుడెల్లా 'ఆ కాగితం ముక్క' సంగతిమాత్రం మర్చిపోకుండా హెచ్చరించి వెళుతుండేవాడు. కాని చార్లెస్ వ్రాసిఇచ్చిన నోటుసంగతిమాత్రం అతడు ఆమెతో అనలేదు. జబ్బునుంచి కోలుకుంటున్నప్పుడు ఆమెకు చార్లెస్ దానినిగురించేదో చెప్పటమయితే జరిగిందికాని ఆమె గొడవలతో ఆమె అవస్థ పడుతూ అతడుచెప్పినది వినిపించుకోనేలేదు.

చార్లెస్‌తల్లి వెళ్ళిపోయేవరకూ ఎమ్మా ఏసంగతీ పట్టనట్లు మెదలకుండా ఊరుకున్నది.

ఆమెగారు వెళ్ళిపోగానే ఎమ్మా బాకీల వ్యవహారాన్ని గురించి ఆలోచింపసాగింది. ధర్మపత్ని కార్యదక్షతనుగని చార్లెస్ సంభ్రమాశ్చర్యములలో మునిగిపోయేవాడు. ఇక ఊరుకుంటే లాభంలేదు. తనఖాపత్రాలుచూచి అసలు వ్యవహారం స్వరూపం ఏమిటో చూడాలి. వ్యవహారపదాలను

చార్లెస్ చెప్పుకొస్తుంటే, దూరదృష్టి, భవిష్యత్తు అంటే ఏమిటో అతనితో విపులంగా చర్చించి, వీలునామా అంటే ఎన్ని చిక్కులూ, మెలికలతో కూడిన వ్యవహారమో విప్పి చెప్పి ఆఖరుకు ఒకనాడు చార్లెస్ బాధ్యతలను తన భుజాన వేసుకోవటానికి అవసరమైన 'కాగితాలనుకట్ట'ను సంతకం కోసం చార్లెస్ ఎదుట పెట్టింది. అదంతా బెర్రీ చలువ.

ఆ పిచ్చి భాగులవాడు "నీకు ఈ భారమెక్కడిది"ని అడిగాడు. 'గ్రెమిన్' గారి దగ్గర తెప్పించానన్నది, ఎమ్మా.

తర్వాత ఘంటాపథంగా నొక్కి చెబుతూ, "అయినా ఆయనను నేను తొందరపడి నమ్మలేను. ఈ ఆఫీసర్ల గుంపు వట్టి జలగలలాంటివాళ్ళు. ఆయన సలహా కోరితే?...ఏమంటే చెబుతా...ప్చ్, ఎవర్లేను." అన్నది ఎమ్మా.

బాగా ఆలోచించి 'లోన్ ఉన్నాడుగా' అన్నాడు చార్లెస్. లోన్ ఉన్నమాట నిజమే. కాని ఉత్తరం ద్వారా అన్ని సంగతులూ వివరంగా చెప్పగలగటం కష్టం. తప్పేదేమున్నది, వెళ్ళి కాగితాలు చూపించి వస్తానన్నది ఎమ్మా. ఎందుకు నీకంత శ్రమ. వద్దు. నామాటవినమన్నాడు చార్లెస్. పర్వాలేదని పట్టుబట్టిందామె. అంతా మంచితనమే! ఆఖరుకు ఆమె ఎగతాళిగా ఎదిరించి మాట్లాడుతున్నట్లు, "ఇక మారు మాటవద్దు. వెళతాను" అన్నది.

ఆ మర్నాడు ఉదయమే ఆమె రోన్‌కు బయలుదేరి వెళ్ళిపోయింది.

ఎమ్మా లోన్ వద్దకున్న మూడురోజులూ నూతన దంపతులలాగ గడిపారిద్దరూ. తర్వాత ఎమ్మా ఇంటికి వచ్చేసింది. లోన్ తన స్నేహితులనూ ఉద్యోగాన్నీ మరచాడు.

ఆమె ఉత్తరాలకోసం ఆతురతగ ఎదురు జూస్తుండేవాడు. ఎన్నిసార్లు చదివినా ఆమె ఉత్తరం పాతబడేదికాదు. తిరిగి వెంటనే జవాబు వ్రాసేవాడు. హృదయంలోని వాంఛసంతా కూడగట్టుకొని ఆమెరూపాన్ని స్మరణకు తెచ్చుకొనేవాడు.

ఎమ్మా మళ్ళీ రోన్ వచ్చేవరకూ ఆగలేక ఆమెకోసం యాన్విల్ వెళ్ళేవాడు. వెళ్ళి ఆమెఇంటిచుట్టూ తిరిగేవాడు. వంటగదిలో మాత్రం దీపంవెలుగు కనుపించేది. ఆమెనీడ అయినా కనుపిస్తుందేమోనని చూచేవాడు.

ఒకసారి ఆమె వాళ్ళతోటలో వెనుకవైపున అతనికి తటస్థపడింది. అది ఆమెలోగడ రొడాల్ఫ్‌ను కలుసుకొనే చోటు. ఉరుములతో మెరుపులతో వానసాగింది. మెరుపుల కాంతిలో గొడుగుక్రింద నిలబడి మాట్లాడుకున్నారు.

వెళ్ళిపోతూ కడపటి ఆలింగనం కొరకు మళ్ళీ వెనుక్కు తిరిగారు. ఏదోఒక ఉపాయంచేసి, ఏ ఉపాయమైనా సరే, తప్పకుండా వారానికి ఒకసారి అతన్ని కలుసుకుంటానని అప్పుడుఎమ్మా లోన్‌తో అన్నది. ఏంఉపాయం దొరుకుతుందా అని ఆమె ఎంతమాత్రం మథనపడలేదు. ఆమెజీవితం ఆశామయం. దానితోడు ఖర్చు చేయటానికి ఇప్పుడు చేతిలోకి క్రొత్తగా డబ్బువచ్చి పడబోతున్నది.

ఒకనాడు సాయంకాలం ఆమె చార్లెస్ చూస్తుండగా పియానో వాయించటం మొదలుపెట్టింది. అయినట్లు కానట్లు వాయించి, వెంటనే సరిపించి, 'ఉం ఏంలాభం! సరిగా నేర్చుకోవాలిగాని!' అని, అంతలోనే పెదవి కొరుక్కొని, 'ఒక్కొ పాఠానికి ఇరవై ఫ్రాంకులు అడుగుతాడు కామాను! అబ్బో! పెద్దఖర్చు!' అన్నది.

'మరి... అవును......అంత ఎక్కువే! 'అని చార్లెస్, 'అయినా ఎందుకూ! ఇంకా చౌకగా నేర్చుకోవచ్చు. మనం గొప్పవాళ్ళమీద మనస్సు పెట్టుకుంటాంగానీ ఊరుపేరులేని ఒక్కొక్క మనిషిదగ్గర చాలసత్తా ఉంటుంది. మనంసుభ్రంగా నేర్చుకోవచ్చు' అన్నాడు.

ఆ మర్నాడు అతడు ఇంటికి వస్తూనే ఆమెవంక ఎగాదిగా చూస్తూ, 'అరే! నీకు అప్పుడప్పుడు మతిపోతూంటూందేమిటి? నేను 'లిగార్డ్'దగ్గరకువెళ్ళి అడిగితే ఆమె తనదగ్గర ముగ్గురుపిల్లలు పాఠానికి ఒకఅర్ధఫ్రాంకుఇచ్చి నేర్చుకుంటున్నారని చెప్పింది! అందులోఆమెపేరుబడ్డ టీచరుకూడాను!'అన్నాడు.

ఆమె ఏమోనన్నట్లు భుజాలు ఎగరేసి మళ్ళీఅతనివద్ద సంగీతం సంగతి ఎత్తకుండా ఊరుకున్నది.

"ఎందుకీ పియానో, ఏంజేసుకోను? అమ్మివేద్దాం" అనటం సాగించింది.

ఆమనిషి విద్యనేర్చుకుంటానని అంత ఇదిగా అంటున్నప్పుడు మనసిప్పి ఆమెను ఆపటం నుంచి విడికాదు. అందరకూ అటువంటి

కళాత్మకమైన బుద్ధి ఉంటుందేమిటీ! అసలు ఒకసంగతి! ఇవ్వాళ ఆమె సంగీతంకోసం నీవు ఖర్చుపెట్టావంటే రేపు నీ కూతురుకు సంగీతం టీచరు ఖర్చు ఎందుకు ఉంటుంది?' అని ఇంటికి వచ్చిన పెద్దమనుష్యులు చార్లెస్‌ను మందలిస్తుండేవారు.

అందుకు తగినట్లే, ఎమ్మా పియానో అమ్మి వేద్దామనేసరికి, ఆమెకు అంత ప్రీతిపాత్రమయిన ఆ పియానోకు ఆమె దూరం కావటమంటే ఆమె శరీరంలోని ప్రముఖాంగాలుకొన్ని ఆమెనుంచి రాలిపోయినట్లేనని చార్లెస్ భావించాడు.

'సరేగాని, నీవు అప్పుడప్పుడు ఒకపాఠం నేర్చుకుంటే ఇంతలో మునిగిపోయేదేమున్నది? ఏమంత ఖర్చవుతుంది?' అన్నాడు చార్లెస్.

"అవును. కాని విడవకుండ నేర్చుకోవాలి. లేకపోతే ఏంలాభం!" అన్నది ఎమ్మా.

ఆవిధంగా విడవకుండా వారానికి ఒకసారి రోన్ వెళ్ళి ప్రియుని కలుసుకొనే ఉపాయం కనిపెట్టిందామె.

ఆమె వెళ్ళేవారం గురువారం. ప్రొద్దున్నే లేచి, చార్లెస్ ఇంత పెందలకడనే ఎందుకంటాడేమోనని, చప్పుడు కాకుండ బట్టలు వేసుకొనేది. బండికోరకు బజారువంకచూస్తూ, కాలు నిలువక, గదిలో అటు ఇటు తిరిగేది. మెల్లగా తెల్లవారేది. మార్కెట్టూ హోమాఇల్లూ చుట్టూ అన్నీచీకటిలో నుంచి పుట్టుకువస్తూ ఆకారాలను పొందుతుండేవి.

తర్వాత ఒకగంటకు బండి బయలుదేరేది. లోన్ వెళ్ళే దారిలో ప్రతి అంగుళం ఆమెకు గుర్తే. ఒకమైలు రాగానే చెరువు. తర్వాత ఎల్మ్‌వృక్షం. అది దాటగానే ధాన్యపు కొటారులు. అక్కడే రోడ్డు బాగుచేసేవాళ్ళు పనిచేస్తుండేది. గమ్యస్థానం కోసం ఆమె కళ్ళుమూసుకొని, కొంతదూరం పోయినతర్వాత, "ఫలానా చోటుకువచ్చింది బండి." అనుకొని కళ్ళుతెరచి చూచేది. బండి సరిగ్గా అనుకున్న చోటుకే వచ్చిఉండేది!

బండి దిగి లోన్ ఉండే బసకు రయ్యిన వెళ్ళిపోయేది. ఒక్కొక్కసారి అతడు తన బసకు వెళుతూ దారిలోనే కనుపించేవాడు. లోన్ వెనక్కు తిరిగి చూడకుండా వెళుతూ హోటలుకు జేరి అలాగే మెట్లెక్కి గదిలో ప్రవేశించేవాడు. అతని వెనుకనే ఎమ్మా గదిలో ప్రవేశించేది. చటుక్కున తలుపులు బిగించి— ఎటువంటి కౌగిలింతలు! ఏం మాటలు!

కిలకిల నవ్వులమధ్య ప్రణయభార జనిత నిస్పృహ; వచఃప్రవాహానికి నిశ్శబ్దసేతువులు; అంతలోనే ఆతృత, మళ్ళీ అంతలోనే నిర్లక్ష్యం; ఈ విధంగా విభిన్నవృత్తులలో ప్రతిక్షణాన్ని కాముకత్వంలో ముంచి తేల్చుతూ, అర్ధనిమీలిత నేత్రయుగ కపోతివలె అమాయిక ప్రతిమయగుచూ; ఎమ్మా అనవ హృదయాన్ని విశ్రమింపనిచ్చేదికాదు.

భర్త విషయంలో ఆమె ఎప్పటికన్న శ్రద్ధగా ఉంటున్నది. అవీ ఇవీ చేసిపెట్టటం, పియానో వాయించి వినిపించటం చేస్తుండేది. చార్లెస్‌కు మనస్సు నిండుగా ఉంటున్నది. ఆమె మనస్సుకు హాయిగా ఉంటున్నది.

ఎమ్మా రోన్‌నుంచి యాన్విల్ వచ్చేదారిలో "బోయ్-గ లమ్"మిట్టవద్ద ఒక ముసలిబిచ్చగాడు ఉండేవాడు. అతడు చింపిరి గుడ్డలువేసుకొని, ముఖాన్నిమూస్తూ ఉండే ఒకటోపీ తలకు తగిలించుకొనేవాడు. ఆ టోపీతొలగిస్తే కళ్ళు ఉండవలసినచోట రెండు నెత్తుటి గుంటలు కనుపించేవి. కళ్ళలోనుంచి ఎర్రగా సన్నని కండలు వ్రేలాడుతుండేవి. మాంసం ముక్కల వెంకూ కారుతుండేది. శ్వాసకొరకు ఆయాసపడుతూ బుసలు పెట్టేవాడు. ధర్మం కోరుతూ మనిషివద్దకువచ్చి, వెర్రిగా నవ్వుతూ తలవెనక్కు వ్రేలాడవేసేవాడు. అప్పుడతని గ్రుడ్లు గుండ్రంగా తిరుగుతూ కణతలను తాకేవి. తృణమో పణమో ఇచ్చేవరకూ వదలక,

'వసంత కాలపు వెన్నెలలో
చిన్నదానిమది చిగుర్చునోయ్'

అంటూ ఒక గేయం ఆలాపిస్తూ వెంటబడేవాడు.

ఎప్పుడైనా అతడు ముఖాన టోపీలేకుండ ధర్మం అంటూ ఎమ్మా ఎదుటపడేవాడు. ఆమె భీతితో కేకపెట్టి వెనక్కు తగ్గేది. పాడుతుండేప్పుడు అతని కంఠం సన్నగా వణుకుతూ ప్రారంభమై, కీచుమంటూ వేదనా భరితమగు ఉచ్చస్థాయినందుకొనేది. గాలికి లేచి పోతున్న దుఃఖప్రవాహం వలె, ఏదో అవ్యక్తయాతనను వ్యక్తంచేస్తూ, అతనిపాట రేచీకటిలోనికి ప్రాకేది. అన్నిశబ్దాలను మించివినిపించే అతని ఆర్తనాదంలో అందని లోతులు తగిలి ఎమ్మా హృదయం కంపించేది. కొండ దారియలో జోరబడు సుడిగాలి వలె

ఆ రోదనం సూటిగ ఆమె అంతరాత్మను తాకి నిరవధిక దుఃఖసీమల్లోనికి ఈడ్చుకుపోయేది. ఇంతలో బగ్గీమనిషి ఆవృద్ధ భిక్షుకుని, బగ్గీవదలమంటూ కొరడాతో వేసేవాడు. ఆదెబ్బకు పుళ్ళుపగిలి అతడు ఆక్రోశిస్తూ నేలబడి తన్నుకొనేవాడు.

'నీవు సంగీతం నేర్చుకుంటున్నది, లెంపెరూవద్ద కాదూ?' అన్నాడు చార్లెస్ ఒకనాడు ఎమ్మాతో ఉన్నట్లుండి.

'అవును' అన్నది ఎమ్మా.

'మరి లిగార్డ్‌గారి ఇంటిదగ్గర ఇంతకుముందు, ఆమె కనుపించి నీపేరే తనకు తెలియదన్నదేం?" అన్నాడు చార్లెస్.

ఈ ప్రశ్న ఎమ్మాకు దినదిన గండంగా ఉంది. ఎలాగో సంబాళించుకొని ఏమీలేనట్లు, 'ఆఁ నాపేరు మర్చిపోయి వుంటుంది. అంతే' అన్నదామె.

'అంతేలే. నీపేరుగల సంగీతపు టీచర్లు గూడ చాలమంది ఉండి ఉంటారు.' అన్నాడు చార్లెస్.

'అవునవును. అస లెందుకు? చెప్తా నుండు' అని ఒక్కసారిగా ఆలోచనలో పడిపోయి 'ఆమె రసీదులున్నైగా నాదగ్గర! ఇదిగో చూపిస్తా' నని లేచివెళ్ళి, కాగితాలుండే సొరుగులన్నీ కెలికి ఆ లేని రసీదులు కనుపించక ఇరుకునపడింది.

పోనిద్దూ. వాటికోసం అంత ఇది ఏమిటి" అన్నాడు చార్లెస్.

'అంతేనా? చూపిస్తాగా. ఎక్కడకూ పోవు' అన్నదామె.

అందుకుతగినట్లే ఆతర్వాత శుక్రవారం చార్లెస్ బట్టల సొరుగులోనుంచి తన బూట్లు బయటకు లాగుతూంటేగా మేజోడుకూ బూటుకూ మధ్య ఒక కాగితం కనుపించింది. బయటకు తీసి చూచాడు.

'మూడుమాసాల పాఠాలకు, చిల్లరఖర్చులకూ గాను ముట్టినవి అక్షరాలా అయిదు ఫ్రాంకులు—ఫెలిసిటే లెంపెరూ'

"దీని తగలెయ్య! ఈ రశీదు నా బూటులోనికి ఎలా జేరినట్లు' అనుకున్నాడు చార్లెస్.

అందుకు ఎమ్మా సమాధానం 'ఆ బీరువామీదున్న చిత్తుకాగితాల పెట్టెలోనుంచి జారిపడి ఉండవచ్చునేమో'నని.

అప్పటినుండీ ఆమె బ్రతుకు అబద్ధాల బొంతగా మారిపోయింది. అబద్ధం ఆడకుండా ఉండలేదు. అబద్ధమాడుతుంటే ఆమెకు బాగుంటుంది. ఆమెమాట రానురాను ఏస్థితికివచ్చిందంటే, ఆమె తన కుడిచేయి నొప్పిగా ఉన్నదంటే ఆమెఎడమ చేయి నొప్పిగాఉన్నదని మనం నిస్సందేహంగా నమ్మవచ్చునన్నమాట.

ఒక గురువారంనాడు ఆమె వెళ్ళగానే మంచు మిక్కుటంగా కురువసాగింది. రోజుటివలెనే ఆమె దట్టమైన దుస్తులు వేసుకోకుండా వెళ్ళింది. ఒక మతగురువు రోవెన్ వెళ్ళుతుండటం చూచి చార్లెస్ తన భార్యకు ఇవ్వమని ఆయన చేతికి మంచి

శాలువా ఇచ్చిపంపాడు. అతడు ఎమ్మా బసచేసేచోటుకు వెళ్ళి ఆమెనుగురించి అడుగగా ఎప్పుడోగాని ఇక్కడకురాదని చెప్పారు. ఆవేళ సాయంకాలం ఇంటికితిరిగి వస్తూ బగ్గీలో ఆ మఠాధిపతి ఆమెతో జరిగిన సంగతి చెప్పాడు.

మరొకరోజున ఆమె లోన్స్‌లో చెట్లపట్లాలువేసికొని "బౌలోన్" హోటల్లోనుంచి బయటకు వస్తూఉండగా లెరూ ఎదురుగా ప్రత్యక్షమయ్యాడు. ఎక్కడగోల చేస్తాడోనని ఆమె అదిరిపోయింది. కాని గోలచేయటానికి లెరూ పిచ్చివాడు కాడు. కాదుగనుకనే తర్వాత మూడవనాడు ఎమ్మావద్దకు వచ్చి తలుపులు మూస్తూ, 'కొంత డబ్బుకావాల'న్నాడు.

"నేనేమీ ఇవ్వలేన"ని ఆమెనిర్మొగమాటంగాచెప్పింది. లెరూ పెద్దరాద్ధాంతం చేసి ఏపూట ఏది కావాలన్నా ఆమెకు తాను తెచ్చిపెడుతూ ఆమెకు ఎలా "ఒత్తులు" ఒత్తుతున్నదీ ఏకరువు బెట్టాడు.

నిజం చెప్పాల్సొస్తే లెరూకు చార్లెస్ వ్రాసిఇచ్చిన నోట్లు రెండింటిలో ఎమ్మా ఒకటితీర్చింది. ఇంకోరెండునోట్లు వ్రాసి ఇచ్చినమీదట "లెరూ" చార్లెస్ వ్రాసిఇచ్చిన రెండవ నోటు రద్దుచేశాడు. ఎమ్మావ్రాసి ఇచ్చిననోట్లకు గడువు దూరంగా పెట్టటానికి ఒప్పుకున్నాడు. అప్పుడు జేబులోనుంచి ఒక కాగితం బయటకుతీసి, తెరలూ, తివాచీ, సోఫాలకు గలీబులూ, ఎన్నోరకాలవస్తువులూ, టాయిలెట్ సామాన్లూ మొత్తం రెండువేల ఫ్రాంకుల ఖరీదుచేసే పద్దు, ఎమ్మా చెల్లించవలసిన బాకీక్రింద, చదివి వినిపించాడు.

ఎమ్మా తల వ్రేలాడవేసింది.

"డబ్బులేక పోతేనేం లెండి. మీకేంతక్కువ. ఆస్తిలేని వారుకాదుగా" అన్నాడు లెరూ.

'బాక్స్ హిల్లీదగ్గర ఉన్న పత్ర అమ్మివేయొచ్చు. కవులు గూడ ఎక్కువరావటం లేదుగా దానిమీద' అన్నాడు తర్వాత.

చార్లెస్ పొలం ఎక్కడ ఎంత ఉన్నదో, అతరాబు దారు లెవరో 'లెరూ' అంతా కనుక్కొనే ఉన్నారు.

"ఆ మాత్రం పొలం నాకుంటే, అదికాస్త వదిలించుకొని ఆ బాకీలు లేకుండా చేసికొని, చక్కగా డబ్బు చేతిలో పెట్టుకు కూర్చునేవాణ్ణి" అన్నాడు లెరూ.

'అమ్మటానిదేమున్నది? కొనేవాళ్ళు ఉండొద్దూ' అన్నదామె.

"కొనేవాళ్ళు దొరకకపోతారా? అయినా చూద్దాం." అన్నాడు లెరూ.

'ఎవరైనా దొరికినా అమ్మటంఎలాగు?' అన్నదిఎమ్మా.

"అనుకేగా ఆ హక్కుబదిలీ పత్రం!" (పవర్ ఆఫ్ అటార్నీ) అన్నాడు లెరూ.

ఎమ్మా ఊపిరి దిప్పుకున్నది.

"ఆపద్దు ఇలా ఇచ్చి వెళ్ళండి" అన్నది ఇంకేం పరవా లేనట్లు.

'అబ్బె! పద్దుదేమున్నది లెండి!' అన్నాడు లెరూ, భరోసాగా.

తర్వాత ఒక వారానికి లెహూ వచ్చాడు మళ్ళీ. 'అమ్మయ్య! చచ్చి చెడి ఒకణ్ణి పట్టుకున్నాను. మీ పొలం ప్రక్కన ఆయన పొలం ఉన్నదట. పేరు ...లాంగ్లా అని కామాంచు చెప్పాడు. మీ పొలంమీద దృష్టి పెట్టుకొనే ఉన్నాడట. కాని ఇంతని ఖచ్చితంగా అడగలేను' ఇదీ లెహూ తెల్చిన సారాంశం.

'అయ్యో! ధర సంగతికూడ తేల్చుకురాక పోయావూ,' అన్నది ఎమ్మా.

'అబ్బెబ్బె! మనం తొందరపడితే ఎలా! వాడిని ఒక పట్టుబట్టి కాస్త ధర రాబట్టుకోవద్దూ' అని మందలించాడు లెహూ.

"ఆ లాంగ్లా ఎవరో నేనెక్కడ చూసేది" అన్నది ఎమ్మా.

'సరే నేనే వెళ్ళి వస్తాను లెండి' అని లెహూ వెళ్ళి వచ్చాడు.

నాలుగు వేల ఫ్రాంకులకు అడుగుతున్నాడట అతను. ఎమ్మా ముఖానికి కళ వచ్చింది.

"ఏమో, నా ఉద్దేశ్యం పరవాలేదని," అన్నాడు లెహూ.

బయానాగా రెండువేల ఫ్రాంకులు నిముషాలమీద తీసుకొన్నది ఎమ్మా. ఆ రెండువేల రూపాయలూ పొడరు డబ్బాలూ విగ్రహాల బిల్లులుగాను ఆమె చెల్లించబోతూంటే 'ప్రమాణం గట్టిగా చెబుతున్నాను. అంతడబ్బు మీకు నాకు

ఇచ్చి నట్టే చేతులతో ఉండటమంటే నాకేమిటో ఇదిగా ఉంది,' అన్నాడు లెరూ.

'మరి మీకు డబ్బు.........?' ఎమ్మా నత్తరగా మాట్లాడుతుండగా ఆమె మాటకు అడ్డు వచ్చి లెరూ భోలాగా నవ్వుతూ, 'అదా! అరువు బిల్లుమీద సంతకం పెడితే సరిపోతుందిలెండి. అయితే ఇటువంటి విషయాల్లో ఆ మాత్రం సరిజేయటం నాకు తెలీదూ!' అన్నాడు.

ఆమె ముఖంవంక నిశ్చలంగా చూస్తూ వ్రేళ్ళమధ్య ఉన్న కాగితాలను రెండు చేతుల్తో దూస్తూ నిలబడి ఉన్నాడు లెరూ. సరే, పర్యవసానంగా జేబులోనుంచి చిన్న 'కేసు' బయటకు తీసి అందులో పెట్టుకువచ్చిన నాలుగు ఫ్రాంసు నోట్లు, ఒక్కొక్కటి వెయ్యి ఫ్రాంకులది ఆమెముందు బెట్టి, 'వాలం డబ్బు అట్టిపెట్టుకోండి. ఏదీ, కాస్త వీటిమీద సంతకం పెట్టండి,' అన్నాడు.

నాలుగువేల ఫ్రాంకులు! ఎమ్మాకేం వణుకుబుట్టి 'అమ్మో' అన్నది వినబడీ వినబడకుండ.

'నా చేతిలో పడినడబ్బు మళ్ళీ మీకు ఇస్తున్నానంటే మీరే ఆలోచించుకోండి,' అన్నాడు లెరూ.

ఎకౌంటు పుస్తకములో వ్రాసుకున్నాడు, "చార్లెస్ బొవరీ సతి" వలన ముట్టినవి నాలుగువేల ఫ్రాంకులు, అని.

'అదిసరే, ఎందుకు అలా కంగారు పడుతారు! ఇంకో ఆరు నెలల్లో ఆ పాతకొంప అమ్మినడబ్బు వస్తుందిగా. ఆడబ్బు

వచ్చేవరకూ ఆ వెనుకటి నోట్లు నేనుమాత్రం ఎలా అడుగుతాను?" అన్నాడు లెరూ.

తనకు వచ్చిపడుతున్న డబ్బునుగురించి ఎమ్మాకు తల తిరుగుతున్నది. డబ్బు గుట్టలు గుట్టలుగా సంచులలోనుంచి ఘులు ఘల్లున తనచుట్టూ వచ్చి పడుతున్నట్లనిపించింది ఆమెకు.

తర్వాత లెరూ ఎమ్మాకు రావలసిన రెండువేల ఫ్రాంకులకు గాను పదునెనిమిది వందలే పట్టుకు వచ్చాడు. అందుకు కారణం "వింకా" ఒక రెండువందలు కమీషన్ క్రింద, డిస్కౌంటు చార్జీల క్రింద పుచ్చుకున్నాడని చెప్పాడు.

తర్వాత మామూలు వ్యవహారంగానే రెండువేల ఫ్రాంకులకు ఎమ్మాను రసీదు ఇవ్వమంటూ, "మీకు తెలియని దేమున్నది...వ్యవహారపు గొడవలో... ఏంటంటే, ఎటు పోయి ఎటొచ్చినా...పెట్టారూ, తాకీదు వెయ్యండి. ఊరికే ఇవ్వాళ్టి తాకీదు వెయ్యండి, చాలు," అన్నాడు.

ఎమ్మా కళ్ళ ఎదుట ఇంద్రలోకం కనపడుతూ ఉన్నది. ఒక వెయ్యి క్రౌనులు ఎడంగాబెట్టి లెరూ బాకీలో మూడు నోట్లు తెలివిగానే తీర్చివేసింది. ఆ నాలుగో నోటుమాత్రం, రోజులు సరిలేక, ఒక గురువారంనాడు, ఇంటికి నడిచివచ్చి చార్లెస్ ఎదుట నిలబడింది.

చార్లెస్ తత్తరపోయి "అయినా ఎమ్మా వచ్చిన తర్వాత కనుక్కుందాం" అనుకొని ఆమెకొరకు ఎదురుజూస్తూ కూర్చున్నాడు. ఎమ్మా అతని ఒడిలోజేరి, వేశ్యకన్న నీచంగా

అతన్ని మురిపించి, ఇంటి గొడవలతో అతన్ని వేధించటం ఇష్టంలేక ఆనోటు సంగతి అతనితో చెప్పలేదనీ మరి అన్ని సామాన్లు కొంటున్నప్పుడు ఆమాత్రం ఖర్చుగాకుండా ఎలా ఉంటుందని అతన్ని సమాధాన పరిచింది.

ఏం చెయ్యాటమో తోచక చార్లెస్— ఇంకెవరున్నారు?—ఆ లెరూ వద్దకే బయలుదేరాడు.

చార్లెస్ గనుక రెండు నోట్లు వ్రాసి ఇచ్చేట్లయితే ఏ అల్లరీ లేకుండా అంతా సర్దుబాటు అవుతుందని లెరూ చెప్పాడు. అందులో ఒకనోటు మూడునెలల గడువుతో ఏడు వందల ఫ్రాంకులకు వ్రాసివ్వాలి. చార్లెస్ అందుకు ఒప్పుకొని వ్రాసి ఇచ్చాడు. మూణ్ణెల్లలోగా ఆబాకీ తీర్చాలిగనుక తల్లికి ఉత్తరం వ్రాశాడు, డబ్బుకావాలని క్షోభిస్తూ. తల్లి జవాబు వ్రాయటానికి బదులు తానే వచ్చింది. 'ఏమైనా రాల్చిందా' అని ఎమ్మా అడిగితే, 'ఇస్తానంటున్నది గాని లెక్క జూడాలని కూర్చున్నది,' అన్నాడు చార్లెస్.

మర్నాడు ప్రొద్దున లేవగానే ముందు లెరూ వద్దకు పరుగెత్తింది ఎమ్మా. బాకీ వెయ్యి ఫ్రాంకులకు లోపుగా ఉండేట్లు వాళ్ళ అత్తకు చూపించటానికిగాను ఒక లెక్క తయారు జేయమని ప్రాధేయపడింది. ఎందుకంటే మొత్తం లెక్క బయటపడి, అందులో తాను మూడువేలు తీర్చినట్లు కనుపించినట్లయితే, తాను పొలం అమ్మిన సంగతి తెలిసి పోతుంది. ఎమ్మా ప్రాధేయపడి అడిగిన ఆ కాస్తపనీ లెరూ

నేర్పుగా పూర్తి చేయటంలో, అది తర్వాత నిదానంగా గాని బయట పడదేమో.

దేనికది తక్కువ ఖర్చుగానే కనిపిస్తున్నా, మొత్తానికి డబ్బు దుబారా అయిపోతున్నదని చార్లెస్ తల్లి అభిప్రాయ పడింది.

"తీవాచీ లేకపోతే మీకు జరగని దేమిటి? పని బట్టి సోఫాలను గలేబులు కుట్టించకపోతే ఏం? నేను కాపురం చేసే రోజుల్లో ఒక్క పడక కుర్చీ ఉండేది ఇంట్లో—అదయినా పెద్దవాళ్ళ కోసమని. మా అమ్మరోజుల్లోనూ అంతేనట. అందుల్లో ఆమె ఎంతో గారాబంగా పెరిగిన ఆమె. అందరూ ఉన్నవాళ్ళే ఉండరు. ఎంతున్నా ఖర్చుపెడితే ఎన్నాళ్ళొస్తుంది? నేను మూడుకాళ్ళ ముసలిదాన్నయ్యాను. అయినా మీలాగా అన్నీ అమరికగా అనుభవించాలంటే నాకే లజ్జగా ఉంటుంది. ఏమిటిదంతా 'అది బాగుచేయించటం, ఇది సరి చేయించటం?' "లైనింగ్" కోసం గజం రెండు ఫ్రాంకులసిల్కు కావాలా? ఎనిమిది, పది "సౌ"లు పెట్టితీసుకుంటే పనికిరాక కొస్తుందా?"

అత్త మాటలు వింటూ సోఫాలో ఆనుకొని కూర్చుని ఎమ్మా చాల మెత్తగా, "అంతేగామరి! చాలు! చాలకేం చేస్తుంది?" అంటూ ఉన్నది.

కాని ఆ ముసలావిడ చెప్పుకుపోతూనే ఉంది. "ఆఖరుకు మీరు కూలినాలి చేసుకొని బ్రతకాల్సిందే. ఇంతకూ తప్పు

వాడిది" అని "ఆకాన్కుబైన్ పత్రాన్ని చార్లెస్ రద్దుచేస్తానన్నాడు. అది కొంతనయం." అన్నది.

'ఏమిటే!'

'అవును. నాతో అన్నాడు కాగితం రద్దు జేస్తానని' అన్నది చార్లెస్‌తల్లి.

ఎమ్మా కిటికీ తెరిచి చార్లెస్‌ని పిలుస్తున్నది. పాపం ఆ మానవుడువచ్చి తల్లి తనమెడలువిరిచి అందుకు ఒప్పించిందని గోలపెట్టాడు.

ఎమ్మా వెళ్ళిపోయింది. వెంటనే కాగితంపట్టుకువచ్చి నడుంవంచకుండా నిలబడి అత్తకు అందించింది ఠెక్కుగా.

'మంచిదే' అని ఆవిడదాన్ని తీసికొని మంటలో పారేసింది. ఎమ్మా పెద్ద గొంతుతో వికృతంగా నవ్వటం మొదలుపెట్టింది. ఆనవ్వు ఎడతెంపులేకుండా, పిచ్చివాళ్ళ నవ్వులాగ వినబడుతూఉన్నది.

'ఓయ్ భగవంతుడా! ఆమె ఒకటిచేసిందని నీవు ఒకటి చేస్తూ కూర్చుంటున్నావా! ఏమిటి ఆమెను పట్టుకొని ఈ అల్లరి?' అన్నాడుచార్లెస్ తల్లితో.

చార్లెస్‌తల్లి ఎమ్మా భుజాలుపట్టుకొని కుదిలించిచూచి అంతా నాటకమన్నది. జీవితంలో తొలిసారిగా అప్పుడు భార్య వైపున నిలబడి, చార్లెస్‌తల్లిని ఎదిరించాడు. నేనీఇంట్లోఇంకొక్క రోజుకూడ ఉండనని చార్లెస్‌తల్లి మర్నాడు ఉదయమే ప్రయాణమైంది. వెళ్ళేప్పుడు చార్లెస్ ఉండమంటే నేనురావటమెం

దుకు? నీ ఇంట్లో నువ్వున్నట్లుగా 'అల్లరి' జేయటం దేనికి?, అని ఆమె చెప్పివోయింది. నమ్మిన విశ్వాసం ఉంటే తల్లినిగురించి అంత బాధ ఎందుకు పడతాడని ఎమ్మాకు కోపం వచ్చింది.

ఆ హామ్మ-బదిలీ పత్రాన్ని మళ్ళీ వ్రాయించుకోమని ఆమెను బ్రతిమాలి ఒప్పించేసరికి. చార్లెస్‌కు తలప్రాణం తోకకు వచ్చింది. ఆమె ఒప్పుకోగానే ఆలస్యం చేయకుండా 'గలెమిన్' వద్దకువెళ్ళి మళ్ళీ ఆ హామ్మ బదిలీపత్రాన్ని ఎమ్మాపేర వ్రాసి పూర్తి చేశాడు.

ఆ మరుసటి గురువారం లోన్‌ను కలుసుకున్నప్పుడు ఆమె ఆడింది, పాడింది, పిచ్చిగా అరచింది, ఎన్నోరకాల పానీయాలు చుంచివీ మత్తువీ తెప్పించింది. సిగరెట్లు పట్టు బట్టి కాల్చింది. మొత్తంమీద ఆమె ప్రవర్తన ఆనాడు చాల 'కన్ను గాననితనం'గా నడచింది.

తర్వాత ఒక గురువారంనాడు ఆమె ఎంత ప్రొద్దుపో యినా ఇంటకి రాలేదు. రోజా తల్లిప్రక్కలో పండుకొనే బెర్తా మూరాంపట్టి గుండెలు పగిలేట్లు ఏడుస్తూ ఉన్నది.

చార్లెస్‌కు ఏమీ తోచకుండాపోయి పదకొండింటికి బయలుదేరి లోన్ వెళ్ళాడు ఎరిగినవాళ్ళ ఇళ్ళు చూచాడు. లోన్ ఉండే హోటలుకు వెళ్ళాడు. ఎమ్మా బసలో విచా రించాడు. దాదాపు ఊరంతా తిరిగి, కాళ్ళీడ్చుకుంటూ బజా రున వస్తూఉండగా ఎమ్మా ఎదురయింది.

"ఏదేశమెళ్ళావ్?" అని చార్లెస్ విరుచుకు పడ్డాడు. ఎమ్మా తనకు ఒంట్లో బాగుండలేదనటంతో అంతా సర్దుకు పోయింది.

ఎమ్మాక ప్రణయ సామ్రాజ్యంలో మునిగితేలుతూ ఉన్నది. ఇక, డబ్బునుగురించి ఒక మహారాణికి ఎంత నిర్భయమో ఆమెకూ అంతగానే ఉన్నది, ప్రస్తుతం.

సరే, ఒకనాడు ఒకతను, వారిఇంటికివచ్చి తనను రోన్ నుంచి "వింకా"పంపించాడని చెప్పాడు. జేబుకుగుచ్చినసూదులు లాగి అందులోనుంచి ఒక కాగితంతీసి ఆమెకుచాల విధేయతగ అందించాడు. అతని పద్ధతిఅంతా విధేయతగానే ఉన్నది.

అది ఎమ్మా లెరూను వ్రాసి ఇచ్చిన ఏడువందల ఫ్రాంకుల నోటు. ఆ డబ్బుకు ఇల్లు అమ్మేవరకూ తొందర లేదని చెప్పిన లెరూ దానిని "వింకా" పేర ఆర్డరు వేశాడు.

ఎమ్మా నౌకరును పంపింది, "లెరూను నేపిలుస్తానని" చెప్పమని అతనికి రావటానికి తీరదట.

అప్పుడు, అంతవరకు అక్కడే నిలబడిఉండి ఎరగనట్లుగానే ఆ ఇల్లూ మనుష్యులూ వ్యవహారం అంతా శ్రద్ధగా పరికించుతున్న ఆ మనిషి "ఏం చెప్పమంటారు "వింకా" గారితో" అని మర్యాదగా అడిగాడు.

"సరే. ఇప్పుడు లేవని చెప్పు...వచ్చేవారం...ఆగమను కొద్దిరోజులు...అంతే, వచ్చేవారం ఇస్తారని చెప్పు," అన్నది ఎమ్మా. అతడు మారు మాట్లాడకుండ వెళ్ళిపోయాడు.

కాని, ఆ మర్నాడే కోర్టునుంచి నోటీసు జారీ చెయ్యబడిందామెకు. నోటీసూ దానిమీద ముద్ర చూడగానే ఎమ్మాకు భయంవేసి లెరూవద్దకు పరుగెత్తింది.

లెరూ దుకాణంలోనే ఉన్నాడు. ఏదో పార్సిల్ విప్పుతున్నాడు. అతనికి నౌకరుగానూ వంటమనిషిగా కూడా ఉంటున్న ఒక పదమూడు పద్నాలుగు సంవత్సరాల పిల్ల ఆ పనిలో సాయపడుతూ ఉన్నది.

"ఏమండీ. ఏదో పనిమీద వచ్చినట్లున్నారు. సెల. ఏస్తారా ఏమిటో," అన్నాడు లెరూ మెత్తగా.

తర్వాత మేడమీద తన ఆఫీసు గదిలోనికి తీసుకు వెళ్ళాడు.

'ఏమిటి సంగతి?' అన్నాడు లెరూ.

'చూడు ఇది' అని ఎమ్మా నోటీసు చూపించింది.

"అయితే? నన్నేం చెయ్యమంటావ్?" అన్నాడు లెరూ.

ఆమె మండిపోయింది. నోట్లు ఇంకెవరికీ ఆర్డరు వెయ్యనని ఇతడుగదూ ప్రమాణపూర్తిగా చెప్పింది?

చెప్పినమాట నిజమేనంటూ "వెయ్యక తప్పలేదు. కాస్త డబ్బు కావలసి నా పీకె మీదకు వచ్చింది," అన్నాడు, లెరూ.

"ఇప్పుడేమవుతుంది?" అన్నది ఎమ్మా.

"ఏమున్నది కావటానికి? చెప్పమంటారా? కోర్టు డిక్రీ ఇవ్వటం, ఆస్తి వేలం పాడటం అంతటితో సరి," అన్నాడు లెరూ.

ముంచుకు వస్తున్న కోపాన్ని ఆపుకుంటూ ఎంతో మర్యాదగా అడిగింది "ఏంకా" నాలుగు రోజులు ఆగే ఉపాయం ఏమైనా ఉన్నదా" అని.

"ఓయి బాబో "వింకా" ఆగటమే! అతని సంగతి నీకు బొత్తిగా తెలియకట్లున్నది. పచ్చినెత్తురు త్రాగుతాడు, పచ్చినెత్తురు!" అన్నాడు లెరూ.

నిజం బకితే, ఈ విషయంలో కాస్త శ్రద్ధ చూపించవలసిన అవసరం "లెరూ" కు ఉన్నది.

లెరూ శ్రద్ధకుబకులు ా ఖాతా వ్రేలుపెట్టినరుసగా చూపిస్తూ, "ఇటు ఒక్క-సారి చూడండి. ఇంతవరకు మీమాట ఎప్పుడైనా తీసివేశానేమో చూడండి...ఇదిగో...మళ్ళీ ఇదిగో ఇక్కడ. ఆగస్టు 3 న రెండువందల ఫ్రాంకులు, జూన్ 17 అయిదు వందలు...తర్వాత...మార్చి 23 నలభైఆరు ఫ్రాంకులు... ఏప్రిల్‌లో..." అంటూ, అక్కడ ఆగాడు ఎందుకు లెమ్మన్నట్లు.

'ఏమీ...డాక్టరుగారి నోట్లు ఒకటి ఏడు వందలదీ, మూడు వందల దొకటీ కాకనన్నమాట ఇదంతా...ఇక మీరు చిల్లరగా తీసుకున్నె, ఆ గోడవసరే నాతాడు తెగుతున్నది లెక్క-తేలక. ఏదయినా, ఇంతటితో ఆపటం మంచిది. ఇక తేల్చుకోవాల్సిందే," అన్నాడు లెరూ.

ఎమ్మా ఏడ్చింది. ప్రాధేయపడింది.

లెరూ అనేది ఒకటేమాట, "వాడు రాక్షసుడు. ఊరుకోడు" అని. ఇక ఆ 'వింకా' ను తాను సర్దగలడదా అంటే ఎవ్వరూ దమ్మిడీ ఇవ్వటం లేదని తన ఒంటిమీద చొక్కా-కూడా ఉంటుందా పోతుందా అనేస్థితిలో ఉన్నాననీ అన్నాడు. ఏనో ఆరచేయి అంత దుకాణం పెట్టుకు కూర్చొని అందరికీ

డబ్బు పెట్టుబడి పెట్టటం తనకు మించినపని అనికూడా అన్నాడు.

ఎమ్మా ఇంకేం మాట్లాడలేదు. కలం పళ్ళతో కొరుకుతూ, ఆమె మాట్లాడినా మాట్లాడకపోయినా తేడా ఏమీ లేదనే దృష్టితో, "కొంతడబ్బు ఎలాగో పీక్కువచ్చి ఇచ్చాను, ఇంతవరకూ ...... అబ్బబ్బ! ఈరోజుల్లో" అని లెరూ అంటూండగా, 'పోనీ పొలండబ్బు వచ్చేవరకైనా...' అని ఏదో చెప్పబోయింది.

"ఆఁ ఆఁ ఏమన్నారూ?" అన్నాడు లెరూ.

లాంగ్లా మిగతాడబ్బు ఇంకా ఇవ్వలేదని ఎమ్మా అనే సరికి లెరూ ఒక్కసారి తెల్లపోయాడు.

తర్వాత ఎంతో అనునయంగా "మరి మన షరతులు...?" అన్నాడు లెరూ.

'మీ ఇష్టం వచ్చిన షరతులు. మీ ఇష్టం!' అన్నది ఎమ్మా.

లెరూ, కళ్ళుమూసుకొని ఆలోచనలోపడి, కాగితం మీద ఏదోకూడి తీసివేసి, తాను పెద్ద ఇరుకున పడి పోతున్నానని ముఖం మాడ్చుకొని, ఇటువంటి వ్యవహారాలతో దూప తెగిపోతున్నదనినిట్టూరుస్తూ ఒక్కొక్కటి రెండువందల యాభై ఫ్రాంకులకు నాలుగునోట్లు ఆమె ముందు పడేశాడు సంతకం కొరకు. నెలకొక నోటు తీర్చాలని షరతు.

'వింకా' అయినా పొదుగుకోసేమనిషి కాదులే. ఇంతకూ మీ బాధ తీరిపోయిందిగదా. నాకు డొంక తిరుగుడు వ్యవ

పోరాలు పనికిరావు. పెద్దోస్తే. మనమనస్సాక్షికి ఎవ రొచ్చినా సరే,సరసత్వం,నిజాయితీ, అంతే" అన్నాడు లెరూ.

తర్వాత మాటల సందర్భంలో క్రొత్తగావచ్చిన బట్టలు చూపి అయినా ఇవిమీకు పనికివచ్చేవికావు తెమ్మన్నాడు.

తర్వాత పనికివచ్చేవి తీసి, ఒక్క తృప్తింకోచింపి, పొట్లం గట్టి ఆమె చేతిలో పెట్టాడు. డబ్బివ్వప్రశ్నే కాదు. తర్వాత ఇవ్వొచ్చు!

ఆవేళ సాయంకాలమే ఎమ్మా చార్లెస్ చేత అతని తల్లికి డబ్బుకోరకు ఉత్తరం వ్రాయించింది. ప్రస్తుతంలేవనీ, పొలంఅమ్మటం పూర్తి అయిందనీ, ఇంకా ఆరువందల ఫ్రాంకులు రావలసిఉన్నవనీ, అచిరాగానే పంపుతాననీ ఆమె జవాబు వ్రాసింది.

ఎమ్మా నోట్లకునోట్లు వ్రాసి ఇస్తున్నది లెరూకు.

తర్వాత ఇంట్లో సామానులు "పాతవి....పనికిరానివి" అమ్మసాగింది. బేరం బాగాచేసేది. పనిపిల్లదగ్గర, ఫ్రాంకా వద్ద, సంగీతం టీచరువద్ద, ఎవరిస్తే వారిదగ్గర బదులుతీసుకునేది.

పొలంఅమ్మినడబ్బు వచ్చింది. కొంతబాకీ తీర్చింది. మిగతాది అయిపోయింది, మళ్ళీ బాకీచేసింది. ఎప్పుడైనా కూర్చొని అప్పులెక్క చూసేది. భయంవేసి, ఏమీతోచక లెక్కఆపి దానిసంగతే మర్చిపోవటానికి ప్రయత్నించేది. మర్చి పోయేది.

ఇల్లు ఎలా తయారయిందో చెపటానికి వీల్లేదు. అప్పుల వాళ్ళు తిట్టుకుంటూ వెళుతుండేవాళ్ళు. గోడలు మురికిగా

ఇల్లంతా పడి ఉండేవి. తార్తా చిరిగిపోయిన గుడ్డలు వేసుకు తిరుగుతుంటే హూమూ భార్య సహించలేక పోయేది! చార్లెస్ ఎప్పుడయినా 'ఏమిటిదంతా' అని సాహసించి అంటే 'నేనేం చేసేది,' అనేది ఎమ్మా.

నరాల దౌర్బల్యం ఇంకా ఆమెను వదలలేదని చింతించి, ఎందుకు ఆమెను విసిగించటమని చార్లెస్ ఊరుకునేవాడు.

ఎవరో లోన్ తల్లికి ఉత్తరం వ్రాశారు, ఆమె కొడుకు ఒకసంసార స్త్రీ వెంటబడి చెడిపోతున్నాడనీ ఏంలాభం లేదనీ. ఆమె లోన్ పైఆఫీసరును కొడుకు సంగతి విచారించమని ప్రార్థిస్తూ జాబు వ్రాసింది. ఆ ఆఫీసర్ లోన్‌ను ముప్పావు గంట సేపు చివాట్లుపెట్టి 'చెడిపోతావ్. ఆఖరుకు నీవు ఎక్కడ చేరుతావో నీకు తెలీదు. కాని నాకు తెలుసు. ఆవ్యవహారం సాంతం మర్చిపొమ్మని ఎంతో శ్రద్ధగా చెప్పాడు.

ఒకనాడు ఎమ్మా లోన్ చేతికి వెండి చెంచాలుఇచ్చి అమ్ముకు రమ్మన్నది. లోన్‌కు ఎవరు చూస్తారోనని ప్రాణం చచ్చిపోయింది. అతనికి ఎమ్మా ప్రవర్తన వింతగా కనుపించసాగింది. ఆమెతో స్నేహం వదిలించమని అతని స్నేహితులు పట్టుబట్టసాగారు. లోన్ ఆఖరుకు ఇక ఆమె ముఖం చూడకూడదని నిశ్చయించుకున్నాడు.

ఎమ్మాకూడ లోన్‌ను వదలించుకోవాలనుకుంటున్నది. బహుశా అతనిమీద విసుగుపుట్టిఉండవచ్చు. పైగా కథలలో చదివి ఊహించుకున్న "గంధర్వులు" "నలకూబరులు". కాదు లోన్‌గాని రొడాల్ఫ్‌గాని. ఈనకటి పురుషులతో ఆమెమాత్రం న్నాళ్ళు గడపగలదు!

౩

ఒకనాడు ఎమ్మా 'రోన్' వెళ్ళి ఇంటికి రాగానే ఫెలిసిటీ గోడ గడియారంచాటున ఉన్న కాగితం చూపించింది, ఎవరో ఇచ్చివెళ్ళారని.

ఎమ్మా తీసుకొని చూచింది.

'ఈ స్థలువందలి విషయములనే గలిగిన 'తీర్పు' ననుసరించి...తీర్పా? ఏమితీర్పు? ఆ క్రిందటిరోజున ఆమెకు అర్థం గానిది ఏదో కాగితం ఆమెకువచ్చినమాట నిజమే.

'న్యాయస్థానముయొక్క ఫర్మానామేరకు, ఇందుమూలముగా చార్లెస్ బొవరీసతిని హెచ్చరించునదేమనగా ఇరువది నాలుగు గంటలలోగా పదునెనిమిది వందల ఫ్రాంకుల మొత్తమును ఆమె చెల్లింపవలసియున్నది. అందుకు తప్పినఎడల చట్టప్రకారముగ ఆమెపై కఠినచర్య తీసికొనబడి, ఇల్లునూ, అందలి సామానులునూ, కోర్టువారు అధీనము చేసికొనగలరు.'

ఇప్పుడేం చెయ్యాలి? ఇరవైనాలుగు గంటలలోగా! అంటే రేపు! లెరూ ఊరికే దడిపించటానికి ఇలాచేసిఉంటాడు. అంతే సంగతి! ఎగతాళిగాక పోతే పద్దెనిమిది వందలు ఒక్కసారిగా ఎలా కట్టమంటాడు?

కాని నిజంగానే, అప్పుగా కొన్నవస్తువులు, బదుళ్ళు, ప్రామిసరీనోట్లు, తిరగవ్రాసినవి, అన్నీ కలిపి ఆమె లెరూకు చాల పెద్దమొత్తమే ఇవ్వదేలింది.

లెరూ దగ్గరకు వెళ్ళి, 'మీకు తెలుసా దీనిసంగతి? ఎగతాళి గదూ?' అన్నది ఆపుద్ధాగా.

'అందులో ఎగతాళి ఏమీలేదే" అన్నాడు లెరూ.

"ఏమిటలా అంటావ్?" అన్నది ఎమ్మా.

వీపు ఆమెవైపుకు త్రిప్పి, "అయితే మిన్నువిరిగి మీద బడేవరకూ మీకు సరుకులూ డబ్బూ ఇస్తూ కూర్చోమంటారా ఏమిటి? ఎందుకూ? పుణ్యంకోసమా? ఇదంతా దేనికి, మా బాకీ మాకుఇచ్చెయ్యండి. అంతే" అన్నాడు లెరూ.

"ఏడెనిమిదివందలు నీకుఇవ్వనక్కరలేదే" అన్నదామె.

'అదా! ఏమోమరి! కోర్టులోనే తేలింది ఇవ్వాలని. కోర్టువారే ఆ నోటీసు పంపిందిమీకు. అందులో నేనుకూడ కాదు ఊరుకోవటానికి. వాడు 'వింటా!' అన్నాడు లెరూ.

'మీరుకాస్త......'

'అబ్బే! నేనుచేసేదేమీలేదు.'

'అయినా........ ఇలానోటీసు......' గొణగసాగింది ఆమె. ఇలా అవుతుందని అనుకోనేలేదు. చాల ఆశ్చర్యంగా ఉన్నదిఆమెకు ఈ పద్ధతి.

'ఏమిటి నోటీసు! అది మా తప్పా?' అని ఎంతో వినయంగాఅని, 'నేను ఈ దుకాణంలో బానిసలాగ కష్టపడుతూ మీరు మహారాణిలాగ అనుభవిస్తూ తిరగటం ఈ కళ్ళతో చూచాను' అన్నాడు లెరూ.

ఆమె దిగజారిపోయింది. బతిమాలుకొన్నది. ప్రార్థించింది. ఆఖరుకు అతని మోకాళ్ళు పట్టుకున్నది.

'చాలు చాలు! ఎవరైనా చూచారంటే నన్ను కాస్త నీవళ్లో వేసుకుంటున్నావనుకుంటారు.' అన్నాడు లెరూ.

'ఛీ. పశువా' అన్నదామె.

"హా హా. నీకూ అభిమానం ఉన్నది!" అన్నాడు అతను నవ్వి.

'ఉన్నదో లేదో చూపిస్తాను. మా వారితో చెప్పి......'

'చెప్పు. నేను చెప్పవలసినవి కూడా ఉన్నాయి!' అంటూ లెరూ పెట్టెలోనుంచి ఆమె వ్రాసిఇచ్చిననోట్లు బయటకు తీశాడు.

"ఎంత పిచ్చివాడయితే మట్టుకు నీ బ్రతుకంతా ఈ దెబ్బతో కనిపెట్టలేడనుకుంటున్నావా?' అన్నాడతను.

నిఃప్రనా కూలిపోయింది, ఎమ్మా.

'చూపిస్తాను. తప్పక చూపిస్తాను.' అంటూ కిటికీవద్దకు వ్రాతబల్లవద్దకు తిరుగసాగాడు, లెరూ.

తర్వాత ఆమెను దగ్గరగా వచ్చి నిలబడి, మెల్లగా 'నీదగ్గర ఉన్నయ్యని నేను అనటంలేదు. కాని ఒకవిధంగా చెయ్యొచ్చు. అందులో ప్రాణం పోయేదేమీలేదు. అంతకు దప్ప నీకు మార్గంలేదని చెబుతున్నాను.' అన్నాడు.

'ఎక్కడ తెచ్చేది నేను?' అన్నదామె, చేతులు పిసుకుంటూ.

"అదీ! నీ స్నేహితులు......" అని లెరూ ఆమెవంక చూచాడు. ఆమె బ్రతుకును కడుగుతున్నై అతని చూపులు.

'నామాట నమ్మండి. నోటు వ్రాసి...'

'అబ్బో! ఇక వద్దు నీ నోట్లో మాటకు.'

"ఏదయినా అమ్మి......"

"చాల్లే పోవమ్మా. ఇంకేమున్నది నీవు అమ్మేందుకు!" అని లెరూ పనిపిల్లను పిలిచాడు. 'ఆ 14 వ నెంబరు కాగితాల సంగతి మర్చిపోబోకు' అన్నాడు ఆ పిల్లతో.

'ప్రస్తుతం కోర్టువాళ్ళను ఆపాలంటే ఎంత కట్టాలి?' అన్నది ఎమ్మా.

'ఇప్పుడేం లాభంలేదు. మిగిలిపోయింది.'

"నాలుగో వంతుగానీ, మూడో వంతుగానీ, కాస్త తక్కువగా మొత్తంగాని కడితే?"

"ప్చ. లాభం లేదు." అని లెరూ నొప్పి తగలకుండా ఆమెను భుజం పట్టుకొని వాకిలివద్దకు నెట్టుకు వెళ్ళాడు.

'నాలుగు రోజులు గడువివ్వండి.' ఎమ్మా ఏడ్చింది.

"బాగా ఏడువు!"

'నాకు మతి చెడిపోతూ ఉన్నది.' అన్నదామె.

"ఛా. పో." తలుపు వేసుకున్నాడు లెరూ.

మర్నాడు కోర్టు అమీనా, ఇద్దరు సాక్షులతో చార్లెస్ ఇంటికి వచ్చాడు. ఎమ్మా ఎంతో నిబ్బరంగా ప్రవర్తించింది.

సామాన్లు వ్రాసుకోవటం, చార్లెస్ రోగులను చూచే గదిలో ప్రారంభమైంది. అతని వృత్తికి సంబంధించిన సామాన్లను వదిలేశారు. తరువాత వంటగదిలోని మట్టి పాత్రలు,

గిన్నెలు, మూతలూ వగైరా; భోజనాల గదిలో కుర్చీలూ క్రొవ్వు వత్తుల స్టాండులూ, పడక గదిలోని ఆమె సామానూ అంతా పట్టీలోని కెక్కింది. ఆసుపత్రిలో బల్లమీద పారవేసిన శవాన్ని డాక్టరు కోసి సమస్తం విప్పి చూసినట్లు, ఆమె బట్ట లన్నీ కెలికి చూచారు. ఆమె పద్ధతులు, రహస్యాలు చాల వరకు ఆమె జీవితమంతా ఆ ముగ్గురికీ తెలిసిపోయింది.

మధ్య మధ్య "క్షమించండి అది చూడనివ్వండి. ఇది చూడనివ్వండి." అంటూ అమీనా వరుసగా అన్నీ సోదాచేసి నట్లు చూస్తూ వ్రాసుకుంటున్నాడు.

చాల వస్తువులను 'ఆహా! చాల అందంగా ఉన్నవి.' అంటూ మెచ్చుకుంటున్నాడు.

ఆమె రోడాల్ఫ ఉత్తరాలు దాచిపెట్టిన సొరుగు తెరువ వలసి వచ్చింది.

'ఓహో, ఉత్తరాలా! కాని చూడాలి. ఇంకేమైనా ఉన్నయ్యేమో' అని ఆ ఉత్తరాలు పైకెత్తి చూచాడు. ఎమ్మా చూస్తూ నిలబడింది.

ఆ మర్నాడు ఆమె వడ్డీ వ్యాపారస్థులను ఎవరినైనా డబ్బు అడగటానికి రోన్ వెళ్ళింది. ఆనాడు ఆదివారం. చాల మంది ఊళ్ళో లేరు. ఉన్నవాళ్ళను కలుసుకొని, "ఇస్తేగాని వీల్లేదనీ, మళ్ళీ ఇస్తాననీ" అడిగింది. కొందరు ముఖం ఎదుటనే నవ్వారు. ఎవ్వరూ ఇవ్వలేదు.

మధ్యాహ్నం రెండింటివరకూ తిరిగి లోన్ వద్దకు వెళ్ళింది. తలుపు తట్టింది. ఎవరూ పలుకలేదు. చివరకు లోన్ వచ్చి ఎదురుగా నిలబడ్డాడు.

"ఎవరొచ్చారు?" అన్నాడులోన్.

"ఏం? ఏమయినా అయిందా?" అన్నది ఎమ్మా.

"అవును...అయినా..." అంటూ ఆ ఇంటి ఖామందు స్నేహితురాళ్ళు రావటానికి వీల్లేదంటున్నాడని చెప్పాడులోన్.

'నీతో అవసరంగా మాట్లాడాలి.' అన్నది ఎమ్మా. లోన్ గదిలోనికి బయలుదేరబోతుండగా ఆమె, 'వద్దు. ఇక్కడ కాదు. మన మామూలు చోటుకు వెళదామని 'బోలోన్ హోటలుకు తీసుకువెళ్ళింది. వెళ్ళగానే ఒక్క గ్లాసు మంచి నీళ్ళు ఆత్రంగా త్రాగి, 'నీవల్ల ఒకపని కావలసి వచ్చాను. లోన్' అన్నది. తర్వాత అతని భుజాలుపట్టుకు ఊపిచెబుతూ, "నీకేచెప్పేది. ఎనిమిదివేలఫ్రాంకులు కావాలి." అన్నది.

'ఏమిటా మతిబోయినమాటలు!' అన్నాడు లోన్.

'ఇంకా పోలేదు, మతి.' అని కోర్టువ్యవహారం చెప్పింది. చాల అవస్థలో ఉన్నాననీ, చార్లెస్‌కు ఇదంతా ఏమీ తెలీదనీ, అతని తల్లికి తానంటే ద్వేషమనీ తన తండ్రి ఏమి చెయ్యలేడనీ, చెప్పి 'నీవు తలుచుకుంటే తిప్పలు బడి తెచ్చిపెట్ట గలవు. తెచ్చిపెట్టక 'తప్పదా'న్నది.

'ఏమిటి నీ ఉద్దేశ్యం? నేను ఎలా...?'

'ఛా. చచ్చు పెద్దమ్మలాగ మాట్లాడుతావేంటి?' అని కేకలు పెట్టింది ఎమ్మా.

లోన్ మెత్తబడి 'సగం నీవు ఎక్కువ జేసుకుంటున్న ట్లున్నది. ఒక వెయ్యిక్రౌనులు ఇస్తే వాడు ఊరుకోక ఏం జేస్తాడు!" అన్నాడు.

సరే, తర్వాత, ఆ సలహాతో పాటు లోన్ ఆమెకు ఆకర్షించటానికికూడ పూనుకున్నాడు. అతడు ఒకమూడు వేల వరకూ ఎక్కడయినా తేవచ్చు. తాను అడ్డం ఉండి అంత వరకు ఇప్పించగలడు.

"ఛా పో. ఎంతవారికైతే అంతేనూడు. ఎక్కడయినా సరే సంపాయించి తీరాలి. వెళ్ళు. త్వరగా. నిన్ను ఎంతగా ప్రేమిస్తాను!" అన్నదామె.

లోన్ బయటకు వెళ్ళి ఒకగంటకువచ్చాడు.

"ముగ్గురి నడిగిచూచాను. లాభంలేకపోయింది" అన్నాడతను. మెదలకుండా ఒకరి ముఖం ఒకరు చూచుకుంటూ కూర్చున్నారు.

"నేను గనుక అయితే నిముషాలమీద పట్టుకువచ్చే దాన్ని. ముమ్మాటికి" అని ఎమ్మా తనలో తాను అనుకున్నట్లు అనటం విని లోన్ "ఎక్కడ" అన్నాడు.

"మీ ఆఫీసులో" అన్నది సూటిగా అతని ముఖం లోనికి చూస్తూ.

ప్రజ్వరిల్లుతున్న ఆమె నేత్రాల్లో దుశ్చింత, తెగువ ఉట్టిపడుతున్నాయి.

అరమోడ్పు కళ్ళతో అతనివంక విలాసంగాచూస్తూ ఆమె అతన్ని పురికొల్పసాగింది. తనను నేరంలోనికి ప్రోత్సహించుతున్న ఆమె నీచ ప్రభావానికి అతడు లోనయ్యాడు. ఆమె తనను ఇంక ఎటువంటి వ్యాపారములోనికి దింపుతుందో నని అతడు భయపడి, ఆమె ఇంక ఏమీ మాట్లాడకముందే

"తెలిసింది. నా స్నేహితుడు "మారెల్" రాత్రికి వస్తాడు ఈ ఊరు. నేను అడిగితే కాదనడు. తీసికొని రేపు ఉదయం నీవద్దకు వస్తాను." అన్నాడు.

కాని ఆ మాటకు అతడనుకున్నంతగా ఆమె సంతృప్తి జెందినట్లు కనుపించలేదు. తాను ఆసుతున్న అర్థం కను కున్నదేమో! అనుకున్నాడు లోన్.

తర్వాత ముఖం ఎర్రగాబెట్టి "అయినా రేపు మధ్యాహ్నం మూడింటివరకూ నేనురాకపోతే ఇకరానట్లేననిమాత్రం అనుకో. సరే. ఇక నేవళ్ళాలి. ఏమనుకోవద్దు. వస్తా." అని వెళుతూ ఆమె చెయ్యి తీసికొని స్నేహంగా ఒత్తాడు. ఆమె చేతిలో ఇప్పుడు జీవంలేదు. స్వర్గ సుఖాన్ని పొందే ఓపికకూడ లేదు ఎమ్మాకు అప్పుడు.

ఇంటికి వెళదామని బండికోరకు వస్తున్నది ఎమ్మా. ఎవరో ఆమెను, చూచి నడవమంటూ హెచ్చరించారు. ఎమ్మా రస్తాప్రక్కకు తప్పుకున్నది. నల్లని గుర్రంకట్టిఉన్న చక్కని బగ్గీ వెళుతున్నది. ఆ బండిలో మనిషిని ఆమె గుర్తించింది. అతడు వికౌంట్!

బండి వెళ్ళిపోయింది. ఆమె శరీరము, మనస్సు చాలా అలసిపోయినాయి. తూలు వచ్చేట్లుండి ఒకగోడకు ఆనుకున్నది.

పొరపాటు చేశాననుకున్నదామె. "వికౌంట్ "ని అడిగితే ఎలాఉండేదో! నమ్మకమేమీ లేదు. ఆమెకు తనలోనూ,

లోకంలోనూ అంతటా "వెలి" కళ్ళకుకట్టినట్లు కనపడుతున్నది. తన పని అయిపోయినట్లు, ఎక్కడికో అంతని అగాధాల్లోనికి జారిపోతున్నట్లు అనిపిస్తున్నదామెకు.

యాన్నిలీ వెన్నె బగ్గీవద్దకు వచ్చేసరికి ఆమెకు కన్నుల పండువుగా హాయిగా కనుపించాడు. పెద్ద మందుల పెట్టెనొకటి జాగ్రత్తగా బగ్గీలో పెట్టిస్తున్నాడాయన. సిల్కు చేతిమాల్లో ఆయుదాకు బిస్కట్లు ముడివేసి పట్టుకొని ఉన్నాడు. అతని భార్య కపంటే చాలా ప్రీతని తీసుకు వెళుతున్నాడు.

ఎమ్మాను చూడగానే అతడు సంతోషంగా, 'ఓహో! రండి!' అంటూ బగ్గీలో ఎక్కటానికి ఆమెకు చేయూత నిచ్చాడు. తర్వాత అతడు ఎక్కి టోపీ, రుమాలు మూట ఒక ప్రక్కన పదిలంగా పెట్టి కూర్చున్నాడు. జిజ్ఞాసాపూరిత మగు వివేక భావంతో ముఖాన్ని నింపి నిశ్చలంగా చూస్తూ కూర్చున్నాడతడు.

బగ్గీ మిట్టవద్ద ఆగగానే వృద్ధ భిక్షువు తటస్థపడ్డాడు. అతన్ని చూచి హోమె విస్మయభావంతో, "ప్రజలను ఇటువంటి నీచస్థితిలో ప్రభుత్వం ఎందుకు తిరగనిస్తుందో నాకర్థం కాదు. ఈ దరిద్రులకేదో ఒక చాకిరి చేయించాలి. నేను చెబుతున్నానుగా, అభివృద్ధి తాబేటి నడకలో పడింది. మనం ఇంకా అనాగరిక స్థితిలోనే పడివున్నాం." అన్నాడు. ఆ బిచ్చగాడు ధర్మంకొరకు టోపీ చాపాడు.

హోమా అతనివంక పరీక్షగా చూచి, 'ఇది మేనిక్షయ" అన్నాడు. ఆ ముసలివానిని అతడదివరకు చాలాసార్లు చూచాడు. కాని అతనిని అప్పుడే క్రొత్తగా చూస్తున్నట్లు

ముఖంపెట్టి వైద్యశాస్త్ర పదాలు నాలుగు చకచక పలికాడు. తర్వాత పితృవాత్సల్యంతో "ఎన్నాళ్ళనుంచి బాబూ నీకీ వ్యాధి? ఎక్కువగా త్రాగబోకు. ఆహారం మంచిది తీసుకుంటూ ఉండమ"ని ద్రాక్షాసవమూ మాంసం వేపుడూ శ్రేష్ఠమని సలహా ఇచ్చాడు. ఆ గ్రుడ్డివాడు వెర్రిగా పాడుతున్నాడు. పర్సు బయటకు తీశాడు ఆఖరుకు హాంమా.

"ఇదిగో ఈ పెన్నీ తీసికో. అరపెన్నీ ఇటివ్వు. నే చెప్పినది మర్చిపోబోకు. తప్పక ఉపయోగ ముంటుంది." అన్నాడు హాంమా.

బగ్గీ మనిషి బహిరంగంగానే "యేమంత ఉపయోగం తగలబడుతుంది లెండి!" అన్నాడు.

హాంమా అందుకు ఒప్పుకోనక తాను తయారుచేసిన ఒక లేహ్యంతో ఆ ముసలివాడికి నయంచేస్తాను చూడమని చెప్పి "సంతేపద్దకువచ్చి హాంమా గారిల్లెక్కడని అడుగు. ఎవరైనా చెప్తారు"ని ఆ గుడ్డివానికి తనఇల్లు గుర్తుకూడా చెప్పాడు.

ఆ దీనుడు నేలకు సాగిలపడి, తల వెనక్కు వేసి, ఆకుపచ్చని గ్రుడ్లు గుండ్రంగా త్రిప్పుతూ, నాలుక బయటకు చాపి, చేతులతో పొట్ట రుద్దుకుంటూ, ఆకలిగొన్న కుక్క "కుయ్యో" మన్నట్లు సన్నగా రోదన శబ్దం చేయసాగాడు. ఆ దిమాది వహ్యాభావం పట్టలేక ఎమ్మా అయిదు ఫ్రాంకుల నాణెమొకటి తన భుజాలమీదుగా అతనికి విసిరివేసింది. ఆ అయిదు ఫ్రాంకులు తప్ప ఇక ఆమెకు ఏమీ లేదు. దానినలా విసిరివేయటం ఆమెకు ఎంతో బాగుంది.

మిట్ట దగ్గర దిగవలసినవాళ్ళు దిగినతర్వాత బగ్గీ బయలుదేరింది. బగ్గీ కిటికీలోనుంచి హూమా తల బైటకు పెట్టి ఆ వృద్ధభిక్షువు నుద్దేశించి బిగ్గరగా, 'పాలు, పిండి పదార్థాలు వాడబోకు. బిగుతుగా ఉన్న బట్టలు వేసుకో. ఇదుగో, చూడమ్మా, ఆ పుళ్ళకు 'జూనిపర్' పొగవెయ్యి," అని చెప్పాడు. దారిప్రక్కన రోజూ కనుపించే చెట్లూ, గుట్టలూ చూస్తూ ఎమ్మా హృదయభారాన్ని కొంతవరకు మరువగలిగింది. తెలియరాని అలసత్వంతో ఆమె కృంగిపోతున్నది. నిస్పృహా, మౌనాన్వాలు ఉట్టిపడుతూ నిద్రముఖంతో ఇంటికి జేరింది.

'జరుగ వలసిందేదో జరుగుతుందిలె' మ్మను కున్నదామె.

ఏమో, ఎవరుచూచారు! ఏక్షణాన ఏం జరుగబోతున్నదో! తెల్లవారేపాటికి లెరూ చావకూడదూ!

## 4

ప్రొద్దున తొమ్మిది గంటలకు బజారులో జనం చేరిన సవ్వడికి ఎమ్మా నిద్ర లేచింది. కిటికీ వద్దకు వెళ్ళి చూచింది. సంతవద్ద చాలమంది జనం ప్రోగై ఒక కొయ్యకు తగిలించిఉన్న అట్టమీది విషయాలను ఎగబడి చదువుతున్నారు. జస్టిన్ కొయ్య ఎక్కి అట్టముక్క లాగివేశాడు. అతన్ని ఆ గ్రామ నౌకరు భుజంపట్టుకు నిలవెయ్యటం ఎమ్మా చూస్తూనే

ఉంది. హోమా మందుల కొట్లోనుంచి బయటకు వచ్చాడు. లెఫ్రాంకా ఆ జనం మధ్య నిలబడి అప్పుడే ఏదో చెప్పటం ముగించినట్లు కనపడుతున్నది.

'అమ్మగారూ! అమ్మగారూ!' అంటూ ఫెలిసిటీ పరుగు పరుగున లోనికివచ్చి "అయ్యయ్యో! పరువంతా బోతున్నద" న్నది. తర్వాత పాపమూ పనిపిల్ల ఎంతో కలవరపాటుతో, బజారు వాకిలికి తగిలించిఉంటే తాను చింపుకు వచ్చిన, ఒక పసుపు పచ్చని కాగితం చూపింది. ఎమ్మా ఆ కాగితం చటుక్కున చూచి ఆమె సామాను వేలం వెయ్యబోతున్నారని గ్రహించింది.

ఇద్దరూ నోట మాటలేకుండ ముఖముఖాలు చూచుకున్నారు. వారిద్దరి మధ్య రహస్యమనేది లేదు.

ఉండిఉండి ఫెలిసిటీ నిట్టూర్చుతూ, 'నేనుగనుక అయితే గిలెమిన్ గారి సహాయం కోరేదాన్ని,' అన్నది.

"నిజమా?" అన్నది ఎమ్మా.

ఆ ప్రశ్నకు అర్థం, "వారినౌకరుకూ నీకూఉన్న సంబంధాన్ని బట్టి, ఆయన వద్దకు వెళ్తే పని జరుగుతుందని నీకు తెలుసా?" అని.

'అవును. వెళ్ళిరండి. అంతకన్న మార్గంలేదు, అన్నది ఫెలిసిటీ. ఎమ్మా మంచిబట్టలు వేసుకొని, సంతవద్ద ఇంకా జనం ఉండటంచూచి, గిలెమిన్ గారింటికి నదిబడ్డు దారిన బయలుదేరి వెళ్ళింది.

ఆయనఇంటికి చేరేప్పటికి ఆమె చాల అలసిపోయింది.

ఆకాశం మలినంగాఉండి సన్నగా మంచు కురుస్తున్నది.

తలుపు తెరిచిన గంటవిని నోటరీగారి నౌకరు థియొడోర్ ఎర్రని వెయిస్ట్‌కోటుతో వాకిట్లోనికి వచ్చాడు. అతడు ఎమ్మాను పరిచిత వ్యక్తిని ఆహ్వానించినట్లు భోజనాల గది వద్దకు వెంటబెట్టుకు వెళ్ళాడు. ఆ గదిలో ఒకదరిన పెద్ద మట్టి పొయ్యిలో నెగడు మండుతున్నది. నల్లని కొయ్యచట్రాలలో మంచి వర్ణచిత్రాలు కనబడుతున్నాయి. వెండి పాత్రలతో సిద్ధంగా భోజనం వడ్డించబడి ఉన్నది. స్ఫటికపు తలుపు గుబ్బలూ బద్దకూర్పు వేసిన నేలా అందమైన కొయ్యసామాన్లూ అన్నీ ఎంతో పరిశుభ్రంగా తీర్చిదిద్దినట్లున్నాయి. కిటికీలకు అలంకారంగా మూలల్లో రంగుటద్దాలు బిగించి ఉన్నాయి.

భోజనాలగదిఅంటే ఇలా ఉండాలనుకున్నది ఎమ్మా.

'నోటరీ' ఆ గదిలోనికొచ్చి ఎడమచేత్తో అంగీ గుప్పిట పట్టుకొని, కుడిచేత్తో గోధుమవన్నె వెల్వెట్ టోపీ పైకెత్తి ఎమ్మాకు అభివందనం తెలిపాడు.

ఆయన ఎమ్మాను కుర్చీచూపి, అతిథి నెదురుగా పెట్టుకొని తాను భోంచేయబోతున్నందుకు క్షమాపణ కోరాడు.

'నేను మిమ్మల్ని...'అంటూ ఎమ్మా ప్రారంభించింది.

'చెప్పండి. వింటున్నాను,' అన్నాడు గలెమిన్.

ఎమ్మా తన ప్రస్తుతస్థితి చెప్పుకుపోతున్నది. ఆమె చెబుతున్న సంగతులన్నీ గలెమిన్‌కు అదివరకే తెలుసు. ఎలా నంటే, లెరూతో అతనికి రహస్యమైన లావాదేవీలున్నాయి.

ఏదైనా తనవద్దకు తాకట్టుకు వచ్చినప్పుడు గలెమిన్ పైకం కొరకు లెరూ వద్దకే వెళుతుంటాడు.

ఈ మూలంగా అతనికి ఎమ్మా బాకీ లెరూ వద్ద కొద్ది కొద్దిగా ప్రారంభమై, లెక్కకుమీరిన సంతకాలతో, తిరుగ వ్రాతలతో ఎలా పెరిగిపోయిందీ; రాబట్టుకోవటానికి వీలైనంత వరకు పెరగనిచ్చి, ఉన్నఊళ్లో తాను నలుగురి నోళ్ళలో నానటమెందుకని, లెరూ తనస్నేహితుడు 'వింకా' ను ఎమ్మా బాకీ వసూలుచేసి పెట్టమని అతనిపేర అగ్రిమెంటు వెయ్యటం; ఇదంతా ఉన్నదున్నట్లుగా గలెమిన్‌కు ఎమ్మాకన్న ఎక్కువే తెలుసు.

లెరూను ఆడిపోసుకుంటూ ఆమె తనకొచ్చిపడిన కష్టం చెప్పసాగింది. మధ్యమధ్య, "ఓహో!" "అలాగా!" అంటూ పట్టీపట్టని శ్రద్ధతో గలెమిన్ ఆలకిస్తూ భోంచేస్తున్నాడు. "కట్లెట్" తిని "టీ" త్రాగి తల కొద్దిగా వాల్చి చూస్తూ కూర్చున్నాడు. కాలరుకు బిగించిఉన్న రవ్వల పిన్నులకు గడ్డం తగులుతున్నది. ఆ రెండు పిన్నులనూ కలుపుతూ ఒక సన్నని బంగారు గొలుసు వ్రేలాడుతున్నది.

అప్పుడాయన ఒక్క చిరునవ్వు నవ్వాడు— తేనెలొలికే దుర్బుద్ధి సూచకమగు నవ్వు. ఎమ్మా పాదాలు తడిగా ఉండటం చూచి ఆయన, 'మంట దగ్గరకు జరగండి. కాళ్ళు గట్టు మీద పెట్టండి,' అన్నాడు.

"ఎందుకులెండి. మురికి అవుతుందేమో" నన్నది ఎమ్మా.

'సౌందర్యాన్ని తాకి ఏదీ మలినపడదు' అన్నాడు గలెమిన్, నదురు బెదురు లేకుండ.

తర్వాత ఆమె అతన్ని సానుభూతి కొరకు అభ్యర్థిస్తూ, తన ఇంటిగొడవలూ ఇబ్బందులూ అవసరాలను గురించి ఉద్రేక పడుతూ చెప్పసాగింది. 'అవును లెండి. మీ అభిరుచులు వేరు' అంటూ గలెమిన్, తింటూనే సాంతంగా ఆమె వైపుకు తిరి గాడు. ఇద్దరి మోకాళ్ళు రుద్దుకున్నాయి.

తనకొక వెయ్యి క్రౌనులు కావాలని ఎమ్మా అడ గ్గానే, అతడు బెల్లంకొట్టినరాయిలాగ ఊరుకున్నాడు. తర్వాత ఆమె ఆస్తిసంగతుల్లో తనకేమీ ప్రమేయం లేనందుకు ఎంతో విచారాన్ని వెలిబుచ్చి, 'డబ్బును లాభసాటి అయిన ఏవ్యాపా రంలో నయినా మీరు పెట్టుబడి పెట్టిఉండాల్సింద' ని సూచించాడు.

"వంటచెఱకు వ్యాపారంగానీ, ఇళ్ళస్థలాలు కొని అమ్మటంగాని చాల లాభంతో కూడిన పనులు. ఏవిధంగానూ నష్టం రావటానికి వీల్లేనివి. మీకవేం పట్టలేదు" అని, "మీ రొకర్నాడయినా ఈవిధంగా నావద్దకు రాలేదు. ఎందుచేతనో మరి," అన్నాడు గలెమిన్.

"నాకు నిజంగా తెలీదు" అన్నదామె.

'తెలియక పోవటమేమిటి? నన్నుచూచి భయపడ్డారా! అయితే పొరపాటే, మీతో తగినంత పరిచయం లేకపోవటం. కాని పరిచయం ఉన్నా లేకపోయినా మిమ్మల్ని గురించి నా

మనసులో ఎంతో శ్రద్ధఉండేది. నామాట విశ్వసిస్తారను కుంటాను," అన్నాడు గలెమిన్.

అప్పుడతడు ఎమ్మాచేయి అందుకొని ఎంతో తృష్ణగా ముద్దిడి తనమోకాలిమీద పెట్టుకున్నాడు. తర్వాత ఆమె వేళ్ళు సున్నితంగా కదుపుతూ చెవివద్దజేరి తియ్యతియ్యని మాటలు మెల్లగ ఊదసాగాడు.

ఒడిదుడుకులులేని అతనికంఠం ప్రవాహంవలె దొర్లి పోతున్నది. అతని చూపులో వాంఛ ప్రజ్వరిల్లటం ఎమ్మా చూచింది. గలెమిన్ ఆమెభుజం నిమిరి మెల్లగా తట్టాడు. •తని ఊపిరి బుసలుపెడుతూ ఆమె చంపలకు తగులుతున్నది. ఎమ్మా భరించలేక పోయింది.

చివాలున లేచి నిలబడి 'ఏమంటారు?' అన్నది.

ముఖాన నెత్తురుచుక్క లేకుండపోయి, 'ఏమిటి?' అన్నాడు గలెమిన్.

'డబ్బు సంగతి' అన్నది ఎమ్మా.

"డబ్బుగదూ. ఎలా?..." అంటూ అతడు ఏదో అన బోయి, ఒడలు పట్టక క్రుంగదీస్తున్న కామభారాన్ని ఆమె మీద దింపుకోవటానికి వేస్తున్న అడుగులను ఆపుకోలేక 'సరే. ఇస్తాను,' అన్నాడు.

బట్టలు మాస్తున్న సంగతికూడ చూడక అతడామె ముందు మోకరిల్లి, "కనికరించి ఒక్కక్షణమాగు. నిన్ను నే ప్రేమిస్తున్నాను," అంటూలేచి ఆమెనడుం కౌగలించు కున్నాడు.

ఎమ్మా ముఖం కోపంతో ఎరుపెక్కింది. పురుగుకన్నా హీనంగ అతన్ని విదిలించికొట్టి, ఆమె ఏడుస్తూ "మీరు నా ఇబ్బందినిబట్టి నన్ను నీచంగ అవమానిస్తున్నారు. నన్ను కనికరించమనివచ్చాను. కొనటానికి కాదు," అని వెళ్ళిపోయింది.

నోటరీస్తబుద్ధై ఖరీదయిన తన చెప్పులవంకచూస్తూ కూర్చుండిపోయాడు. అవి ఒక ప్రణయ కలాపంలో అతనికి కానుకగా ముట్టినవి. వాటివంక చూడటంతో కలిగిన మధుర స్మృతులతో ప్రస్తుత అవమానంనుంచి అతడుకొంత ఉపశాంతి పొందగలిగాడు. 'ఇంకానయం! ఎక్కువదూరంపోలేదు'అనుకొని ఆలోచిస్తూ కూర్చున్నాడు.

ఎమ్మా ఆ ఇంట్లోనుంచి బయటకువచ్చి తేలిపోతున్న కాళ్ళతో చరచర వెళ్ళిపోతూ, 'కుక్క! నీచుడు! ఎంతసాహసం! దుర్మార్గుడు!' అనుకున్నది.

వెళ్ళినపని కాకపోవటంతో, తనపై జరిగిన అత్యాచారం ఆమెకు మరింత క్రోధాన్ని కలిగింపసాగింది. విధి తనఅంతు కనుక్కోవటానికిపూనుకున్నదా అనిపిస్తున్నది.

అందుకు తనలోతాను గర్వపడింది. ప్రపంచంలో తాను ఎంత అతీతమైనవ్యక్తో ఒక్కసారి ఊహించుకున్నది. ఆమెలో తెగింపు, సాహసం పుట్టుకొచ్చినాయి.

మగవాళ్ళనందరినీకొట్టి, ముఖానఊసి, కాలిక్రిందపెట్టి నలపాలనిపించింది. నీళ్ళునిండిన కళ్ళతో దృష్టి ఆనినంతవరకుచూస్తూ, సూటిగ వెళుతున్నది. పేలిపోయిన ముఖం,

పట్టరాని క్రోధం- నిలువెల్లా వణికిపోతున్నది. ఊపిరిసలపని జుగుప్సాభావాన్ని దిగమింగుకుంటున్నది. ఇంటికి చేరుకున్నది. ఇంటివంక చూడగానే మనిషి కొయ్యబారిపోయింది. లోనికి వెళ్ళటానికి కాళ్ళు ఎదురుతిరుగుతున్నాయి. కాని వెళ్ళక తప్పదు. ఇంకెక్కడకు పోతుంది!

ఫెలిసిటీ వాకిట్లో నిలబడి ఆమెకోరకు ఎదురుజూస్తున్నది.

'ఏమయింది?' అన్నది ఫెలిసిటీ.

'ప్చ' అని చప్పరించింది ఎమ్మా.

ఊళ్ళో ఎవరెవరిని అడిగితే ఉపయోగ ముంటుందని ఒకపావుగంటసేపు ఇద్దరూ ఆలోచించుకున్నారు. 'వారిన డిగితే?' అని. ఫెలిసిటీ ఎవరిపేరయినా చెప్పగానే "ఇస్తారంటావా! లాభంలేదు. ఇవ్వరు" అని ఎమ్మాఅంటున్నది.

'అయ్యగారు వచ్చే వేళయింది,' అన్నది ఫెలిసిటీ.

"అవును. తెలుసు... నన్ను కాస్త ఒంటరిగా ఉండనివ్వు," అన్నది ఎమ్మా.

పరిపరి విధాలుగా ఆలోచించింది ఎమ్మా. ఇంకేదారి కనుపించటం లేదు. చార్లెస్ వస్తాడు గామాను! ఏడ్చి గోల చేస్తాడు. కాని. సరాలజబ్బు ఉన్నదిగా తనచేతిలో. క్షమించకేంచేస్తాడు! అయినా చార్లెస్ మంచితనం, ఆవిధంగా తన మీద అతని ఆధిక్యత ఆమె సహించలేక పోతున్నది. మళ్ళీ లెరూ వద్దకు వెళ్తే? ఏం ప్రయోజనం! తండ్రికి డబ్బుకొరకు వ్రాస్తే? సమయం మించిపోయింది. గలెమిన్‌కు ఎందుకు లొంగిపోలేదని ఆమె నిక్కిలి పశ్చాత్తాప పడసాగింది.

అంతలో గుర్రపు గిట్టల చప్పుడు వినిపించింది. చార్లెస్ రానే వచ్చాడు! గేటు తెరచిలోనికి వస్తున్నాడు. ముఖాన నెత్తురు చుక్క లేదు. ఎమ్మా గబగబ హాలులోనికి వెళ్ళి ఇంట్లోనుంచి బయటపడింది.

కటిక చీకటిలో కన్నులు చెదిరే వెలుగువలె రోడాల్ఫ్ ఆమె మనస్సులో మెరిశాడు, అతడు చాలమంచివాడు. సానుభూతి, హృదయమూ గలమనిషి. ఒకవేళ అతడు సహాయం చేయటానికి వెనుకాడినా, పూర్వప్రణయాన్ని స్మృతికి తెచ్చే ఒక్క మధుర వీక్షణంతో అతని మనస్సును మెత్తబరచవచ్చు. ఇంకేం, అతని ఇంటికి బయలుదేరింది. కాని ఇంతకుముందు తాను “నీచం”గా “అవమానకరం” గా భావించిన కృత్యానికే తానిప్పుడు పాల్పడటానికి వెళుతున్నానని ఆమె అనుకోలేదు. తానొక వేశ్యగా మారిపోయినసంగతి ఒక్క క్షణానయినా ఆమె మనస్సుకు తగలలేదు.

“ఏమని అడిగేది? ఎలా మొదలుపెట్టేది,” అనుకుంటూ వెళుతున్నది. వెనుకటిప్రేమ గాథ అంతా జ్ఞప్తికివచ్చి, ప్రస్తుత క్లేశంతో బరువెక్కి ఉన్న ఆమె హృదయం విచ్చుకోసాగింది.

రోడాల్ఫ్ ఇంటికిచేరింది. తలుపు మీదచెయ్యి వేస్తూండగా ఆమె అశక్త అయిపోయింది. రోడాల్ఫ్ ఇంట్లోలేకుండ ఉంటే బాగుండుననుకున్నది. ఎందుచేతనంటే తనకు మిగిలిన ఈ ఒకేఒక ఆశకూడ ప్రత్యక్షంగా భగ్నంకావటం దుర్భరం.

కాని అంతకన్న వేరు దారిలేకపోవటంతో తలుపుకొట్టుకొని లోనికి వెళ్ళింది.

ఉన్నాడు రొడాల్ఫ్. నెగడు గట్టుమీద కాళ్ళుపారేసి పైపుకాలుస్తూ కూర్చొని ఉన్నాడు.

"ఓహో! నీవా!" అన్నాడతడు ఎమ్మాను చూడగానే.

"అవును రొడాల్ఫ్. నేనే. నీ సలహాకోరకువచ్చాను," అన్నది ఎమ్మా.

"నీవు ఏమీ మారనేలేదు! ఆ చక్కదనమూ, నీవూ అలాగే ఉన్నావు," అన్నాడు రొడాల్ఫ్.

'ఆఁ ఎంచక్కదనంలే. పనికిమాలిన చక్కదనం. అద యినా నీవు చులకనచేసినదేగా!' అన్నదామె, వ్యథగా.

అప్పుడు అతను ఆవిధంగా తాను ఉత్తరం వ్రాయ టానికి అందకుండ పొందకుండ ఎన్నో సాకులు చెప్పాడు. నిక్కుష్టంగా ఏదైనా ఒకకథ అల్లి నచ్చజెప్పటానికివ్యవధి ఏదీ!

అతనిమాటలు వింటూ, అతన్ని చూస్తూ నిలబడే సరికి ఆమెను అతనిమీంద వెనుకటి అభిమానం రేకెత్తి, అతని మాటలు నమ్మినట్లుగా నటించి ఊరుకున్నది—ఒకవేళ నమ్మింది కూడానేమో. ఇంతకూ రొడాల్ఫ్‌చెప్పినసాకు ఏమంటే, పరు వుకు భయపడి, చార్లెస్ ఏమైపోతాడోననే ఆదుర్దాకొలదీ, అతడు ఆవిధంగా వెనుకంజవేశాడట.

"సరే. పోనిండి. నేను అప్పట్నుంచి చాల కష్టాలు పడ్డాను," అన్నది ఎమ్మా.

"మానవ జీవితంగమా," అన్నాడు రొడాల్ఫ్, వేదాంతం ధ్వనిస్తూ.

"మీరు సుఖంగా ఉంటున్నారా, మనం విడిపోయి నప్పటినుంచి?" అన్నది ఎమ్మా.

'ప్చ్. పెద్ద సుఖమూ లేదు. దుఃఖమూ లేదు.'

"మనం విడిపోకుండా ఉంటే బాగుండేదేమో" అన్నదామె.

'అవును... అంతేనేమో.'

"నీ ఉద్దేశ్యంకూడ అంతేనా?" అంటూ దగ్గరకు జరిగింది.

"రొడాల్ఫ్! నిన్నెంతగా ప్రేమించానో నీవు తెలుసుకోలేక పోయావు."

అతని చెయ్యి పట్టుకున్నది ఎమ్మా. వ్యవసాయ ప్రదర్శనలో తొలిసారి కలుసుకున్నప్పటివలె ఇద్దరూ వేళ్ళుకలిపి పట్టుకొన్నారు.

అభిమానం అతన్ని మెతకపడవద్దని గట్టిగా వెనక్కులాగుతూ ఉన్నది. కాని ఆమె అతని గుండెల్లో తలదాచుకుంటూ ప్రీతిగా మాట్లాడసాగింది. "నీవు లేకుండా నేను ఎలా ఉండలననుకున్నావ్? సౌఖ్యాన్ని అలా కాలదన్నుకో వచ్చునా! నాకు వెర్రెత్తిపోయింది. చచ్చిపోవాలనుకున్నాను. అదంతా చెప్తానులే. నీవుమాత్రం... నన్ను తృణీకరించావు."

"ఇంక నీకు చాలమంది ఉన్నారు," అని తలను అతని హృదయంపై గోముగారాస్తూ, "అవునా, ఒప్పుకో. వాళ్ళ

తప్పేమున్నదిలే. నిన్నుచూచి మోహించి ఉంటారు, నాలాగే. పురుషుడంటే నిజంగా నీవే. ఆడదాన్ని వశంచేసు కొనేదంతా నీ దగ్గరఉన్నది. మళ్ళీమొదలు పెడదాం మన ప్రణయం. మళ్ళీప్రియులవుదాం...అవును నేను నవ్వు తాను. నాకు చాల ఆనందంగా ఉన్నది...కాని, మాట్లా డేవేం!..." అంటున్నది ఎమ్మా.

ముత్యాలలాగ రెండు కన్నీటిచుక్కలు ఆమె కళ్ళలో మెరుస్తూ చూడటానికి అందంగా ఉన్నదామెముఖం.

రొడాల్ఫ ఆమెను తన మోకాలిమీదకు లాక్కొని, చేయితిప్పి ఆమె మెత్తనిజుట్టుపై ముద్దుగా ఒకదెబ్బవేశాడు. ఆ సంధ్యాకాంతి కిరణమొకటి స్వర్ణశరమును పోలి ఆమె జుట్టును తాకుతూ మెరుస్తున్నది. తలవంచుకున్నదామె. అతడు ఆమె కన్నులను ఎంతో మృదువుగ, పెదవులు ఆనీ ఆనకుండ ముద్దుపెట్టుకున్నాడు.

'ఏడుస్తున్నావా! ఎందుకు?' అన్నాడు రొడాల్ఫ. ఆమె వెక్కి-వెక్కి ఏడ్వసాగింది. ఆమె వాంఛగట్లు తెగిందను కున్నాడు రొడాల్ఫ. ఎమ్మా ఏమీ మాట్లాడక పోయేప్పటికి ఆమె మౌనాన్ని లజ్జయొక్క చరమదశగా భావించి, "నన్ను క్షమించు! నా ధ్యాసఅంతా నీమీదనే ఉంటుంది. నేను జ్ఞానంలేనివాడిని. జంతువును. ఎప్పటికీ నీవేకావాలినాకు. నీవేకావాలి. ఏమిటి? సంగతేమిటి చెప్పు," అన్నాడతను, ఆమె ప్రక్కన మోకరిల్లుతూ. 'చెప్పవుంటావా...నాకొంప

మునిగింది. రొడాల్ఫ్! ఒక్క మూడు వేల ఫ్రాంకులు బదులివ్వు,” అన్నది ఎమ్మా.

“అలాగే...కాని...మరి...’ అంటూ అతను మెల్లగా లేచి నిలబడ్డాడు, ముఖం క్రమంగా కఠినమవుతూ.

‘నీకు తెలుసుగా మా ఆయన డబ్బంతా ఒక నోటరీకి అప్పగించాడు. అతను కనుపించకుండా పోయాడు. బదుళ్ళు చేయవలసివచ్చింది. రోగులు ఇవ్వవలసింది ఇవ్వలేదు. అదీ గాక, ఆయన తండ్రి ఆస్తి విషయాలు ఇంకా తేలలేదు. తర్వాత వస్తుంది మాకు డబ్బు. కాని ఇప్పుడు మూడు వేలుగనుక సర్దకపోయేట్లయితే, కట్టుబట్టలతో మొత్తం పోయేట్లున్నది. ఇప్పుడు, ఈ నిముషంలో, కావాలి. స్నేహాన్ని బట్టివచ్చాను నిన్ను అడుగుదామని,’ అన్నది ఆమె.

రొడాల్ఫ్ తెల్లపోతూ, ‘సరె. సరె. ఇదా ఈమెగారి వేషం!” అనుకున్నాడు.

ఒకటి రెండు నిముషాలు ఆగి, చాల శాంతంగా “లేవండీ, నాదగ్గర,’ అన్నాడు.

అతనివంక చూస్తూ అలాగే కొద్దిసేపు నిలబడి, “నీ దగ్గరలేవా!” అన్నది ఎమ్మా.

ఆ మాటే మళ్ళీ మళ్ళీ అన్నది.

రొడాల్ఫ్‌వద్ద డబ్బులేనిమాట నిజం. ప్రేమ వ్యవహారాల్లో డబ్బుప్రశ్న రాకూడదు. వస్తే ఆప్రేమకు చెదలు పట్టినట్లు అనుకోవచ్చు. కాని తన దగ్గర ఉంటే రొడాల్ఫ్ తప్పక ఇచ్చి ఉండేవాడు.

ఎమ్మా అతనిని మాటలనటం సాగించింది.

"నీదగ్గర లేవు! ఇలా అంటావని తెలిస్తే నా బ్రతుకు ఇలా అయ్యేదికాదు. నీకు ఏనాడూ నామీద ప్రేమలేదు. దారిన పోయే మనిషి నయం నీకన్న."

ఇప్పుడామె తనను తనే వంచించుకుంటున్నది. తనకాళ్ళ క్రింద మట్టితానే త్రవ్వుకుంటున్నది.

మధ్యలో రొడాల్ఫ అడ్డువచ్చి తనకే ఇబ్బందిగా ఉన్నదని చెప్పాడు.

'త్చొ. త్చొ. పాపం! నాకు చాల కష్టంగా ఉన్న దన్నది ఎమ్మా. తర్వాత అతను వేటాడే తుపాకీ వంక — దాని మడమకు వెండికట్లు ఉన్నాయి — చరచరచూస్తూ, "అంతడబ్బులేని మనుష్యులు తుపాకీ మడమకు వెండికట్లు వేయించుకుంటారా! అంత విలువగలగోడ గడియారాలు, తాబేటి చిప్పలో ఇమిడ్చినవి కొనగలరా! వెండిపూత వేసిన ఈలలు ఉన్నాయి. నీకు, అదిగో. నీకు లేనిదేమున్నది? నీపడక గదిలో పానీయాలు పెట్టుకోవటానికికూడ ప్రత్యేకంగా స్టాండు ఉన్నది. నీకు కావలసినంత ఉన్నది. దర్జాగా బ్రతుకుతున్నావు నీవు. చక్కని ఇల్లు, పొలాలు, ఓళ్ళు అన్నీ ఉన్నాయి. వేటలకు వెళ్తావు. ప్యారిస్ వెళ్ళి రాగలవు. అవన్నీకాదు. ఆఖరుకు ఇటువంటి వస్తువులకుకూడ — అతని ముంజేతిగుండీలు లాగి చూపిస్తూ — డబ్బుసిద్ధంగానే ఉంటుంది నీకు. నాకక్కరలేదు. నీవే ఉంచుకో," అని ఆగుండీలు గదిలో విసిరివేసింది.

"నీవే అడిగితే నేను సర్వం ఇచ్చి ఉండేదాన్ని. ఉన్నదంతా అమ్మి ఇచ్చేదాన్ని. బానిసగా పనిచేసి నా కష్టాన్ని నీకు ఇస్తాను. నీచేత ఒక్క మెప్పుమాట కొరకు, ఒక్క చూపు కొరకు, ఒక్క చిరునవ్వు కొరకు బజార్ల వెంట బిచ్చమెత్తి తెచ్చి ఇస్తాను. నీవు, బాధించినది చాలనట్లు దిగులు లేకుండా కుర్చీలో చూస్తూ కూర్చున్నావు. నిన్ను గురించి కాకపోతే నా జీవితం ఇలా అయ్యేది కాదు. ఎందుకు చేయవలసివచ్చింది నన్నిలా! ఆడుకున్నావా నా బ్రతుకుతో! ఇంకా ప్రేమిస్తున్నాననే అంటున్నావు నీవు. ఇప్పుడు, ఇంతకుముందు...ఎందుకు! వెళ్ళిపొమ్మన కూడదా నన్ను? అదే హాయి, ఇంతకన్న. నీ ముద్దుల వేడి నా చేతులమీద ఇంకా పోనేలేదు. ఇంతకు ముందే, ఈ తివాచీ మీద మోకరిల్లి ఎన్నటికీ నేనే కావాలని మాటఅన్నావు. నమ్మించావు. రెండు సంవత్సరాలు నాచేత చక్కని, తియ్యని కలలు కనిపించావు. ఆహా! జ్ఞాపకమున్నదా! మన మిద్దరం ఎటయినా వెళ్ళిపోవాలనుకోవటం! జ్ఞాపకమున్నదా! నీవు వ్రాసిన ఉత్తరం—నా హృదయాన్ని చీల్చి చెండాడిన ఆ ఉత్తరం? ఇప్పుడు, నేను తిరిగివచ్చి—ధనమూ, సౌఖ్యమూ, స్వేచ్ఛ అనుభవిస్తున్న నీ వద్దకువచ్చి-ఒక్క కోర్కె నెరవేర్చమన్నాను. ఎవరైనా నెరవేర్చే కోర్కె ఒక్కటి కోరాను. నీ పాదాలమీద పడ్డాను. నీ కొరకు నిండు హృదయాన్ని మోసుకువచ్చాను. నీవు లేదన్నావు, డబ్బ అయిపోతుందని, ఎంత? మూడు వేల ఫ్రాంకులు!"

చికాకును అణచుకుంటూ రొడాల్ఫ్ అదేవిధంగా చాల నెమ్మదిగా, "నాదగ్గర లేవని చెబుతున్నాను," అన్నాడు.

ఆమె వచ్చేసింది గదిలోనుంచి. గోడలు బీటలువారుతున్నట్లు, కప్పుకూలిమీదపడి తనను చితికివేయబోతున్నట్లు అనిపించింది ఆమెకు. తూలుతూ, తప్పటడుగులు వేస్తూ నడుస్తున్నది. నడచినడచి గేటువద్దకు వచ్చింది. గేటుతలుపు ఆ ఉన్మాదావస్థలో లాగుతూ గోళ్ళురేగ గొట్టుకున్నది. ఇంకో వంద అడుగులు వేసి ఊపిరి అందక పడిపోయేస్థితిలో ఆగింది. నిశ్శబ్దంగా, హృదయంలేనిదిగా, అన్ని హంగులతో నిలబడి ఉన్న—ఆభవనంవంక తిరిగి చూచింది.

ఒక విధమయిన మగతగా నిలబడిఉన్నదామె. అంతా అయిపోయింది. రక్తనాళాల అదురుతప్ప తననుగురించిగాని, లోకాన్ని గురించిగాని ఇంకేమీ తెలియటంలేదు ఆమెకు. నీటిపై నడుస్తున్నట్లున్నది ఆమెకు. అంతంలేని అలలలాగ కనుపిస్తున్నాయి నాగటి చాళ్ళు. పువ్వు వత్తులలోనుంచి ఒక్కసారి పువ్వులు ఎవ్వో బయటకు చిమ్మినట్లు, ఆమె మెదడులో అణిగిఉన్న సంగతులు, స్మృతులూ ఒక్కసారి వెలిగినాయి. తన తండ్రి, లెదర్ దుకాణం, ఇందుకు సంపూర్ణ విభిన్నమయిన ఇతర సంఘటనలు కనుపించసాగినాయి. మతి తిరిగి పోతున్నట్లనిపించి భయపడింది. కాని ఎలాగో మనస్సు బిగపట్టుకున్నది. తన మనస్సును ఇంతగా క్షోభపెడుతున్న డబ్బును గురించి ఆమె ఇవ్వాళ ఆలోచిస్తున్నదికాని ఇంతవరకు ఎప్పుడూ ఆమెకాసమస్య మనస్సుకు తగలనేలేదు. ఆమెకున్న సమస్య ఒక్కటే—ప్రేమ.

ఇప్పుడుకూడా ప్రణయం అనేమాట మనస్సుకు రాగానే గాయపడి మరణావస్థలోనున్న వ్యక్తి దేహంనుండి అతని

ప్రాణం రక్తరూపంలో గాయాలలోనుంచి ఉబికి వెళ్ళిపోతున్నట్లు, ఆ నుఆత్మ ఆమె దేహాన్ని మించి ఎగసిపోతున్నట్లనిపించింది.

చీకటి పడుతున్నది. పక్షులు గూళ్ళకు చేరుతున్నాయి. ఒక్కసారిగా ఆమెకు ఆకాశంనిండా అగ్నిగోళాలు కనుపించి, అవి గిరగిర తిరుగుతూ చెట్లకొమ్మలలోనుంచి నేలమీద మంచుపై పడుతున్నట్లు, ప్రతి నిప్పుముద్ద మధ్య రోడాల్ఫ ఆకారం ఉన్నట్లు కనుపించసాగింది. తర్వాత అదంతాపోయి దూరంగా ఇళ్ళల్లో దీపాలు కనుపించ సాగాయి.

మళ్ళీ ఆమెహృదయం భీతితో నిండిపోయింది. కళ్ళ ముందు భీకరమైన అగాధం కనుపించినట్లయి పిచ్చిగా రొప్ప సాగింది. వెంటనే ధైర్యంతెచ్చుకొని నిండైన హృదయంతో చకచకనడుస్తూ ఊళ్ళోకివచ్చి 'ఔషధవిక్రేత' హూమా ఇంటి ముందు ఆగింది.

ఎవరూలేరక్కడ. లోనికి బయలుదేరింది. గేటు తెరిస్తే గంటమ్రోగుతుందని, గేటులోనుంచిదూరి ప్రక్క ప్రక్కగా వంటగది తలుపుదగ్గరకు వచ్చింది. లోన వత్తి వెలుగుతున్నది. జస్టిన్ ఏదోకూర తీసుకువెళ్తూ 'కొంచెం ఆగండి. వారు భోంచేస్తున్నారు,' అన్నాడు. తర్వాత ఇవతలకు వచ్చాడు. ఆమె కిటికీ తట్టింది. బయటకు వచ్చాడు జస్టిన్.

"తాళంచెవి! మేడగది తాళంచెవి! ఆగది..."

'ఏమిటీ!' అన్నాడు జస్టిన్. మృత్యుచిహ్నాలు ఉట్టిపడుతూ ఆచీకట్లో ఎంతో తెల్లగా కనపడుతున్న ఆమెముఖంచూసి

అతనికి దడపుట్టుకొచ్చింది. గంభీరత, సౌందర్యం కొట్టువచ్చి నట్లున్నాయిఆముఖాన. ఆమెకు కావలసినది ఏమిటో తెలియక పోయినా, ఏదో చెడు జరుగబోతున్నదని అతనికి భయం వేసింది.

కాని ఆమె మెల్లగా కన్నుని,జాలి కలిగించే గొంతుతో "కావాలి. ఇవ్వు," అంటూ మళ్ళీఅడిగింది. భోజనాల గదిలో హోమా కుటుంబం భోంచేస్తున్న చప్పుడు వినబడుతూనే ఉన్నది.

రాత్రిపూట ఎలుకలు నిద్రపట్టకుండా గోలచేస్తూ ఉన్నవి. వాటిని చంపటానికి ఏదోమందు కావాలన్నది ఎమ్మా.

'ఆయనతో చెప్పాలి," అన్నాడు జస్టిన్.

'వద్దు. ఆగుఅక్కడ,' అని ఆమె అందులో ఏమీ లేనట్లు 'కంగారు పడబోకు. ఆయనతో ఇప్పుడే చెబుతానులే. ఇటురా. దీపం చూపించు,' అన్నది.

నడవలోనికివచ్చి రసాయనశాల తలుపుదగ్గర. మేకుకు తగిలించిఉన్న తాళంచెవి తీసింది.

'జస్టిన్!' హోమా, కేకవేశాడు విసుగుపుట్టి.

'పైకిరా' అన్నదామె మెల్లగా.

జస్టిన్ ఆమె వెనుకనే వెళ్ళాడు.

మందులగది తాళం తీసింది. సరాసరి వెళ్ళి మూడవ అరలో ఉండే నీలిరంగుజాడీ అందుకున్నది. ఆమె జ్ఞాపకశక్తిలో లోపం ఏమీలేదు. మూత లాగివేసింది. జాడీలోనికి చెయ్యి

పోనిచ్చి గుప్పెడుచూర్ణం తీసుకొని నోట్లోపోసుకొని అక్కడే తినసాగింది.

ఆమెమీదకుదూకుతూ, 'ఆపు!" అన్నాడు అకుర్రాడు.

'గోలచేయబోకు. వాళ్ళంతా వస్తారు.'

అతనికి మతిపోయినట్లయి ఎవరినైనా కేకవెయ్యాలనుకున్నాడు.

'నీవేం చెప్పొద్దు. నీయజమానిమీద పడుతుంది నేరం.'

తర్వాత ఆమె శాంతించిన హృదయంతో, తాను చెయ్యవలసిఉన్న కర్తవ్యాన్ని చేసినట్లు చక్కగా వచ్చేసింది అక్కడనుంచి.

5

జప్తుసంగతి విని చార్లెస్ ఉక్కిరిబిక్కిరై ఇంటికివచ్చేసరికి, ఎమ్మా అప్పటికే బయటకు వెళ్ళిపోయింది. అరిచాడు, ఏడ్చాడు, పడిపోయాడు. కాని ఆమె రానేలేదు! ఎక్కడకు వెళ్ళుతుంది? హోమా, టువాషీ, లెర్వాంకా, లెరూ వద్దకూ ఊరంతా చూచిరమ్మని ఫెలిసిటీని పంపాడు. కాస్త ఆ దుఃఖపు తెర తగ్గగానే, పరువునష్టం, ధననష్టం, కూతురు భవిష్యత్తు అతనికి తలుపుకు వస్తున్నాయి. ఏమిటిది? ఎందుకని? ఒక్కమాటయినా చెప్పలేదే? సాయంకాలం ఆరు గంటలవరకూ చూచాడు ఎమ్మాకొరకు. అప్పుడు, ఇక ఆగ

లేక, తప్పక రోన్ వెళ్ళిఉంటాడని రోడ్డునే మైలుదూరంవెళ్ళి ఎవరూ కనుపించక, కొంచెంసేపుచూసి తిరిగివచ్చాడు.

ఇంటికి వచ్చింది ఎమ్మా.

“ఏం జరిగింది?...ఎందుకని?... చెప్పునాకు అంతా”

ఆమె వ్రాతబల్లదగ్గర కూర్చొని ఉత్తరం వ్రాసి నిదానంగా అంటించి తారీఖూ, టైమూ వేసింది.

‘ఈ ఉత్తరం రేపు చదువు. అప్పటివరకూ దయయుంచి, నన్ను ఏమీ అడగవద్దు...వద్దు. ఒక్క ప్రశ్నకూడ వద్దు,” అన్నది ఎమ్మా.

‘అదిసరే...’

‘అబ్బా! నన్ను వదలిపెట్టు,’ అని ఆమె తన ప్రక్కమీద విశ్రాంతిగా పండుకున్నది. నోరు చేదుగా ఉన్నట్లుండి లేచింది. చార్లెస్‌నుచూసి, మళ్ళీ కళ్ళుమూసుకున్నది.

జాగ్రత్తగా పరిశీలించి చూస్తున్నది, ఏదైనా బాధ కలుగుతుందోనని. కాని లేదు! ఇంతవరకూ ఏ బాధ లేదు. గడియారం ‘టక్కు-టక్కు’, నెగడులో చిటపటలూ, వినబడుతునే ఉన్నాయి. చార్లెస్ ఆమె శయ్యప్రక్కనే నిలబడి ఉన్నాడు. అతని ఊపిరికూడ ఆమెకు వినబడుతున్నది.

“అబ్బే. చచ్చిపోతున్నట్లే లేదు. నిద్రపోతాను. అంతా అందులోనే అయిపోతుంది,” అనుకున్నదామె.

ఒక గుక్కెడు నీళ్ళుమింగి గోడవైపుకు తిరిగి పండుకున్నది.

కాని నాలుకమీద ఆ సిరావాసన పోవటంలేదు.

'దాహం!...అబ్బో! షందాహం!' రొప్పింది ఎమ్మా.

"ఎందుచేత?" అన్నాడు చార్లెస్, గ్లాసుతో నీళ్ళు తెచ్చి ఇస్తూ.

'ఏమీలేదు... కిటికీ తెరువు... ఊపిరాడటం లేదు," అన్నది. తర్వాత దిండుక్రిందనుంచి జేబుగుడ్డ తీసేపడమైనా లేకుండ భళ్ళున వాంతి అయింది.

"తీసుకువెళ్ళు. ఎక్కడున్నా పారెయ్యి," అన్నది తొందరపెడుతూ.

సంగతేమిటని చార్లెస్ అడుగసాగాడు. ఆమె మాట్లాడలేదు. కదిలితే ఏమవుతుందోనని ఏమాత్రం కదలకుండా పండుకున్నది.

పాదాల వద్దనుంచి గుండెలవరకూ శరీరం చల్లగా అయివస్తున్నట్లనిపించింది ఆమెకు.

'సాగింది' అన్నదామె, తనలో అనుకున్నట్లు.

"ఏమిటి నీవనేది?" అన్నాడు చార్లెస్.

తల తోచనట్లు అటుఇటు త్రిప్పుతున్నది దిండుమీద. నాలుకమీద ఏదో బరువు ఉన్నట్లు దవడలాడిస్తున్నది. ఎనిమిది గంటలకు మళ్ళీ వాంతులు ప్రారంభమయినాయి.

చార్లెస్ తొట్టి పరీక్షగా చూచి అడుగున తెల్లని జిగురు లాంటి పదార్థం అంటుకొని ఉండటం గమనించి, 'ఇలా ఉన్నదేమిటి! చాల ఆశ్చర్యం!' అన్నాడు.

'ఏమీ లేదక్కడ. నీది పొరపాటు,' అన్నదామె గట్టిగా.

తర్వాత తాకీతాకనట్లుగ చార్లెస్ ఆమె పొట్టమీదకు చేయి పోనిచ్చి చూచాడు. కెవ్వుమన్నది ఎమ్మా. నిర్ఘాంత పోయి వెనక్కు దూకాడతను.

తర్వాత మెల్లగా ప్రారంభించి మూల్గసాగింది. భుజాలు గజగజ వణుకుతున్నాయి. మనిషి పాలిపోతున్నది. గుప్పిటలో ప్రక్కబట్ట గట్టిగ పట్టుకున్నది. నాడి క్రమందప్పింది. తర్వాత తర్వాత అందటం లేదు.

ముఖం కమిలి, దానిమీద చెమట బిందువులు కనపడు తున్నాయి. వణుకుగా పళ్ళు ఆడిస్తున్నది. పాపలు పెద్దవై పిచ్చిచూపు పడింది. మాట మాట్లాడాలంటే తల వణుకు తున్నది. ఒకటి రెండుసార్లు చిరునవ్వుకూడ నవ్వింది. క్రమంగా గురక ఎక్కువయింది. ఒకసారి అరవబోయి ఆపుకున్నది. తగ్గుతున్నట్లు, లేవబోతున్నట్లు నటించింది. కాని ఇంతలో మళ్ళీ తెరలు వచ్చినాయి.

'భగవంతుడా! చూడలేను,' అంటూ చార్లెస్ ఆమె ప్రక్కన మోకాళ్ళమీద కూలబడ్డాడు.

"చెప్పు. ఏం తిన్నావ్. నీకు పుణ్యముంటుంది. మాట్లాడు." అని అంటూ చార్లెస్ ఆమెవంక చూచినప్పుడు అతని కళ్ళల్లో తాను ఎన్నడూ చూడని మార్దవం కనుపించిం దామెకు.

అప్పుడు మాట పడిపోతూ "సరే. వెళ్ళు. చూడు అదిగో."అన్నది.

వ్రాతబల్లవద్దకు ఒక్క దూకుకి వెళ్ళి చార్లెస్ ఉత్తరం చింపి చూచాడు.

“నామరణమునకు ఎవరునూ...” ఆగాడు. కళ్ళు తుడుచుకొని తర్వాత చదివి, ‘ఆ! రక్షించండి! ఓయి భగవంతుడా, రక్షించు,’ అని కేకలు వేయసాగాడు. ‘విషం తిన్నది, విషం తిన్నది’ అంటూ ఆమాటే మళ్ళీమళ్ళీ కేకలు వేస్తున్నాడు.

ఫెలిసిటీ హోమా వద్దకు పరుగెత్తింది. హోమా వీధిలోనికి వచ్చి కేకలు వేయసాగాడు. హోటలులో ఉండి లెప్రాంకా విన్నది. చుట్టుపక్కలవాళ్ళకు తెలిసింది. రాత్రంతా ఈ కబురుతో ఊరు అట్టుడికి పోయింది.

దిగ్భ్రాంతుడై, గొణుగుతూ, కాళ్ళు వణుకుతూ చార్లెస్ గదిలో సామాన్లకు కొట్టుకుంటూ, జుట్టు పీక్కుంటూ చిందులు త్రొక్కుతున్నాడు. ఒక దృశ్యం ఇంత హృదయ విదారకంగా ఉంటుందని హోమా చూచేవరకూ నమ్మలేక పోయాడు.

ఇంటికివెళ్ళి హోమా కానివట్‌కూ, ‘లెక్వా’ కీ ఉత్తరాలు వ్రాశాడు. ఇంతవరకు అతను పదిహేనుకు పైగానే కడుపులు పోగొట్టాడుగాని, ఎమ్మాను చూచేప్పటికి అతనికి కూడ మనస్సు చెదిరిపోయింది. డాక్టర్లకోసం పొలెట్, జస్టిన్ వెళ్ళారు. ఊరు దాటేప్పటికే జస్టిన చేతిలో చార్లెస్ గుర్రం నురుగులు గక్కింది.

చార్లెస్ వైద్యగ్రంథం ఏదో తీశాడు, కాని చూడలేక పోతున్నాడు. అక్షరాలు మారుతున్నాయి అటూఇటూ.

'తొందర పనికిరాదు. ఏమైనా గట్టి విరుగుడు ఇవ్వటం ఇప్పుడు చెయ్యవలసింది. తిన్నదేం విషం?' అన్నాడు హోమా.

చార్లెస్ ఉత్తరం చూపించాడు. తిన్నది పాషాణం.

'సరే. ఇకనిప్పుడు చేయవలసిందేమిటంటే 'ఎనాలిసిస్'' అన్నాడు హోమా.

ఎందుకన్నాడంటే విషంతిన్న ప్రతికేసులోనూ ఎనాలిసిస్ జరపాలని అతను చదివి ఉన్నాడుగనుక.

అతని ఉద్దేశ్యం తెలియకుండానే చార్లెస్, "అవునవును చేసి, చేసి, ఆమెను కాపాడు త్వరగా," అన్నాడు.

తర్వాత ఎమ్మావద్దకు వెళ్ళి చార్లెస్, తివాసీమీద కూలబడి అంచుమీద తలపెట్టి వెక్కి-వెక్కి-ఏడ్వసాగాడు.

"ఏడ్వబోకు. ఇంక నా పీడ తొలగిపోతున్నది నీకు," అన్నది ఎమ్మా.

"ఎందుకు అలాచేశావ్? ఎవరు చేయించారు?"

'చెయ్యాల్సొచ్చింది చార్లెస్' అన్నది ఎమ్మా.

'నీకు సౌఖ్యం లేకపోయిందా? నా తప్పేనా? నేను చేయగలిగినదంతా చేశాను.'

'అవును...నిజంచెప్తానే...నీవు చాల మంచివాడవు.' అని ఆమె మెల్లగా అతని జుట్టులోనికి వ్రేళ్ళు పోనిచ్చింది. ఈ అనుభూతి సౌఖ్యంతో అతని దుఃఖం అవధులు దాటింది. ఆ మనిషి తనకు ఎన్నడూ చూపని అనురాగం చూపేప్పటికి అతడు తనసర్వం నాశనమైనట్లు భావించసాగాడు. నాశనమైనా ఏమైనా ఈ విపత్తులోనుంచి బయటకు దారిలేదు. అతనికి ఏమీ తెలి

యటం లేదు. ఏంచెయ్యటానికీ గుండె చాలటంలేదు. ఏమైనా అప్పటికప్పుడు చెయ్యవలసిఉన్నా, అతనికి కాళ్ళుచేతులు స్వాధీనం తప్పుతున్నాయి.

ఇంతకాలంనుండి తనను కాల్చుకుతింటున్న ఇంద్రియావేశలు, క్రోధపూరిత భావనలు, నీచమగు కోర్కెలు అన్నింటికి తాను ఈనాటికి దూరమైనట్లు భావించింది ఆమె. ఇప్పుడామెకు ఎవరిమీద ద్వేషంలేదు. ఆమె అంతరంగముపైన ఒక అస్పష్టమగు వెలుగు వ్యాపిస్తూ ఉన్నది. ఈ భూమిపైన ఆమెకు వినిపించుచున్నది ఒక్కటే శబ్దం. దూరదూరంగా వెళ్తూ క్రమంగా సన్నగిల్లిపోతూఉన్న సంగీతమువలె ఆమెహృదయ విలాపం ఆగిఆగి మెల్లగా అస్పష్టంగా వినిపించుతున్నది.

"పాపను తీసుకురండి," అన్నది మోచేతిమీద లేస్తూ.

"మరీ ఎక్కువగా ఉన్నదా? లేదుగదూ?" అన్నాడు చార్లెస్.

"లేదు. లేదు."

పిల్లను తీసుకువచ్చారు. పొడవయిన 'రాత్రిగౌను' వేసుకొని ఉన్నది. ఏమిటో ఆలోచించుకుంటున్నట్లున్నది బెర్తా. నిద్రమత్తు వదల్లేదు. గదిఅంతా చిందరవందరగా ఉండటం కళ్ళు పెద్దవిచేసి కాస్త వింతగా చూచింది. క్రొవ్వువత్తుల వెలుగుకు కళ్ళు కొంచెం జిగేలుమంటున్నాయి. ఇదంతాచూచి ఆమెకు 'సంవత్సరాది' నాడు తనను నిద్రలేపి తెలవారుఝామున తల్లివద్దకు తీసుకురావటం, తల్లి తనకు కానుక

లివ్వటం జ్ఞాపకంవచ్చి, ఇప్పుడు జరుగబోతున్నదికూడ ఆ తతంగమే ననుకున్నది.

"మరి నా బొమ్మలూ, బూట్లూ ఏవమ్మా?' అన్నది బెర్తా. ఎవరూ మాట్లాడలేదు.

"నా బూటు కనుపించదేం?" అన్నది మళ్ళీ.

ఫెలిసిటీ బెర్తాను మంచంమీదకు ఎత్తి పట్టుకున్నది.

"దాది ఎత్తుకుపోయిందా నాబూటు?" అంటున్నది బెర్తా.

"దాదిపేరు ఎత్తేసరికి ఆనాడు మిట్టమధ్యాహ్నం దాది ఇంటికి తాను లోన్‌తో కలిసివెళ్ళటం, తన పాపపు పనులూ నీచ జీవితం జ్ఞప్తికివచ్చి ఎమ్మా తల ప్రక్కకు త్రిప్పుకున్నది. కాలకూటాన్ని మించిన విషం ఆమె గొంతులో మెదులాడుతున్నట్లనిపించింది ఆమెకు. బెర్తా ప్రక్కలో అంచున కూర్చున్నది.

'అమ్మా, నీకళ్ళు ఎంత పెద్దవిగా ఉన్నయ్యో చూడు. అంత తెల్లగా ఉన్నావేం? నీముఖమంతా తడిసిపోయింది,' అన్నది బెర్తా.

పిల్లవంక రెప్పార్పకుండా చూస్తున్నది ఎమ్మా.

'నాకు భయం పుట్టుకున్నది,' అని ముడుచుకొని ఎడంగా జరుగుతూ బెర్తా అన్నది.

ఎమ్మా పిల్లచేయి తీసికొని ముద్దు పెట్టుకోబోయింది. బెర్తా చేయి విడిపించుకోవటానికి గింజుకుంటున్నది.

"ఇక చాలు! తీసుకువెళ్ళు!" అన్నాడు చార్లెస్ గదిలో ఒకమూలన వెక్కి వెక్కి ఏడుస్తూ.

అంతలో ఎమ్మాకు తగ్గినట్లు కనుపించింది. కాస్త తెలివిగా ఉన్నట్లుండి, ఆమె మాట్లాడే ప్రతిచిన్న అస్పష్టమైన మాట, ఆయాసంలేని ప్రతి ఉచ్ఛ్వాసం, నిశ్వాసం అతనిలో నూతనమైన ఆశను కలిగిస్తూ ఉన్నాయి. తరువాత కానివట్ రాగానే, చార్లెస్ ఏడుస్తూ అతనిచేతుల్లో వ్రాలి "అన్నయ్యా! మీరు వచ్చారా! నన్ను కనికరించివచ్చారు. చూడండి! కాస్త తగ్గుతున్నది. చూడండి ఆమెవంక. చూచారా?" అన్నాడు.

కాని కానివట్ చార్లెస్ అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఆలస్యం ఎంతమాత్రం తగదంటూ వాంతి కావటానికి ఏదో మందు ఇప్పించాడు. కడుపులో ఉన్నదంతా బయటకు రావాలని ఉద్దేశ్యం.

తర్వాత ఒకటి రెండు నిమిషాలకు ఎమ్మా రక్తం కక్క సాగింది. పెదవులు లాక్కుపోతున్నాయి. అవయవాలన్నీ బిగుచుకు పోసాగినాయి. శరీరమంతటా గోధుమవన్నె మచ్చలు ఏర్పడుతున్నాయి. నాడి పరీక్ష చేస్తుంటే, తెగేవరకూ లాగిన తీగెలు తీగె మాదిరిగ కంపిస్తూ ఉన్నది.

తర్వాత ఆమె కేకలు సాగించింది. ఆ నేవాళ్ళను గుండె చెదురుతున్నది. తిన్న విషాన్ని గురించి అరిచింది. దాన్ని ఎన్నో తిట్టింది. తన ప్రాణాలు త్వరగా తీసివెయ్యమని ఆ విషాన్ని కోరింది. ఆమెకన్న ఎక్కువ యాతన అనుభవిస్తూ చార్లెస్ ఏమైనా త్రాగటానికి అందించబోతుంటే, బిగుసుకుపోతున్న చేతులతో దూరంగా త్రోసివేస్తున్నది. చార్లెస్ తిన్నగా కర్ర లాగ నిలబడి నోటికి చేతిగుడ్డ అడ్డం పెట్టుకొని గొంతులో దుఃఖం ఎటుపోటానికీ దారిలేక చేస్తున్న విపరీత శబ్దాలను వినిపిస్తూ వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. ఫెలిసిటీ కంగారుగా గదిలో అటూ ఇటూ తిరుగుతున్నది. హోమా, తన దేహాన్ని నిశ్చల స్థితిలోఉంచి, నిట్టూర్పులు విడుస్తున్నాడు. కానివట్ ఈ విషాద వాతావరణానికి ఏమీ చలించకుండా నిలబడగలిగినా, మనస్సుఅంత తేలికగా లేదు, ఆయనకుకూడ.

"దీని తగలెయ్య ... అయినా ... వాంతి కావటానికి మందు ఇచ్చాంగా. ఆ కల్మషం పోతే—" అని కానివట్ అంటుండగా "గడబిడ పోతుంది," అని హోమా పూర్తి చేసి "అది తేటతెల్లమేగా!" అన్నాడు.

'ఎలాఅయినా ఆమెను బ్రతికించండి,' ఏడ్చాడుచార్లెస్. కానివట్ ఊరుకోలేక మత్తుకొరకు 'మార్ఫియా' ఇవ్వాలనుకొని ఆ పనిమీద ఉన్నాడు. హోమా ఊరుకోలేక "ఇది, 'విడుపుసంధి'గా కనువడుతున్న"దని బిడియంలేకుండా సిద్ధాంతీకరిస్తున్నాడు.

కానివట్ అని అభిప్రాయాన్ని ఆలకించకుండా మార్ఫియా ఇవ్వబోతూ ఉండగా, ఇంటిబయట కొరడాదెబ్బ చప్పుడు వినిపించింది. మూడుగుర్రాల బగ్గీలో డాక్టరు లెర్వీ వచ్చాడు. భగవంతుడు ప్రత్యక్షమయినా అంత కలకలం ఉండదేమో! చార్లెస్ చేతులురెండూ పైకెత్తబోతుండగా కానివట్ ఆపాడు. డాక్టరుగారు లోనికి వచ్చేప్పటికి హోమా ఒద్దికగా తన టర్కీటోపీ తీశాడు.

ఎడతెగని పట్టుదల, ఉన్నతమైన ఆసక్తి, అతిసూక్ష్మమైన బుద్ధి, మేఘగంభీరస్వరము — ఇదీ లెర్వీసంగతి. అన్నిటికన్న ముఖ్యంగా ఆయన హృదయం వెన్నలాంటిది. పేదలపాలిటి పెన్నిధి.

డాక్టరు లెర్వీ గదిలోనికివచ్చి కళ్ళు వాల్చాడు ఎమ్మా వైపుకు. ముఖాన ప్రేతకళ పడింది. నోరు తెరచుకొని వెల్లికిల పడిఉన్నది. డాక్టరు కానివట్ చెప్పినది ఆలకించి, 'లెర్వీ' ముక్కుకొన వేలితో గోక్కుంటూ "అంతే. అంతే" అన్నాడు. కాని, ఆయన భుజాలు మెల్లగా, సాభిప్రాయంగ ఎగరవెయ్యాట మయితే జరిగింది. చార్లెస్ ఆయనవంక చూచాడు. ఇద్దరూ ఒకరిముఖాలు ఒకరు చూచుకున్నారు. మానవులు అనుభవించే అన్నిరకాల నరకయాతనలతోనూ లెర్వీకి నిత్యమూ పరిచయమున్నా, చార్లెస్‌నుచూచి ఆయన ఒక కన్నీటి బిందువును వదలకుండా ఉండలేకపోయాడు.

ఆయన కానిపట్‌ను ప్రక్కగదిలోనికి పిలుద్దామనుకున్నాడు. కాని చార్లెస్ కూడ వచ్చాడు.

"ప్రమాదాలో ఉందిగదూ! పట్టీలువేస్తే ఎలాఉండేదోననా మీ అభిప్రాయం? అయ్యొయ్యో! మేం ఏంచేయగలం? ఏదో ఒకటి చూడండి. మీరు ఎంతమందిని బ్రతికించారో!" అంటూ తీలిల్లిన చూపులతో హృదయం కరిగేట్లు చూస్తూ దాదాపుగా సొలిపడిపోయిన స్థితిలో లెర్వీని కౌగలించుకున్నాడు.

"ఊరుకో. ఏమిటది కుర్రవాడిలాగ! ధైర్యం తెచ్చుకోవటానికి ప్రయత్నించు. ఇంక చేయగలిగిందేమీ లేదు." అని డాక్టరు లెర్వీ బయలుదేరాడు.

'వెళ్తున్నారా!'

'మళ్ళొస్తాను,' అని బగ్గుమనిపితో ఏదో చెప్పటానికన్నట్లు లెర్వీ బయటకు వెళ్ళాడు. ఆయన అడుగులో అడుగు వేసుకుంటూ కానిపట్ బయలుదేరాడు. ఎందుచేతనంటే ఎమ్మా తనచేతుల్లో చావటం ఆయనకు మాత్రం ఏం సంతోషంగా ఉంటుంది?

హోమా వారిని మార్కెట్టువద్ద కలుసుకున్నాడు. సజ్జన సాంగత్యము హోమాకు చిన్నతోటి బట్టినవిద్య. కనుకనే అతడు డాక్టరు లెర్వీని ఆరాత్రికి తనఇంట్లో వారికి భోజనం ఏర్పాటుచేసేగౌరవం తనకు దక్కించవలసినదిగా ప్రార్థించాడు.

తెర్రాంకా నుంచి పావురాలు తెప్పించాడు. ఉన్న "వడలు" అన్నీ పట్టుకురమ్మని దుకాణానికి మనిషిని తరిమాడు. మిగడ, గుడ్లు తెప్పించి వంటప్రయత్నంలో స్వయంగా తాను పాల్గొన్నాడు, భార్యను సహాయంగా పెట్టుకొని.

"గ్లాసులు చాల పరిశుభ్రంగా ఉండాలి" అన్నాడు, భార్య చెవిలో.

రెండు మూడు ముద్దలు అయినతర్వాత చెప్పటం బాగుంటుందని అభిప్రాయపడి, అప్పుడు మొదలుపెట్టాడు 'పాషాణం' సంగతి.

"వరుసగా చెప్పాలంటే గొంతు ఎండిపోవటం, తర్వాత పొట్టమీద దారుణమైన నొప్పి, అతిసారం, మగత.

"అసలు ఆ విషం ఎక్కడదొరికి ఉంటుంది ఆమెకు!" అన్నాడు డాక్టరు లెక్సీ.

"అది నాకు తెలీదు డాక్టరుగారూ. అసలు ఆ పాషాణ "ద్రావకం" ఎలా సంపాయించ గలిగిందో నాకు అంతుబట్ట లేదు," అన్నాడు హామా.

అదే సమయంలో జస్టిన్, ప్లేటు దొంతరగా పెట్టుకొని తెస్తూ, నిలువునా వణక సాగాడు.

"ఏమిటిరా అది" అన్నాడు హామా.

ఆ ప్రశ్నతో ఆ కుర్రాడు భళ్ళున మొత్తం జార విడిచాడు.

"వెధవ! ముండమోపి! దున్నపోతుగాడిద!" అంటూ అరిచాడు హోమా.

కాని వెంటనే స్థిమితపడి, లెక్వితో అన్నాడు, "ఎనాలిసిస్" చేయటం అవసరమని నేను భావించాను. ఒక గొట్టంలో గుండా గొంతులోనికి జాగ్రత్తగా..."

'అంతకన్న, నీ వ్రేళ్ళు జాగ్రత్తగా ఆమె గొంతుకు లోనికి దింపితే బాగుండేదిగా!' అన్నాడు లెక్వి.

కాసినట్ మొదలటంలేదు. ఎమ్మాకు శాంతిమందు యిచ్చినందుకు ఇంతకుముందే చివాట్లు రహస్యంగానే గట్టిగా తగిలి నవతనికి. పొలైట్ కాలు తీసివేసిన నాడు రొమ్ము విరుచుకొని సమయ స్ఫూర్తిగా మాట్లాడుతూ తిరిగిన హోమా, ఇవ్వాళ లెక్వి ఎదుట లొంగిపోయాడు. చిరునవ్వు, అంతంలేని ఒక్క చిరునవ్వు, మొదలుపెట్టాడు. విధేయత, ఆమోదము, మన్నన అన్నీ ఇమిడ్చాడు హోమా, ఆనవ్వులో.

చార్లెస్ దుఃఖాన్ని చూస్తున్నప్పుడు ఒక విధమైన సంతృప్తి అతనిలో ఎక్కడో మెదులాడింది. అందుకు వేరేకారణం ఏమీలేదు. అతనితో పోల్చుకుంటే తన పరిస్థితి సౌఖ్యంగా ఉన్నదిఅని. లెక్వి ఆసమయానికి అక్కడ ఉండటం అతనికిచాల సంతోషాన్ని కలిగించింది. మరిఆయన అక్కడ ఉండబట్టే వైద్యంలో తనకున్న అశేష జ్ఞానాన్ని ప్రదర్శిస్తూ ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఎన్నో విపక్రియలూ,

పాములూ, విషమూలికలూ మొదలైనవాటినిగురించి అనర్గళమైన వాగ్ధాటిని ప్రదర్శించటానికి అవకాశం దొరికింది.

భోజనం అయిన తర్వాత లెస్లీ బయలుదేరబోతూ ఉండగా హాంపూ భార్య తనభర్త ఆరోగ్యాన్ని గురించి ఒక్కమాట చెప్పాలని డాక్టరుగారితో అన్నది. రాత్రివేళ భోజనం కాగానే వెంటనే నిద్రపోతూండటంచేత తనభర్త రక్తం చిక్కబడుతున్నదట.

"అబ్బే, అతని 'రక్తం' కాదు చిక్కబడుతున్నది" అన్నాడు డాక్టరు లెస్లీ.

ఎవరూ తన హాస్యంలోని విశేషాన్ని గమనించకపోవటంతో, నవ్వుకొని, ఆయన తలుపుతీసుకొని బయటకు వెళ్ళాడు. బయట ఆయనకొరకు చాలమంది నిలబడిఉన్నారు. టువాషీ భార్య ఎక్కువగా ఉమ్మివేస్తున్నదట. అందుచేత ఊపిరితిత్తుల వ్యాధి ఏమైనా అయిఉంటుందేమోనని అతనికి భయంగా ఉన్నదట. బెనెట్‌కు అప్పుడప్పుడు చచ్చేటట్లు ఆకలి పుట్టుకొస్తూ ఉంటుందట. తన ఒళ్ళంతా సూదులతో గ్రుచ్చినట్లు ఉంటుందని "కెనాన్" భార్య మొరపెట్టుకున్నది. తనకు తల తిరిగినట్లు ఉంటూ ఉంటుందని లెరూ చెప్పుకున్నాడు. "లెటిబాడో"కు కీళ్ళనొప్పులు. "లెఫ్రాంకా" కు గుండెల్లోమంట. ఈగుంపును సమాధానపరచి బయటపడేప్పటికి మూడుగంటలు పట్టింది డాక్టరుకు. తీరా ఆయన వెళ్ళినతర్వాత "బొత్తిగ మొగమోటమే లేనిమనిషి," అని జనవాక్యం!

ఎమ్మాచేత 'పశ్చాత్తాపం' పలికించటంకొరకు మత గురువుబోర్నిసీన్ వచ్చాడు.

అంతలో లెర్వ్రే వెళ్ళమని చెప్పటంచేత కానివెట్ మళ్ళ వచ్చాడు చార్లెస్ ఇంటికి. హోమేకూడ వచ్చాడు ఆయన వెంట. హోమా తనపిల్లలను తీసుకవచ్చి ఆ భయంకర దృశ్యాన్ని వాళ్ళకు చూపాలనుకున్నాడు. జీవితంలోని దుఃఖానికి వారిహృదయాలు పరిచితం కావాలని, భవిష్యత్తులో ఈనాటి దృశ్యం వారిమనస్సులలో మానవజీవిత తత్వాన్నిగురించి ఒక గుణపాఠంగా, ఒక ఉదాహరణగా, ఒక గంభీర సత్యాన్ని చిత్రించే దృశ్యంగా నిలచిపోవాలని అతని అభిలాష. కాని అతని భార్య "ఇంక నాపిల్లలు బ్రతుకుతారా!" అని వచ్చి గోలచేయటంతో అతని అభిలాష నెరవేరలేదు.

కానివెట్ హోమాతో కలిసి వచ్చేప్పటికి గదిఅంతా దుఃఖపూరితమైన నిశ్శబ్దతతో నిండిఉన్నది.

ఎమ్మా తల గుండెలమీదకు వ్రేలబడిఉన్నది. నిండు వ్రేళ్ళుపడి, ప్రక్కదుప్పటిని తనతోపాటు తీసుకువెళ్ళే ఉద్దేశ్యంతో అన్నట్లు గట్టిగా పట్టుకొని ఉన్నది.

కళ, కాంతిలేని ముఖంతో, కళ్ళు ఎర్రగా నిప్పులలాగ అయి, చార్లెస్ ఎమ్మా కాళ్ళవద్ద విగ్రహంలాగ నిలబడి ఉన్నాడు. ఇప్పుడు అతడు ఏడ్వటంలేదు. మతగురువు ఒంటి మోకాలిమీద కూర్చొని చాల తగ్గుస్థాయిలో ప్రార్థనలు చెబుతున్నాడు.

మెల్లగా ఆమె తల త్రిప్పింది. మతగురువుమీద కళ్ళు పడగానే, ఒక్కసారిగా ఆమె ముఖం తేజస్సుతో వెలిగింది. ఏదో తెలియని శాంతి ఆమెను ఆవరించింది. తాను చిన్ననాడు ఊహించిన వర్ణనాపూరిత ఆధ్యాత్మిక ఔన్నత్యాల స్వరూపం ఆమెను నిజంగా గోచరింపసాగింది. పరలోకఛాయలు ఆమె కళ్ళఎదుట మెదులుతున్నాయి.

మతగురువు లేచి 'సిలువపై క్రీస్తు' విగ్రహాన్ని చూపాడు ఆమెకు. ఎమ్మా ఎంతో తృష్ణతో మెడ ముందుకుచాపి, ఆ దేవమాత విగ్రహానికి పెదవులు అంటించి, పడిపోతున్న శక్తినంతా కూడగట్టుకొని, తాను జీవితంలో ఎన్నడూ చూపని బలీయమైన మమతతో ముద్దుపెట్టుకున్నది.

తరువాత ఆచారబద్ధమైన తతంగమంతా ముగించి, మతగురువు మరణశయ్యపై కూర్చొని ఆమె తన బాధలన్నిటినీ క్రీస్తులో ఐక్యము చేయవలసిన తరుణము ఆసన్నమైనదని హెచ్చరించి, దైవానుగ్రహం కొరకు శరణుజొచ్చ వలసినదని ఉపదేశించాడు.

పశ్చాత్తాపక్రతువు ఆమె ఆత్మను శుద్ధపరచినదేమో నన్నట్లు ఎమ్మా ముఖంలో కొద్దిగా చైతన్యం కనుపించసాగింది. ముఖంలో నిర్మలత్వం ప్రస్ఫుటమవుతున్నది.

అదంతా దైవ నిర్ణయానికి ఆరోపించాడు మతగురువు. అంతేకాదు. ప్రభువు ఒకొక్కప్పుడు ఒకవ్యక్తి ఇంక కొంత కాలం బ్రతికిఉండటంవలన సాయుజ్యం పొందటానికి ఎక్కువ

అవకాశాలు ఉన్నవని అభిప్రాయపడేట్లయితే ఆ వ్యక్తి మరణాన్ని వాయిదా వేస్తూ ఉంటాడనికూడ చెప్పాడు.

ఎమ్మా లోగడ ఒకసారి ఇలాగే మరణాన్ని ఊహించి అంతిమ ప్రార్థనలు చెయ్యటం, తిరిగి ఆరోగ్యాన్ని పొందటం చార్లెస్‌కు జ్ఞాపకం వచ్చింది.

'ఏమో! ఎవరు చూచారు! బ్రతుకుతుందేమో!' అనుకున్నాడు అతను.

నిజంగానే ఎమ్మా మెల్లగా చుట్టూ చూచింది. తర్వాత స్పష్టమైన గొంతుతో, తన అద్దం అడిగి తీసుకొని, అందులో తనముఖాన్ని చూచుకున్నది. కన్నీరుకార్చి అద్దం వదిలేసింది. తర్వాత నిట్టూర్చి, తల ప్రక్కకు త్రిప్పుకొని, దిండుమీద పడిపోయింది.

ఆ వెంటనే శ్వాసవేగం తీవ్రమయింది. నాలుక మొత్తం బైటికొచ్చింది. తీసేస్తున్న చిమ్నీగ్లాసులవలె కళ్ళల్లో కాంతి ఇంకా తగ్గిపోతున్నది. ఆత్మ ఆదేహాన్ని విడిచి వెళ్ళటానికి తన్నుకుంటున్నట్లుగా, ప్రక్కలు ఎగురవేస్తున్నది. ఆమెలో ఇంకా ప్రాణం ఉన్నదనటానికి అదొక్కటే గుర్తు.

ఫెలిసిటే సిలువముందు మోకరిల్లింది. ఆఖరుకు హోమే కూడ కాస్త మోకాళ్ళు వంచాడు. కానివెట్ ఏమీతోచని స్థితిలో కిటికీలోగుండా బయటకుచూస్తూ నిలబడ్డాడు. బోర్నిసీన్ శయ్య అంచుమీదికి వంగి మళ్ళీ ప్రార్థనలు ప్రారంభించాడు. రెండో వైపున చార్లెస్ ఎమ్మామీదకు చేతులుచాపి మోకరిల్లి

ఉన్నాడు. ఆమె చేతులుపట్టుకొని ఒత్తుతున్నాడు. ఎమ్మా యొక్క ప్రతిగుండెదెబ్బ అతనికి ఒక పెద్దభవనం కూలిపోతుంటే పడే ఒక్కొక్క రాయిలాగ ఉన్నది. మరణయాతన హెచ్చుతున్నకొద్దీ మతగురువు ప్రార్థనవేగం హెచ్చుతున్నది. ప్రార్థనలు చార్లెస్ వెక్కిళ్ళలో కలిసిపోతున్నాయి.

ఉన్నట్టుండి బజారులో కొయ్యకాళ్ళమోత, కర్రఈడుస్తున్న చప్పుడు, ఒక వ్యక్తి బొంగురుగొంతుపాట వినిపించింది.

వసంత కాలపు వెన్నెలలో
చిన్నదాని మది చిగుర్చునోయ్

ఎమ్మా ప్రాణహీనమైన చూపులతో, భీతిఘోరాన్వితగా చితిమీది శవం లేచినట్లు, నిటారున లేచికూర్చున్నది.

పసిడి ఛాయల పైరు పరకల
పనలు వేయుచు పోవునదిగో
కనుమోయా కాలదేవతను.

'గుడ్డివాడు!' అని కేకపెట్టి ఎమ్మా నవ్వసాగింది — పైశాచిక, ఉన్మాద, నైరాశ్యపూరితమైన నవ్వు. ఆ గుడ్డివాని బీభత్స స్వరూపం ఆమెకు కనుపించసాగి, ఆ ఆకారం తన పరలోక ప్రవేశానికి అడ్డునిలబడి, తనఆత్మను జడిపిస్తున్నట్లు ఆమెకు తోచింది.

ఎగసి వీచెను గాలి హోరున
లేచిపోయెను నాతి ప్రాణము.

ఎమ్మా ప్రక్కమీద చట్టచట్టున పడిపోయింది. అంతా దగ్గరకు పరుగెత్తారు. ఇంకెక్కడున్నదామె!

౮

ఆప్తుల మరణం మనస్సును స్తంభింపజేస్తుంది. అంతవరకూ కళ్ళఎదుట అటూ ఇటూ తిరుగుతూ మాట్లాడుతూ చైతన్య విలసితమైయున్న ఒకని యొక్క ఆకారం అంతలోనే మిథ్యగా శూన్యంగా మారిపోయిందన్న విషయాన్ని మనస్సు ఒక్కసారిగా నమ్మలేదు. కాని దేనికీ కాకుండా పోయి ఎమ్మా అలా పడియుండటం కొంతసేపు చూచి, చార్లెస్ ఆమెమీద పడి, 'పోయావా! వెళ్ళిపోయావా!' అంటూ భోరున ఏడ్చాడు.

కానివెట్, హోమా అతన్ని అక్కడనుంచి బయటకు తీసుకువెళ్ళారు.

'ఇది లోకసహజం. ధైర్యం తెచ్చుకో. నిబ్బరంగా ఉండాలి,' అన్నాడు హోమా.

'ఆ. అలాగే. నేనేమీ చెయ్యను కానీ నన్ను వదలండి. ఆమెను చూడాలి. నా భార్య,' అని ఏడ్వసాగాడు చార్లెస్.

'ఏడువు. ఏడ్చెయ్యి. ఆ దుఃఖాన్ని కార్చెయ్యి. కాస్త తేలికగా ఉంటుంది,' అన్నాడు హోమా.

పసిబిడ్డకన్న అశక్తుడై పోయాడు చార్లెస్. మేడమీదినుంచి భోజనాలగదిలోనికి అతన్ని సజావుగానే పట్టుకు తీసుకురావాల్సివచ్చింది. చార్లెస్‌ను అక్కడవదలి హోమా వెంటనే ఇంటికి బయలుదేరాడు.

మార్కెట్టువద్దకు వచ్చేప్పటికి అతనికి గ్రుడ్డివాడు ఎదురయ్యాడు. హోమ్సువద్ద దాపుసందుకొంటు ఎక్కడినుంచో ఊడ్చుకొంటూ జేరాడు వాడక్కడకు. దారిలో అడ్డం తగిలిన వాళ్ళందరినీ కసరాడి ఇక్కడక్కడని అనుగుతూ వస్తున్నాడు.

హోమ్సు అతన్ని చూచి "అయ్యో దేవుడా! ఇంక నాకేం పనిలేదిప్పుడు! సరే. సరే. నీవు బయలుదేరిన వేళ మంచిదికాదు. మళ్ళీరా తర్వాత" అంటూ రయ్యిన ఇల్లోకి వెళ్ళిపోయాడు.

ఇప్పుడు అతని రెండు ఉద్యోగాలు అనవసరం అయ్యాయి. చార్లెస్ నిద్రపోవటానికి గాను మత్తుమందు తయారు చేస్తున్నాడు. ఎమ్మా విశ్రాంతిస్తున్న వాస్తవ పరిస్థితులను మరుగుపరుస్తూ, ఏదో ఒక కథల్లి పత్రికకు పంపవలసిన పనేమో అలాగే ఉన్నది. హోమ్సు ఏం చెబుతాడో విందామని బయటచేరిన జనం అతని దృష్టిలోనే లేరు. వాళ్ళందరికీ లెక్క కాదు. ఊళ్ళో ఉన్న మనుష్యులందరు వింటూండగా అతడు బయటకువచ్చి 'పంచదార అనుకొని పాషాణం వేసివుండింది, "క్రీమ్"లో' అని చెప్పాడు.

చెప్పి, చార్లెస్ ఇంటికి వెళ్ళాడు. కానివట్ అంతకు ముందే వెళ్ళిపోయాడు. చార్లెస్ కిటికి వద్ద కుర్చీలోకూర్చొని, నేలగచ్చునంక శూన్యంగా చూస్తూ ఒంటరిగా దొరికాడు హోమ్సుకు.

"ఇక నీవు అంత్యక్రియలసంగతి ఆలోచించాలి," అన్నాడు హోమ్సు.

"అంత్యక్రియలా! ఏర్పాట్లా?" అని వెంటనే చార్లెస్ "వద్దేవు. నేను ఒక్కణ్ణేను. ఎమ్మా ఇక్కడే ఉండాలి," అన్నాడు, ఎంతో తత్తరగా.

హోమా అతని మనస్సును కాస్త మాంద్యకలిగించటానికి బల్లమీదున్న కూజా ఒకటి తీసికొని పూలకొట్లలో నీళ్ళు పోయసాగాడు.

"శ్రమపడుతున్నారు నన్నుగురించి" అన్నాడు చార్లెస్. కాని ఆపూలమొక్కలు అతని మనస్సులో రేపిన స్మృతుల భారంతో ఆ తర్వాత, ఇంకేం మాట్లాడలేక పోయాడు. హోమా, చార్లెస్ మనస్సుకు ఇంకొంచెంసేపు మాట్లాడితే బాగుంటుందని, "నీరు చాలినంతగా ఉండాలి మొక్కలకు" అన్నాడు. హోమా అభిప్రాయాన్ని చార్లెస్ ఒప్పుకున్నాడు.

"వేసవికూడా రాబోతున్నదన్నాడు హోమా.

"అలాగా!" అన్నాడు చార్లెస్.

చార్లెస్‌ను మాటల్లోనికి దింపలేకపోయాడు హోమా. తర్వాత అతను వెళ్ళి కిటికీ తెరతొలగించి 'ఓహో! టువాష్ వెళుతున్నాడే ఎక్కడికో!' అన్నాడు.

"టువాష్ వెళుతున్నాడే!' అన్నాడు చార్లెస్, హోమా అన్నదానికి ప్రతిధ్వనిలాగ.

అంత్యక్రియల సంగతి ఇక హెచ్చరించ దలుచుకోలేదు హోమా. తర్వాత మతగురువువచ్చి చార్లెస్ మనస్సులో ఆశయాన్ని జొప్పించగలిగాడు.

తన అభిప్రాయాన్ని చార్లెస్ ఇలా వెలిబుచ్చాడు. "ఆమెను పెళ్ళినాటివస్త్రాలతో పూలదండ వేసి తీసుకువెళ్ళాలి. కాళ్ళకు తెల్లని జోళ్ళు. వెండ్రుకలు భుజాలమీదకు కప్పాలి. శవపేటికలు మూడుఉండాలి. "ఓక్" చెక్కది ఒకటి, దేవదారు చెక్కది ఒకటి, సీసపు పేటిక ఒకటి. అప్పుడు నాతో ఎవరూ మాట్లాడకూడదు. నామనస్సు పాడవుతుంది. ఆకుపచ్చ వెల్వెట్‌తో ఆమెను ఆపాదమస్తకం కప్పాలి. ఇదీ నా కోర్కె. ఇవి నెరవేరేట్లు చూడండి."

ఇంత సరసమైన ఊహలు ఇతనిబుర్రలో ఎక్కడఉన్నవని మతగురువు, హోంహూ తెల్లపోయారు.

హోంహూ వెంటనే చార్లెస్‌వద్దకువచ్చి, "ఈభాగ్యానికి వెల్వెట్ కావాలా? ఖరీదుకూడ..." అని అంటూండగానే చార్లెస్, "నీకెందుకు? ఆమె అంటే నీకు అసలు ఇష్టమేలేదు. పో అవతలకు," అని మండిపడ్డాడు.

మతగురువు చార్లెస్ చెయ్యిపట్టుకొని కులాసాకొరకు వెళ్ళినట్లు తోటలోనికి తీసుకువెళ్ళి, తనవెంట మెల్లగా త్రిప్పుతూ, "ఐహిక భోగాలు తుచ్ఛమయినవి చార్లెస్! గొప్పతనమూ సద్గుణమూ కలిగియున్నది భగవంతుడొక్కడే. మారుమాటలేకుండా ఆయన ఎదుట మనం తలవంచాలి—కాదు—ఆయనను మనం సర్వదా కృతజ్ఞులమై ఉండాలి," అని బోధించాడు.

చార్లెస్ దైవదూషణకు తలపడి, "మీదేవుడంటే నాకు రోత! అసహ్యం!" అన్నాడు.

మతగురువు నిట్టూర్చి, "నీలో ఇంకా అహంకారం చావలేదు నాయనా," అన్నాడు.

కాని చార్లెస్ వినే స్థితిలో లేడు. పెద్ద పెద్ద అంగలతో అటు ఇటూ తిరుగుతూ, దైవంమీద పళ్ళునూరుతూ తిట్టి పోస్తున్నాడు. కాని అతని శాపనార్థాలకు గడ్డిపోచ అయినా కదిలినట్లు లేదు.

తుపరపడుతూ ఉన్నది. చార్లెస్ ఒంటిమీద చొక్కా లేదు. అతడు చలితో వణకటం ప్రారంభించి, వంటగదిలోపలికి వెళ్ళాడు.

సాయంకాలం ఆరు అయింది. చార్లెస్ కిటికీవద్ద కూర్చొని లెఫ్రాంసా హోటలువద్ద బండి ఆగటం, అందులో నుంచి ఒక్కొక్కరూ దిగటం చూస్తున్నాడు. ఫెలిసిటీ కచ్చేరి గదిలో అతనికి ప్రక్క వేసింది. చార్లెస్ వెళ్ళి అక్కడపడి నిద్ర పోయాడు.

హోమా హేతువాది. కాని మృతదేహాలపట్ల అతనికి గౌరవమున్నదనే చెప్పాలి. ఆ కారణంచేత అభాగ్యుడైన చార్లెస్ పట్ల ఎట్టి అనాదరణభావంచూపక శవందగ్గర జాగరణ చేయటానికి వచ్చాడు. వస్తూ మూడు పెద్దపెద్ద గ్రంథాలు, 'గమనిక' లు వ్రాసుకోవటానికి కాగితాలూ తెచ్చుకున్నాడు.

మతగురువు "బోర్నిసీన్" అప్పటికే వచ్చి శవంవద్ద కూర్చొని ఉన్నాడు. శవం తలవద్ద రెండు క్రొవ్వొత్తులు వెలుగుతున్నాయి.

నిశ్శబ్దాన్ని భరించలేక హోమా ఆ చనిపోయిన “మనదృష్టసంసారిణి” ని గురించిన సానుభూతి వచనాలతో సంభాషణ ప్రారంభించాడు. ‘ఇప్పుడు ఏమనుకున్నా ప్రయోజనం లేదు. మనం చేయతగినది ఆమెకొరకు ప్రార్థించటమే” అన్నాడు బోర్నిసీన్.

హోమా వాదనలోనికి దిగి, ‘చూడండి. ఒక మనిషి రెండు విధాలుగా చావటానికి వీల్లేదుగా. అంటే నా ఉద్దేశ్యం, ఉదాహరణకు, ఈమె ఉన్నదనుకోండి, ఈమె మరణకాలంలో దైవకటాక్షం పొంది ఉండి చనిపోయినట్లయితే, మనం ఆమె కొరకు ప్రార్థించటం అనవసరం అలాగాక దైవాన్ని ధిక్కరించి మరణించి ఉన్నట్లయితే, అప్పుడు...’ అంటూండగా మతగురువు అతనిమాటకు అడ్డుతగిలి, “అవును. అప్పుడుకూడ ప్రార్థించవలసిందే,” అన్నాడు, కోపగించి.

“కాని భగవంతుడు మన అవసరాలను అన్నిటినీ కనిపెట్టి చూచే దయామయుడుగదా, మనం ప్రార్థించవలసిన పని ఏమిటి?” అన్నాడు హోమా.

“ప్రార్థనతో పనిఏమిటా! నీవుఅసలు క్రైస్తవుడవేనా?’ అన్నాడు బోర్నిసీన్.

“క్షమించండి. క్రైస్తవమతాన్ని నేను తప్పక మెచ్చుకుంటాను. బానిసత్వాన్ని తొలగించింది. లోకంలో కొన్నినీతి నియమాలను...” అని హోమా అంటూండగా

“అసలు సంగతి అదికాదు. మతగ్రంథాలన్నీ...”

'చంపేశారు! మతగ్రంథాల సంగతి చరిత్రశాస్త్రం తెలుస్తుంది. అందరికీ తెలుసు ఆ మతగ్రంథాలన్నీ జెసూయిట్లు కల్పితాలతో, కట్టుకథలతో నింపారని.'

గదిలోనికి చార్లెస్ వచ్చి శవంవద్దకు వెళ్ళి చుట్టూ ఉన్న మరుగు తెరలు మెల్లగా ప్రక్కకు లాగాడు.

ఆమె తల కుడిభుజం మీదకు వ్రాలి ఉన్నది. నోరు ఒక అంచున నల్లని బొక్కలాగ తెంచుకొని ఉన్నది. బొటనవ్రేళ్ళు రెండూ అరచేతుల్లోనికి వంగి గుప్పిట్లో బిగిసి ఉన్నాయి. ఏదో తెల్లనిపొడి ఆమె కనురెప్పలమీద కనబడుతూ ఉన్నది. సాలీడు గూడు అల్లినట్లు, ఆమెముఖాన్ని ఆవరించిన చిక్కని తెల్లదనంలో ఆమె కళ్ళు దాదాపు లేనట్లుగా ఉన్నాయి. ఆమె రొమ్ములవద్దనుండి మోకాళ్ళవరకూ అణిగిఉండి, పాదాలను సమీపించేసరికి ఎత్తుగా లేచిఉన్న పైగుడ్డను చూస్తుంటే చార్లెస్‌కు ఆమె ఆబట్ట బరువుకు అణిగి పోతున్నట్లనిపించింది.

చర్చిలో గడియారం రెండు కొట్టింది. గలగల చీకట్లో ప్రవహిస్తున్న నదీజలాల సవ్వడి వినపడుతూ ఉన్నది. మధ్య మధ్య మతగురువు గోలగా చీదుతున్నాడు. హొమా కలం కాగితంమీద బరబర సాగిపోతున్నది.

'వెళ్ళు చార్లెస్. వెళ్ళి నిద్రపో. అలాచూస్తూ నీవు భరించలేవు," అన్నాడు హొమా.

చార్లెస్ గదిదాటగానే వాళ్ళు ఇద్దరూ వాదానికి తలపడ్డారు.

"వోల్టేరు రచనలూ, హోల్‌బాక్ రచనలూ చదవండి. విజ్ఞాన సర్వస్వం చూడండి," అన్నాడు హోమసా.

"యూదుల లేఖలుఅనే గ్రంథం, 'నికోలా'అనే ఆయన రిపెరుఅయిన మేజస్ట్రేటు వ్రాశాడు, క్రైస్తవమతసారం అనే గ్రంథం, చదవండి,' అన్నాడు మతగురువు.

ఇద్దరూ ఉద్రిక్తులౌతున్నారు. ముఖాలు కందినాయి. ఒకరిమాట ఒకరికి వినిపించకుండా ఇద్దరూ ఒకేసారి మాట్లాడుతున్నారు.

"నీ దౌర్జన్యం కాలిపోను!" అనుకున్నాడు మతగురువు.

'ఎంత అజ్ఞానపు ముండాకొడుకు!' అనుకున్నాడు హోమసా. ఇక తిట్టుకోబోతున్నారు. అంతలో చార్లెస్ మళ్ళీ అగదిలోకి వచ్చాడు. రాకుండ ఉండలేక పోతున్నాడు. క్రింద ఉండటం అతనికి దుర్భరంగా ఉన్నది. ఆమెను బాగా చూడటానికి వీలుగా ఎదురుగా నిలబడ్డాడు. బాధకు ఎడం లేని తీవ్రమైన ఆలోచనలో మునిగిపోయాడు. "యోగ దృష్టి" వశీకరణ తంత్రము" అతని మనస్సులో మెరిసినాయి. తాను తన మనోబలాన్నంతా కేంద్రీకరించిఆమెను లేపి కూర్చోబెట్టకూడదా అనుకున్నాడు. నిజంగానే ఒక పర్యాయం ఆమెమీదకు వంగి, మెల్లగా "ఎమ్మా, ఎమ్మా" అని పిలిచాడు. అతని ఊపిరి ఉధృతానికి క్రొవ్వొత్తులు ఆరి పోబోతున్నాయి.

మర్నాడు ఉదయం చార్లెస్ తల్లివచ్చింది. చార్లెస్ ఆమెను పలుకరిస్తూనే భోరుమన్నాడు. సంస్కారవ్యయాన్ని

కుత్రాంది ఆమె కూడా హోమావలెనే చార్లెస్‌తో మాట్లాడ బోయింది. కాని అతను ఖచ్చు సంగతి ఎత్తేసరికి ఉగ్రుడై పోవటంచూచి, ఆమె మళ్ళీ మాట్లాడలేదు.

అంతేకాదు, అవసరమైనవన్నీ కొనుక్కురావటానికి రోన్‌కు ఆమెను పంపాడు.

మధ్యాహ్నమంతా ఒంటరిగానే ఉన్నాడు చార్లెస్. బెర్తాను హోమాసు ఇంటికి పంపాడు. ఫెలిసిటీ, లెఫ్రాంకా మేడమీద గదిలో ఉన్నారు.

చాలమందివచ్చి చార్లెస్‌ను పలుకరించి వెళ్తున్నారు. కొందరు మర్యాదకోసం చాలసేపు అక్కడే కూర్చున్నారు, ఇష్టమున్నా లేకపోయినా.

రాత్రి తొమ్మిదింటికి హోమా కర్పూరమూ, ఏవో సుగంధ మూలికలూ, దుర్గంధం లేకుండా ఉండటానికి చల్లేందుకు ఇంకేవో మందూ పట్టుకొచ్చాడు. సరిగ్గా ఆసమయంలో ఫెలిసిటీ, లెఫ్రాంకా, చార్లెస్ తల్లి శవంమీద బట్టలుమార్చి ముసుగుతెర లాగేశారు.

ఫెలిసిటీ "అమ్మగారూ! అయ్యో! అమ్మగారూ!" అంటూ ఏడుస్తున్నది.

హోమా మతగురువుతో ఆమాట ఈమాట మాట్లాడి నిద్రకు తలపడ్డాడు. తర్వాత కొంచెంసేపు మేలుకొని ఉండి మతగురువుగారు గాఢనిద్రలో మునిగిపోయాడు.

ఆఖరుసారి చూచివెళ్దామని చార్లెస్ వచ్చాడు. వెళ్ళి

నాటినుంచి ఈనాటివరకూ అతనికి ఎన్నో సంగతులు జ్ఞాపకమొచ్చినాయి. ఎమ్మానడక, అవయవకదలికలూ గుర్తు తెచ్చుకోసాగాడు. తర్వాత బలీయమైన కుతూహలాన్ని అపుకోలేక అతను తెర తొలగించి ఆమెవంక చూశాడు. భయంతో కెవ్వున కేకవేసేసరికి నిద్రపోయేవాళ్ళు లేచారు. వాళ్ళిద్దరూ అతనిని క్రిందగదిలోనికి తీసుకువెళ్ళారు.

తర్వాత కొంతసేపటికి ఫెలిసిటీ పైకివచ్చి "అమ్మగారి జుట్టు కొంచెం కావాలంటున్నారు ఆయన" అన్నది.

"కాస్త కత్తిరించుకుపో" అన్నాడు హోమా.

ఫెలిసిటీ తనకు భయమనేసరికి హోమా కత్తెరతీసికొని వద్దకు వెళ్ళాడు. కానిగజగజ వణుకుతూ ఎమ్మాముఖం మీద చాలచోట్లపొడిచాడు తత్తరలో. ఆఖరుకు ధైర్యమంతా కూడగట్టుకొని చక్కసి ఆమె కురులమధ్య, మూ..తనపడేట్లు రెండు మూడుచోట్ల గజిబిజిగా అంటకత్తిరించాడు.

ఫెలిసిటీ అంతకుముందే ఎప్పుడో బ్రాందీ, జున్ను, పాలకోవా ఆగదిలో పెట్టింది. తెల్లవారుఝామున నాలుగు అవుతుండగా హోమా ఇకఆగలేక, 'కాస్త కడుపులోకి ఏమైనా వెయ్యాలి' అన్నాడు. మతగురువుకూడ అందుకు భిన్నంగా మాట్లాడే మనిషికాదు. బయటకువెళ్ళి ప్రార్థన చెప్పుకొని వచ్చాడు.

తర్వాత ఇద్దరూ తలపడి త్రాగటం, ఆత్రంగా మ్రింగటం, నలకటం సాగించారు. అంతా అయిపోయి కాఫీ ఆఖరు రెండుగ్రుక్కలు లుపుగిస్తూ మతగురువు హోమాతో, 'ఒకనాడు

మనమిద్దరం తీరికగా కూర్చొని ఒకరినొకరం అర్థంచేసుకోవాలి,' అన్నాడు, అతనిభుజంపైతట్టుతూ.

ప్రొద్దున్నే రాల్ఫ్ వచ్చాడు. వస్తూనే ఇంటిముందుజనం, నల్లబట్టలూ చూచి తెలివితప్పి పడిపోయాడు. ఎమ్మా చనిపోయిన తర్వాత మూడుఘంటలకుగాని అతనికి ఆ వార్త తెలియలేదు. ఒక్కమాటలో మోటుగా చెప్పేస్తే రాల్ఫ్ దెబ్బ తింటాడనో ఏమో హోమా అతనికి వ్రాసిన ఉత్తరాన్నిబట్టి ఎమ్మా బ్రతికివున్నదో చనిపోయిందో అర్థంకాలేదు రాల్ఫ్‌కు. ఉత్తరం చూడగానే తలదిరిగి పడిపోయాడు. ఆ వెంటనే చనిపోలేదని వ్రాసివున్నది. తర్వాతవాక్యం చనిపోవచ్చునని. సరే రాల్ఫ్ నిల్చున్నపళాన గుర్రమెక్కి బయలుదేరాడు.

చర్చిలోనికి వస్తూనే "అయ్యో! ఎమ్మా! నాతల్లీ! ఎందుకు! చెప్పు!" అంటూఏడుస్తూ చార్లెస్ చేతుల్లో వ్రాలాడు, రాల్ఫ్.

"తెలియదు! నాకూ తెలియదు! మనపాపం!" అన్నాడు చార్లెస్ వెక్కిళ్లతో.

హోమా జోక్యంకల్పించుకొని, "ఇప్పుడదంతా త్రవ్వుకున్నందువలన ఏమిటి ప్రయోజనం? వారికి నేను తర్వాత చెబుతాను. చూడు ఎవరో పలుకరించటానికి వస్తున్నారు. సరిగా ఉండు. ఏమయింది నీ జ్ఞానమంతా!" అన్నాడు.

పాపం చార్లెస్ దుఃఖం మానటానికి ప్రయత్నిస్తూ, 'అవును. తప్పకుండా ధైర్యంగా ఉంటానునేను. తప్పకుండా" అన్నాడు.

'నేనూ అలాగే ఉంటాను. ఆఖరువరకూ అలాగే ఉంటాను. నాబిడ్డతో కలిసి వెళ్ళిపోతాను,' అన్నాడు ముసలి రాల్ఫ్ ఏడుస్తూ.

గంట మ్రోగసాగింది. బయలుదేరటమే ఆలస్యం. ప్రార్థనలూ, చందాలూ అయిపోగానే చర్చిలోనుంచి బయలుదేరారు.

జస్లిన్ మందుల దుకాణం వాకిట్లోకివచ్చి నిలబడ్డాడు. కాని వెంటనే పాలిపోయిన ముఖంతో, అడుగులు తడబడుతూ లోనికి వెళ్ళిపోయాడు.

ఇళ్ళల్లో మనుష్యులు వాకిళ్ళలోనికి వచ్చారు చూడటానికి. చార్లెస్ గంభీరమైన ముఖంపెట్టి బొడ్డువంచకుండా నడుస్తున్నాడు. చూడవచ్చిన వారి నుద్దేశించి కృతజ్ఞతాపూర్వకంగా అప్పుడప్పుడు తలవంచుతూ ఉన్నాడు. నల్లని తల ముసుగులతో, క్రొవ్వువత్తులు పట్టుకొని కొందరు స్త్రీలు శవపేటిక వెంట నడుస్తున్నారు. వెండిశిలువ పైకెత్తి పట్టుకోబడి చాల దూరానికికూడ కనబడుతూ పేటికవెంట వస్తూన్నది.

శ్మశాన భూమికి చేరారు.

శవవాహకులు గడ్డిమధ్య ఒక గోతివరకూ వెళ్ళి అక్కడ ఆగారు. వెంటవచ్చినవాళ్ళు గోతిచుట్టూ నిలబడ్డారు. నేలమీద నాలుగు త్రాళ్ళుపరచి పెట్టె వాటిమీదకు జరిపారు. మతగురువు ప్రార్థనలు చదువుతూ ఉన్నాడు. త్రవ్వి చుట్టూ వేసిన ఎర్రని మట్టి సన్నగా నిశ్శబ్దంగా గోతిలోనికి కారుతూ ఉన్నది.

గోతిలోనికి పేటిక దింపుతున్నారు. చార్లెస్ అది భూమి లోనికి, అంతంలేని లోతుల్లోనికి దిగిపోవటం చూస్తూ ఉన్నాడు. తర్వాత త్రాళ్ళు పైకి అడుగునుంచి బయిటికి లాగివేశారు.

"లెటజ్‌బోర్న్" మతగురువుకు నిలువుగా అందించాడు. కుడిచేత్తో పవిత్రోదకము ఇంకా చల్లుతూనే, ఎడంచేత్తో బలంగా ఒక్కసారి మట్టి గోతిలోనికి విసిరాడు, ఆయన. శవ పేటికపై ఆ మట్టిపడి, ఒక్కటే శబ్దం — పెద్ద శబ్దం — కాల పురుషుడు ఉరిమిన శబ్దం చేసింది.

మతగురువు పవిత్రోదకాన్ని తన ప్రక్కనున్న పిల్లవానికి అందించాడు. ప్రక్కనున్నతను హోమా. అతడు దానిని అందుకొని గంభీరంగా చిలకరించి చార్లెస్‌కు ఇచ్చాడు. చార్లెస్ గోతి ఒడ్డున మోకరిల్లి 'వెళ్ళిరా' అంటూ గోసిళ్ళతో మట్టి వేస్తూ ఏడ్వసాగాడు. తర్వాత ముద్దులు పెడుతూ ఎమ్మాతో పాటు తానుకూడ గోతిలోనికి జేరటానికి సిద్ధమయ్యేసరికి అవతలకు లాక్కువెళ్ళారు.

అంతా అయిపోయింది. ఇక వెళ్ళిపోవచ్చు. అక్కడ ఉన్నవాళ్ళందరికీ 'అమ్మయ్య!' అనిపించింది. చార్లెస్‌కు కూడ కాస్త తేలికగా ఉంది.

తిరిగివెళ్తున్నప్పుడు రాల్ఫ్ పైపుముట్టించి కాలుస్తూ, మెదలకుండా నడుస్తున్నాడు. అదిచూచి హోమా, "ఎంతటి అకృత్యం!" అనుకున్నాడు తనలో తాను.

"బినెట్ రానేలేదే!" అనుకున్నాడు హోమా. టుపాషీ చర్చి దగ్గరనుంచే వెనక్కుజారుకున్న సంగతి అతడు గమనించక

పోలేరు. గ్రామిన్‌గారి నౌకరు థామోసోర్ నీళ్‌కోటు వేసుకుపోవటం చూచి, 'వీడికి ఒకపల్లకోటు దొరకలేదుకామోను ఎక్కడా! ఆచాకిరీవపుముండా కొడుకు!' అనితిట్టుకున్నాడు. గుంపులో ఒక్కొక్కరి వద్దకు చేరుతూ తన అభిప్రాయాలను వాళ్ళచెవిని వేస్తూ వస్తున్నాడు.

"పాపం! రోజులు లేకపోయినై కుర్రవానికి! ఎంత దుఃఖం అనుభవిస్తున్నాడు చార్లెస్!" అన్నారు ఒకరు.

"నేనే గనుక కనిపెట్టిచూస్తూ ఉండకపోతే, చార్లెస్ ఈపాటికి ఏదో అఘాయిత్యం చేసుకొని ఉండేవాడు. మీకు తెలుసా!" అన్నాడు హోమా.

"చాలమంచిమనిషి! నా కోట్లోకిమొన్న శనివారనాడు కూడ వచ్చింది పాపం!" అన్నాడొకతను.

"గోతిదగ్గర నాలుగుముక్కలు చెబుదామనుకున్నాను. ఏదీ! కాస్త ముందుగా ఆలోచించుకోవటానికి తీరిక ఏదీనాకు!" అన్నాడు హోమా.

ఇంటికివచ్చి బట్టలు మార్చుకుకూర్చున్నారు చార్లెస్, అతని తల్లి, రాల్ఫ్. ఎవరూ ఏంమాట్లాడటంలేదు. ఆఖరుకు రాల్ఫ్, "నీకు జ్ఞాపకమున్నదిగదూ. నీ మొదటిభార్య చనిపోయినప్పుడు నేను నీవద్దకువచ్చాను. ఎన్నో చెప్పాను. నిన్ను చక్కని మాటలతో ఓదార్చాను. కాని ఇప్పుడు..." అని శరీరమంతా ఎగిరెగిరిపడేట్లు గుక్కబట్టి "నాపాపం బ్రద్దలయింది. కళ్ళఎదుట ఆవిడపోయింది. ఆ తర్వాత పిల్లాడు...

ఇవ్వాళ అమ్మాయికూడపోయింది” అని రోదిస్తూ అరిచాడు.

తర్వాత అతడు ‘నేను ఇక్కడ ఉండలేను. ఈ ఇంట్లో పండుకోలేను. ఇంటికి వెళ్ళిపోతానని పట్టుబట్టాడు. మనుమరాలిని చూడటానికికూడ అతనిమనస్సు ఇచ్ఛగించలేదు.’

“వద్దు...చూడలేను...చూచి ఎలాభరించేది! నాకుగాను దానికి ఒకముద్దుపెట్టు. నాయనా నీవుచాల బుద్ధిమంతుడివి. నాకు తెలుసు. ఇక నే వెళ్తా. నాకు సెలవివ్వు” అని వెంటనే తొడమీద చేతితో చరచుకొని, ‘నాకాలి సంగతి మర్చిపోను. నా ఒంట్లో ఊపిరి ఉండగా మరువను. ప్రతి సంవత్సరం సీకోడి నీకు పంపుతూనే ఉంటాను,’ అనిబయలు దేరాడు రాల్ట్.

అయినా, ఊరుదాటి మిట్టఎక్కిన తర్వాత, ఆనాడు ఎమ్మాను చార్లెస్ వెంట సాగనంపిస్తూ వెనక్కు తిరిగి చూచినట్లు, ఒక్కసారి వెనక్కుతిరిగి చూచాడు, తన కూతురిని దిగమ్రింగిన ఆ ఊరివంక.

ఎంతో అలసిఉన్నా చార్లెస్ అతనితల్లి ప్రొద్దుబోయేవరకూ మాట్లాడుతూనే ఉన్నారు. ఆమెవచ్చి చార్లెస్ దగ్గరే ఉండిపోతానన్నది. ఇంకొకరిమాటకు లోబడి కొడుకు ఇక తనను ఎదిరించడు. ఆమెచాల సంతృప్తి చెందింది అందుకు. అర్ధరాత్రయింది. చార్లెస్ మేలుకొనే ఉన్నాడు.

ఆవేళ పగలంతా రొడాల్ఫ తుపాకి చేతపట్టుకొని అడివిలో తిరిగివచ్చి, ఒళ్ళుమరచి నిద్రపోతున్నాడు. ఇంకే ఊరిలోనో, ఎక్కడో లోన్‌కూడ నిద్రపోతూనే ఉన్నాడు.

కాని ఆసమయంలో ఇంకొక వ్యక్తిమాత్రం నిద్రపోవటం లేదు.

దేవదారు చెట్లమధ్య ఎవర్నో గోతిమీదపడి, గుండెలు పగిలేట్లు ఏడుస్తున్నాడు ఒకకుర్రాడు. ప్రక్కలు ఎగిరెగిరి పడుతున్నాయి. దుఃఖ తీవ్రతను ఆగలేకపోతున్నాడు. అతని దుఃఖంలో వెన్నెలనుమించిన తెలుపు, నిశినిమించిన నలుపూ ఉన్నాయి.

అంతలో అక్కడ తనపార మర్చిపోయి 'లెటిబోదో' వచ్చాడు దానికోసం. ఎవరో గోడప్రాకి ఎక్కటం చూచి, జస్టిన్‌ను గుర్తుపట్టి, 'రోజూ రాత్రివేళ నా బంగాళాదుంపలు త్రవ్వుకు పోతున్నది వీడేనన్నమాట!' అనుకున్నాడు.

# 7

బెర్తాను ఇంటికి తీసుకు వచ్చాడు చార్లెస్. 'అమ్మఏది?' అన్నదాపిల్ల. ఊరికివెళ్ళిందనీ, తనను బొమ్మలు తెస్తుందనీ సముదాయించారు. తర్వాత కొన్నాళ్ళు అలాగే అడుగుతూ, రోజులుమీరాక తల్లిసంగతి మర్చిపోయింది బెర్తా. కూతురు అమాయకంగా మాట్లాడుతూఉంటే చార్లెస్‌కు గుండెల్లో దేవినట్లుండేది. పైగా హోమా ఓదార్పులలోని వచోనైపుణ్యాన్ని వినలేక అతనికి విసుగెత్తిపోతూఉన్నది.

ఇంకా నాలుగు నెలలు గడవలేదు. డబ్బును గురించిన చిక్కులు మళ్ళీ ప్రారంభమయినాయి. లెయా చార్లెస్ మీదకు విన్కార్టును ఉసిగొల్పాడు. చార్లెస్ వాళ్ళు కోరినట్లు నోట్లు వ్రాసిఇచ్చాడు. సామాన్లు ఇచ్చేస్తే అంత ఇబ్బంది ఉండేది కాదేమో. కాని ఎమ్మా సామాన్లు ఒక్కటికూడ వదిలిపెట్టనని పట్టుబట్టాడు. తల్లికి కోపం వచ్చింది. చార్లెస్ విరుచుకుపడ్డాడు. ఇద్దరికీ చెడి తల్లి వెళ్ళిపోయింది.

తర్వాత చార్లెస్‌లో మెతక కనిపెట్టి, చిల్లర బాకీల వాళ్ళు పెట్టివాళ్ళు గట్టివాళ్ళు బయలుదేరారు అతనిమీదకు. ఎమ్మా ఒక్కనాడూ సంగీతం జోలికి వెళ్ళకపోయినా సంగీతపు టీచరు ఆరునెల్ల జీతం రావాలన్నది. లైబ్రరీ మనిషి మూడు సంవత్సరాల చందా బాకీ ఉన్నదని వచ్చాడు. లోన్ ఉత్తరాలు ఎమ్మాకు అందించిన దాది తనకు ఇరవై ఉత్తరాలకు 'మామూలు' ముట్టలేదని వచ్చింది.

ఉత్తరాలేమిటన్నాడు చార్లెస్.

అతన్ని బాధపెట్టట మెందుకులెమ్మని, 'నాకేం తెలుస్తుందండీ ఏం ఉత్తరాలో! ఏవో ఆమెగారి వ్యవహార సంబంధమైన ఉత్తరాలు కామోసు,' అన్నది దాది.

ఒక్కొక్క బాకీ తీరుస్తూ 'దీనితో సరి' అనుకొనేవాడు చార్లెస్. కాని తీరిన బాకీ వెనుకనే తీర్చవలసిన బాకీ ఇంకొకటి వచ్చి నిలబడేది.

కొన్ని పెద్ద మొత్తాలు ఇవ్వవలసిన రోగులకు డబ్బు అవసరమని కబురుపంపాడు. వాళ్ళదగ్గర ఏనాడో డబ్బు గూడ

కొని ఎమ్మా ఇచ్చిన రసీదులు అతని ముఖంముందు పెట్టారు వాళ్ళు. చార్లెస్ క్షమించమనటంకన్న ఇంకేమీ చేయులేక పోయాడు.

ఫెలిసిటీ ఎమ్మా గుడ్డలు తొడుక్కుంటున్నది. కొన్ని మాత్రం చార్లెస్ భద్రంగా అట్టిపెట్టుకున్నాడు. ఫెలిసిటీ ఎమ్మా అంత ఎత్తుగా ఉండి, వెనుకనుంచి చూస్తుంటే ఆకుస్తులలో ఒక్కొక్కసారి అచ్చగా ఎమ్మాలాగానే కనుపించేది చార్లెస్‌కు,

ఒక్కొక్కసారి భ్రమలో మునిగిపోయి 'అలాగే నిలబడు. కదలబోకు,' అనేవాడు చార్లెస్.

తర్వాత తనకు వీలుగా ఉన్న ఒకరోజు చూచుకొని ఫెలిసిటీ ఎమ్మా బట్టలన్నీ చంకనుపెట్టుకొని గిల్లెమిన్ గారి నౌకరునుతీసుకు వెళ్ళిపోయింది.

ఈ సమయంలోనే 'నాకుమారుడు "లోన్‌డుబో" కు బాన్డ్‌విల్లీ నివాసి 'కుమారి లెకాడీలెబూ' తో వివాహం నిశ్చయమైనదంటూ లోన్ తల్లివద్దనుంచి చార్లెస్‌కు శుభలేఖ అందింది. చార్లెస్ తన శుభాకాంక్షలలో "ఎమ్మా ఉంటే ఎంతో సంతోషించి ఉండేద"ని వ్రాశాడు.

ఒకనాడు అతడు ఏమీతోచని స్థితిలో ఇల్లంతా తిరుగుతూ మేడ పైభాగానికి వెళ్ళాడు. కాలిక్రింద ఏదో కాగితం తగిలి తీసిచూచాడు.

"ఎమ్మా, నిన్ను ధైర్యంగా ఉండమని కోరుతున్నాను. నీ జీవితాన్ని పాడుచేయుటం నాకు ఇష్టం లేదు."

అది రోడాల్ఫ్ వ్రాసిన ఉత్తరం. పెట్టెల చాటునపడి అప్పటినుంచి అక్కడే ఉన్నది. చార్లెస్ కిటికీలోనుంచి బయటకు చూస్తూ నిలబడ్డాడు. రెండవపేజీ చివర "రో" అని గుర్తుపెట్టి ఉన్నది. చార్లెస్‌కు రోడాల్ఫ్ గుర్తుకువచ్చాడు. రోడాల్ఫ్ ఎమ్మా పట్ల శ్రద్ధ కనపరచటం, ఈమధ్య తాను ఎదురుపడి నప్పుడు ఒకటి రెండుసార్లు పలకరించకుండా పోవటం అతని మనస్సుకు తగిలింది. కాని ఆ ఉత్తరంలో ఉట్టిపడుతున్న మర్యాద, గౌరవం అతనికి అనుమానం తగలకుండా చేసినవి.

'ఒకవేళ వాళ్ళప్రేమ శారీరకమయినది కాదేమో' ననుకున్నాడు.

అదీగాక చార్లెస్ దేనినయినా తరచిచూచే మనిషి కాదు. దేనినయినా ఋజుపూర్వంగా తెల్చుకొనటానికి జంకే మనిషి అతడు. ఒకవేళ ఏకాస్త అయినా అనుమానం తగిలినా ప్రస్తుతం అనుభవిస్తున్న దుఃఖం దాన్ని ఎక్కరానివ్వ లేదు.

"ఎమ్మానుచూచి ఎవరు ప్రేమించకుండా ఉండగలరు? ఆమెనుచూచిన ఎవరికయినా మనస్సు చలించితీరుతుంది," అనికూడా అనుకున్నాడు. ఈఆలోచనలతో ఎమ్మా రెట్టించిన సౌందర్యంతో అతనికి గోచరింపసాగింది. వెంటనే దుఃఖం తీవ్రమై ముంచుకువచ్చింది.

ఎమ్మా సంతృప్తికొరకు చార్లెస్ ఆమె అభిరుచులను అనుకరించసాగాడు. చర్మపుబూట్లు, తెల్లని మెడపట్టీలు ధరింపసాగాడు. మీసాలకు అగరునూనె వ్రాసేవాడు. ఆమె

లాగానే ప్రోనస్రోగ్రాముకు వ్రాయటం మొదలుపెట్టాడు. మట్టి గోకటేసుపోయినా ఆమె అతన్ని వదలలేదు.

ఇంట్లో వెండిసామాను అమ్మేశాడు. తర్వాతకుర్చీలూ, బల్లలూ బేరంపెట్టాడు. ఇంట్లో సామానంతా అయిపోయింది—ఒక్క ఎమ్మార్గదిలోనివితప్ప. ఆగదిలోనికివెళ్ళి వాటినంత చూచుకుంటూ కూర్చునేవాడు.

బెర్తా చిరిగి ప్రేలాడేగుడ్డలు తొడుగుకుంటున్నది. చార్లెస్ చూడలేకపోయేవాడు. ఇప్పుడు ఈ తండ్రికూతుళ్ళను చూడటానికి ఎవరూ రావటంలేదు. జస్టిన్ హోమావద్దనుంచి రోన్ పారిపోయి ఒక చిల్లరదుకాణాలో కుదిరాడు. హోమా పిల్లలు క్రమంగా బెర్తాతో ఆటలాడటం మానివేశారు.

ఇప్పుడు ఈ పరమదారిద్ర్యస్థితిలో చార్లెస్ హోమాకు సాటివాడని ఎలాఅనగలం! అందుచేతనే హోమా అతనితో మైత్రి సరిపించుకున్నాడు.

హోమాకు ఇప్పుడొక క్రొత్తచిక్కు వచ్చిపడింది. ఆ గ్రుడ్డివానికి తాను ఇచ్చిన లేపనము ఏమీ పనిచేయలేదు. వాడు రోన్ వెళ్ళేదారిలో తాను ఎప్పుడూ మకాంచేసే మిట్ట మీదకూర్చొని వచ్చేపోయేవారికి హోమా చేతగానితనాన్ని గురించి చెప్పటం సాగించాడు. వాడి దుష్ప్రచారం నానాటికీ తీవ్రమైపోయి ఆఖరుకు హోమా రోన్ వెళ్ళేప్పుడు వాడికి కనపడకుండా బండి తెరలు దింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇక సహించలేక పోయాడు హరామా. వాడిమీద తీవ్రమైన ద్వేషం ఏర్పడింది. వాడిమీద ప్రచ్ఛన్నయుద్ధం ప్రకటించి "రోన్ కౌరన్" అనేవార్తాపత్రికకు నాన్ గురించి వ్రాయటం మొదలుపెట్టాడు. నేర్పూ, డంబముతో నింపిన అభిప్రాయం ఉట్టిపడుతూ అతను ఆ గుడ్డివానిమీద వ్రాసిన వ్రాతలు వరుసగా ఆరునెలలు ఆ పత్రిక ప్రకటించింది.

"సస్యశ్యామలమగు పికార్డీ ప్రాంతమును దర్శించువారు 'బో-గెలమ్' మిట్టనె స్థావరమేర్పరచుకొని, భీతిపూరితమును భీతికరమునునగు ముఖముతో సంచరించు ఒక నికృష్ట మానవాకారమును కనుగొనియే యుందురు. అతని యాచనావృత్తి ప్రయాణీకులపట్ల నానాటికి పీడాకరముగను, దుర్భరముగను నుండి, కడకు ప్రభుత్వపు పన్నువలె పరిణమిల్లినది. కుష్ఠురోగులు విచ్చలవిడిగ ఎల్లయెడల తిరుగాడుచు, జుగుప్సాకరమగు తమరూపములను ప్రదర్శించుట ప్రచర్శించు, ఆ జానాగరిక మాధ్యమిక యుగములయందేనా ఇంకను మనము మనుచున్నది!"

ఇంకొకసారి-"భిక్షాటనమును ప్రభుత్వము నిషేధించియున్నను, పట్టణముల పొలిమేరలయందు, బిచ్చగాండ్రు ఇంకను మూగుచునే యున్నారు. వీరిలో కొందరు ఒంటరిగా తిరుగుచుండుటయే కద్దు. కాని అంతమాత్రమున వీరివలన కలుగు అర్థమును ఉపేక్షించుట మనము భావింపరాదు. స్థానికాధికారులు ఈ సమస్యను త్రోసిపుచ్చి మిన్నకుండుట కడు చోద్యము!"

ఎంత ప్రశ్నించుకొనక కట్టుకథలు అల్లేవాడు, హోమా. “క్రిస్టమస్ రోజు, ‘హో-గెలప్’ పిట్టపైన ఒక పెంకెగుర్రము సవారి—” సంచరించదని, దానికంతటికీ కారణము అగ్రుడ్డి వాడిని చూచి గుర్రం భయపడటమేననీ ముగించేవాడు.

ఎలాగైతేనేం హోమాకృషి ఫలించింది. అగ్రుడ్డివానిని ప్రభుత్వం బంధించింది. వాని మళ్ళీ వదిలారు. వాడు హోమాను గురించి మాట్లాడటం మానలేదు. సరే హోమా వాడిని గురించి వ్రాయటమూ మానలేదు. ఇద్దరిలో ఎవరు గెలుస్తారు అనేపట్టున వచ్చింది వారివ్యవహారం. హోమాయే గెల్చాడు. అగ్రుడ్డివానిని చచ్చేవరకూ అనాథశరణాలయంలో ఉంచటానికి అధికారులు నిర్ణయించారు.

అతనికి ఈవిజయం మంచి ప్రోత్సాహాన్ని ఇచ్చింది. అభ్యుదయ పంథాలో ఉంటూ సనాతన విషయాలను నిశితంగా విమర్శిస్తూ ఉండేవాడు. మతంకాదు కావలసినది విద్య, విజ్ఞాన మని వాదించి వేయివిధాలుగా ఒప్పించేవాడు. ఇదే అతని నినాదం. ఉచ్చులు పన్నసాగాడు సంఘాన్ని పడగొట్టటానికి. ఏ విషయంలోనైనా అతను అతీతుడని చెప్పాలి.

ఇక సాహిత్యరంగంలో, అతనికి ఎల్లకాలం “పత్రికా రచయిత” గా పడిఉండటం చాల అసంతృప్తిని కలిగించింది. ఒక గ్రంథం, ఏదైనా ఒక రచన—అదీ తనకు తగినపని. అందుచేత వెంటనే ‘మాన్విలేజ్లో వృత్తాంతము—దాని శీతోష్ణ వివరాలు” అనే గ్రంథాన్ని రచించాడు. అందులో సాంఘిక సమస్యలూ, నిసపేదలలో నైతికపునరుద్ధరణ, మత్స్యపరిశ్రమ,

గబ్బరు ఉత్పత్తి, రైల్వేలు వగైరాలు అన్నీ చర్చించాడు. వీటి అన్నిటితోపాటు ఆ గ్రంథంలో కాస్త వేదాంతం కలిపాడు. తాను ధనికవర్గంలో జన్మించినందుకు సిగ్గుపడటం సాగించాడు. కాస్త కళాత్మకంగా జీవించాలనే ఉద్దేశ్యంతో సిగరెట్లు కాల్చటం ప్రారంభించాడు.

హోమానుతీసుకొని ఒకనాడు చార్లెస్ రోన్ వెళ్ళాడు, ఎమ్మాకు సమాధిరాయి కొనుక్కురావటానికి. ఒక వంద రకాలు చూచారు. నచ్చలేదు. ఇంటికివచ్చి చార్లెస్ తాను స్వంతంగా ఒక నమూనాఇచ్చి ఆ ప్రకారంగా తయారుచేయమన్నాడు. రాతికి రెండువైపులా ఒకస్త్రీ ఆరిపోయిన కాగడా పట్టుకొని ఉండాలనేది అతని నమూనాలోని విశేషం.

కాని ఆశ్చర్యం ఏమిటంటే, చార్లెస్ రాత్రింబవళ్ళు ఎమ్మానుగురించి ఆలోచించుతూ ఉన్నప్పటికీ, అతనిమనస్సు ఆమెను మరచిపోతూ ఉన్నది. ఆమె స్వరూపాన్ని మనస్సులో ప్రతిష్ఠించటానికి అతను ఎంత ప్రయత్నించినా ప్రయోజనం లేకపోతున్నది. అతని మనస్సు ఆమెను మరుస్తున్నది. ఈద్వంద్వాన్ని అతను భరించలేకపోతున్నాడు. కాని ప్రతిరాత్రి ఆమెనుగురించి కలలు గంటూనే ఉండేవాడు. ఎప్పుడూ ఒకటేకల. తాను ఆమెను సమీపించి దగ్గరకు తీసుకోబోతుంటే, ఆమె దుమ్ముగామారి కూలి క్రిందపడినట్లు వచ్చేది ఆ కల.

ఒక వారం రోజులు సాయంకాలంవేళ చర్చికి వెళ్ళాడు. రెండుమూడుసార్లు జస్టిను అతనిదగ్గరకు వచ్చాడు. తర్వాత

[illegible]. చార్లెస్ ఎంత పొదుపుగా ఉంటున్నా, వెనకటి బాకీలు తీరటం లేదు. నోట్లు తిరగ వ్రాయటానికి [illegible] ఉన్నాడు. వాళ్ళు హెచ్చరించే పరిస్థితి ఏర్పడేటప్పటికి చార్లెస్ తల్లికి మొరపెట్టుకున్నాడు. ఆమె తన ఆస్తిని అడ్డంపెట్టి అతనికి డబ్బు సర్దటానికి ఒప్పుకున్నది. కాని కొడుకుచేతిలో డబ్బు పెట్టేముందు కోడలిని దుమ్మెత్తి పోసింది. తాను చేస్తున్న సహాయానికి ప్రతిఫలంగా ఎమ్మా శాలువా అడిగింది. ఫెలిసిటే కళ్ళపడక ఎలాగో మిగిలింది ఆ శాలువా. నిరాకరించాడు చార్లెస్. మళ్ళీ పోట్లాట.

తర్వాత మళ్ళీ తల్లే రాజీపడి, పిల్లను తాను తీసుకువెళ్ళి పెంచుతాననీ, తనకు తోడుగా ఉంటుందనీ కోరింది. చార్లెస్ సరేనన్నాడు. కాని తీరా తీసుకు వెళ్ళబోయేసరికి, చార్లెస్ బెర్తాను వదల్లేకపోయాడు. ఈసారితో తల్లీ కొడుకులకు శాశ్వతంగా ఎడబంధమాయింది.

ఎమ్మాను గురించిన దిగులు మరుస్తున్నకొద్దీ, కూతురు మీద అతని మమకారం ఎక్కువ కాసాగింది. బెర్తా తరచుగా దగ్గుతూ ఉండటం, ఆమె బుగ్గలమీద ఎర్రని దద్దుర్లు ఏర్పడటం చూచి అతనికి గాభరాగా ఉంటున్నది.

హోమేసూ పిల్లలూ కుటుంబం లక్షణంగా ఉంటున్నారు. అతని పని మూడు పువ్వులూ, ఆరు కాయలుగా ఉంటున్నది. నెపోలియన్ పెద్దవాడై మందుల పనిలో అతనికి సాయపడుతూ ఉన్నాడు. ఎథలీ అతనికి టోపీ కుట్టి ఇవ్వగలదు ఇప్పుడు. ఊరగాయల మీద మూతపెట్టటానికి కాగితాలు కత్తిరిస్తున్నది

తిర్చాడు. గణితంలో 'పైథాగరస్'ను పదిస్తున్నాను ఫ్రాంక్లిన్. ఎందరిమంది తంత్రీలకు పట్టుకుంది అలాంటి అదృష్టం! ఇంకనూ హోమూ జాతకపురుషుడు.

కాని ఒక్క కొరత అతన్ని బాధిస్తూనే ఉన్నది. "రాజపూజ్యత" బిరుదాన్ని ఎలాగయినా పొందాలని అతనికి పట్టుదల ఉన్నది. అతడు దానికి తగినవాడు కూడాను. ఎలాగంటే,

(1) గ్రామంలో కలరావ్యాధి ప్రబలినప్పుడు, తాను చేసిన అపారమైన నిస్వార్థసేవ;

(2) "మాపిల్ సారాయము — దాని ఉత్పత్తి, పరిణామములు" "యోనివిల్ ఉష్ణోగ్రతాంతము — శీతోష్ణ వివరములు" మొదలయిన ఉద్గ్రంథములను రచించి వ్యాసములు కొన్ని ప్రచురించుట; అనేక విజ్ఞాన సంఘములలో తాను సభ్యుడుగ నుండుట (ఒకదానిలో అతడు సభ్యుడుగా చేరినమాట నిజమే.)

"పోయిన అగ్నిప్రమాదంలో మనం ధరించిన పాత్ర చాలదా పనిజరగటానికి!" అనుకున్నాడు హోమూ.

ఇక, ప్రభుత్వంమీదికు తెగబడ్డాడు. యోనివిల్ నుండి లోకసభకి ఎన్నికల్లో రహస్యంగా సాయంచేశాడు. బిరుదు కొరకు ఆత్మను నడిబజారులో అమ్మకానికి పెట్టాడు. న్యాయం కలుగజేయవలసిందని చక్రవర్తికి విన్నపం పంపుతున్నాడు. చక్రవర్తిని నాల్గవ హెన్రీతో పోలుస్తూ "ధర్మరాజువు నీవు" అన్నాడు.

తనకృషి ఫలించినదో లేదో రోజూ ప్రొద్దుటే వార్తా పత్రికల్లో చూచేవాడు. ఎన్నిరోజులుచూచినా ఏమీలేదు. చివరకు ఇక ఆగలేక ఆ బిడుగుకు చిహ్నమైన ఆకాశంలో కొట్టుల్లో నక్షిపెంచి, సాయంకాలం వేళలందు దానివంక చూస్తూ, ప్రభుత్వంయొక్క అవివేకాన్ని గురించి, ప్రజల కృతఘ్నతను గురించి విస్తుపోతూ ఆలోచనలో పడేవాడు.

ఆమెఎడల తనకున్న గౌరవాన్నిబట్టిగాని, లేక ఒక్కవాడే ఆమెవస్తువులన్నీ చూడటంవలన వాటిపట్ల తనకున్న కుతూహలాలు ఒక్కసారిగాత్రిప్పటం ఇష్టంలేకగాని, చార్లెస్ చాలా రోజులవరకూ ఎప్పుడూ ఆమె రాసుకొనే సొరుగుఒకటి తీసిచూడనే లేదు. ఆఖరుకు ఒకనాడు ఆ సొరుగుముందు కూర్చొని, నిదానంగా తాళంత్రిప్పి సొరుగు ముందుకులాగాడు. లోన వ్రాసిన ఉత్తరాలు మొత్తం ఉంచుకొనిఉన్నాయి. అనుమానం లేకపోయింది! ఏడ్చాడు. గొప్ప కేకలుపెట్టాడు. మనస్సంతా వికలమైపోయింది. ఇల్లంతా, మూల మూలలూ, పెట్టెలూ, సొరుగులూ అన్నీ వెతికాడు. ఒకపెట్టెవంక చూచి ఒకతన్ను తన్నాడు. విరుచుకున్నది. రోడాల్ఫ్ ఫోటో అందులోతనవంక చూస్తూ పడిఉన్నది. దానిచుట్టూ అతనువ్రాసిన ప్రేమలేఖలు గుట్టగా పడిఉన్నాయి.

చార్లెస్ చాల క్రుంగిపోయాడు. అతనివాలకం చూచి ఎవరికీ ఏమీ అర్థంకావటంలేదు. ఇంట్లోనుంచి అడుగు బయట పెట్టటంలేదు. ఎవరితోనూమాట్లాడడు. రోగులనువదిలేశాడు.

త్రాగుడుకు అలవాటుపడి బయటకు రావటంలేదనుకున్నారు అంతా.

ఎప్పుడైనా అప్పుడప్పుడు మనస్సు పట్టక తోట కంచెమీదుగా చూసేవాళ్ళు చార్లెస్ ఏం చేస్తున్నాడో ఏమిటోనని. చూడానికి [illegible]. మురికి కారే బట్టలతో, గడ్డం పెరిగి, [illegible], బిగ్గరగా ఏడుస్తూ తోటలో తిరుగుతూ ఉండేవాడు చార్లెస్.

ఎప్పుడైనా ఒకటి రెండు [illegible] తీసికొని ఎమ్మా [illegible] దగ్గరకు వెళ్ళేవాడు. తిరిగి వచ్చేప్పటికి బాగా చీకటిపడేది.

కాని దుఃఖం వల్ల కలిగే విషాదానుభూతిని అతడు [illegible] పొందలేక పోతున్నాడు. ఒకరితో చెప్పుకొని [illegible] ఘోరాన్నంతా చెప్పబోయేటానికి ఎవరూ లేరు అతనికి. ఆ ఉద్దేశ్యంతోనే అతను [illegible] వద్దకు ఎప్పుడైనా వెళుతుండేవాడు ఎవర్నైనా సంగతులు చెప్పటానికి. [illegible] అతని మాటలు అంతగా వినిపించుకొనేది కాదు. ఆమెకుండే ఇబ్బందులు ఆమెకున్నాయి.

చార్లెస్ కు ఇప్పుడు మిగిలివున్నది [illegible] ఒక్కటే. [illegible]. ఒకనాడు [illegible] వేయటానికి [illegible] అక్కడ [illegible] తప్పించుకున్నాడు.

ఒకర్ని చూసి ఒకరు ఎలా [illegible] పోతారు. ఎమ్మా వచ్చి పోయినాక [illegible] ఎక్కువ [illegible] చూపలేక చనిపోయినాడు. విధాయకంగా ఏవో నాలుగు ముక్కలు వ్రాసి పంపాడు చార్లెస్ కు.

ఇప్పుడు చార్లెస్‌ను చూచి అంతకు తనను క్షమించవలసిందని కోరుతూ ఏవో గొణిగాడు. కాని వెంటనే తెప్పరిల్లుకొని, "ఏక్" త్రాగటానికి చార్లెస్‌ను హోటలుకు ఆహ్వానించాడు.

హోటలుకు వెళ్ళారు. మోచేయి బల్లమీద ఆనించి, చుట్టను పళ్ళతో కొరుకుతూ మాట్లాడుతున్నాడు రోడాల్ఫ్. తనభార్య మనస్సును హరించిన ఆ పురుషుని మోమువంక చూస్తూ అనేకమైన ఊహల్లో మునిగిపోయాడు చార్లెస్.

ఆముఖాన్ని బట్టి ఎమ్మా "రకం" అతను తెలుసుకున్నట్లున్నాడు. 'ఎంత విచిత్రం!' తానే రోడాల్ఫ్ అయి ఉండకూడదా అనుకున్నాడు.

రోడాల్ఫ్ వ్యవసాయం, పశువులూ, ఎరువులూ మొదలైనవాటిని గురించి ముచ్చటిస్తున్నాడు చార్లెస్‌తో. సంభాషణలో ఎక్కడా ఎమ్మా సంగతి రాకుండా, కాస్త అనుమానం తగలగానే మాట మారుస్తున్నాడు. చార్లెస్ వినటం లేదు. ఆసంగతి రోడాల్ఫ్‌కు తెలుసు. ఎమ్మా మనస్సుకు తగిలి మారిపోతూఉన్న అతని ముఖకవళికలు గమనిస్తూనే ఉన్నాడు. చార్లెస్ ముఖం ఎర్రబడింది ముక్కుగోళ్ళు అదిరిపడుతున్నాయి. చార్లెస్ రోడాల్ఫ్ వంకచూచాడు. ప్రచండమైన కోపం! భరింపరాని వేదన! రోడాల్ఫ్ భీతిల్లి చటుక్కున నోరుమూశాడు. కాని వెంటనే దుఃఖపూరితమగు అలసత్వం అతని ముఖాన వ్యాపించింది.

'నీమీద నాకేం కోపంలేదు,' అన్నాడు.

రోడాల్ఫ్ మాట్లాడటంలేదు. తల చేతుల్లో పట్టుకొని, చార్లెస్ శుష్కకంఠంతో, అంతంలేని తన దుఃఖాన్ని ప్రస్ఫుటంజేస్తూ, 'ఎందుకు? ఇప్పుడు నీమీాదఎందుకు కోపం!' అన్నాడు.

తర్వాత ఒకమాట, తనజీవితంలో అతడు మాట్లాడిన ఒకేవిలువగలమాట, అన్నాడు. 'తప్పంతా ఆ భగవంతునిది!'

రోడాల్ఫ్‌రూపంలో కూర్చొనిఉన్న ఆ భగవంతుడు, చార్లెస్‌ను పరకాయించిచూచి 'మరీ మెతకరకం. చూస్తుంటే నవ్వొస్తున్నది. మనిషిదగ్గర బెట్టులేదు,' అనుకున్నాడు.

మర్నాడుచార్లెస్ తోటలో తీగెపందిరి క్రింద ఒక బల్లమీాద కూర్చొని ఉన్నాడు. పందిరిలోనుంచి సూర్య కిరణాలుపడుతూ ఉన్నాయి. కాలిదారిమీాద ద్రాక్షఆకుల నీడలు పడుతున్నవి. మల్లెలవాసన చాల దూరానికి వ్యాపిస్తున్నది. తేనెటీగలు కలువలమీాద ఎగురుతూ'ఝుమ్మ'ని నాదం చేస్తూ ఉన్నాయి.

చార్లెస్ భగ్నహృదయుడు. అశాంతి— విచ్ఛిన్నమైపోయిన ప్రణయం చేస్తున్న అస్పష్టమగురోద—. అతని హృదయాన్ని ఆవరించి కృంగతీస్తున్నది.

మధ్యాహ్నమంతా చార్లెస్ కూతురుకు కనపడనేలేదు. సాయంకాలం ఏడు అవుతూండగా బెర్తా భోజనానికి పిల్చుకుపోవటానికి వచ్చింది అక్కడకు.



# మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | TPLA117B149 |
| పుస్తకం పేరు | మేడం బొవరి |
| తారీఖు | 28/10/24 |
| ముందు అట్ట | NO |
| వెనుక అట్ట | NO |
| మొత్తం పేజీలు | 315 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Sowmya |
| పేజీలు విడదీసినది | Sowmya |
| స్కాన్ చేసినది | Sandhya |
| పరీక్ష చేసినది | KASIMBI |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |